
వారేవా!! రుచిలో అద్భుతం....
ఎల్లవేళలా అద్భుతం





మీకు నచ్చేది. మీరు మెచ్చేది.

క్రేన్ వక్కపొడి

ఇప్పుడు ఒక రూపాయి
ప్యాకింగులో లభించుచున్నది

TARA CBNP '95

పునర్దర్శనం

చాలా కాలం తర్వాత సుమారు రెండు నెలలు కనిపించడం మానేసిన మా అభిమాన పత్రిక పునఃదర్శనం ఎంతో ఆనందం కలుగ జేసింది! 'ఇన్సాట్– 1డి' ప్రయోగం విజయవంతం అవ్వడంపై మీ సంపాదకీయం ఎంతో విజ్ఞానదాయకంగా వుంది. ఆధునిక వైజ్ఞానికరంగ ప్రగతి గురించీ, మన దేశంలో వైజ్ఞానిక రంగంలో అభివృద్ధికి జరుగుతోన్న కృషి గురించి చక్కగా తెలియ జేశారు. అభినందనలు! అంతరిక్ష రంగంలో మన పరిశోధనలు మరింతగా ఫలప్రదం కావాలి, మన శాస్త్రజ్ఞులు మరిన్ని రోదసీ విజయాలు సాధించాలని నా ఆకాంక్ష! ఇంకా ఈ సంచికలోని సీరియల్స్– లవ్‌గేమ్, సూపర్ హీరో, ఎంతో ఆకట్టు కొంటున్నాయి. వజ్రసంకల్పం సస్పెన్స్‌తో సాగుతోంది. సీరియల్స్ అన్నీ బావున్నాయి. తాజాకాలమ్‌లో 'విశాఖ ఉక్కు– ఆంధ్రుల హక్కు' అన్న నినాదం నిజమయిన రోజు– ఆంధ్రుల కలలు ఆలస్యంగా నైనా ఫలించిన రోజు, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని శ్రీ వి. పి. సింగ్‌గారు ప్రారంభించిన రోజు! తాజాకాలమ్‌లో నుడివినట్లు ఆ రోజు మనం– ఉక్కు కర్మాగారం కోసం పోరాడిన మహనీయులనీ, ప్రాణా లర్పించిన అమరులనీ తలచుకొని తీరవలసిందే! వారికి నివాళు లర్పించ వలసిందే! ఒక్కసారి ఆ నాటి రోజులు గుర్తుకొచ్చేలా "తాజాకాలమ్"లో పారిశ్రామిక ప్రగతికి బంగారు సోపానం– విశాఖ ఉక్కు కర్మాగారం గురించిన విశేషాలు అందించిన మీకు అభినందనలు

– సి. రవితేజస్వి
చింతలూరు, ఆలమూరు మండలం.

వీక్లీపోస్ట్

(73 వ పేజీ చూడండి)



పదండి లోపలికి

ముఖచిత్రం:
విజయశాంతి
(ఫొటో: సిహెచ్. రామకృష్ణ)

ఈ వారం ప్రత్యేకం:

పై వారం :
వరల్డ్ ఫుట్‌బాల్

THE ANDHRA PATRIKA GROUP OF MAGAZINES

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు

సంపుటము 82 సంచిక 49
27-7-1990
విడిప్రతి వెల నాలుగు రూపాయలు
శకసం.1912 శ్రావణ మాసం 5వ తేదీ

PRINTER, PUBLISHER & SANCHALAKUDU:
CHAKRAPANI

EDITORS:
VEERAJI
M. MADHAVA RAO

ASSOCIATE EDITORS:
POTLURI VENKATA RAO
Dr GUMMANURU RAMESH BABU

SUB-EDITORS:
P. PRAMEELA
K S B TILAK
BHISETTY LAXMANA RAO

ARTISTS:
KASI
CHALAM

PRODUCTION & ADMINISTRATIVE MANAGER:
M THYAGARAJ

SENIOR ADVERTISEMENT MANAGER:
K RAMACHANDRAIAH

CIRCULATION MANAGER:
S APPADORAI

Printed and Published for Nageswara Rao Estates Ltd., by VAMARAJU CHAKRAPANI at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003,
Editor: VEERAJI
Phones: Business: 61247, 61248,
Editorial: 75667.

సంపాదకీయం...

గట్టెక్కిన "ఫ్రంట్" గవర్నమెంట్


అతుకుల బొంతగా వున్నా, నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ బాలారిష్టాలు గడించింది. - కాని ప్రక్కలో బల్లెంలాగ ఆది నుంచి ప్రధానమంత్రికి-ఉపప్రధానమంత్రి హోదాలో వుంటూ శ్రీ దేవీలాల్ వుంటున్నందువల్ల మాత్రమే అది జూలై రెండో వారంలో అతితీవ్ర సంక్షోభంలో పడిపోయింది. - దేవీలాల్ అండ్ సన్ అడుగడుగునా తెస్తున్న తలకాయనొప్పి పనులతో అస్థిరంగా వున్న శ్రీ వి.పి. సింగ్ - చివరకు "అమీ-తుమీ" తేల్చుకోడానికే నిశ్చయం చేసుకోవలసి వచ్చింది! చాలా సందర్భాలలో అటు బి.జె.పి., యిటు మార్క్సిస్టులూ - నిజానికి కాంగ్రెస్ ప్రతిపక్షం కూడా ఓరిమి, ఓపిక ప్రదర్శించినా శ్రీ వి.పి. సింగ్ ధైర్యం చేయలేక రాజీపద్ధతికే మొగ్గుచూపారు. కాని "మేహం" రక్తపాతానికి, దారుణాలకు దోషిగా నిలబడి విచారణ యెదుర్కొంటున్న వ్యక్తి - దుష్టునిగా పలువురు రాజకీయవేత్తలచేత వ్రేలెత్తి చూపబడుతున్న శ్రీ ఓంప్రకాశ్ చౌతాలా నిర్దాక్షిణ్యంగా, హర్యానాలో ముఖ్యమంత్రిగా నిన్నగాక మొన్న గద్దె నెక్కిన బనార్సీదాస్ గుప్తాను క్రిందికి యీడ్చి పదవీ వ్యామోహంతో, నైతిక సూత్రాలను ప్రక్కకునెట్టి ముఖ్యమంత్రిగా - పార్టీ అధిష్టానవర్గానికి - ప్రధానమంత్రి శ్రీ వి.పి. సింగ్‌కి చెప్పి వారి పూర్తి ఆమోదాన్ని పొందకుండానే - తిష్ట వేయడంతో యింతకాలం లోపల లోపల రగులుతున్న "బడబానలం" బ్రద్దలైంది. శ్రీ దేవీలాల్‌తో నేరుగా - పరోక్షంగా వైరమున్న జనతాదల్ ప్రముఖులు - మంత్రివర్గ సభ్యులు కూడా యింతకన్నా మంచి కారణం మరిఒకటి వుండబోదని - పుత్రవ్యామోహంలో అభినవ ధార్తారాష్ట్రుడై అంధుడైపోయిన దేవీలాల్ మీద దెబ్బతీయడానికి యిదే అదును అని - కార్యరంగంలోకి తక్షణం దూకారు - అదే కారణం వి.పి. సింగ్ మంత్రివర్గంలోని ముగ్గురు ప్రముఖులు అరుణ్‌నెహ్రూ, ఆరిఫ్ మహమ్మద్, సత్పాల్‌సింగ్ మాలిక్‌లు పునరాలోచన లేకుండా తమ పదవులకు తిలాంజలి సిద్ధం చేసుకున్నారు. ఈ పరిస్థితిలో శ్రీ వి.పి. సింగ్‌కు రాజీనామా చేయడంకన్నా మరో మార్గం లేదు. తాను ప్రవచిస్తున్న, ప్రచారం చేస్తున్న నైతిక ప్రాతిపదిక గల రాజకీయాలు అన్న సిద్ధాంతాన్ని సమూలంగా వెకలిస్తున్న పరిస్థితులలో - "అటు నుయ్యి యిటు గొయ్యిగా" శ్రీ వి. పి. పరిస్థితి తయారైంది. - అందువల్లనే స్థితప్రజ్ఞను, రాజకీయ పరిణతిని ప్రదర్శించి - శ్రీ దేవీలాల్‌వలె నోరుపారేసుకోకుండా - దేశంలోని యితర ఫ్రంట్ నాయకులను - ఫ్రంట్‌కి మద్దతునిస్తున్న రాజకీయ భిన్నధ్రువాలైన రెండు పార్టీలను కూడా తన పక్షాన కూడగట్టుకొనే రీతి - శ్రీ వి.పి. సింగ్ ఆచి తూచి తన రాజీనామా అస్త్రాన్ని సంధించారు. అంతే ! ఫ్రంట్ ప్రిసీడియం సంక్షోభ పరిష్కారానికి హుటాహుటి వెళ్ళింది. లండన్‌లో వున్న జ్యోతిబసు - ఢిల్లీలో వున్న లాల్‌కిషన్ అద్వానీలు వి.పి. సింగ్ పట్ల విశ్వాసాన్ని తక్షణం ప్రకటించారు. - ఓంప్రకాశ్ చౌతాలా రూపంలో వచ్చిన పెద్దపాము నోటపడి దానితోక చివరకి పతనమైపోతారనుకున్న శ్రీ వి.పి. అకస్మాత్తుగా చౌతాలా మెడలువంచి అతనిచేత "పెద్దలు" రాజీనామా చేయించడం ద్వారా - నైతికంగా రాజకీయంగా, పరమపద సోపానాన్ని చేర్చే నిచ్చెన ఎక్కారు - అయితే యీ వైకుంఠపాళీ ఆట యింతటితో ముగిసింది అనుకోడం - దేవీలాల్‌ను తక్కువ అంచనా వేయడమే అవుతుంది - ఒకప్రక్క నైతిక సూత్రాలు - రెండవప్రక్క రాజ్యాంగ నిర్దేశిత శాసనసభా సూత్రాలు - యీ రెండిటిమధ్య జరిగే "పోరాటం"గా దీన్ని మలచి శ్రీ దేవీలాల్ ఏ క్షణానైనా మరో "పాచిక" ద్వారా పరిస్థితిని తనవైపు త్రిప్పుకోవచ్చును!

శ్రీ వి.పి. సింగ్ మంత్రివర్గంలో 15 మంది అధిష్టానవర్గాన్ని సంప్రదించకుండా రాజీనామా చేశారు. - అందులో ఐ. కె. గుజ్రాల్ కూడా వున్నారు. శ్రీ దేవీలాల్ యిప్పుడు వీరి భరతం పడతానంటున్నారు.

శ్రీ వి.పి. సింగ్ - పార్టీ అధిష్టానవర్గం - ఫ్రంట్ అధ్యక్ష మండలి;వీరందరి ముందు వీరి మీద ఫిర్యాదులు చేయడానికి - క్రమశిక్షణ చర్య తీసుకోవాలని బలవంతం చేయడానికి ఆయన అప్పుడే గట్టి పునాదులు వేసుకున్నారు. - అందువల్ల ఫ్రంట్ గవర్నమెంట్ "సుస్థిరత" యింకా వూగిసలాడుతూనే వున్నది. సంక్షోభం సద్దుమణిగిందేకాని, సమసిపోలేదు. - శ్రీ వి.పి. సింగ్‌కి "అగ్నిపరీక్ష" యింకా ముగిసిపోలేదు.

ఇక్కడ మరొక్క విషయం ప్రస్తావించాలి. నిన్నటిదాకా అక్కడ కేంద్రంలోను - యిక్కడ రాష్ట్రంలోను - తిరుగులేని మెజారిటీతో "రాజ్యం" చెలాయించిన యిద్దరు "ప్రజాభిమాన నాయకులు" (గ్లామరస్ హీరోలు) శ్రీ రాజీవ్‌గాంధీ, శ్రీ ఎన్.టి.ఆర్. లున్నారు. యీ సంక్షోభంలో వారు ప్రవర్తించిన తీరు - బహుప్రశంసనీయంగా వుంది! ఓటమి యీ యిద్దరి తలకాయల్లోను కొంత రాజకీయ పరిణతిని ప్రవేశపెట్టిందనే అనుకోవాలి! తొందరపడి శ్రీ రాజీవ్‌గాంధీ సంక్షోభ కొలనులో చేపలుపట్టే ప్రయత్నం చేయకుండా విశాఖపట్నంలో తన పార్టీ సంక్షోభం సంగతి చూసుకున్నారు. అదే మంచిది!

[17-7-90]



చౌతాలా తిరిగి హర్యానా గద్దెమీదకి లంఘించటంతో ఫ్రంట్ గవర్నమెంట్ సంక్షోభంలో పడ్డది. వి.పి. సింగ్ రాజీనామా చేస్తానంటూ ఒక అస్త్రం సంధించారు. అది దేవీలాల్‌కి ఇంత పిసరు గ్రుచ్చుకోలేదు. చౌతాలా హర్యానా అసెంబ్లీ ఎలా చెబితే అలా చేశాను పొమ్మన్నాడు. వి.పి.ని అంతా రాజీనామా చేయవద్దని బలవంతం చేస్తున్నట్లు పెద్ద డ్రామా నడిచింది. ఈలోగా వి.పి.సింగ్ మంత్రివర్గంలో 15 మంది పదవులు వదులుకున్నారు- వీరికి ప్రధాని మీద అయన చెప్పే లౌకిక నీతులమీద నమ్మకంపోయినట్లుగా- ఈ విషయం ఇలాగే వుంది- చౌతాలా పదవి పదిలంగా వుంది. శ్రీ దేవీలాల్ బీహార్, గుజరాత్ ముఖ్యమంత్రులతో కబుర్లు చెబుతూనే ఉన్నాడు- వి.పి. సింగ్ గారు ప్రిసీడియం మాటలకి తలవొగ్గానంటూ రాజీనామా ఐడియాకి స్వస్తి పలికాడు.

అదే ప్రిసీడియం, అదే నాయకత్వం శ్రీ దేవీలాల్‌కి శ్రీ చౌతాలాకి చివరి దాకా ఎందుకు నచ్చచెప్పలేదో మామూలు





రాజకీయ వైకుంఠపాళి!

మనుషులకి అర్థం కాలేదు. ఫ్రంట్ అగ్రనాయకులకు కూడా దేవీలాల్ అంటే భయమేనా?- ఇప్పుడు రాజీవ్ గాంధీ చంద్రశేఖర్‌ల అద్యతన భావి కార్యక్రమాలు ఏమిటన్నదే కుతూహలం కలిగించే ప్రశ్న. ఈ సంచిక మీ చేతికి చేరేసరికి దృశ్యాలు చాలా మారిపోతాయి. ప్రస్తుతానికి చౌతాలా దిగాడు.

ఉప ప్రధాన మంత్రి శ్రీ దేవీలాల్ ఆదేశాల మేరకు తలవొగ్గానంటూ హర్యానా ముఖ్యమంత్రి బనార్సీదాస్, "చౌతాలా" రాజకీయాలకు దాసోహం అన్నాడు. చౌతాలా - వి.పి.సింగ్‌గారి ఆదేశాలను శిరసావహించాను - పార్టీ కోరింది కనుక మళ్లీ గద్దె మీద కూర్చున్నాను - అన్నాడు. ఈ విధంగా దేవీలాల్ రాజకీయ వైకుంఠపాళిలో బనార్సీదాస్‌ను పెద్ద పాము మ్రింగేసింది. కేంద్రంలో అతనికేదైనా కొసరు పదవి యిచ్చే దాకా ఆయనకొక నిచ్చెన దొరకదు. ఇక్కడ చౌతాలానిగాక దేవీలాల్ వన్నాగం ప్రతిభని అభినందించాలి. నిదుర అన్నది లేకుండా ఆయన తన కుమారుణ్ని తిరిగి అందలం ఎక్కించేదాకా సిగ్గు విడిచి ప్రయత్నాలు చేశాడు - యిటువంటి ప్రేమవాత్సల్యం శ్రీమతి యిందిరాగాంధీ కూడా సంజయ్‌గాంధీ మీద చూపించలేదు. శ్రీ చౌతాలా కేవలం హర్యానా ముఖ్యమంత్రియే గాకుండా పార్టీలో కూడా ప్రధాన కార్యదర్శిగా పెద్ద పీట అందుకున్నాడు. అయనని విమర్శించడానికి కూడా శ్రీ రామకృష్ణ హెగ్డేకిప్పుడు నోరు లేకుండా పోయింది.

పాపం! శ్రీ హెగ్డే - కుల్‌దీప్‌సింగ్ కమిటీ నివేదిక తనను "దోషి"గా నిలబెట్టడం ఒక యెత్తుగా - ఆ నివేదికను మంత్రివర్గం పరిశీలించి లోకవిదితం మరో యెత్తుగా క్రుంగిపోయాడు. ఆయనకు సింగ్



తుమీ''

కమిషన్ నివేదికలోని అంశాలు పూర్తిగా "లీక్" అయినందు వల్లనే - వి.పి.సింగ్ కి చీటి ముక్క మీద రాజీనామా రాసి యిచ్చి బెంగుళూరు విమానం యెక్కి పోయాడన్న సంగతి యిప్పుడు విదితం అయింది. శ్రీ రామకృష్ణ హెగ్డే - కమిషన్ యెదుట తన పక్షంగా చాలా వాదనలు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది - నిజానికి




రాష్ట్ర రాజకీయాలలో శ్రీ హెగ్డే పలుకుబడి యీ దెబ్బతో గట్టిగా దెబ్బతిన్నది. దేవీలాల్ తో ఆరోగ్య కేంద్రంలో శ్రీ రామకృష్ణ సాగించిన మంతనాల పర్యవసానం యిలా అయిందీ అంటే - శ్రీ వి.పి. సింగ్ రాజీధోరణియే దీనికి కారణం. కేంద్రంలో ముక్కాలి పీట గవర్నమెంట్ మాత్రం యీ లుకలుకలు గొడవలతో సంబంధం లేకుండా సాగిపోతున్నందు వల్ల - పవిత్ర భారతీయునికి వీళ్ల పదవుల వేటలో జరిగే క్రిందుమీదులలో ప్రమేయం అనవసరం -

కాని అదే దృష్టితో రాష్ట్ర రాజకీయాలు చూస్తే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మెజారిటీ యిచ్చి నాలిక్కర్చుకునేలాగ వున్నాయి - సమ్మతి అసమ్మతి వర్గాలు జనతాదళ్ లో మాత్రం లేవా? కాని కాంగ్రెస్ పార్టీలోని మంత్రులు అందరూ యెక్కిన కొమ్మనరుక్కుంటున్న బాపతుగా - తన్నులాడుకుంన్నారు. చెన్నారెడ్డిగారు అమెరికాలో వుండి యీ వ్యవహారాలు చక్కదిద్ద లేకపోయాడు. దేశం వచ్చి ఏమి చేయగలడో చూడాలి.

ఏది యేమైనా శ్రీ ఎన్.టి.ఆర్. జెండాను దించి - కాంగ్రెస్ కి జైకొట్టిన తెలుగోడి పరువు ప్రతిష్ఠల విషయమైనా కాంగ్రెస్ నాయకులు గ్రహించలేకపోడం అన్యాయం.

జై పెరిస్త్రోయ్‌కా!

28వ సోవియట్ కమ్యూనిస్టు మహాసభలు యింత వరకు జరిగిన అన్ని సమావేశాల కన్నా విశిష్టమైనవి - 'పెరిస్త్రోయ్‌కా', 'గ్లాస్ నోస్త్'లు సోవియట్ యూనియన్‌లో అమలులోకి వచ్చిన తరువాత యీ సభలలో ఎన్నికలు - పోటీలు - ప్రచారాలు అన్ని మామూలు ప్రపంచ దేశాలలోలాగే జరిగి - అందులో నుంచి అగ్నిప్రవేశం చేసిన సీతమ్మవారి లాగా మిహాయిల్ గార్బచేవ్ తళతళా మెరుస్తూ ప్రధాన కార్యదర్శిగా కూడా బయటపడ్డాడు - పెట్టుబడిదారీ దేశాల సహాయాన్ని అర్థించినా దేశంలో ప్రజాస్వామ్య ధోరణులకు కిటికీలు తెరిచినా - అతని ప్రాబల్యం యేమాత్రం తగ్గలేదు. దీన్ని బట్టి రష్యా ప్రజలు "మార్పు"కి మొగ్గు చూపెడుతున్నారు అన్నది స్పష్టమైపోయింది. కొన్నాళ్లకి అక్కడ ఐరోపా




చౌతాలా

ఆశియా విభాగాల మధ్య సాంస్కృతిక పోరాటం జరిగి - కొత్త పోకడలు జెండా ఎగురవేసి తీరుతాయి. వీటిని శ్రుతిమించి రాగానపడకుండా - మతం - పార్టీని మ్రింగివేయకుండా కాపాడగలవాడు మిహాయిల్ గార్బచేవ్ ఒక్కడేనన్నది సోవియట్ కమ్యూనిస్టు పార్టీలోని వివిధ వర్గాలకు అవగతమైపోయింది - పెరిస్త్రోయ్‌కాలో కొన్ని లోపాలున్నాయని శ్రీ గార్బచేవ్ కూడా అంగీకరించారు - కాని యీ విజయం కూడా దాని కారణంగానే అని అందరికీ తెలుసు. [16-7-'90]

మరదలా! మరదలా!!

— ఆకుమళ్ళ పద్మరాజ్యలక్ష్మి



వాతావరణం ఆహ్లాదంగా ఉంది. చల్లని సాయంకాలమది.

పాతకాలం నాటి ఆ ఇల్లు విశాలంగా ఉంది. ఇంటి బయట వాకిలికి ఇరువైపులా కాంపౌండ్‌లో నే రెండు పెద్ద అరుగులు ఉన్నాయి.

ఒక అరుగుపై ఒక బక్క పల్చని వ్యక్తి కూర్చుని ఉన్నాడు. అతని వయసు పాతికకీ, ముప్ఫయ్‌కి మధ్యలో ఉంటుంది. గాలి వీస్తే పడిపోయేలా ఉన్నాడతను. అతని ముందు నేల మీద ఓ పదిమంది ఆడపిల్లలు వీణలు వళ్ళో పెట్టుకుని ఉన్నారు. అతడు తొడపై తాళం వేస్తూ పాడుతూంటే వాళ్ళు వాయిస్తున్నారు.

భర్త ఆ ఆడపిల్లల దగ్గర ఏమైనా వెర్రివేషాలేస్తాడేమోనని భార్య అభరణమ్మ బియ్యం చెరుగుతూ ఆయన్ని ఓరకంట గమనిస్తోంది. ఆవిడ ఆయనకి డబుల్ ఉంది.

గగనమేఘం భార్యకి ఎంతైనా దడుస్తాడు

రెండో అరుగుపై అండర్‌వేర్ తప్ప వంటి మీద మరేమీలేని ఆరేళ్ల పిల్ల వెల్లకిలా పడుకునే కాలుపై కాలు వేసుకుని; చందమామని తలక్రిందులుగా పట్టుకుని అందులోని కథని బిగ్గరగా చదువుతోంది.

"ఒక ఊర్లో ఒక రాజు. ఏడుమంది పిల్లవాండ్లు. తాయిలం కొనుక్కుంటూంటే అబ్బయింది...."

"పాపా! వీచికా! అరవద్దమ్మా! నాకు క్లాసుంది" అన్నాడు కూతుర్ని ఉద్దేశించి మృదువుగా.

భార్య చేటతో బైటికొచ్చి "ఏమిటిట అరిస్తే?" అంది ఒక కాలు ముందుకు చాచి, నడుముపై చేయి పెట్టుకుని.

"అవును. ఏమిటిట అరిస్తే? ఏమీ లేదు. అరవచ్చు" అనేసి తిరిగి పాఠం చెప్పడంలో మునిగిపోయాడు.

వీచిక మెల్లగా లేచి వచ్చి కళ్లు మూసుకుని ఆనందంగా వీణ వాయిస్తూన్న ఆ ఆడపిల్లల జడల రిబ్బన్లన్నీ తండ్రి షేవింగ్ బాక్స్ నుంచి తీసిన బ్లేడుతో కట్ చేసి తీసుకుని ఇంట్లో కెళ్ళి తల్లికి చూపింది.

"అమ్మా! చూడు. ఈ రంగురంగుల రిబ్బన్లని నా బొమ్మలకు అతికిస్తాను."

"నా తల్లే, నా బంగారే"

అభరణ కూతుర్ని ఎత్తుకుని ముద్దులాడింది. కూతురేం చేసినా ఆవిడకి ముద్దే. కూతురిపై ఈగ వాలినా ఆమె సహించలేదు

ఇంతలో పిల్లల్ని పంపించేసి గగనమేఘం లోనికొస్తూ అన్నాడు–

"తప్పమ్మా! అలా వాళ్ల రిబ్బన్లని కత్తిరిస్తే వాళ్లకి కోపం రాదూ?"

"పిల్లముండని ప్రతిదానికీ తప్పు పడతారేం?మీరు చిన్నప్పుడు చుట్టుప్రక్కల ఇళ్లవారిని ఎంత సతాయించలేదు? ఉన్న ఒక్కగానొక్క పిల్లని అనుక్షణమూ దండిస్తారేం?"

"అవును. ఎందుకు దండించాలి? కూడదు కదా?" అంటూ స్టూడెంట్స్ పెట్టి పోయిన పుస్తకాల్లో క్రొత్త సంగీతం పాఠాలు వ్రాయడానికి ఉపక్రమించాడు.

"బంగారూ! ఉదయం స్కూలుకి వెళ్లేటప్పుడు ఏం తాయిలాలు తీసికెళ్తావు?" అనడిగింది కూతుర్ని.

"అమ్మా! నాకు పాకం పప్పులు, బజ్జీలు కావాలి" అంది వీచిక.

ఆ పిల్లకి తల్లిని 'అమ్మి' అని, తండ్రిని 'నాన్నీ' అని అనడం అలవాటు.

"నా తల్లే, నా కొండే, అలాగే"

ఆవి వ   ో వ ఏ ఆభరణమ్మ.

వీచికకి తల్లిదండ్రుల పోలికలు సమంగా వచ్చాయి. తండ్రికి లాంటి పెద్దకళ్ళు, తల్లికి లాంటి చక్కటి ముక్కు ఉన్నాయి. అంతేకాక తండ్రికిలాంటి కొద్దిపాటి మెతకదనంతో పాటు అవసరమైతే అనుకున్నది సాధించగల తల్లి గయ్యాళితనం కూడ ఉంది. ఒక్కొక్కసారి తల్లి అలుసు చూసుకుని తండ్రి మీదికి కూడ విపరీతంగా విజృంభిస్తుంది

మరుసటి రోజు ఆభరణమ్మ కూతురికి స్నానం చేయించి నీలం ఫ్రాకు వేసింది. రెండు జడలు వేసి నీలం రిబ్బన్లతో పైకి కట్టింది. దిష్టి తగలకుండా దిష్టిచుక్క పెట్టింది. ఫ్రాక్ జేబుల్లోనూ, బేగ్‌లోనూ తాయిలాలు కుక్కింది

"అది చదువుకోవడానికా, తినడానికా స్కూల్‌కి వెళ్ళేది?" అన్నవాడల్లా గగనమేఘం భార్య కళ్ళెర్ర జేయడంతో నోరు మూసుకున్నాడు.

ఆభరణమ్మ కూతురికి లెక్కలేనన్ని ముద్దులు పెట్టి స్కూల్‌కి సాగనంపింది.

అరగంట తర్వాత గగనమేఘం దొడ్లోకెళ్ళి చెట్లకు పాదు చేస్తుంటే అతడిపై మిరపకాయలు టపటపా పడ్డాయి. తలెత్తి చూస్తే మేడపై కూర్చుని బజ్జీలు తింటూన్న కూతురు కనిపించింది.

భార్యని పిల్చుకు వచ్చి చూపించాడు.

"మనము రోజూ స్కూల్‌కి వెళ్తుందనే అనుకుంటున్నాము. చూడు, స్కూల్ ఎగ్గొట్టి తాయిలాలు తింటూంది" అన్నాడు.

ఇద్దరూ మేడ ఎక్కి కూతుర్ని సమీపించారు.

ఆభరణమ్మ భర్తని మాట్లాడనివ్వక, కూతుర్ని ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని "బేబీ! నీకు స్కూల్‌కి వెళ్ళబుద్ధి కావడం లేదా?" అంది

వీచిక బోరున ఏడుస్తూ "నాకు స్కూల్‌కి వెళ్ళబుద్ధి కావడం లేదు. బావల్ని చూడబుద్ధి వేస్తోంది" అంది.

మరుసటి రోజే భార్య ఆజ్ఞ మేరకు గగనమేఘం కూతుర్ని తీసుకుని అక్కగారి ఊరెళ్ళాడు.

* * * *

అత్తమామలు, బావలు తన అందాన్ని ప్రశంసిస్తుంటే వీచికకి ఎంతైనా సంతోషం వేసింది.

"నా భార్య విపరీతమైన గారాబం వల్ల వీచిక మాట వినటం లేదు. ఇక్కడుంటే రవి, చెందూలతో పాటు చదువుకుంటుందేమోనని ఆశ" అన్నాడు గగనమేఘం.

"అయ్యో! దానికేం తమ్ముడూ! ఇంట్లో ఆడపిల్ల లేక ఇంటికి కళే లేదు. వీచిక ఉంటే అంతకంటే ఏం కావాలి?" అంది అతని అక్క రణధీరమ్మ.

గగనమేఘం వీచికని రవి, చెందూల కాన్వెంట్‌లో చేర్పించి ఊరెళ్ళిపోయాడు. కూతురి కోరిక కాదనలేక పంపించిందే కానీ తన భార్య మనసు ఎంత వెలితిగా ఉంటుందో అతనూహించగలడు.

* * * *

"ఎందుకొచ్చావు మా ఊరికి?" అన్నాడు రవి చందన్ వీచికతో.

"నిన్ను, మీ తమ్ముడిని చూడబుద్ధి వేసి వ...ను" అంది సిగ్గుగా.

"ఏడ్వలేకపోయావు" అన్నాడు.

చంద్రమోహన్ వచ్చి వీచిక ప్రక్కనే కూర్చుని, స్నేహంగా ఆమె భుజంపై చేయి వేసి "వీచికా! మా అన్న ఎవరితోనైనా అలాగే మాట్లాడతాడు. నువ్వు బాధ పడవద్దు" అన్నాడు.

"మరి నువ్వు కూడ అందరితో మీ అన్నలా మాట్లాడవా?" అంది.

"ఊఁహూఁ. నాకు భయం."

"మరి మీ అన్నకి లేదా ఆ భయం?"

"మా అన్న అంటేనే అందరికీ భయం."

"అలాగా? మీ అన్నయ్య చాలా గొప్పవాడేమో కదా?" అంది దూరంగా ఉన్న రవిని అబ్బురంగా చూస్తూ.

"అవును మేము మీ ఊరికి వచ్చినపుడు నీవు మమ్మల్ని బాగా ఆడించుకున్నావు. ఇప్పుడు మేము కూడ నిన్ను బాగా ఆడించుకుంటాములే. దిగులు పడకు"

"మీతో ఆడుకోబుద్ధి వేసే అమ్మిని వదిలి వచ్చాను"

"పాచికా! పాచికా!" అంటూ విసురుగా వచ్చాడక్కడికి రవి

ఇద్దరూ భయంగా చూశారు.

"పిలుస్తుంటే పలకవేం? చెవుడా నీకు?" కోపంగా అన్నాడు రవి వీచికతో.

"తన పేరు పాచిక కాదు వీచిక అన్నయ్యా!" అన్నాడు చెందూ.

"ఏదో ఒకటి వెళ్ళి ఇద్దరూ నా బూట్లు పాలిష్ వేయండి".

ఇద్దరూ కథలు చెప్పుకుంటూ రవి బూట్లు పాలిష్ చేశారు.

అలా మొదలైంది వాళ్ళిద్దరూ అతనికి సేవలు చేయటం రోజూ ముగ్గురూ సైకిల్‌పై వెళతారు స్కూల్‌కి. రవి తొక్కుతుంటే వెనుక చెందూ, ముందు మరో చిన్న సీటుపై వీచిక కూర్చుంటారు ఆ తీసికెళ్ళినంతసేపూ వాళ్ళని క్రింద పడేస్తానని బెదిరిస్తాడు. సైకిల్‌ని వంకర టింకరగా పోనిస్తూ హడలగొడ్తాడు. వాళ్ళు బిక్క చచ్చిపోతూంటే పగలబడి నవ్వుతాడు. చెందూ, వీచిక గుండెలర చేత పట్టుకుని కూర్చుంటారు. క్రికెట్‌లో అతడే ఎప్పుడూ బ్యాటింగ్. చెందూ, వీచికలకి ఎప్పుడూ బౌలింగే గతి. వాళ్ళకి బ్యాటివ్వనే ఇవ్వడు చివరికిద్దరూ ధైర్యం చేసి తామూ బ్యాటింగ్ చేస్తామని అడుగుతే తమ్ముడి మోకాళ్ళపై బ్యాట్‌తో కొట్టాడు. వీచిక జడలు లాగాడు

* * * * *

ఒక రోజు రాత్రి ఎప్పటిలాగే చెందూ, వీచిక కథలు చెప్పుకుంటూనే నిద్రపోయారు. వీచికకి అప్పుడప్పుడూ పరుపు తడిపే అలవాటుంది. ఆ రోజు పరుపు తడిపేసింది. తెలిస్తే అరుస్తారని ఉదయం ఏడైనా లేవలేదు అలాగే పడుకుండి పోయింది ఆమె తన బట్టలని తడిపి ఉండడం కూడ చెందూ గమనించుకోలేదు లేచి ముఖం కడుక్కోవడానికి బాత్రూంకెళ్ళాడు

ఆవలించకుండానే వ్రేళ్ళు లెక్కపెట్టే రవి ఇంకా పడుకుని ఉన్న వీచిక దగ్గరికొచ్చి, విషయం గ్రహించి "ఛీ, ఛీ" అన్నాడు ముఖం చిట్లిస్తూ

కెనడాలో రాజ్‌కపూర్!



సుప్రసిద్ధ హిందీ చలన చిత్ర నటుడు కీర్తిశేషులు రాజ్‌కపూర్ విగ్రహాన్ని కెనడాలో ఆవిష్కరిస్తున్నారట. కెనడాలోని టొరొంటోలో నిర్వహింపబడే వివిధ భాషల అంతర్జాతీయ చలన చిత్రోత్సవం సందర్భంగా రాజ్‌కపూర్ విగ్రహావిష్కరణ జరుగుతోంది.

20 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాన్ని కెనడా అంతర్జాతీయ బహు భాషల చలన చిత్రోత్సవ డైరెక్టరేట్, కెనడా ఆసియన్ మీడియా ప్రచురణలు, ప్రచార సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయట. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని మన దేశ చలన చిత్ర నటుడి విగ్రహాన్ని ఆవిష్కరించి సంస్మరించుకోవాలనుకున్న కెనడా వారి ప్రయత్నం ఎంతైనా ప్రశంసనీయం. ఈ కార్యక్రమంలో మన తెలుగు చిత్ర నటులు శారద, అక్కినేని నాగేశ్వరరావు, కమల్ హాసన్, జయప్రద తదితరులు పాల్గొంటున్నారు.

వీచికకి ఏం చేయాలో తోచలేదు.

"ఇలాంటివి మా ఇంటా వంటా లేవు. అందరికీ చెబుతానుండు" అన్నాడు.

అమాంతం అతని కాళ్లపై పడి "నన్ను రక్షించు బావా!" అంది చందమామ కథలు గుర్తు తెచ్చుకుని.

తటాలున వెనక్కి జరిగి, ముక్కు మూసుకుని "దూరం, దూరం" అన్నాడు.

"ఎవరికీ చెప్పకు చెందూ అన్నయ్యా!" అంది.

"అదేం పిలుపు? ఉండు. ఇప్పుడే అందరికీ చెబుతాను" అంటూ హాల్లోకెళ్లి "మమ్మీ! డాడీ ఇలా రండి. ఓ విషయం చెబుతాను" అని గట్టిగా అరిచాడు.

చెందూ కూడ తల్లిదండ్రులతో ఆశ్చర్యంగా వచ్చాడు.

"మీరు చెందూ మంచివాడనుకుంటున్నారా? ఈ రోజు వాడు చేసిన వెధవ పని చూడండి. పరుపు తడిపేశాడు. పాపం, ఆ పిల్ల దాని గౌను కూడ తడిసిపోయింది".

వీచిక నక్కి చూస్తుందల్లా వచ్చి, చెందూని సమీపించి, అతన్ని ముక్కుతో ఓసారి పీల్చి, చప్పున దూరం వెళుతూ "అవును చెందూ! నీ దగ్గర వాసన వేస్తూంది" అంది.

తల్లిదండ్రులు చెందూని బాగా చివాట్లు వేస్తే చెందూ ఇంకెప్పుడూ అలాంటి పని చేయనని మరీ మరీ చెబుతూ క్షమార్పణలు కోరాడు.

వీచిక రవిని వంటరిగా కలుసుకుని రక్షించినందుకు "థాంక్స్ రవీ!" అంది.

"శరణన్న వారిని రక్షించక పోవడం నా డిక్షనరీలో లేదు"

"చందమామ కథల్లో దేవుడు కూడ అంతే. నీకన్నీ దేవుడి బుద్ధులే రవీ!"

"రవీ ఏమిటి? నీకంటే పెద్దవాడిని పేరు పెట్టి పిలుస్తావా?"

"మరి? పోనీ, ఊరు పెట్టి పిలవనా? విశాఖపట్నం అననా?"

"ఛట్. బావా అను"

"అలాగే. నీకు కోపం వస్తుందేమోనని అలా పిలవడం లేదు. ఇక నుంచీ అలానే పిలుస్తాన్లే. పోనీ 'భగవంతుడూ!' అననా?"

"చీరేస్తాను నాలుకని. బావా అని అఘోరించు. భగవంతుడిననే భక్తి భావం మనసులో ఉంటే చాలు".

"అలాగే బావా!" అంది చేతులు జోడించి భక్తిగా

"పర్లేదు. నీలో వృద్ధిలోకొచ్చే లక్షణాలు కనిపిస్తున్నాయి. బాగుపడతావ్లే. నా ధ్యానం చేసుకో" అని వెళ్లిపోయాడు.

వీచిక భక్తిగా అతడు నిల్చుండిన చోటుని వంగి కళ్లకద్దుకుంటూండగా చెందూ పకాపకా నవ్వుతూ వచ్చి "నీవే పరుపు తడిపి నాపై చెబుతావా?" అన్నాడు.

"భయం వేసి చెప్పలేదు చెందూ! నీకు పరుపు తడిపింది నేనేనని తెలుసా?" అంది ఆశ్చర్యంగా.

మరదలా! మరదలా!

"లక్షణంగా తెలుసు"

"మరి అత్తయ్యకీ, మామయ్యకీ చెప్పలేదే?"

"నాకు నిన్ను బాధపెట్టడం ఇష్టం లేదు. నీవంటే నాకిష్టం. నువ్వెప్పుడూ సంతోషంగా ఉంటే నాకు బావుంటుంది"

ఒక బావ అలా రక్షిస్తే మరో బావ ఇలా రక్షించాడు.

"నేనంటే ఇష్టమా? ఎందుకని?" అంది

"ఇష్టమా? అది ఇష్టం కూడ కాదు. ఆరాధన చందమామ కథల్లో భక్తులు దేవతని ఆరాధిస్తారే, అటువంటిది. నీవు నా దేవతవి. నేను నీ భక్తుడిని నిన్ను మనసులో ధ్యానిస్తుంటే నాకెక్కడ లేని ధైర్యమూ వస్తుంది"

వీచికకి నోట మాట రాలేదు. ఒక బావ తనని భక్తురాలిగా చేసుకుంటే మరో బావ తనకే భక్తుడయ్యాడు.

పూజా తల్లి అవాక్కు

పూజా తన బాయ్ ఫ్రెండ్‌తో బెడ్‌రూంలో వుండగా తల్లి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుందట. ఇదేంపని అని కూతుర్ని నానా చీవాట్లు వేసింది తల్లి ప్రోతిమా బేడీ. నువ్వు యిదివరకల్లా చేసిందే నేను యిప్పుడు చేస్తున్నా తప్పేంటి అని పూజా అనేప్పటికి తల్లి అవాక్కయిపోయింది. పోదూ మరి!

* * * * *

ఆభరణమ్మ నెలకోసారి వచ్చి కూతుర్ని చూసి వెళుతూంది. కాలం గడుస్తూండగా వీచిక పెద్దమనిషయింది. ఆభరణమ్మ కూతుర్ని కొద్ది కాలం తన దగ్గరే ఉంచుకుంటానని పిల్చుకుపోయింది. చిన్నప్పటి నుంచీ దూరంగా వున్న తల్లి ప్రేమని వదులుకో లేక వీచిక నాలుగేళ్లు తల్లి దగ్గరే ఉండిపోయింది. ఈ నాలుగేళ్లూ వీచికలో మానసికంగానూ, శారీరకంగానూ చాలా మార్పులొచ్చాయి. బంగారు తీవెలా తయారయింది.

సన్నటి పొడవైన విగ్రహం ఆమెది. పెద్ద కళ్లు, చక్కటి ముక్కు, వత్తుగా ఉండే పొడవైన నల్లని వెంట్రుకలు, ఛామన ఛాయ కంటే ఎక్కువ, తెలుపు కంటే తక్కువ అయిన శరీర ఛాయ.... ఇవీ ఆమెకు అందచందాలు. మాట్లాడితే వీణ మీటినట్టే ఉంటుంది.

తండ్రిలా పాడటం, తల్లిలా కథలు వ్రాయటం నేర్చుకుంది.

తల్లి గారాబంలో మునిగి తేలుతున్నా వీచిక ఏ క్షణమూ భగవంతుడిని గానీ, భక్తుడినీ గానీ మరిచిపోలేదు.

చెందూ భక్తితో ఉత్తరాలు వ్రాసేవాడు. బదులిచ్చేది. వారి కలం స్నేహం ఆ నాలుగేళ్లలో ఎప్పుడూ ఆగిపోలేదు.

ఒకసారి చెందూ తను, రవి తీయించుకున్న ఫోటోలు పంపాడు. ఆ ఫోటోలు ఎంత చూసినా వీచికకి తనివి తీరలేదు. కొద్దిసేపు రవి ప్రక్కన, కొద్దిసేపు చెందూ ప్రక్కన తనని ఊహించుకుంది. రెండు ఊహలు బావున్నాయి. తనకి ఎవరంటే ఎక్కువ ఇష్టమో తెలడంలేదు. వాళ్లిద్దరిలో మాత్రం చెందూకే తనంటే ఎక్కువ ఇష్టం. రవికి కొంచెం ఇష్టం అంతే.

మళ్లీ తల్లితో చెప్పింది- "అమ్మా! నాకు బావల్ని చూడ బుద్ధవుతోంది వెళ్తాను".

కూతురి మాటకు ఎదురుందా? ఆభరణమ్మ భర్తను గదిమి కూతుర్ని తీసుకు వెళ్లేలా చేసింది. ముందుగానే లెటర్ వ్రాయటం వల్ల చెందూ వచ్చి రిసీవ్ చేసుకున్నాడు. చెందూ మానసికంగా అప్పుడెంతో ఇప్పుడూ అంతే. అదే చిరునవ్వు, అదే స్నేహభావం.

"ఈ నాలుగేళ్లలో నేను ఏ క్షణమూ నిన్ను మరిచిపోలేదు తెలుసా?" అన్నాడు.

"మీ అన్నయ్య కూడానా?" అంది ఆత్రుతగా.

"వాడికసలు నువ్వు గుర్తే లేవు. ఇప్పుడు వాడికి చాలామంది గర్ల్ ఫ్రెండ్స్ ఉన్నారు" అన్నాడు.

వీచికకి చాలా బాధవేసింది

"వాళ్లంతా ఎవరు? వాళ్లకి నాలాగే సంగీతం వచ్చా?"

"కాదు వాడితోపాటు మెడిసిన్ చదువుతున్నారు"

వీచికకి ఈర్ష్యగా అనిపించింది.

"నేను వ్రాసిన కథలు పంపించానే, చదివావా? మీ అన్నయ్య కూడ చదివాడా?"

"నేను రావడం కాస్త ఆలస్యమై ఉంటే చింపి పారేసే ప్రయత్నంలో ఉండినాడు. ఎలాగో గుంజుకున్నాను చాలా బావున్నాయి. నీలో అంత ప్రతిభ ఉందని నాకు తెలియదు. చాలా బావున్నాయి ఆ కథలు. అంత తెలివి ఉన్న దానివిగా కనిపించవు పైకి. నేనే పత్రికలకి పంపాను నీ కథల్ని. నెలపైనే అయింది. ఇంకా రిప్లై రాలేదు. ప్రచురితమైతే రచయిత్రిగా నీకు పేరొస్తుంది. నువ్వో గొప్ప రచయిత్రివి అవాలని నీ భక్తుడిగా నా ఆకాంక్ష".

"నీ ప్రేమలో వెయ్యో వంతుండినా మీ అన్న కూడ నీలాగే నా భక్తుడయ్యే వాడు" అనుకుంది మనసులో.

రవిని చూసిం తర్వాత నిరాశ నామరూపాల్లేకుండా పోయింది. తనని చూస్తూనే మొదట అసలే పెద్దవైన కళ్లు మరీ పెద్దవి చేసి ఆశ్చర్యంగా చూశాడు.

"ఈ పిల్ల ఆ పిల్లేనా? బాప్రే.... నాలుగేళ్లకే

ఎంత మారిపోయింది?" అన్నాడు.

నిజానికి అతనిలో కూడ నాలుగేళ్లలోనే చాలా మార్పు వచ్చింది. పచ్చగా ఉండే అతని ఛాయ తెలుపుకి తిరిగింది. చాలా పొడవయ్యాడు. ఇంకాస్త వళ్ళు చేశాడు. హెయిర్ స్టైలే మారిపోయింది. ఆ ఆజానుబాహుని మగసిరితో కూడిన స్ర్తీకి మించిన అందాన్ని చూస్తే ఏ స్త్రీ చెక్కిళ్లలోనైనా గులాబులు ఇట్టే పూస్తాయి. నిల్చుంటే వాళ్లమ్మ మాట్లాడేటపుడంతా తల బాగా ఎత్తి మాట్లాడుతుంది.

వీచిక చిన్నప్పటిలా అతనితో కొద్దిగా కూడ మాట్లాడలేక పోయింది. చెందూతోపాటు చెందూ రూములోకెళ్లి పోయింది.

అది మొదలు తారస పడినపుడంతా అతని చూపులు తనని తదేకంగా వెంటాడ్డం గమనించింది.

ఒక రోజు సోఫాలో కూర్చుని టి. వి. చూస్తుంటే వచ్చి ప్రక్కనే ఆనుకుని కూర్చున్నాడు.

సిగ్గు ముంచుకొచ్చింది. తల వంగిపోయింది.

"నన్ను చూస్తే ఎందుకలా అష్ట వంకర్లు తిరుగుతావు? నిన్నేమీ కొరుక్కు తిననులే. ఫ్రీగా ఉండు".

గులాబులు పూచిన చెక్కిళ్లతో వెళ్లిపోతూంటే కాలు అడ్డంగా చాపాడు. తట్టుకుని సోఫాలో దభీల్మున పడింది.

"చిన్నప్పుడు వద్దన్నా కథలు చెప్పి ప్రాణాలు తీసేదానివి. ఇప్పుడసలు నోరే విప్పవే?"

గొంతు పెగుల్చుకుని అంది- "నువ్వు కూడ చిన్నప్పుడు సరిగా మాట్లాడే వాడివి కాదు. తిట్టి కొట్టేవాడివి.... ఇప్పుడు నేను మాట్లాడకున్నా మాట్లాడుతున్నావు. అప్పుడేమైనా తప్పులు చేస్తుండేదాన్నా?" అనడిగింది.

"ఊఁహూ. అందుకని కాదు. అప్పుడేమో చిన్నపిల్లవి. అందుకే మాట్లాడేవాడిని కాను?"

"మరి ఇప్పుడో?"

"పెద్దయ్యావుగా?"

"అయితే?"

"ఏం చెయ్యాను మతిపోతూంటే?"

చప్పున లేచి వెళ్ళిపోయింది వీచిక. చెందూతో జరిగింది చెప్పింది.

చెందూ ఫక్కున నవ్వి "నిజంగా నాక్కూడ ఆశ్చర్యంగా ఉంది. ఏది ఏమైనా ఇప్పుడు నువ్వు అన్నయ్యని బాగా ఆకర్షిస్తున్నావు" అన్నాడు.

ఒకరోజు చెందూ, వీచిక కథలు చెప్పుకుంటున్నారు. రవి తన రూములో చదువు కుంటున్నాడు. కరెంటుపోతే కేండిల్ తెచ్చి పెట్టమని రవి తమ్ముడిని కేకేశాడు. చెందూ కేండిల్‌ని వీచికకిచ్చి పంపాడు.

కేండిల్ ఇస్తూంటే "నువ్వొచ్చావ్? నీ భక్తుడికి కాళ్ళు పడిపోయాయటనా?" అన్నాడు.

బదులివ్వక వెళ్లిపోతుందల్లా టీపాయ్ తట్టుకుని అతనిపైపడిపోయింది.

చప్పున పొదివి పట్టుకుని "నెమ్మది, నెమ్మది" అన్నాడు ఆసరా ఇస్తూ.

లేచి వెళ్లబోయింది.

ఆ చీకటి, ఆ ఏకాంతం, మెత్తగా తగిలిన ఆ నాజూకు శరీరం, చిన్న పిల్లకదా, ఒక్కసారి... ఏమిటీ అన్న భావన... అన్నీ అతన్ని రెచ్చగొట్టాయి. రెండు చేతులతో ముఖాన్ని దగ్గరికి తీసుకుని పెదవులకి ప్రక్కగా చెక్కిలిపై ముద్దు పెట్టుకున్నాడు. వదిలేశాడు.

రివ్వున పరిగెత్తుకుంటూ వచ్చిన వీచికని అడిగాడు చెందూ-


"అన్నయ్య నీ భక్తుడైపోయాడా?"

"లేదు. నేనే భక్తురాలినని మరోసారి నిరూపించాడు. ఆ స్వామి లీలలే అనిర్వచనీయం" అంది అరమోడ్పు కనులతో పరవశంగా.

★ ★ ★ ★ ★

వీచిక తనని పెళ్లి చేసుకోవలసిందిగా రవికి చెందూతో చెప్పించింది.

రవి ఇంతెత్తున ఎగిరి పడ్డాడు. తనకి ఆమె అంటే



ఇష్టమేలేదు పొమ్మన్నాడు.

వీచికకంటే ముందు చెందూ కృంగిపోయాడు.

రవి వీచికని తప్పుకు తప్పుకు తిరిగేవాడు.

ఎందుకలా చేస్తున్నావని చెందూ అడిగితే వీచికకి వినిపించేలా "ఆ పిల్లంటే నా కసహ్యం" అన్నాడు.

వీచిక ముఖం పాలిపోయింది.

షాక్‌మీద షాక్‌లాగ తల్లికి సీరియస్‌గా ఉందని అప్పుడే టెలిగ్రామ్ వచ్చింది.

చెందూ వీచికని పిల్చుకుపోయాడు.

★ ★ ★ ★ ★ ★

ఆభరణమ్మ మంచంలో స్పృహలేని స్థితిలో పడి ఉంది. ఆమెకి సమీపంలో కూర్చుని గగనమేఘం ఆడదానిలా రోదిస్తున్నాడు.

అతి కష్టంపై ఆభరణమ్మ కూతుర్ని దగ్గరికి తీసుకుని మాట్లాడటానికి ప్రయత్నించింది. విఫలురాలైంది.

చెందూకి కూడ ఆమె పరిస్థితి కన్నీరు తెప్పించింది.

కాసేపటికేరవి కూడ తల్లిదండ్రులతో వచ్చాడు. రవి ఆమెను పరీక్షించాడు.

గగనమేఘాన్ని చాటుకి తీసుకు పోయి "అత్తయ్య మరోవారంకంటే బ్రతకదు మామయ్యా!" అన్నాడు.

గగనమేఘం వలవలా ఏడుస్తూ "అవును బాబూ! ఇక్కడి డాక్టర్లు కూడ అదే అన్నారు. నేనూ ఇంత విషం మ్రింగి దానితోపాటే పోతే బావుంటుంది" అన్నాడు.

"పోయేవాళ్లందరితోనూ మనమూ పోతామా మామయ్యా? ఈ చివరి రోజుల్లో మీరామె దగ్గర ఏడ్వకుండా ఆమె ప్రశాంతంగా పోయేలా చూడండి. అత్తయ్య కోరికలన్నీ కనుక్కుని తీర్చేయండి" అన్నాడు.

గగనమేఘం భార్యని అడిగితే తనకూతురు రవిని ఇష్టపడుతోన్న విషయం తనకి తెలుసునని, రవి తన కూతుర్ని పెళ్లి చేసుకోవాలని కోరింది.

రవి ఇరకాటంలో పడ్డాడు.

అతనికి వీచికని పెళ్లి చేసుకునే ఉద్దేశం ఎప్పుడూ లేదు. ఆమె అందం చూసి కాస్త మోహితుడయ్యాడంతే.

చివరికి చేసుకోవడానికేనిర్ణయించుకున్నాడు.

ఈవిడెలాగూ వారం రోజుల్లో పోతుంది కదా, ఆవిడ తృప్తి కోసం మెడలో తాళికట్టి, ఆవిడ పోతూనే మళ్లీ త్రెంచేస్తే సరి. తర్వాత చెందూని చేసుకోమంటే సరిపోతుంది.

అలా ఆలోచించి అంగీకారం తెలిపాడు.

పెద్దలందరి ముందూ వీచిక మెడలో మూడుముళ్లు వేశాడు.

★ ★ ★ ★ ★ ★

రేపో, మాపో పోతూన్న తల్లిపై పడి గుండెలు

పగిలేలా ఏడుస్తున్న వీచికని చూస్తే అతనికి నిజంగానే జాలివేసింది. అక్కున చేర్చుకుని కన్నీళ్లు తుడిచాడు.

ఆవిడ ఎంత త్వరగా పోతుందా, తెగత్రెంపులు చేసుకుందామా అని ఎదురు చూస్తున్న రవి తలక్రిందులయ్యాడు.

ఆ ఊరి డాక్టర్ల ట్రీట్‌మెంట్‌తో కోలుకోని ఆభరణమ్మ అల్లుడిచ్చిన మందులతో వారం రోజుల్లో పోవాల్సింది పది రోజులైనా పోకపోవడమే కాక మంచంపై లేచి కూర్చోగల్గింది. మరో రెండు రోజుల్లో లేచి నడవడం మొదలుపెట్టింది. ఇంకో రెండు రోజుల్లో ఎప్పటిలా భర్తను నంజుకుతినడం మొదలుపెట్టింది.

అందరూ విభ్రాంతులయ్యారు.

"అమ్మాయిని కాపురానికి తీసుకుపో నాయనా!" అంది అల్లుడితో.

రవి జుట్టు పీక్కున్నాడు.

చేసేదిలేక వీచికని తీసుకు వెళ్తుంటే "అమ్మాయికి వైవాహిక జీవితం క్రొత్తకదా? కొద్ది రోజులు అమ్మాయి దగ్గరుండి వస్తాను" అని వెళ్లింది వాళ్లతో పాటు.

*   *   *   *   *   *

రవికి తల్లీ కూతుళ్ళపై పీకలదాకా కోపం ఉంది.

వీచికని తన రూములోనికి రావద్దని చెబితే ఆభరణమ్మ కూతుర్ని అదేపనిగా ముస్తాబుచేసి పంపించసాగింది.

రవి ఇంటికే రావడం మానుకున్నాడు. ఏ రెండు వారాలకో, మూడు వారాలకో వస్తాడు.

ఆభరణమ్మ ఎంతకీ తిరిగి రాకపోతే గగనమేఘం పిల్చుకు పోవడానికి వచ్చాడు.

"పిల్లముండ కడుపున ఓ కాయ కాయనీయండి వస్తాను" అంది.

గగనమేఘం వెళ్లిపోయాడు. అతడికి కూడ భార్యని తీసకెళ్లాలని లేదు. బ్రతికింది. అంతేచాలు. ఇప్పుడతడు సంగీతం పాఠాలు హాయిగా చెప్పుకోగల్గుతున్నాడు.

మరదలా! మరదలా!

"ఈవిడ బ్రతికి నన్ను చంపుతోంది. నేరకపోయి మందులిచ్చాను" నుదురు కొట్టుకునేవాడు రవి.

*   *   *   *   *   *

ఒక రోజు చెందూ రవితో అన్నాడు–

"అన్నయ్యా! నువ్విలా చేయటం ఏమీ బావో లేదు. నిన్ను నమ్ముకున్న అమ్మాయి జీవితాన్ని వ్యర్థం చేస్తావా? భర్తగా ఆమెకి న్యాయం చేకూర్చు."

"బావుంది ఇప్పుడేం అన్యాయం చేశాను తనకి?"

"ఆమెతో కాపురం చేయడం లేదు నువ్వు".

"చేస్తున్నాగా?"

"ఎక్కడ చేస్తున్నావు? నీకంతగా ఇష్టం లేకుంటే చెప్పు. నేనన్నా చేస్తాను వీచికతో కాపురం. పాపం, వీచిక తల్లి కావాలని అత్తయ్య పడుతున్న ఆరాటం చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది"

"ఆ పని చెయ్. పుణ్యముంటుంది"

"నిజంగానే అంటున్నావా ఆ మాట?"

"మనస్ఫూర్తిగా అంటున్నాను. ఇప్పుడే యాభైవేలు చెక్కు వ్రాసిస్తాను. ఇద్దరూ హనీమూన్‌కి వెళ్లిరండి"

"రాసివ్వు అయితే. వెళతాం"

రవి వ్రాసిచ్చాడు.

*   *   *   *   *   *   *

చెందూ, వీచిక వెళ్లిపోయే ప్రయత్నంలో ఉన్నారు.

వాళ్లేమి చెప్పి వెళ్తున్నారని రవి ఆభరణమ్మని అడిగితే "ఎవరో రచయితల్ని కలుసుకోవాలని ఊర్లు తిరిగి వస్తామని చెప్పారు" అంది.

రవి తల పంకించి తన గదిలోనికి వచ్చాడు. రవివి పేంటూ, షర్టూ వేసుకుని ఉన్న వీచిక నవ్వింది.

"మళ్లీ వచ్చేస్తూనే ఇచ్చేస్తాను. పరిగెత్తాలనుకుంటే బాగా పరిగెత్తవచ్చుని తీసుకుపోతున్నాను." అని చెప్పింది.

అతడు తన బట్టలు వేసుకున్నందుకు అరుస్తాడనుకుంటే అరవలేదు. పైగా కళ్లు పెద్దవిచేసి చూశాడు.

ఆ డ్రస్సు వీచికకి ఎంత బాగా నప్పిందో రవి పురుష హృదయానికేగానీ వీచికకి అర్థం కాలేదు.

అతడలా చూస్తుండగానే చెందూ వచ్చి వీచికని భుజాల చుట్టూ చేయివేసి పిల్చుకుపోయాడు.

రవి హృదయం ఆ దృశ్యం చూసి భగ్గుమంది. వాళ్లు మొదట బొంబేకి వెళ్తామనుకుంటూంటే విన్నాడు. వాళ్లు వెళ్లిం దగ్గర్నుంచీ రవి మనసు మనసులో లేదు.

ఇప్పుడు వాళ్లిద్దరూ ఏం చేస్తుంటారు? వీచికతో కాపురం చేయమని చెందూకి మనస్ఫూర్తిగా చెప్పాడు. వాళ్లు నిజంగా ఆ పనే చేస్తారేమో? అయ్యో! ఆ పిల్ల ఎంత బావుంది? తనుకదా ఆ పిల్లని చేసుకుంది? మరొకరి చేయి ఆ పిల్లపై పడితే తను సహించగలడా?


*   *   *   *   *   *

మనసు కోతిలాంటిదన్నారు. రవి విషయంలో అది నిజమైంది.

రవిలాంటి వాళ్లకి ఉన్న దానిలో ఆనందం కనిపించదు. సరికదా, వాళ్ల కి కావలసిందేమిటో కూడ అర్థం కాదు. ఏ వస్తువైనా చేయిదాటి పోయింతర్వాత అద్భుతంగా తోస్తుంది. అదే వస్తువు చేరువలో పడి మూలుగుతున్నప్పుడు దాన్ని కన్నెత్తి కూడ చూడరు.

వీళ్లకి ఉక్రోషం ఎక్కువ. అణకువ, వద్దిక, సహనంగా ఆలోచించడము చేతకావు. వీళ్లు గౌరవించేవారి సంఖ్య లిమిటెడ్‌గా ఉంటుంది. వీళ్లు పెద్ద పెద్ద విషయాలకి కూడ భయపడరు. కానీ చిన్న చిన్న వాటికే విపరీతంగా చిరాకు ఫీలవుతారు. తలనొప్పి తెచ్చుకుంటారు. వీళ్లకి కష్టాలు రాకుండా చూసుకునే ముందు జాగ్రత్త ఉండదు. కష్టాలొచ్చినా జెంబేలుపడని నిర్లక్ష్యం ఉంటుంది. అహంభావం వీళ్ల అణువణువులోనూ జీర్ణించుపోయి ఉంటుంది. తమ అజాగ్రత్తవల్లే పరిస్థితి విషమించినా వాళ్లా నిజాన్ని అంగీకరించరు.

వీళ్ళకి ఓటమి ఎప్పుడూ కలుగదు. అలాగే విజయం కూడ వీళ్ళని ఎప్పుడూ వరించదు. అయితే వీళ్ల స్వభావాన్ని అర్థం చేసుకుని ఎవరైనా ప్రక్కనుండి స్ఫూర్తినిస్తే మాత్రం అంచెలంచెలుగా ఎదిగిపోతారు. అంతటి డెవలప్‌మెంట్ చాలామటుకు ఇంకెవ్వరిలోనూ సాధ్యం కాదు. ఎందుకంటే వీళ్లలో అద్వితీయమైన శక్తి ఉంటుందిగానీ దాన్ని సరిగా ఉపయోగించుకునే సరియైన అవగాహన ఉండదు. కుదురుగా ఆలోచించే అలవాటు లేకపోవడం కూడ అందుకొక కారణం. వీళ్ళు చాలామందిని ఆకర్షిస్తారు. కానీ వీళ్ళచేత ఆకర్షించబడేవాళ్ళు అరుదుగా ఉంటారు. వీళ్ళకి ప్రేమైనా, ద్వేషమైనా విపరీతంగా ఉంటుంది. వీళ్ళకి సెల్ఫ్‌పిటీ అసలుండదు. ఓవర్ కాన్ఫిడెన్స్ బాగా ఉంటుంది. ఈ రకమైన మెంటాలిటీ వీళ్లకి వృద్ధాప్యం వచ్చినా ఒక పట్టాన పోదు. వీళ్లకి



సున్నితత్వము. స్పందించే గుణము బాగానే ఉంటాయి. ఒక్కొక్కసారి ఎవరూ చేయని మంచి పనులు కూడ వీళ్ళే చేస్తారు.

ఎంతటి కష్టాలొచ్చినా భయపడనివాళ్ళూ వీళ్ళే. అసలేమీ కాకున్నా జుట్టు పీక్కునేవాళ్ళూ వీళ్ళే.

ఏది ఏమైనా వీళ్ళు బ్రతికినంతకాలమూ రాయల్‌గా బ్రతుకుతారు.

* * * * *

రవి సిగరెట్‌పై సిగరెట్ కాల్చాడు. జాంపండులాంటి పిల్ల వళ్ళో వాలితే మూర్ఖంగా త్రోసేశాడు. ఇప్పుడది తమ్ముడికి దక్కింది. తనే ఇచ్చాడు. తనదైన దానిపై వాడు అధికారం సంపాదించకముందే తను దాన్ని తిరిగి చేజిక్కించుకోవాలి.

ఇక క్షణం కూడ ఆలస్యం చేయలేదు రవి. బొంబే వెళ్ళాడు. ఎపుడు బొంబే వెళ్ళినా చెందూ ఏ హోటల్‌లో దిగుతాడో రవికి తెలుసు. చెందూ లేడు. వీచిక ఒక్కతే ఉంది. బ్రెడ్డు నాక్కుంటుండింది. రవిని చూసి ఆశ్చర్య పోయింది. తర్వాత నవ్వి చెందూ ఏదో కొనుక్కు రావడానికి వెళ్ళాడని చెప్పింది. తాము మరుసటి రోజు నుంచీ కాపురం చేయబోతున్నామని చెప్పింది.

వళ్ళు చీరేస్తానంటూ నాలుగు తన్ని రవి వీచికని ఇంటికి తీసుకు వచ్చాడు. వాళ్ళు వచ్చిన కాసేపటికే చెందూ కూడా వచ్చాడు.

అన్నదమ్ము లిద్దరూ బాగా తగవు పడ్డారు. వీచిక తనదంటే తనదని కొట్టుకున్నారు.

అభరణమ్మ కలగజేసుకుని ఓ వప్పందం కుదిర్చింది. ఆ ఇద్దరిలో ఎవరు ముందుగా మూడు నెలల్లో సంగీతం నేర్చుకుని తన భర్తని మించిన సంగీత ప్రావీణ్యులవుతారో వారితోనే తన కూతురు కాపురం చేస్తుంది అని.

బావ లిద్దరూ గగనమేఘం దగ్గరి కెళ్తుంటే వీచిక ఇద్దరికీ బెస్టాఫ్‌లక్ చెప్పింది.

బావ లిద్దరూ మూడు నెలల్లో సంగీతం నేర్చుకుని చిక్కి సగమై వచ్చారు. ఇద్దరూ గెల్చారు.

అలా చాలా పోటీలు పెడితే ఇద్దరూ ప్రతి దానిలోనూ గెల్చారు.

చివరికి అభరణమ్మ నిట్టూర్చి అంది, "మా పల్లెలో తంగవేలు అనే డాన్స్ మేష్టారు ఇంట్లో ఓ అమ్మాయి ఉంది. ఇద్దరూ వెళ్ళి ఆ పిల్లని తీసుకురండి. తర్వాత చెబుతాను."

ఇద్దరూ వెంటనే అభరణమ్మ పుట్టిన ఊరికి వెళ్ళారు. తంగవేలు అనే డాన్స్ మేష్టారిల్లు కనుక్కున్నారు. ఆ ఇంట్లోని అమ్మాయిని చూసి నివ్వెర పోయారు.

ఆ అమ్మాయి అచ్చుగుద్దినట్టు వీచికలాగే ఉంది.

అభరణమ్మ వ్రాసిన ఉత్తరం చదివి తంగవేలు ఆ అమ్మాయిని వాళ్ళిద్దరితో పంపడానికి అంగీకరించాడు.

"మీరు మా అత్తకేమవుతారు?" అనడిగితే "మీ అత్తయ్య, మామయ్య, నేను... ముగ్గురమూ చిన్ననాటి స్నేహితులం" అని చెప్పాడు తంగవేలు.

ఆ అమ్మాయి పేరు 'విచిత్ర' అని తెలుసుకున్నారు. అన్నదమ్ములు విచిత్రని అత్త దగ్గరికి తీసుకువచ్చారు.

ఎవరికీ తెలియని నిజాలు బైట పెట్టింది అభరణమ్మ. వీచిక, విచిత్ర తనకు పుట్టిన కవల పిల్లలని, తను చిన్ననాటి స్నేహితుడు తంగవేలుకి సంతానం లేనందున తను ఒక బిడ్డని ఇచ్చేసిందని చెప్పింది.

వీచిక రవిని చేసుకుంది కనుక చెందూని విచిత్రని చేసుకోమంది.

వీచికా, విచిత్ర ఇద్దరూ ఒకేలా ఉండొచ్చు. కానీ నేను వీచికనే ప్రేమించాను. వీచికని మానసికంగా కాక, శరీరకంగా మాత్రమే ఇష్టపడిన అన్నయ్యని విచిత్రని చేసుకోమనండి. ఆ అమ్మాయి అంతా వీచికలాగే ఉంది కాబట్టి అంగీకరించమనండి" అన్నాడు చెందూ.

రవి ఇంతెత్తున ఎగిరి పడ్డాడు.

"నేనంత కామ పిశాచిలా తోస్తున్నానా నీకు? అలాంటివాడినే అయి ఉంటే పెళ్ళి చేసుకుని ఇన్నాళ్ళయినా వీచిక చిటికెన వ్రేలు కూడా ముట్టుకోకుండా ఉంటానా?

"పెళ్ళి చేసుకుని ఇన్నాళ్ళయినా చిటికెన వ్రేలు కూడ ముట్టుకోలేదు. కానీ పెళ్ళి చేసుకోకుండానే ముద్దు పెట్టుకున్నావు. చాలదా? ఎవరికి తెలియవురా అన్నయ్యా నీ లీలలు?"

"రేయ్ చందూ! నాకు కోపం తెప్పించకు: తర్వాత నువ్వే బాధ పడతావ్."

"అయితే ఏమంటా వన్నయ్యా?"

"నేను వీచికని పెళ్ళి చేసుకున్నాను. ఆమె నా భార్య. ఇంతవరకూ వచ్చాక నిజం చెప్పక పోవడం బావుండదు. నేను వీచికని చిన్నప్పుడే ప్రేమించాను. అయితే అది ప్రేమగా అప్పుడు తెలిసేది కాదు. పెద్దయింతర్వాత తెలిసినా అందరికీ చెప్పాలంటే చెప్పబుద్ధి కాలేదు. అదీగాక ఆ ప్రేమకి పెళ్ళే పర్యవసానమని తోచేదికాదు. ఊరికే ఇష్టపడేవాడిని. మీరు నన్ను పెళ్ళిలోకి దింపేసరికి నాకు బంధించినట్లయింది. ప్రేమ స్థానంలో నే కోపం వేసింది. అందుకే తనని సరిగా చూడలేదు.

ఇప్పుడు చెబుతున్నాను. వీచికని పెళ్ళి చేసుకున్నందుకు నాకెంతో సంతోషంగా ఉంది. ఆమెని మానసికంగా ఎంత ఆరాధించానో నాకంటే నాచేత్ భంగపడ్డ నాగర్ల ఫ్రెండ్సే బాగా చెప్పగలరు. నా వీచిక ఎవరి సొంతమూ కావడానికి వీల్లేదు"

చెందూ చెమర్చిన కళ్ళతో అన్నయ్యని కౌగలించుకున్నాడు.

"అన్నయ్యా! నిన్ను నీ మనసుని వెలికితీసేలా చేయాలనే నేను కూడ అనుకుంది. నువ్వు చేసుకోమన్నా నేను వీచికని చేసుకోను. మీ ఇద్దరి గురించి నేను చిన్నప్పుడే ఎన్నో కలలు కన్నాను. అందుకే నిన్ను వీచికకి భగవంతుడిని చేసి భక్తుడిగా మిగిలిపోయాను" అన్నాడు.

"అయితే చిన్నల్లుడూ! నీకు విచిత్రని చేసుకోవడం ఇష్టమేనా?" అంది అభరణమ్మ.

"అందుకు సందేహమెందు కత్తయ్యా?" అన్నాడు చెందూ విచిత్రవైపు నడుస్తూ.

"ఇలాముగిసింది ఈ బావల కథ" అంది రవి వాళ్ళమ్మ రణధీరమ్మ.

"అది బావల కథ కాదు. మరదలి కథ. ఈ మరదలేకదా బావలిద్దర్నీ మూడు చెరువుల నీళ్ళు త్రాగించింది?" అంది విచిత్ర వీచికని నవ్వుతూ చూస్తూ.

చెందూ గట్టిగా ఈలవేసి "వీచికా, నా దేవతా! దీనిపై ఓ కథ వ్రాయి" అన్నాడు.

"మరి టైటిలో?" అంది వీచిక.


"అవును. టైటిలో? అన్నయ్యా! నువ్వయినా చెప్పు"

డాక్టర్ రవిచందన్ భయపడుతూనే నిష్క్రమిస్తూ తల త్రిప్పి చెప్పాడు-

"మరదలా! మరదలా!"

O

జంతువులకు ఒబెరాయ్ డబ్బింగ్




సినిమాల్లో నటిస్తూనే అప్పుడప్పుడు సినిమా పాటలు పాడుతున్న సురేష్ ఒబెరాయ్‌కు అంతగా సినిమా అవకాశాలు లేకపోవటంతో డబ్బింగ్‌కు ఒప్పుకుంటున్నాడు. 'ఆజాద్ కి ఓర్' అనే చిత్రంలో జంతువుల మాటలు ఒబెరాయ్‌చేత పలికించారు. సినిమాల్లో ఛాన్సులు రాకపోతే ఏదో ఒకటి చెయ్యాలికదా? అందుకే దీనికి ఒప్పుకొని వుంటాడు!

భారత్‌కి టైటిల్: మార్టినాకి స్వప్న సాఫల్యం: భలే! వింబుల్డన్!

సరిగ్గా ఒక దశాబ్ది కాలం తరువాత భారతదేశానికి తిరిగి ఒక వింబుల్డన్ సింగిల్స్ టైటిల్ లభించింది. మనకు సంబంధించినంత వరకు యీ 104వ వింబుల్డన్ పోటీలు మరపురానివి. అలాగే యిదే వింబుల్డన్, ఈ పోటీల చరిత్రలో నే చిరస్మరణీయమైనది.

ఈసారి ఫ్రెంచ్ ఓపెన్‌లాగా మొదటి రౌండ్‌లో నే 'టాప్‌సీడ్స్' ఓడిపోకుండా యీ ఆటలని రక్తి కట్టించారు. అయితే స్త్రీల విభాగంలో మూడవ సీడ్ అయిన యుగస్లావియా అమ్మాయి 'మోనికాసెలెస్' క్వార్టర్ ఫైనల్స్‌లో నే ఓడిపోయింది. అలాగే తన రెండవ గ్రాండ్ శ్లామ్ టోర్నమెంట్‌లో ఆడుతున్న 'అమెరికన్ సెన్సేషన్' "జెన్నిఫర్ క్యాప్రియాతీ" స్టెఫీగ్రాఫ్ వలన తొందరగానే నిష్క్రమించవలసి వచ్చింది. ప్రస్తుతం 'ఫామ్' లేకపోయినా 'గాబ్రియేలా సబటిన' సెమీ ఫైనల్స్ వరకు చేరుకోగలిగినా అక్కడ మాత్రం మాజీ వరల్డ్ నం. 1 'మార్టినానవ్రతిలోవా'ను ఓడించలేక పోయింది. మరొక సెమీ ఫైనల్స్ 'అమెరికా'కి చెందిన 'జినాగారిసన్' గొప్ప సంచలనం సృష్టించగలిగింది. ఈమె మూడు సెట్లలో ఎవ్వరూ ఊహించని విధంగా వరల్డ్ నంబర్ వన్, గత రెండు సంవత్సరాలుగా వింబుల్డన్ ఛాంపియన్ అయిన, పశ్చిమ జర్మనీ (యునైటిడ్ జర్మనీ) కి చెందిన 'స్టెఫీగ్రాఫ్'ని ఓడించింది. ఇదే 'స్టెఫీ' మాటలలో చెప్పాలంటే 'డగ్లస్' చేతిలో 'మైక్ టైసన్' ఓటమిలాంటిది. 1978, 79, 82, 83, 84, 85, 86, 87 సంవత్సరాలలో వింబుల్డన్ టైటిల్ గెలిచిన మార్టినా యీసారి తన తొమ్మిదవ వింబుల్డన్ టైటిల్ కోసం ఫ్రెంచ్ ఓపెన్‌ను కూడా త్యాగం చేసి మరీ ప్రాక్టీస్ చేసింది. ఫైనల్స్‌కు తనను వరుసగా నాలుగుసార్లు ఓడించిన స్టెఫీ కాకుండా 'గారిసన్' రావడంతో 'మార్టినా' పని రొట్టె విరిగి నేతిలో పడ్డట్టయ్యింది. ఫైనల్స్‌లో మొట్టమొదటిసారిగా ఒక గ్రాండ్ శ్లామ్ పోటీ ఫైనల్స్ ఆడుతున్న జినా గారిసన్‌ని 6-4, 6-1 స్కోరుతో ఓడించి తన చిరకాల వాంఛను తీర్చుకుంది. 1930, 40 సంవత్సరాల మధ్య 8 సార్లు సింగిల్స్ టైటిల్ గెలుచుకొని రికార్డు సృష్టించిన 'హెలెన్ విల్స్ మూడీ' రికార్డును 'మార్టినా' తన పేర రాసుకుంది. అయితే ఈ విజయానికి ముఖ్య కారకురాలు తనకు ట్రైనింగ్ యిచ్చిన మాజీ టెన్నిస్ ఛాంపియన్ 'బిల్లీజీన్ కింగ్' అని అంటోంది మార్టినా.



సంచలనాలు

పురుషుల సింగిల్స్ విభాగంలో కూడా ఈసారి కొన్ని సంచలనాలు, అద్భుతాలు జరిగాయి. ఎప్పుడూ చిర్రుబుర్రులాడుతూ తనదైన ప్రత్యేక శైలిలో ఆడే మాజీ ఛాంపియన్ అయిన కోపిష్టి 'మెకన్రో' మొట్టమొదటి రౌండ్‌లో నే ఓడిపోయాడు. అలాగే కొత్త ఫ్రెంచ్ ఓపెన్ విజేత 'ఆండ్రెజ్ గోమెజ్', భారతదేశానికి చెందిన 'విజయ్-అమృతరాజ్' లు కూడా మొదటి రౌండ్‌లో నే ఓడిపోయారు. దీంతో గత రెండు దశాబ్దాలుగా వింబుల్డన్‌లోపల, బయట ఇతర మ్యాచ్‌ల్లోని భారత టెన్నిస్‌కి ఖ్యాతి తెచ్చిన 'విజయ్' శకం అధికారికంగా ముగిసింది. 'రమేశ్' మామూలుగానే రెండవ రౌండ్‌లో వెనక్కి వచ్చేశాడు. సెమీ ఫైనల్స్ మొదటి ముగ్గురూ సీడ్ ప్లేయర్స్‌తోపాటు యుగోస్లావియాకి చెందిన 18 ఏళ్ల "గొరాన్- ఇవానిసెవిక్" కూడా చేరుకున్నాడు. వింబుల్డన్ తప్ప మిగిలిన మూడు గ్రాండ్ శ్లామ్ టోర్నమెంట్స్ గెలుచుకున్న 'ఇవాన్‌లెండిల్' ఈసారి మార్టినాలాగ ఫ్రెంచ్ ఓపెన్ ఆడడం మానేసి మరీ గ్రాస్ కోర్టుపై ప్రాక్టీస్ చేశాడు. ఇంతా చేసి సెమీ ఫైనల్స్‌లో 'స్టెఫాన్ ఎడ్బర్గ్' చేతిలో చిత్తుగా ఓడిపోయాడు. బెకర్ రెండు టై బ్రేకర్స్‌తో సహా మొత్తం నాలుగు సెట్లు ఆడి ఫైనల్స్‌కు





రాగలిగాడు. వరుసగా మూడవసారి బోరిస్ బూమ్ బూమ్ బెకర్, స్టెఫాన్ ఎడ్బర్గ్‌లు చేరుకున్నారు. ఇంతకు ముందు 1891 నుండి 94 వరకు ఫైనల్స్ ఇంగ్లాండుకు చెందిన విల్‌ఫ్రెడ్, ఐర్లాండ్‌కి చెందిన 'జో షువారిన్'ల మధ్యనే జరిగింది. అంతకుముందు 84 నుండి 86 వరకు వరుసగా మూడుసార్లు 'విలియంరెన్‌షా, 'లాఫోర్ట్‌లమధ్య జరిగింది. ఆ తరువాత ఇలా జరగడం ఇదే మొదటిసారి. 1988 లో ఎడ్బర్గ్, బెకర్‌ని ఓడించగా, 89లో బెకర్, ఎడ్బర్గ్‌ని ఓడించాడు. ఈసారి ఫైనల్స్‌లో ఎడ్బర్గ్ బెకర్‌ని 6-2, 6-2, 3-6, 3-6, 6-4 స్కోరుతో ఓడించి తిరిగి వింబుల్డన్ ఛాంపియన్ అయ్యాడు.

జైభారత్

జూనియర్స్ విభాగంలో భారతదేశానికి చెందిన 'లియాండర్‌పేస్' (11వ సీడ్) 'మార్కోస్ ఓంద్రుస్కా'నుఓడించి జూనియర్ వింబుల్డన్ టైటిల్ సాధించాడు. ఈ టైటిల్‌ను 1954లో 'రామనాథన్‌కృష్ణన్', 1979లో అతని కొడుకు 'రమేష్' గెలుచుకున్నారు . తరువాత 'బ్యాట్ బోయ్' (బ్రిటానియా అమృతరాజ్ టెన్నిస్‌కి చెందిన) 'పేస్' సీనియర్స్ టెన్నిస్ కూడా ఆడాలి- ఇతను ఎలా ఆడగలడో చూడాలి!


పురుషుల డబుల్స్ టైటిల్ రిక్‌లీష్, జివ్‌ప్యూలు, మిక్స్‌డ్ డబుల్స్ 'జినో గారిసన్, రిక్‌లీష్'లు గెలుచుకోగా జూనియర్ గరల్స్ సింగిల్స్ చెకొస్లోవేకియాకి చెందిన 'ఆంద్రియా స్ట్రానె దోవా' గెలుచుకుంది.

-వీర్ జైకిరణ్



సీరియల్

సూపర్ హీరో



మన్నెం శారద

(గత సంచిక తరువాయి)

ఆ రాత్రి శ్యామసుందర్ నిద్రపోలేదు.

రాత్రికి రాత్రి అతను వరంగల్ చేరుకొని ఒక స్నేహితుడి ఇంటినుండి విజయేంద్ర అభిమాన సంఘాలన్నింటికీ ఫోను చేసేడు.

‘రేపు విజయేంద్రని కోర్టుకి హాజరు పరుస్తున్నారు. ఎలా వస్తారో ఎగిరొస్తారో తెలీదు. ఊరికినే శతదినోత్సవాలకి, ఓపెనింగ్ డేస్‌కి అతని నిలువెత్తు కటౌట్స్ పెట్టి దండలేసి హారతులివ్వడం కాదు. ఇప్పుడతను అన్యాయంగా చేయని నేరాలకి అరెస్టు చేయబడి కోర్టుకి హాజరు చేయబడుతున్నాడు. అతని వెనుక ప్రస్తుతం ఎవరున్నారో అతనికే తెలీదు. అంచేత సాధ్యమైనంత మంది రేపు కోర్టుకి రావాలి. అతనికి ‘మనం వున్నాం, న్యాయం గెలిచి తీరుతుందన్న మానసిక బలాన్నివ్వాలి. తిరిగి అతన్ని మనమే రకంగా చూడగల్గుతామో తెలీదు’

తెలతెలవారుతుండనగా దొరికిన ట్రెయిను పట్టుకొని అతను హైద్రాబాదు చేరుకున్నాడు.

శ్యామసుందర్ చెప్పినట్లు ఎగిరే వచ్చేరేమో తెలీదుకాని తెల్లారిన రెండుగంటల్లో ప్రత్యేకమైన బస్సులు, లారీలో జనం తండోపతండాలుగా కోర్టుకు వెళ్ళేదారిలో నిండిపోయేరు. అందులో వున్నది ఎక్కువగా యువతీ యువకులు! పోలీసులు వాళ్లని అదుపులో పెట్టలేక సతమతమయ్యేరు. విషయం విని గాంధీ అవాక్కయ్యేడు.

“ఈ రోజు అతను కోర్టుకి హాజరు చేయబడుతున్నాడని స్టేట్ అంతా ఎలా తెలిసింది?” అని ప్రశ్నించేడతను సబార్డినేట్స్‌ని.

“అదే తెలీడం లేదుసర్! అతనింటి ఫోన్సన్నీ టాప్ చేసేం. ఎవరో అజ్ఞాతంగా ఈ విషయాన్ని అభిమాన సంఘాలకి చేరవేసి వుంటాడని అనుమానంగా వుంది” అన్నాడు డి.సి.పి.

“మీరెవర్నయినా అనుమానిస్తున్నారా?” అంటూ క్రాస్ చేసేడు గాంధీ.

“శ్యామసుందర్ అనే జర్నలిస్టు తరచు విజయేంద్ర తల్లిగారిని కలుస్తున్నట్లు తెలుస్తోంది.”

“అయితే అతని మీద ఒక కన్ను వేసుంచండి. బైది బై ఈరోజు విజయేంద్రని మామూలు రీతిలో కాకుండా జనానికి భయాందోళనలు కల్గించే రీతిలో కోర్టుకి హాజరు పరచండి. అతన్ని తీసుకెళ్ళే తీరుచూసి అతనెంత తప్పుచేసి వుండాలా అని అతని అభిమాన సంఘాలు అతన్ని అసహ్యించుకోవాలి. ఆడవాళ్లకి అతనంటే ఏవగింపు కల్గాలి. తిరిగి అతనికి గతమే కాని భవిష్యత్తు వుండకూడదు.”

పోలీసాఫీసర్స్ అతనికి సాల్యూట్ చేసి కదిలిపోయేరు.

గాంధీ ఒక్క క్షణం అటూ ఇటూ పచార్లు చేసి ఏదో తటాలున తట్టిన వాడిలా ఫోను దగ్గరకెళ్ళి ఇన్స్‌పెక్టర్ ముఖేష్‌ని రమ్మని ఫోను చేసేడు.

ముఖేష్ క్షణాల్లో వచ్చి గాంధీ ముందు నిలబడ్డాడు.

“కాస్సేపటిలో విజయేంద్రని కోర్టుకి తీసుకెళ్తున్నారు. అదంతా వీడియో రికార్డు చెయ్యాలి. ఇది చాల రహస్యంగా జరగాలి” అన్నాడు గాంధీ.

ముఖేష్ తల పంకించి సాల్యూట్ చేసి వెళ్లిపోయేడు.

గాంధీ యూనిఫారమ్‌లో కమీషనర్ కార్యాలయానికి బయల్దేరేడు.

* * * *

జేమ్స్‌కి ఆ రోజు పట్టలేని ఉత్సాహంగా ఉంది. కమీషనర్ విజయేంద్ర మీద అజమాయిషీకి తనకి ప్రత్యేకమైన పవర్సు ఇవ్వడం అతనికి చెప్పనలవి కాని ఆనందాన్ని కల్గించింది. అనేక లక్షల మంది అభిమానుల్ని సంపాదించుకొన్న ఒక హీరోని లాఠీ పెట్టి వెన్నుమీద పొడుస్తూ ‘పదబే’ అన్న నీచ పద జాలంతో సంబోధిస్తూ సంకెళ్లతో కోర్టుకి తీసుకెళ్లే మహత్తర అవకాశం తనకి దొరకడం అతనికెనలేని ఆనందాన్ని కల్గిస్తోంది.

అనుకున్న సమయానికి ముందే తతంగం ప్రారంభమైంది.

విజయేంద్ర చేతులకి సంకెళ్లువేసి ‘పద’ అంటూ లాఠీతో పొడిచేడు జేమ్స్. అతను జైలు ఆవరణలోంచి బయటకి రాగానే అక్కడ చేసిన ఏర్పాట్లని చూసి నిరుత్తరుడైపోయేడొక క్షణం. స్టెన్‌గన్‌లు చేతబట్టిన సాయుధ పోలీసులు అతని కిరువైపులా వచ్చి నిలబడి వేన్ ఎక్కించేరు. వేన్‌వెంట మరో రెండు జీప్‌లు రెండు ఎంబాసిడర్‌కార్లు పోలీసు వారితో బయల్దేరేయి.

మరో అరగంటలో పోలీసు వేన్‌తో బాటు జీప్‌లు, కార్లు కోర్టు ఆవరణలో కొచ్చి ఆగేయి.

అప్పటికే ఆవరణంతా జన సందోహంతో క్రిక్కిరిసిపోయింది. క్రింద స్థలం చాలక చెట్లనిండా జనం ఎక్కి కొమ్మలపై కూర్చు

ఇంతవరకూ సాగిన కథ-19: ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిఖిలేశ్వరి తన కొడుకు విజయేంద్రకు చిత్రసీమలో వస్తున్న పేరు ప్రఖ్యాతులకు ఆనందిస్తుంటుంది. వ్యభిచార నేరం క్రింద అరెస్టు చేయబడిన దమయంతి అవమానాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకుంటుంది. బ్లూ ఫిల్ములు తీస్తున్నాడన్న నేరంపై విజయేంద్రను పోలీసులు అరెస్ట్ చేస్తారు. నిఖిలేశ్వరికి ప్రమోషన్ వస్తుంది. జైలులో కొడుకు దుస్థితిని చూసి వచ్చిన నిఖిలేశ్వరికి మనసు వికలమయింది. దానికి తోడు పోలీసు కమీషనర్ గాంధీ బెదిరింపు ఫోను. విజయేంద్ర కేసు విషయంలో లాయరుని మాట్లాడటానికై వెళతాడు శ్యాంసుందర్.



న్నారు. ముందు సాయుధ పోలీసులు స్టెన్ గన్‌లతో దిగగానే సంకెళ్లు వేయబడిన విజయేంద్ర దిగేడు.

అతన్నలా చూడగానే అభిమానులే కాక లాయర్లు, తదితర బాధ్యతాయుతమైన ఉద్యోగాల్లో వున్న వ్యక్తులు కూడా దిగ్భ్రమ చెందేరు.

వత్తయిన నల్లని వంకీల జుత్తు, నక్షత్రాల్లా మెరిసే కళ్లు, ఎర్రని పెదవులపై మెరిసే నల్లని మీసం, బంగారు ఛాయ, ఆరడుగుల అందమైన విగ్రహాన్ని చూడగానే అతను ఏ సినిమాకో నటిస్తున్నాడేమో అనిపిస్తోంది కాని నిజంగా నేరస్థుడిలా కనిపించడం లేదెవరికి. అతని చూపుల్లో కపటం లేదు. సంస్కారం, సభ్యతలు రంగరిస్తే అతను తయారవుతాడన్న నిజం దాచలేకపోతున్నారు పోలీసులు.

"జనం ఒక్కసారిగా విజయేంద్ర జిందాబాద్! విజయేంద్రని వదిలేయాలి! పోలీసు జులుం నశించాలి! న్యాయం గెలవాలి!" అంటూ నినాదాలు చేసేరు.

వెంటనే పోలీసులు ఎలర్టయ్యేరు. లాఠీలు చేత బుచ్చుకొని తమ ప్రతాపం చూపిస్తూ దొరికిన వారిని దొరికినట్లు బాదసాగేరు. అయినా జనం చలించలేదు. కాళ్లు విరిగినా, వీపు చీరినా దవడలు పగిలినా "విజయేంద్ర నిర్దోషి, మా అభిమాన హీరోని వదిలేయాలి!" అని అరుస్తూనే వున్నారు.

దూరంగా కోర్టు ఆవరణలోని వరండాలో ఓ మూల కొంగు కప్పుకొని నిలబడ్డ నిఖిలేశ్వరి ఆ దృశ్యాన్ని నిర్లిప్తంగా చూస్తోంది.

పేపర్లు, పోలీసులు పనిగట్టుకొని తన కొడుకుని చేయని నేరానికి అల్లరి చేసినా ప్రజలంత గుడ్డిగా లేరనే విషయం ఆమెకు ఆ ప్రజావెల్లువని చూస్తుంటే అర్థమయ్యింది. ఈ ప్రజలే భగవత్ స్వరూపాలై తమకి అండగా నిలబడగలరనే నమ్మకం ఆమె గుండెలో ఉదయించి ఆమెకు ఆత్మవిశ్వాసాన్ని కల్గించింది.

జనాన్ని అదుపులో పెట్టలేని పోలీసులు జనాన్ని పారిపోవాల్సిందిగా హెచ్చరిస్తూ గాలిలో కాల్పులు జరిపేరు.

సూపర్ హీరో

పరిస్థితిని గ్రహించిన విజయేంద్ర ఒక్క ఉదుటున వేన్ ఎక్కినిలబడి సంకెళ్లు వేయబడిన చేతుల్ని జోడించి "డియర్ ఫాన్స్, మీరు దయచేసి వెళ్లిపోండి. నా మాట వినండి. నా కోసం ఎవరూ చచ్చిపోవద్దు. సృష్టిలో ఎవరి ప్రాణం గొప్పది కాదు. మరెవరి ప్రాణం అల్పమైంది కాదు. నా తల్లి దుఃఖం లాంటిదే మీ తల్లుల దుఃఖం. నా కోసం గుడ్డిగా ప్రాణాలు పోగొట్టుకోవద్దు. పోలీసులు వారి డ్యూటీ వాళ్లు చేస్తున్నారు. నా మీద ఒక నేరం మోపబడింది కాని నేను నేరస్థుడ్నని నిర్ధారణ కాలేదు. అంచేత అన్యాయంగా దెబ్బలు తినకండి. మీ సహకార ప్రేమాభిమానాలే నన్ను కాపాడతాయి" అన్నాడు.

"లెక్చర్ చాలుగాని దిగుబే!" అన్నాడు జేమ్స్ అతని కాలిమీద లాఠీతో కొడుతూ.

అంతే!

ఒక్క క్షణంలో అక్కడ రాళ్లవర్షం కురిసింది.

"ఫైర్!" అని పిచ్చి పట్టినట్లు అరిచేడు జేమ్స్.

"యూ షటప్ అండ్ గెటిన్!" అంటూ అంత కంటే గట్టిగా వినబడిన అరుపుకి ఉలిక్కిపడి వెనుతిరిగి చూసేడు జేమ్స్.

గాంధీ నిలబడి వున్నాడక్కడ!

"ముందితన్ని కోర్టులోకి తీసుకెళ్లిపోండి. కంట్రోల్ ద పబ్లిక్!" అని వార్న్ చేసి ముందుకి గబగబా నడిచేడతను.

పోలీసులు వెయ్యి ఏనుగుల బలాన్ని ప్రదర్శిస్తూ జనాన్ని నెడుతుంటే విజయేంద్రని లోనికి తీసుకెళ్లేరు.

విజయేంద్ర బోనులో నిలబడి వున్నాడు.

ఒక్కసారి ముందు బెంచిలో కూర్చొని వున్న తల్లిచూపులతో అతని చూపులు చిక్కుపడి విడిపోయేయి.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ కథనం ప్రారంభమైంది.

దాని ప్రకారం చాదర్‌ఘాట్ చంచలని బలవంతంగా రేప్ చేసేడని, సినిమా ఛాన్సు లిప్పిస్తానని కోకిలని వివస్త్రని చేసి బ్లూఫిల్మ్ నిర్మించేడని, తనని చూడవచ్చిన ఆడ అభిమానుల్ని అతడు వాడుకున్నాడని హేమ, గిరిజ అనే అక్కచెల్లెళ్లు భారతావని షూటింగు చూడవస్తే లంచ్ బ్రేక్‌లో వారిని ద్దర్నీ కార్లో గండిపేట తీసుకెళ్లి రేప్ చేసేడని అభియోగింపబడింది.

అందుకు నిదర్శనంగా చంచల, కోకిల, హేమ, గిరిజ బోనులో కొచ్చి సాక్ష్యం చెప్పేరు.

నిఖిలేశ్వరి పక్కనే కూర్చుని వున్న గణేశన్ నిర్ఘాంతపోతూ "అడడ! కోకిలదా కూడ బోనెక్కి సాక్ష్యందా చెబుతుందా! దీనిదా పిలక కత్తిరిస్తును" అన్నాడు కోపంగా.

"అప్పుడే ఏమయిపోయింది! చూద్దాం. ముందు ముందు ఏం జరుగుతుందో!" అంది నిఖిలేశ్వరి ఆత్మవిశ్వాసంతో.

విజయేంద్ర తను చేసిన తప్పులు ఒప్పుకొని సంతకం చేసిన కాగితాలు కోర్టులో ప్రొడ్యూస్ చేసేరు.

విజయేంద్రకి ఇంకా లాయర్ నిర్ణయింపబడక పోవడంతో కేసు వాయిదా వేసేరు.

విజయేంద్ర తిరిగి వేన్‌లో జైలుకి తరలింపబడుతుంటే అతని అభిమానులంతా గొల్లున ఏడ్చేసేరు. నిఖిలేశ్వరి మనసు చిక్కబెట్టుకొని మెట్లు దిగి కారు దగ్గరగా వస్తుంటే చిన్నగా దగ్గినట్లు వినబడి ఆమె వెను తిరిగి చూసింది.

దూరంగా తన కారునానుకొని నిలబడి వున్నాడు గోపాల్రావు.

ఆమె నిర్లక్ష్యంగా కారు రివర్స్ చేసుకుంటుంటే "ఇంకా పొగరణగలేదు" అన్నాడతను వెటకారంగా.

ఆమె కారు రివర్సు చేసుకొని అతని కారు పక్కగా ఆపి పొగరుకి పౌరుషానికి ఉన్న తేడా చాలమందికి తెలియదు. తలవంచుకొని తన దారిన తానెళ్లేవాడు మనిషి. ఎదుటి మనిషిని గుద్దుకుంటూ వెళ్లేవాడు దున్నపోతు. ఆ తేడా తెలుసుకోవడం మంచిది! అంటూ ఆమె బలంగా ఏక్సిలేటర్ తొక్కింది.

కారు దూకినట్లు ముందుకి దూకి పరిగెడుతుంటే ఆ కారు లేపిన దుమ్ముపడ్డ కళ్లని తుడుచుకొని కారెక్కేడు గోపాల్రావు.

* * * * * * *

వీడియో కాసెట్ తీసుకొచ్చి గాంధీ ముందుంచి సాల్యూట్ చేసి నిలబడ్డాడు ముఖేష్.

గాంధీ అతన్ని వెళ్లమని సైగచేసి కాసెట్ వీడియో కాసెట్ ప్లేయర్‌లో వుంచి ప్లే చేసేడు.

విజయేంద్ర కోర్టుకి హాజరుకాబడిన సీన్లు సజీవంగా కళ్లముందు గిర్రున తిరుగుతున్నాయి.


అతని అభిమానులగోల, జనసందోహం, పూలదండలు, నినాదాలు,- ముఖ్యంగా అతని రూపం చెక్కుచెదరలేదు. మానసికంగా క్రుంగి అతడు శుష్కించి పోతాడనుకొన్న గాంధీ అతని అందం చూసి నివ్వెరపోయేడు.

నిజానికతను విజయేంద్ర దీనస్థితిని పీయూషకి చూపించి ఆమె మనసు విరచడానికే ఆ కాసెట్‌ని రికార్డు చేయించేడు. కాని ఇప్పుడది చూస్తే అతనికున్న ఫాలోయింగ్‌ని చూపించినట్లవుతుంది. విజయేంద్ర సింక్ కాలేదన్న విషయాన్ని గ్రహించగానే పీయూష ఇంకా మొండిగా తయారవుతుంది. వెంటనే ఆ ప్రయత్నం విరమించుకొన్నాడు గాంధీ.

కొడుకు మీద మోపబడిన నేరాలు నిర్ధారింపబడకుండానే అతన్ని దారుణమైన జైలు శిక్షకి గురిచేస్తూ ఉరితీయబడేవారు ఉరికి ముందు రోజు మార్చబడే భయంకరమైన సెల్‌లో ఉంచబడటం అన్యాయమని నిఖిలేశ్వరి ఛీఫ్ మినిష్టరుకి, హోం మినిష్టరుకి, గవర్నర్‌కి పెట్టుకొన్న వినతిపత్రాలు పరిశీలించాల్సిందిగా కమీషనర్ కార్యాలయానికి ఆదేశాలు అందేయి.

గాంధీ యూనీఫారమ్‌లో రాయుణ్ణి కలుసుకున్నాడు.

"రా, రా! కమీషనరు! ఎలా వుంది నక్సలైట్ల గొడవ! వాళ్ల లీడర్ రాకాని వదలకపోతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని...... ఇవిగో ఉత్తరాలు! ఏం చేద్దామంటావు!" అనడిగేడు హోం మినిష్టర్ హోదాలో రాయుడు.



తారాపథానికి నిచ్చెనలు...

అమెరికన్ టి. వి. సూపర్‌స్టార్ జింబాలిస్ట్



ఎఫ్. బి. ఐ. ఎఫ్రిమ్ జింబాలిస్ట్

అమెరికన్ టి. వి. చిత్రాల సూపర్‌స్టార్ ఎఫ్రెమ్ జింబాలిస్ట్ సన్‌సెట్ స్ట్రిప్, ది ఎఫ్. బి. ఐ. వంటి చిత్రాల ద్వారా సూపర్ స్టారయ్యాడు. ఆరేళ్ళ పిల్లల నుండి అరవయ్యేళ్ళ వృద్ధుల వరకు అతను, అతని చిత్రాలూ తెలుసు.

నటనకీ జింబాలిస్ట్‌కీ ఏమాత్రం సంబంధం లేదు. నటుడవుదామని అతను అనుకో లేదు. స్కూలు చదువు పూర్తవగానే హార్వార్డ్‌లో ఇంజనీరింగ్‌లో చేరాడు. మార్కులు సరిగా రాలేదని కాలేజి నుంచి పంపేశారు. న్యూయార్క్‌లోని ఓ డ్రామా స్కూల్లో చేరాడు. అప్పటికే అక్కడ నటన నేర్చుకుంటున్న గ్రెగరీపెక్, ఎలీవాలాచ్‌లు పరిచయ మయ్యారు.

నటనలో శిక్షణ పూర్తయిన తరువాత ఎమిలీ అనే ఆమెను పెళ్ళి చేసుకున్నాడు. ఇద్దరు పిల్లల్ని కన్నారు. 1950లో భార్య మరణించింది. అప్పటికే జింబాలిస్ట్ సూపర్ స్టారయ్యాడు. భార్య మరణంతో కృంగిపోయిన జింబాలిస్ట్ నాలుగేళ్ళ పాటు నటించడం మానేశాడు. మళ్ళీ "కన్సర్నింగ్ మిస్ మార్లో" టి. వి. చిత్రంలో నటించడం ప్రారంభించి "స్టెఫయిన్ స్పాల్డింగ్" అనే నటిని పెళ్ళి చేసుకున్నాడు. కొంత కాలానికి ఇద్దరికీ పడలేదు. స్టెఫైన్ డైవోర్స్‌కి అప్లై చేసింది. కోర్టు వారికి విడాకు లిచ్చింది. విడాకులు పుచ్చుకున్నా ఇద్దరూ కలిసే జీవించేవారు. పదేళ్ళు అలా జీవించి మళ్ళీ పెళ్ళి చేసుకున్నారు.

ప్రస్తుతం జింబాలిస్ట్ రెలిజియస్ కార్యక్రమాలు చేపడుతూ వున్నాడు



గాంధీ ...టిని పరిశీలించి "ఈ బెదిరింపులు మామూలే సర్! అలా ఝడిసి వది లేస్తే అతను మళ్ళీ జన్మలో దొరకడు. చర్చలకి రమ్మని ప్రకటించండి. ఈ లోపున కొంత టైము జాప్యం జరుగుతుంది" అన్నాడు.

"బాగుంది. అద్సరే! విజయేంద్ర వున్న సెల్ మార్చమని అతని తల్లి ప్రభుత్వంలో పెద్ద అలజడి లేపుతోంది. రేపు వారంలో ప్రెసిడెంటు టూర్ వుంది కదా! అతన్ని కలిసే ప్రయత్నం చేస్తుందని విన్నాను. ఆమె ప్రెసిడెంటుని కలవకూడదు."

"ఎస్ సర్!"

"ఎస్సంటే కాదు. గవర్నర్ సెంటర్ మనిషి. నిఖిలేశ్వరి పట్ల సాఫ్ట్ కార్నర్ వుందని విన్నాను. నువ్వు జాగ్రత్త పడాలి! ఇంకో విషయం నువ్వు మరచిపోకూడదు. దాని దగ్గర దమయంతి ఆఖరి ఉత్తరం......"

"ఎస్సార్!"

"పోనీ ఒక పనిచేస్తే.....?"

"చెప్పండి సర్!"

"అది ప్రెసిడెంట్‌ని కలిసే లోపునే మనం వాణ్ణి రాకా ఉన్న జైల్లో పెడితే....?"

"వాడు నక్సలైటు. వీణ్ణేం చేస్తాడో సర్!"

"అలాగంటావా! పోని లోకల్ గుండా పిళ్ళై, రాకాలతో కలసిపెట్టు. ఆ పిళ్ళైగాడు వీణ్ణి తింటాడు. సెల్ మార్చినట్లుంటుంది. అన్నట్లు జగన్నాధనాయక్ అతని కేసు టేకప్ చేయడానికి సిద్ధపడినట్లు తెలిసింది. వాడు చాల మొండి మనిషి. ప్రభుత్వానికి వాడికి చుక్కెదురు. త్వరగా ఎఫ్.ఐ.ఆర్.లో బనాయించిన కేసులు ప్రూవయ్యేట్లు చూడండి" అన్నాడు రాయుడు.

గాంధీ తలపంకించి సెల్యూట్ చేసి వెను తిరిగేడు.

* * * * * * *

పీయూష బెడ్‌రూమ్ లోకి తొంగి చూసింది. సుందరమ్మ నిద్రపోతుందక్కడ.

ఆమె ముందు గదిలోకి మునివ్రేళ్ల మీద వచ్చి "స్వామీ!" అంది మెల్లిగా.

సూపర్ హీరో

నిద్రపోతున్న వెంకటస్వామి ఉలిక్కిపడి నట్లు లేచి "పిలిచేవా తల్లీ!" అన్నాడు.

"అవును. నువ్వు నాకోసాయం చెయ్యాలి!" అంది పీయూష జాలిగా మొహం పెట్టి.

"ఏంటమ్మాయిగారూ!" అన్నాడు వెంకటస్వామి.

"నాక్కాస్త విషం తెచ్చిపెట్టు. ఈ జైల్లోంచి బయటపడ్తాను" అంది పీయూష కన్నీళ్లు ఆపుకొంటూ.

ఆ మాటకే విలవిల్లాడి పోయేడు వెంకటస్వామి.

"ఛ! అట్లా అనకూడదు తల్లీ! ఇది జైలా! మన గెస్టు హౌసు. ఇందులో లేందేమిటి?"

"స్వేచ్ఛ!"

"నాన్నగారు చెప్పిన మాట వినడం లేదని ఇలా పెట్టేరుగాని తమకేం కారేసుకొని మహారాణీలా తిరిగేవారు. ఇప్పుడయినా ఆయన చెప్పినట్లు వింటే......"

"నువ్వు దేవదాసును చూశావా?"

"చూశాను."

"ఎలా వుంది?"

"నాగేశ్వర్రావు చచ్చిపోయినప్పుడు చాల ఏడ్చేనండి. పాపం అతనికి సావిత్రినిచ్చి చేయాల్సిందండి"

"లైలా మజ్నూ?"

"అదీ చూశానండి. అందులో భానుమతి-నాగేశ్వర్రావు ఇద్దరూ చచ్చిపోతారండి."

"రోమియో జులియట్?"

"అది ఛూళ్లేదండీ. మాచర్ల టూరింగ్ టాకీస్‌కి ఎ రాలేదండి! ఇయ్యంటే ఫ్రీగాబట్టి రోజూ తోచక హాల్లో కూర్చునే వాణ్ణి. అందుకే బాగా గుర్తుండి పోయేయి" అన్నాడు వెంకటస్వామి సీరియస్‌గా.

"వాళ్లు కూడ అలానే చచ్చిపోతారు"

"ఎందుకండి?"

"ఎందుకేమిటి మిస్టర్ స్వామీ, ప్రేమకోసం. ఈ పెద్దవాళ్లు, ఎన్ని అడ్డుగోడలు కట్టినా ప్రేమ సమాధి కాబడదు" అంది పీయూష ఆవేశంగా.

"గోడంటే గుర్తొచ్చింది అనార్కలి కూడ చూశానండి. అందులో అంజలీదేవిని గోడకట్టి సమాధి చేసేస్తాడండి రంగారావు" అని తను చూసిన మరో సినిమా గురించి చెప్పేడు వెంకటస్వామి అమాయకంగా.

"అచ్చు మా డేడీలాంటి వాడు కదూ!"

"అబ్బే! ఈ ఇంటికి బోల్డన్ని కిటికీలున్నాయి కదండీ అమ్మాయిగారూ!" అన్నాడు వెంకటస్వామి.

"కిటికీలు లేకపోతేనే నయం. హాయిగా మూడు సెకన్లలో చచ్చి వుండేదాన్ని. ఈ బాధనుండి విముక్తి దొరికేది. నువ్వు విషం తెచ్చివ్వకపోతే చావలేనుకోకు. చేతి దగ్గర ఈ నరం కోసుకుంటే రక్తమంతా బయటకి వచ్చి...."

"అమ్మాయిగారూ!" అన్నాడు వెంకటస్వామి ఆందోళనగా.

"మరయితే చెప్పు. నే కోరిన సహాయం చేస్తావా?"

"ఏంటో చెప్పండి"

"నువ్వు జైలుకెళ్లి విజయ్‌ని చూసి నా పరిస్థితి చెప్పు. వీలయితే రజనిని కూడ కలిసి పరిస్థితి వివరించు. ఆ కరుణాకర్ చూడకుండా మాట్లాడు." అంది పీయూష బ్రతిమలాడుతున్న ధోరణిలో.

"అయ్యగారికి తెలిసిందంటే నన్ను బ్రతికుండగానే తోలు వలిచేస్తారు" అన్నాడు వెంకటస్వామి భయంగా.

"అయితే నా ప్రాణం కన్నా నీ ప్రాణం గొప్పదన్నమాట!" అంది నిష్ఠూరంగా పీయూష.

"కాదమ్మా. కాని నాన్నగారు డేగలా చూస్తారు, కుక్కలా పసిగట్టేస్తారు. ఏనుగులా ఘీంకరించి సింహంలా చీల్చేస్తారు"

"అవును. ఆయన కసలు మనిషి పోలికలు లేనేలేవు. కాబట్టే కన్నకూతుర్నే ఖైదీ చేసేసేరు. చెప్పు నీ వీ సహాయం చేస్తావో లేదో. దాన్ని బట్టి నేనెలా చావాలో నిశ్చయించుకొంటాను" అంది పీయూష దిగ్గున లేచి నిలబడుతూ.

వెంకటస్వామి కూడ వీరావేశంగా లేచి నిలబడి "ఆగండమ్మాయిగారూ!" అన్నాడు.

పీయూష అతనివైపు చిత్రంగా చూసింది.

"ప్రేమగురించి నాకు బొత్తిగా తెలీదనుకోకండి. నేను కూడ చిన్నప్పుడు ప్రేమించేను"

"ఈజిట్?" అంది పీయూష కళ్లు పెద్దవిచేసి.

అవునండి. స్వయాన మా అప్పకూతురు సుబ్బుల్ని ప్రేమించేను. అదంటే పడి చచ్చేవాణ్ణి.

"మరి మా నాన్నలాగానే మీ పెద్దవాళ్లు కూడ......"

"కాదండి" అంటూ కళ్లు నీళ్లు పెట్టుకున్నాడు వెంకటస్వామి.

"మరి సుబ్బులుకేమన్నా అయ్యిందా?"

"అదీ కాదండీ!"

"ఏం జరిగింది మరి! సరిగ్గా చెప్పు!" అంటూ విసుక్కుంది పీయూష.

"మీరు ప్రశ్నలడక్కండి మరి! నేనే చెబుతాను. సుబ్బులు.....ఆళ్లింటి పక్క అప్పారావుని ప్రేమించిందండి. ఈ సంగతి తెలిసి నా మనస్సు నాగార్జునసాగరయి పోయిందండి. అంతే! నా ప్రేమకి డామ్ కట్టేసి సుబ్బులు పెళ్ళి అప్పారావుతో జరిపించేసేనండి. ఆళ్లిద్దరిప్పుడు రిజర్వాయర్‌లో నీళ్లలా హాయిగా వున్నారు. ఆళ్లకి రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్‌లా ఇద్దరు పిల్లలు."

అంత బాధలోనూ వెంకటస్వామి మాటలకి నవ్వొచ్చింది పీయూష్‌కి.

"మేం కూడ అలా విడిపోవాలంటావా?" అంది మొహం సీరియస్‌గా పెట్టి.

"వద్దమ్మా. నేను కొన్నాళ్లు సి.ఐ.డి. డిపార్టుమెంటులో కూడ పనిచేసేను. ఏ వేషాలెయ్యాలో, ఎన్ని ఎత్తులు వెయ్యాలో నాకు బాగా తెలుసు. నేను మీరు చెప్పిన పనులన్నీ చేసేస్తాను. రాత్రికి నాకు తీవ్రమైన కడుపునెప్పి వస్తుంది. నాన్నగారు నన్ను ఇంటికి పంపుతారు. ఆ తర్వాత చూసుకోండి" అన్నాడు ఆవేశంగా.

పీయూష 'స్వామీ!' అంటూ అతని కళ్లలోకి కృతజ్ఞతగా చూసింది.

(ఇంకా వుంది)

చిన్నవయసులోనే

ఎం.పి.



చిన్న వయసులోనే పార్లమెంటు సభ్యుడు (ఎం. పి.) అయిన వ్యక్తి ముకుల్‌వాస్నిక్. 84లో జరిగిన ఎన్నికల్లో ఈయన గెలుపొంది మహారాష్ట్రలోని బల్దానా నియోజక వర్గపు ప్రతినిధిగా లోక్‌సభలో అడుగుపెట్టారు. అప్పటికి ఆయన వయసు 25 సంవత్సరాలేనట. ఇంత చిన్న వయసులో మనదేశంలో ఎం.పి. అయినవాళ్ళు యింతకు ముందెవ్వరూ లేరట. ఆ ఘనత వాస్నిక్‌కే దక్కింది.

ప్రశ్నావళి
-కె. రామలక్ష్మి

శ్రీకొండ నవీన, గూడూరు.

* ఈ దేశంలో ప్రజానీకానికి స్వయం ప్రతిపత్తి కల్గించే చక్కని విధానాన్ని సామాన్యులు గాని, మేధావులుగాని, నాయకులు గాని, స్వతంత్ర యోధులుగాని, ప్లానింగ్ కమిషన్ గాని, ప్రభుత్వం గాని- నేషనల్ యింటిగ్రేషన్ కౌన్సిలు గాని ప్రతి పాదించారా?

ప్రతి పాదించరు- సామాన్య ప్రజలకివి చాలా దూరం. సామాన్య ప్రజానీకం సణగడం గొణగడం- మినహా ఏం చేయదని- అన్ని రకాల- అధికార వర్గాల వారికీ- తెలుసు!

బి.వి. రావు, బాపట్ల.

* స్టూవార్ట్‌పురంలో పోలీసు స్టేషను వుందా? మీరా స్థలంపై వ్యాసాలు రాశారు కదా? అందుకని అడుగుతున్నాను.

బాపట్లలో వుంటూ యీ అనుమానమా! నాకు తెలిసినంతవరకు స్టూవార్ట్ పురంలో పోలీస్ స్టేషను లేదు. అక్కడి వాళ్లు ముప్పూటలా "వెదుళ్లపల్లి" స్టేషన్‌లో హాజరు చెప్పుకోవాలి, మరిప్పుడేమైనా మూలకో స్టేషన్ అవసరంతో ఏర్పాటు చేశారా! కనుక్కోండి!

మహమ్మద్ రఫీ, శ్రీకాకుళం.

* అశ్లీల పదజాలములతో ప్రేక్షకుల విలువైన కాలాన్ని పొగొడ్తున్న నేటి సినీ రచయితలపై మీ అభిప్రాయం.

నేటి ప్రేక్షకుడే రేపటి రచయిత, నేర్చుకోనివ్వండి (మిమ్మల్నెవరు బంధించి తీసుకెడుతున్నారు- ఆ దరిద్రం చూడమని?!)

* ఓ స్త్రీ మరో స్త్రీ పైకొస్తే ఓర్వలేదు. కారణం?

పురుషుడే!! నలుగురు స్త్రీలు కలిసి గుట్టుగా ఏపనేనా తలపెడితే శల్యసారధ్యం చేసేదీ, 'ఆవిడనిచూడు' అంటూ చీటికీ మాటికీ స్వంత స్త్రీని ఎద్దేవా చేసేదీ, దిగదీసేదీ- పురుషులే-కాదని మీరు గట్టిగా అనకలరా?

పబ్బా వెంకటసత్యప్రసాద్, ఉయ్యూరు.

* దేశంలో నేడు మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సమాజంపై సాహిత్య ప్రభావం నిర్మాణాత్మకంగా వుండాల్సిన అవసరం వుందా? లేదా? వుంటే ముందుగా పునాదులు త్రవ్వే బాధ్యత రచయితలదా? పాఠకులదా రామలక్ష్మిగారూ?

నా దృష్టిలో రచయితలదే ఏది వేస్తే పత్రిక ఎక్కువ అమ్ముతుందో అదివేసే తాపత్రయ పడడం-సంపాదకులకి సహజమే. కాని ఏది రాయాలి? ఏది రాయకూడదన్న నిర్ణయం చేసుకో వలసినది రచయితలదే కద. 'రాయకపోతే ఎలా- ఏం అడిగితే అది రాయకుంటే-యింకోళ్లు రాస్తారు కాని మానరు కద' అనే వాళ్లు వుంటారు. అది వాళ్ల కర్మ. వ్యక్తిగా తనకు తాను యీ దారుణ పరిస్థితులకి దోహదం చేసే-"సమిధలు" సమకూర్చ కూడదని నా నమ్మకం. రచయితకీ డబ్బు కావాలి. బ్రతకడానికి- దానికై యింత దిగాజారాలా, అన్నది నిర్ణయించుకోవాలంటే....నేను రాసేది నా వాళ్ల కోసం కాదు- జనానికి అనుకుంటే-అంతకంటే ఆత్మవంచన యింకోటి వుండదు.

బాలు-నారాయణపేట.

* మీ ప్రశ్నలు విజయవాడ నుండి మద్రాసు వెళ్లి సమాధానాలతో మళ్లీ విజయవాడ రావటం జరుగుతుందని రాజా అంటున్నాడు, కాదని నేను ఎవరి మాట నిజం?

డైరెక్టర్ సార్. అలవాటుగానే రాజా గారి మాటే నిజం! మీ బాలూ ఎసోసియేట్స్‌లో మీకింక స్థానచలనం తప్పదు కాబోలు!

యు. యు. ఉరుకుందు, ఎమ్మిగనూరు.

* అక్కయ్య ఒక విధంగా ఆడపిల్ల తల్లి దండ్రులే ఎలాగో అలాగ పిల్లపెళ్లి చెయ్యాలన్న తపనతో వరకట్న దురాచారాన్ని ప్రోత్సహిస్తున్నారనిపిస్తుంది. ఏమంటారు?

వాళ్ల తపన అలా వుంచండి, డబ్బిస్తామంటూ వెంట పడినంత మాత్రాన పెళ్లికి ఒప్పుకునే తత్వం అబ్బాయిలకి, వారి తల్లి తండ్రులకి లేదా? అదే ఎక్కువ కట్నం తృప్తిగావుంటే- ఏ దోషం కనిపించదు వారికి. ఎవరివనీ ప్రయోజనంలేదు. ముఖ్య పాత్ర ధారులకి పౌరుషం లేనంతకాలం యీ విష చక్ర పరిభ్రమణం సాగుతూనే వుంటుంది.

* సూటిగా మాట్లాడే మీలాంటి వారంటే చాలా మందికి కిట్టదు. ఎందుకు?

వాళ్లు చెప్పరు కనుక. అయినా- సూటిగా నిజం చెప్పడం తేలిక. ఒక అబద్ధానికి- పది అబద్ధాలు చెప్పుకోవలసి వస్తుంది!

జి. దేవి, సికింద్రాబాదు.

* లోహిత అనే పత్రిక చూశారా?

చూశా. ఈమధ్య పత్తా లేదు.


జి. రమేష్, పత్తిపాడు.

* నేటి రోజుల్లో స్త్రీని పురుషుడు గౌరవించినంతగా స్త్రీని స్త్రీయే గౌరవించడం లేదనిపిస్తుంది, మీరు ఏకీభవిస్తారా?

పత్తిపాడులో కూర్చుని యింతేసి నిర్ణయాలు చేసేస్తుంటే ఎలా స్వామీ? సాటి స్త్రీని గౌరవించలేని స్త్రీకి- కారణాలు వుండవచ్చు. కొంపలోచేరి చిచ్చుపెట్టేవాళ్లు, చూస్తుండగా భర్తలని కొట్టేసి స్వంతం చేసుకునే జాణలు చాలా రకాలు వుంటున్నారు. అలాంటివారి నెలా గౌరవించమని మీ ఉద్దేశ్యం? ఇక పురుషుడంటారా! పెళ్లాన్ని తప్పించి- ఏ ఆడదాన్నేనా నవ్వుతూ, గౌరవంగా, మర్యాదగా పల్కరించడం- మీరు చూడరా?!

* నేటి పరిస్థితులలో స్త్రీలు రాజకీయాల్లో రాణించకలరా?

లేరు. వాళ్లు 'ఎవరి' తాలూకో అయి వుంటే తప్ప! రాజకీయరంగం ఎప్పుడూ స్త్రీలకి ప్రాతినిధ్యం- లాంఛనప్రాయంగానే యిస్తుంది. దీన్నెవరూ కాదనలేరు.



న్యాయచట్టం ప్రశ్నలు-జవాబులు



అడ్వొకేట్: **బి.భాస్కరరావు** ఎం.ఎ.,ఎల్.ఎల్.బి.

జె. అప్పారావు, హైదరాబాద్.

ప్రశ్న : మాది రంపచోడవరం. మా తండ్రిగారు 1983లో మరణించారు. ఆయన సంపాదించిన ఆస్తి మూడు బిల్డింగులు, 900 చ.గ. స్థలము. మా తండ్రి ఒక ఆమెను చేరదీశారు. వివాహము చేసుకొనలేదు. ఈమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె మా తండ్రి వలన కలిగారు. మా రెండవ తల్లి కుమారుడు 900 చ.గ. స్థలములోని 300 చ.గ. స్థలము మీద 8 కొట్లు గదులు నిర్మాణము పూర్తి చేశాడు. మేము హైదరాబాదులో ఉన్నాము. మేము అన్ని ఆస్తులపై రాజమండ్రి జిల్లా జడ్జి కోర్టులో దావా వేశాము. కోర్టు విచారణ సమయంలో మా ప్రతివాది ఒక ఫోర్జరీ డాక్యుమెంట్‌ను ప్రవేశపెట్టి యున్నాడు. ఈ డాక్యుమెంట్‌లో మా తండ్రిగారి సంతకం మా రెండవ తల్లి కుమారుడు చేసినదని నమ్ముతున్నాము. మా ఆర్థిక పరిస్థితుల వలన సదరు డాక్యుమెంట్ ఫోర్జరీది అని ఋజువు చెయ్యలేక పోయాము. 1989 జనవరిలో జడ్జిమెంట్ చెప్పియున్నారు. ఆర్థిక కారణముల వలన హైకోర్టుకు అప్పీలు చెయ్యలేకపోయాము. మా ప్రతివాది ప్రభుత్వ ఉద్యోగి. సదరు డాక్యుమెంట్ ఫోర్జరీది అని ఋజువు చేయుట ఎలాగునో సలహా తెలుపవలెను.

జవాబు : మీ రెండవ తల్లి కుమారుడు ఫోర్జరీ డాక్యుమెంట్ కోర్టులో దాఖలు చేసినప్పుడు చేతివ్రాత నిపుణునిచేత పరీక్ష చెయ్యించవలెనని మీరు కోర్టు వారిని కోరినట్లు లేదు. కోర్టు తీర్పు వివరాలు మీరు తెలియపర్చలేదు. హైకోర్టుకు అప్పీలు కూడ చెయ్యలేదు. ఇకమీరు ఫోర్జరీ డాక్యుమెంట్ అని ఋజువు చెయ్యడానికి అవకాశం లేదు. మీ ప్రతివాది 8 కొట్లు కట్టి పూర్తి చేసుకొనే వరకు మీరు ఏ చర్యా తీసుకొనలేదు. కనుక కోర్టు ద్వారా సాధించడం కష్టం. మీ ప్రతివాది ప్రభుత్వ ఉద్యోగి గనుక మీరు ప్రభుత్వానికి, లోకాయుక్తకు కంప్లయింట్ పంపవచ్చును.

కే. నాగేశ్వరరావు, రేపల్లె.

పశ్న : నా వివాహము 1974లో జరిగినది. 1975లో అబ్బాయి జన్మించినాడు. 1979లో అమ్మాయి పుట్టినది. 1980లో నా భార్యకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చెయ్యించాను. నా భార్యకు ఆరోగ్యము బాగులేదు. హోమియో డాక్టర్ ఆమెకు మందులిచ్చెను. అతనికి పెళ్లి కాలేదు. నా భార్యను లోబరచుకొనెను. 1988లో నా భార్య అమ్మాయిని తీసుకొని ఇంట్లో నుండి వెళ్లిపోయినది. 2 సంవత్సరములు అయినది. నేను మరియొక పెళ్లి చేసుకొందాము అంటే ఆమెకు విడాకులు యివ్వలేదు. నా భార్యకు హోమియో డాక్టర్‌తో వివాహము అయినది అని తెలిసినది. నేను విడాకులు తీసుకోవాలా? తెలుపవలెను.

జవాబు : విడాకులు తీసుకొనకుండా వివాహము చేసుకున్నందుకు ఇద్దరిమీదా భారతీయ శిక్షా స్మృతిలోని 494 సెక్షన్ క్రింద కేసు పెట్టండి.

ఆర్. హనుమంతరావు, హుబ్లీ (కర్నాటక)

ప్రశ్న : హుబ్లీ-ధార్వాడ కార్పొరేషన్‌లో 1900 ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 80 శాతం ఎస్. సి. మరియు ఎస్. టి. జాతికి చెందినవారు. 1-10-75 నుండి 31-12-76 అంతకు పూర్వము సర్వీసులో ఉన్నవారికి కొత్త పే స్కేళ్ళు ప్రభుత్వం మంజూరు చేసింది. 1986లో ప్రభుత్వం ఒక వివరణ ఇచ్చారు. ఈ పే స్కేళ్ళు 1-10-75 నుండి 31-12-76 వరకే వర్తించును అని, ఆ తర్వాత తీసుకొన్న జీతాన్ని రికవరీ చేయవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. దీనిమీద మా కార్మిక సంఘాలు కర్నాటక హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు పాత జీతాలు రికవరీ చెయ్యవలసినదని 12-1-1990 తేదీన ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలుమీద అప్పీలు చేసుకొనవచ్చునా? 10 సంవత్సరముల క్రిందట తీసుకున్న జీతాలు రికవరీ చేయవచ్చునా? సలహా ఇవ్వవలెను.

జవాబు : మీకు ఎక్కువ జీతాలు ఇచ్చినట్లు ఆడిట్‌వారు అభ్యంతరం చేశారా? పేఫిక్సేషన్ తప్పు చేశారా? మీరు ఈ విషయం వివరించలేదు. 10 సంవత్సరములు తర్వాత రికవరీ ఆర్డర్లు పంపించడం అన్యాయం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ప్రభుత్వోద్యోగులకు 1-4-1978 నుంచి కొత్త పే స్కేళ్ళు మంజూరు చేశారు. అప్పుడు ఉద్యోగంలో ఉన్నవారికి మాత్రం కొత్త పే స్కేళ్ళు వర్తిస్తాయి. అంతకుముందు రిటైర్ ఆయిన వారికి వర్తించదని పెన్షనర్ల కేసులో 1986లో సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. కాని కర్నాటక ప్రభుత్వం 1-1-77 ముందు వారికే కొత్త పే స్కేళ్ళు వర్తింపచేసినట్లున్నది. ఏమైనా రికవరీ చెయ్యడం ఆపవలెనని హైకోర్టు డివిజన్ బెంచ్‌కు అప్పీలు పెట్టుకొనండి. మీరు సుప్రీం కోర్టుకు కూడా అప్పీలు పెట్టుకొనవచ్చును. ○

ఆంధ్రసచిత్ర వారపత్రిక

న్యాయ చట్టం-ప్రశ్నలు జవాబులు

ప్రశ్న: ....

పేరు: ....

పూర్తి చిరునామా: ....

....

జీవితం ఒక ప్రాసెస్

పరుగులెందుకు గుండెలెగరేసుకుంటూ రోడ్లమీద?
ఎక్కడెక్కడి మాటలూ అచ్చయి పరుగెట్టుకు వస్తాయి
ఎక్కడెక్కడి దృశ్యాలూ తెరమీదికి రంగుల్లో పడతాయి
అలాంటప్పుడెందుకు పరుగులు, గుండె లెగరేసుకుంటూ?

రోడ్లమీద ఆ పరుగులు లేకపోతే, ఎన్ని ప్రమాదవార్తలు
అక్షర వీధుల నిండా పరుగులెత్తకుండా ఉండేవి?
ఆ వీధుల్లో ఎన్ని శుభవార్తలు ముత్యాల ముగ్గులెట్టి
నృత్తగీత వాద్యాలతో మన యింటిదాకా నడిచివచ్చేవి?



ఎవరి జీవితాలు వాళ్లవి! అసలంటూ జీవితమే మొదలు
కాకపోతే, ఎవరి జీవితాలకో పేరడీలు రాసుకోవడం
మొదలవుతుంది! అప్పుడే మొదలవుతాయి పరుగులు
రంగులూరే జీవితాలెక్కడున్నాయో చూడాలన్న 'ఏంబిషన్'తో

స్థిమితంగా భద్రంగా నడవండి! కాలంతో మాత్రం
పరుగుపందేలు వేయకండి! ఎందుకంటే కాలం
సర్వాంతర్యామి! దానికి నిలబడటం లేదు! పరుగూరాదు!
మనమే భ్రాంతిలో అశాంతిలో పరుగు పెడతాం!

ముందుకు వెళ్లవలసిందే లేకుంటే స్వప్నం నిజమయ్యేదెట్లా?
కాని ముందొక నిజం గమనించాలి పరుగులు సాగించినంత
మాత్రాన గమ్యం దగ్గరగారాదు! జీవితం ఒక ప్రాసెస్!
శ్రమ- విశ్రాంతి, శ్రమ- విశ్రాంతి, ఉదయం- పునరుదయం!

–మిరా

నేనా-త్యాగం

మాచన్న సంజీవరెడ్డి

డిసెంబర్ నెల.

చలి ఎముకల్ని కొరుకుతుంది!

ఊరికి దూరంగా తోటలో, చుట్టూ చెట్ల మధ్యన వుండటం వల్లనేమో చలి భరించలేనిదిగా వుంది.

వినోద్‌కు ఒంటరిగా పడుకోవడం గత రెండేళ్ళుగా అలవాటు పడినా, ఈ చలి మళ్ళీ ఒంటరితనాన్ని వెంట పెట్టుకొస్తుంది. కామెర్ల వ్యాధితో మరణించిన అతని భార్యను పదే పదే గుర్తుకు తెస్తుంది.

* * * * * * *

"మిన్నీ" అని ముద్దుగా పిలిచేవాడు భార్యను. ఆమె పేరు మీనా.

రెండేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నా- పెద్దల అంగీకారంతోనే జరిగింది. హనీమూన్ పేరుతో కాశ్మీర్ అందాలని మిన్నీతో కలిసి పంచుకున్నాడు వినోద్.

ఎన్నెన్నో వసంతాలు ఇలా కాశ్మీర్ అందాలతో కలిసి పంచుకోవాలని బాసలు చేసుకున్నారు ఆనాడు. కానీ, దురదృష్టం రెండో వసంతమైనా చూడకుండానే మీనాను కబళించింది.

కూతుర్ని కని అలో పతిక లొంగని వెయ్యావు కామెర్ల వ్యాధికి బలి అయ్యింది.

కన్న తల్లిని పోగొట్టుకున్న పసికందుని చూసి [illegible] సింపించినవారే. కానీ, రోజుల పసిగుడ్డు [illegible] పాలిచ్చేవారెవరు!

"[illegible] పుట్టగానే తల్లిని మింగింది. పెరుగుతూ ఎంత మందిని పొట్టన పెట్టుకుంటుందో...!?"

"[illegible]గా పుట్టింది- ఆస్తిని మింగుతుంది...!"

ఇలా తలా ఒకరకంగా వ్యాఖ్యానించారు.

[illegible] వినోద్‌కు బిడ్డపై కోపం రాలేదు. భార్యను చంపిందని ద్వేషం పుట్టలేదు...

[illegible] పుట్టింది. మమకారం పుట్టింది. మిన్నీ [illegible] ప్రతిరూపమైన బిడ్డ ఒంటిని [illegible]గా స్పర్శించాడు. ఆత్మీయంగా గుండెకు [illegible] హత్తుకున్నాడు.

[illegible] అంతరాలను అతడు తన బిడ్డను [illegible] చేసుకున్నాడు. రోజుల బిడ్డను [illegible] ఆరోగ్యానికి మంచిది కాదని [illegible]. కానీ-

ఎవరూ విన్లేదు. తల్లిని చంపుకున్న బిడ్డకు పాలిస్తే- మాకు పాలుంటాయో లేదో!? అని భయంతో దూరంగా తొలిగారు.

తప్పనిసరై పోత పాలతోనే బిడ్డకు వూపిరి పోసాడు. నెల జీతంపై ఆయాను నియమించి బిడ్డను కంటికి రెప్పలా చూసుకున్నాడు.

పది రోజులైనా గడిచాయో లేదో మామగారు బేరం పెట్టారు. "కట్నం నువ్ కోరినంతా ఇస్తాను- నా రెండో కూతురు గీతను చేసుకో... అక్క బిడ్డను అది తన బిడ్డలా సాకుతుంది..." అని!

బిడ్డ ఎలావుంది అని అడగ లేదు. పైగా తనబిడ్డ బరువు దించుకోవాలని చూస్తున్నాడు. ఏం మనుషులు వీళ్ళు... బిడ్డ పోయినదనే బాధ ఏ కోశాన లేదు. "పైగా- 'పోయిన వాళ్లతో మనమూ పోతామా అల్లుడూ'... అంటూ దొంగ ఓదార్పులు... 'మనసు నిమ్మలం చేసుకోవాలి. మనసును బలవంతంగానైనా మళ్ళించుకోవాలి. గీత మంచిది. నీచేత 'మీనా'ను మరిపిస్తుంది. నీ బిడ్డకు తల్లిగా, నీకు భార్యగా నీ మెప్పు పొందుతుంది" ఏమేమిటో చెప్పుకు పోతున్నాడు.

"నా బిడ్డకిప్పుడు పాలిచ్చే తల్లి కావాలి మామయ్యా. పాలు తాపే కన్నె పిల్ల కాదు!" అన్నాడు వినోద్.

"నీ బాధ అర్థం అయ్యింది అల్లుడూ. కానీ, పాలిచ్చే తల్లులు నీ బిడ్డకు తల్లిగా ఎలా పనికొస్తారల్లుడూ?... నా మాట విను. గీతను చేసుకో... దేవుడు చల్లగా చూస్తే- ఏడాది లోపు అదే పాలిస్తుంది నీ బిడ్డకు...!"

"ఒద్దు మామయ్యా! నాకు మరో భార్య వద్దు. మరో బిడ్డ కూడా వద్దు! చాలు..." విసురుగా వెళ్ళిపోయాడు బాధతో, కన్నీళ్లతో.

"నాన్నా..." చిన్ని నిద్రలో కలవరిస్తుంది.

టానా-ఆంధ్రసచిత్ర వార పత్రికల సంయుక్త సాహితీ సంబరంలో రు.500/- బహుమతి పొందిన కథ

గభాల్న లేచి వెళ్లి చెదిరిన దుప్పటి నిండుగా కప్పాడు. చలి ఏమాత్రం జొరబడకుండా పై నుండి వులన్ రగ్గు కప్పాడు.

ప్రేమగా, ఆర్తిగా బుగ్గల్ని ముద్దు పెట్టుకున్నాడు. మరోసారి పెదాలకు వాస్‌లైన్ పూసాడు నుతారంగా.

"నాన్నా అమ్మేది?" అప్పుడప్పుడు కొరుకుడు పడని ప్రశ్నలు వేస్తుంది చిన్ని. వచ్చీరాని మాటలతో నోటిని ఎంతగా కదిలిస్తూ వినోద్ హృదయాన్ని కదిలిస్తుంది.

చిన్ని నవ్వు, నడక, మాటా ప్రతి చేష్టా వినోద్‌కు ప్రపంచాన్ని మైమరిపించేట్టు చేస్తుంది...

మెడ చుట్టూ చేతులు వేసి- చిన్ని లేత పెదాలతో బుగ్గల్ని ముద్దాడుతుంటే... ఓహ్! ఎంత హాయి!!

కాళ్లకు అడ్డం పడుతూ పడిపోకుండా చిన్ని చేతులతో చుట్టేస్తుంటే- ఎక్కడ దెబ్బ తగులుతుందోనని, తను సున్నితంగా పట్టి ఎత్తుకోవడం- ఎంత గొప్ప అనుభూతి....!

"బావా! చిన్నికి పాలిచ్చి పెంచలేక పోవచ్చునేను. కానీ, పాలించి, లాలించి పెంచలేనా తల్లిలా" అంది గీత ఓ రోజు.

అందమైనదే గీత. అందమైన 'మీనా'ను గుర్తుకు తెస్తుంది గీత. నవ్వినప్పుడు, నడిచినప్పుడు అచ్చు మీనాలానే వుంటుంది.

పాతవారు వెనుక నుండి చూసినా, కొత్తవారు ముందు నుండి చూసినా వెంటనే మీనానో, గీతనో పోల్చుకోలేరు. అంత దగ్గర పోలిక లున్నాయి ఇద్దరికి.

"నిజమే వినోద్! గీత అచ్చం మీనాలానే వుంటుంది. రేపు పెద్దయ్యాక నీ బిడ్డకు తల్లి గీత అంటే కూడా ఎవరూ కాదన లేరు." అంది అమ్మ.

అందరూ అదేమాట- 'గీతను పెళ్లి చేసుకో, గీతను పెళ్లి చేసుకో- ఒంటరిగా ఎన్నాళ్ళుంటావు...?'

కానీ,

తన బాధ నర్థం చేసుకునే వారే లేరు. తనెందుకు పెళ్లి వద్దంటున్నాడు?... తనకు మాత్రం ఒంటరిగా బ్రతకాలనే కోరికగా వుందా... రాత్రిళ్ళు తోడు లేక తనెంత అలమటిస్తున్నాడు. మనసు, శరీరం ఆడ తోడు కోసం ఎంత తపనపడుతుంది తనకు

తెలియనిది కాదు.

కానీ,

చిన్ని ముందు, చిన్ని ప్రేమ ముందు, చిన్ని స్పర్శ ముందు చిన్ని భవిష్యత్తు ముందు- తన ఒంటరితనం ఏ మూలకు?? అసలు చిన్ని వుండగా తను ఒంటరివాడెలా అవుతాడు?!

ఇటుప్రక్క బంధువుల మాటను, అటు ప్రక్క బంధువుల మాటను కాదనలేక పెళ్ళికి ఒప్పుకున్నాడే అనుకో... అప్పుడు గీత తన బిడ్డను ప్రేమగా చూడగలదా!?.... తను ఇప్పుడు చూపిస్తున్న ప్రేమలో ఏదో వంతైనా చిన్ని మీద చూపించగలదా....??

గీత ప్రేమలో మునిగి తను చిన్నిని మరిస్తే!? గీత తన రక్తం పంచుకు పుట్టలేదు కదా అని చిన్నిని నిర్లక్ష్యం చేస్తే? ఈ వ్యవస్థలో ఎన్ని చూడటంలేదు. అన్నా తమ్ముళ్ల మధ్య, అక్కా చెల్లెళ్ల మధ్య ఆస్తి తగాదాలు అనునిత్యం జరుగుతున్నవే కదా!

"చూడు అల్లుడూ అవన్ని మనసులో పెట్టుకోకు. గీతను పెళ్ళి చేసుకుంటే నీకే తెలుస్తుంది. అది మీనాను మించింది. అక్క బిడ్డను తన బిడ్డలానే చూసుకుంటుంది. ఎన్నో జరుగుతున్నాయి.ఇలా..అక్క చచ్చిపోతేఆస్థానాన్ని చెల్లెలు మాత్రమే భర్తీ చేయ గల్గుతుంది. నువ్వు జీవితమంతా పెళ్ళి చేసుకోకుండా గడపటమనేది సాధ్యం కానిది. ఇప్పుడు మీనా మీద ప్రేమతో అట్లా అంటున్నావు కానీ, ఈ ప్రేమ ఎన్నాళ్ళో వుండదు. కాలం అన్నీ మరిపిస్తుంది. గీతను పెళ్ళి చేసుకోమని చెప్పేది కూడా అందుకే... మరింత తొందరగా మీనాను మరిచి నువ్వు మళ్ళీ మామూలు మనిషివి కావాలనే!... ఆలోచించుకో..."

మామగారు తన మనసు మార్చడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారు. గీతతో కూడా పదే పదే చెప్పిస్తున్నారు. ఆఖరికి-

"నీకు కట్నం ఎంత కావాలో చెప్పల్లుడూ- ఇస్తాను. కానీ, గీతను కాదనకు...." అన్నారు.

తన హృదయం మీద సూటిగా దెబ్బ తగిలింది. కట్నం కోసమే తను గీతను కాదంటున్నానని, పెళ్ళికి అంగీకరించడం లేదని మామగారు అనుకోవడం భరించలేనిదిగా వుంది.



పదవిలో దీర్ఘకాలం

మనదేశంలో ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా వున్నది స్వర్గీయ జగ్జీవన్‌రామ్. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 1979 వరకు ఆయన కేంద్రంలో వివిధ పదవులను అలంకరించారు. 1963-66 సంవత్సరాల మధ్య కాలంలో కొన్ని రాజకీయ కారణాల వల్ల ఆయన పదవిలో కొనసాగని కాలాన్ని మినహాయిస్తే దాదాపు 26 సంవత్సరాలకు పైగా పదవిలో వున్నట్టే. ఇన్ని సంవత్సరాలు కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడమంటే మాటలా? ఆ ఘనత జగ్జీవన్‌కే దక్కుతుంది మరి!

ప్రేమా – త్యాగం

వినోద్ ఓ అంగికారానికి రావడానికి నిశ్చయించుకొని గీతను పిల్చాడు.

"చూడు గీతా! మీ నాన్నగారు ఎంత మాటన్నారో- కట్నం కోసమే అయితే- ఎంత కట్నం కావాలో చెప్పు అన్నారు".

"నాన్నగారి మాటలు పట్టించుకోకు బావా.... అక్క పోయాక నాన్నగారేం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియటంలేదు. అమ్మ సంగతి చెప్పనే వద్దు. అల్లుడితో మాట్లాడటం తప్పనే ఓ ఆచారాన్ని దాటి రాలేక మీ ముందు పడటం లేదు కానీ, ఆమె కూడా నిమ్మలంగా లేదు. నా పెళ్లి నీతో జరిపిస్తేనే కానీ, వాళ్లు దక్కుతారనే ఆశ నాకు లేదు బావా...!" కళ్లల్లో నీళ్లు నింపుకుని గద్గద స్వరంతో అంది గీత.

కొద్దిసేపు మౌనంగా వున్నాడు వినోద్. గీతను పూర్తిగా ఏడ్వనిచ్చాడు. ఓదార్చలేదు. మనసులోని బాధ చెప్పుకుంటే పోతుంది. కడుపులోని బాధ కన్నీళ్లు కారిస్తే పోతుంది.

"చూడు గీతా.... నువ్వు మనస్ఫూర్తిగా నాతో పెళ్లికి అంగీకరిస్తున్నావా....? నన్ను నువ్వు ఇష్టపడుతున్నావా....? నన్ను నువ్వు ప్రేమిస్తున్నావా...? లేక, మీ అమ్మానాన్నల వత్తిడికి లొంగి ఒప్పుకుంటున్నావా...?? చెప్పు గీతా...!"

"అమ్మా నాన్న ఒత్తిడి వల్ల కాదు బావా...! నువ్వంటే నాకు మొదట్నుంచీ ఇష్టమే... పెళ్లిచూపుల్లో నిన్ను చూసి అక్కకంటే ఎక్కువగా ఇష్టపడింది నేనే! ఆనాటి నుంచి నిన్ను నా మనసులో ఆరాధిస్తున్నాను బావా!!!" అంది సిగ్గుపడుతూ, నేల చూపులు చూస్తూ గీత.

వినోద్ ఆశ నిరాశే అయింది. గీత నుండి ఆశించిన సమాధానం రాలేదు. 'మిన్నీ' కన్నా ముందు నుండే తన్ని ప్రేమిస్తుందట. తనంటే చాలా ఇష్టమట. ఇక తాను తప్పించుకునే మార్గమేది? చిన్ని ప్రేమ తనకు శాశ్వతంగా దక్కేదెలాగా?.... మెదడులో మెరుపులాంటి ఆలోచన తళుక్కుమంది...! ఇక ఈ దెబ్బతో గీత కాదు గదా, అత్తామామలు చిత్తు కావల్సిందే...!-

"గీతా! నీ ప్రేమకు నేను అర్హుడ్ని కాను గీత! నీకు తెలుసు కదా నాకు పరిమిత కుటుంబమంటే ఇష్టమని. అందుకనే మీ అక్కయ్యకు నెల తప్పగానే, పాపయినా, బాబయినా సరేనని నేను ఆపరేషన్ చేయించుకున్నాను. ఈ సంగతి మీ అక్కక్కూడా తెలియదు..." అని గీత మొఖానికేసి పరిశీలనగా చూసాడు. గీత మొఖంలో ఏ మార్పు కనిపించలేదు.

"నాకు నీ ప్రేమ కావాలి బావా!.... పిల్లలు కాదు. 'చిన్నీ' నా బిడ్డ కాదా!" అంది మరింత దృఢంగా గీత.

వినోద్‌కు ఏం చెప్పాలో అర్థంకాలేదు. ఈ మాటతోనైనా గీత తననిష్ట పడదనుకున్నాడు. చిన్ని ప్రేమకు తను దూరం అయ్యే అవకాశం రాదనుకున్నాడు.

కానీ గీత తీరు చూస్తుంటే, మామగారి పట్టుదల చూస్తుంటే తను గోతిలోకి దిగిపోతున్నట్టుగా అన్పిస్తుంది. ఏ క్షణమైనా తన మనసు పెళ్లికి సిద్ధపడేట్టుగా అన్పిస్తుంది.

"ఇంకేం ఆలోచించకు బావా! పెళ్లి చేసుకో నీకే తెలుస్తుంది". అంటూ గీత వినోద్ చేయిని అందుకుని మెడ చుట్టూ వేసుకుంది. తాను అభ్యంతరం చెప్పలేదు. తనకు తెలియకుండానే గీతకు లొంగిపోయాడు.

* * * * *

పెళ్లయిపోయింది.

ఓ ఏడాది గడిచిపోయింది కూడా! మీనాను అందరూ మరచిపోయారు వినోద్‌తో సహా!!

చిన్నీ పెద్దదయింది. స్కూల్‌కు కూడా వెళుతుంది.

గీత కడుపులో ఓ కాయ కాస్తే బాగుండు అని అతని అమ్మానాన్న, అత్తామామలు అనుకొంటున్నారు. వినోద్ కూడా అదే కోరుకుంటున్నాడు.

ఓ రోజు-

"గీతా డాక్టర్ దగ్గరికి వెళ్లి టెస్ట్ చేయించుకుంటావా?" అడిగాడు వినోద్.

"ఎందుకు?" అంది గీత.

"ఎందుకేమిటీ ఇంకా నీకు నెల తప్పలేదు. లోపం నీలో నే వుండాలి" అన్నాడు.

"అంటే మీరు ఆపరేషన్ చేయించుకోలేదా?" అంది ఆశ్చర్యంగా గీత కళ్లు వెడల్పు చేస్తూ.

"లేదు! చిన్ని మీద ప్రేమను చంపుకోలేక, మళ్లీ పెళ్లి చేసుకుంటే నాకు 'చిన్ని' దూరమవుతుందేమోననే అనుమానంతో- నువ్ పెళ్లికి అంగీకరించ కూడదని అలా చెప్పాను" అన్నాడు వినోద్.

"అనుకున్నాను. మీరు మగవారండి. పరిస్థితుల్ని మీకు అనుకూలంగా మార్చుకోగలరు. అక్క చచ్చిపోయిందని బెంగపడకపోగా ఆ అక్క మొగుడ్నే నాకు అంటగట్టాలని చూసే ఈ వ్యవస్థలో.... రేపు మీరు మరెవర్నో పెళ్లి చేసుకోరని గ్యారంటీ లేదు. అమ్మా నాన్న వున్న నన్నే అక్క మొగుడికి ఇచ్చి చేయాలనే ఆలోచన కల్గించే ఈ లోకంలో అమ్మను కోల్పోయిన ఆ పసిదాని భవిష్యత్తు ఏమిటీ....?? అని ప్రశ్నించుకుంటే సమాధానం దొరకలేదు....

... అందుకే మిమ్మల్ని అక్కకంటే ఎక్కువగా ప్రేమిస్తున్నానని అబద్ధం చెప్పి పెళ్లి చేసుకున్నప్పటికీ, నా మీద కూడా నాకు నమ్మకం లేక ఆపరేషన్ చేయించుకున్నాను!" అంది గీత.

వినోద్ సిగ్గుతో కుంచించుకు పోయాడు. అతనికి గీత- యుద్ధభూమిలో అర్జునుడికి శ్రీకృష్ణ భగవానుడు గీతోపదేశం చేస్తున్నట్టుగా అనిపించి కలవరపరిచింది.

శ్రీ మాచన్న సంజీవరెడ్డి

శ్రీ మాచన్న సంజీవరెడ్డి 'ప్రేమా-త్యాగం' కథానిక రచయిత. వీరి జన్మస్థలం రంగారెడ్డి జిల్లా శామీర్ పేట మండలంలోని బొమ్మరాసి పేట. తల్లిదండ్రులు అనసూయ, రామచంద్రా రెడ్డి గార్లు.

ఉస్మానియా యూనివర్శిటీ నుండి ఉపాధ్యాయ వృత్తిలో పట్టా పొంది, మేడ్చెల్ మండలం మచ్చ బొలారం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. గత సంవత్సరం సెంటర్ స్కూలు నుండి తీసిన మ్యాగజైన్‌కు సంపాదకుడిగా వ్యవహరించారు. వీరు తనను పరిచయం చేసుకుంటూ-

"రాసే అలవాటు కన్నా, చదివే అలవాటు ఎక్కువ కావటాన పదేళ్ల క్రితమే మొదటి రెండు కథలు వెలుగు చూసినా యిప్పటి వరకు అచ్చులో కొచ్చినవి రెండు పదులు కూడా దాటలేదు.



'కథల్రాస్తలేవెందుకు?' అని ప్రశ్నించే అమ్మ, ఒక్క బహుమతి కూడా రాలేదు. నువ్వేం రచయితవి? అని వెక్కిరించే శ్రీమతి నాలోని రచయితని కదిలిస్తుంటారు.

నా ఈ కథకి బహుమతినిచ్చి 'నేను కూడా ఉత్తమ కథల్రాయగలను' అనే ధీమాను కల్గించిన ఆంధ్రపత్రిక వీక్లీ వారికి కృతజ్ఞతలు, అంటున్నారు.

టిట్ ఫర్ టాట్-55 ఫలితాలు

"పోవయ్యా! పోవయ్యా! ఉద్యోగికి దూర భూమి లేదు"

రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

"మన ఆఫీసు స్టాఫ్ చాలామంది నాకు వడ్డీ కట్టాలి సార్! ఎట్లా పోను?"

-ఎం. సీతన్నాయుడు (మచిలీపట్నం)

రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:

"ఉద్యోగంతో దూరదాన్ని చోటు భూమ్మీదే లేదు సామీ!"

-పి. పార్వతీదేవి (విజయనగరం)

మరికొన్ని వాగ్బాణాలు

"అయితే మాలాంటి నిరుద్యోగుల గతి ఏమి కాను?"

-వి. వెంకటలక్ష్మి (విజయవాడ)

"నీవేమయినా చెబుతావ్! నేను పోవలసింది "కాశ్మీరు"కి".

-బి. శ్రీనివాస్ (తిమ్మసముద్రం)

"దూరం గురించి కాదయ్యా! ఆ 'భూమి' గురించే నా భయం!"

-కె. వి. రత్నకుమారి (పిఠాపురం)

"చూడయ్యా దూర. భూమి లేకపోతే వెంటనే 'పెళ్ళి' చేసుకోమను!"

-ఎమ్. శివగణేశబాబు (కాకినాడ)

"దూరభూమి అని కాదు సార్... మీకు దూరంగా వుండాలనే నా బాధ!"


-జి. యు. యమ్. నాగేంద్రన్ (తణుకు)


"అవునవును, పెట్టకపోయినా పెట్టే యిల్లు చూపెట్టమన్నారు"

-రాధారాణి (హైదరాబాద్)

లక్కీ పేర్లు

పి. ప్రశాంతి (కడప), వి. ఎల్. కుసుమకుమారి (పిఠాపురం), కె. యస్. యస్. శర్మ (కాకినాడ), ఎ. బాలాజీ (శ్రీహరికోట), కె. శివరామప్రసాద్ (హైదరాబాద్), పి. రాంబాబు సత్యశ్రీ (పాలకొల్లు), వై. శ్రీనివాసరావు (పాలకొల్లు), సి. హెచ్. ప్రభాకరరావు (చింతలూరు), (కావ్యపురం), ఆర్. శ్రీజ్యోతి (ఏలూరు), గుబ్బల శ్రీనుబాబు (పూనా), రఫీ (శ్రీకాకుళం).






ఇంతవరకూ సాగిన కథ-3: ప్రేమజంట శౌరి, ధీరలవి ఎదురు బదురు యిండ్లు. వారి ప్రేమకు మొదట పచ్చజండా వూపిన పెద్దలే తుదకు అడ్డుగోడలై నిలుస్తారు. ఎన్నికల్లో ఓడిపోయిన పెద్దలు తమ పిల్లల పెళ్ళిళ్ల చేయాలని తాపత్రయపడటం ప్రారంభిస్తారు. ధీర, శౌరీ తాము ఉద్యోగాలు సంపాదించుకుని తమ కాళ్లపై తాము నిలబడితే కానీ తమ ప్రేమ ఫలించదనే నిర్ణయాలకు వస్తారు. ఉత్తరమో, దక్షిణమో సమర్పిస్తే కానీ ఉద్యోగాలు రావనే ఉద్దేశ్యంతో ఆ వేటలో పడతారు. శౌరి, ధీరల ప్రయత్నాలు ఫలించవు.

(గత సంచిక తరువాయి)

ఆటో దిగిన శ్రీశైలం చిరచిరలాడుతూ "నందీ.. నందీ" అని గావుకేక లేస్తూ ఇంట్లోకి చూశాడు.

"క్షేమంగా తిరిగి వచ్చారా" అని అవురావురు మంటూ ఆహ్వానిస్తూ కుంకుమభరిణని గాలికి వదిలేసింది గంగమ్మ.

"క్షేమంగా తగలడ్డాలే- ఆనందిగాడు ఏడి?' అంటూ ఇంట్లోకి వస్తూనే విరుచుకుపడ్డాడు.



'హైదరాబాద్ పంపమని టెలిగ్రాం ఇచ్చారుగా"- ప్రతినింద వేస్తూ తెల్లబోయింది.

విషయం ఆకళింపు చేసుకున్న శ్రీశైలం ఉగ్రుడైనాడు.

"ఇదంతా సప్తగిరి గాడి పన్నాగం. టెలిగ్రాం ఎరతో నందిని కట్టేసి "ధీర"ని మనవాడిపైవుసికొల్పి వుంటాడు. ఎక్కడికి పోతాయి ఆడపిల్లల తల్లిదండ్రుల లేకి బుద్ధులు" అని ఏకి పారేస్తూ.

"మన వంశోద్ధారకుడు ఇంట్లో లేడా? ధీరతో వూరేగుతున్నాడా" చిటపటలాడాడు.

నిన్నటి వరకు గోళ్లు కొరుక్కుంటూ ఇంట్లోనే వున్నాడు. ఈ రోజు కూడా ఇంట్లో వుంటే గోళ్లు లేవని, చేతి వేళ్ళని తింటాడని భయపడి కాసేపు సరదాగా యోగితో తిరిగిరమ్మని పంపించాను" సంజాయిషితో కొడుకుని వెనకేసుకొచ్చింది గంగమ్మ.

"మన అబ్బిగాడికి బేరం సెటిల్ చేశాను. పాతిక లక్షల కట్నం. అదనంగా రెండు ఇళ్లు. కొసరుగా వెండి కంచం, గ్లాసు, డైనింగ్ టేబుల్"

ఆయన వాగ్ధాటికి అడ్డు తగిలి "అబ్బాయిని అడగకుండానే బేరం ఖరారు చేశారా" నిలేసింది గంగమ్మ.

"వాడ్నేమిటి అడిగేది? రిటరన్ జెర్నీకి పైసలు తక్కువై కట్నంలో బయానా తీసుకున్నాను. మనమెంత తన్నుకు చచ్చినా ఈ పెళ్ళి ఆగదు. అంతా పెద్దవాళ్లతో వ్యవహారం. మచ్చలేని సంబంధం"- కస్సుబుస్సుమంటూనే బట్టలు మార్చుకున్నాడు శ్రీశైలం.

"మచ్చలేని సంబంధమని ఎవరు చెప్పారు?" వంట చేస్తూనే సందేహం వెలిబుచ్చింది గంగమ్మ.

"మధ్యవర్తులు చెప్పారు సరేనా?"- నమ్మకం లేదా?- కరిచినంత పని చేశాడు.

'పెళ్ళికూతురి వొంటిపై పుట్టుమచ్చలు కూడా లేవని చెప్పారా?"

ఆమె కంఠంలో హేళన కన్నా అనుమానం ఎక్కువగా వుంది. అనామకుడికి అంత పెద్ద కట్నమిస్తున్నారంటే ఆ సంబంధంలో పెద్ద లోపం

వుండి తీరుతుంది అన్నది ఆమె భయం.

పళ్ళు పటపటా కొరుకుతూ "రేపు ఉదయానికల్లా వియ్యంకుడూ, పెళ్ళికూతురు మన వూరికి వస్తున్నారు. నీ శల్యపరీక్షల్లో వాళ్ళు ఓడినా, నువ్వెంత అరిచి గీపెట్టినా ఈ పెళ్ళి ఆగదు. కాదూ కూడదంటావా నీ బొట్టు చెరిపేస్తాను" చివరి అస్త్రం వదిలాడు శ్రీశైలం.

"కలికితే అతకదంటారు. సమయానికి నంది కూడా లేదు" నసపెడుతూనే వంట చేసిందామె.

"ఆ మాత్రం శాస్త్రం వాళ్ళకి తెలును. మనింటికి రారు. హోటల్ కిన్నిలో బసచేస్తారు. నందిగాడి చేయి వాటుదనం ఎక్కడికి పోతుంది? హైదరాబాద్ జైల్లో రెస్టు తీసుకుంటూ వుంటాడులే. ముహూర్తం వేళకి ముద్దకి తగలడతాడులే"

* * *

"ఒరేయ్... నువ్వింకా సత్తెకాలంలోనే వున్నావు. అన్నట్టు మరిచాను. గతనెల ఇరవై తేదీన జరిగిన గ్రేడ్ టు ఏవన్ ఆఫీసర్ల ఇంటర్వ్యూకి వెళ్ళావా" అన్నాడు యోగి ఏదో గుర్తుకు తెచ్చుకుంటూ.

"వెళ్ళానా. అంతా రికమండేషన్ల మయమని విన్నాను. వారం రోజుల్లో రిజల్ట్సు వస్తాయని తెలిసింది. అయినా పెద్దగా ఆశలేదు. నీకెవరైనా తెలిసిన వాళ్ళున్నారా" ఆశగా ఆసక్తిగా అడిగాడు శౌరి.

"ఉన్నారు. ఓ ఇంటర్వ్యూ మెంబర్ వున్నాడు. లంచానికి లొంగడు. రాజకీయ నాయకుల సిఫారసులకి విలువ ఇవ్వడు. బంధువులూ, స్నేహితులు ఎంత వొత్తిడి తెచ్చినా ఖాతరు చేయడు."



"అలాంటి వాళ్ళు ఇంకా ఉండబట్టే మనకి రోజు విడిచి రోజైనా మంచి నీళ్ళు దొరుకుతున్నాయి. ఎవర్రా ఆ మహానుభావుడు"

"మన్మధమూర్తి, ఆయనకున్న ఒకే ఒక బలహీనత స్త్రీ వ్యామోహం. ఆడగాలి ఆయనకి తగిలిస్తే చాలు ఇట్టే అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇస్తాడు. అన్నట్టు మరిచాను- 'సంసార స్త్రీ' పొందు కోసం పెరపెరలాడుతాడు"

"ఇదెక్కడి గోలరా బాబూ... నా ఉద్యోగం కోసం ఏ స్త్రీ కాపురంలో నిప్పులు పోసుకుంటుంది" నీరు కారిపోయాడు శౌరి.

"డబ్బుతో ఆలివికానివంటూ లేవు. రెండు వేలు నీవి కాదనుకో. మిగతా గ్రంధమంతా నేనే నడిపిస్తాను. ఈ నాటకంలో నీకూ చిన్న పోర్షన్ వుందనుకో–" చల్లచల్లగా చెప్పసాగాడు యోగి.

వెచ్చవెచ్చగా వింటున్నాడు శౌరి.

* * * *

టెలిగ్రాం శ్రీశైలం కుట్రలో భాగమని చిర్రుబుర్రులాడుతూ చిందు లేస్తున్నాడు సప్తగిరి.

శ్రుతీలయా తప్పిన భర్త తాండవం భరించలేక "గరుడాద్రి వస్తాడు లెండి... ఇంతకీ మీరెళ్ళిన పని ఏమయింది?" విసుక్కుంటూ మాటలు సాగదీసింది మంగమ్మ.

"బంగారంలాంటి కుర్రాడిని చూశాను. బోలెడంత ఆస్తి. ఒక్కడే కొడుకు. హైదరాబాద్‌లో మేలు బంతి అంటే నమ్ము. ఒక్క దురలవాటు లేదు" కాబోయే అల్లుడి ప్రస్తావన రాగానే మైమరిచి పోయి వర్ణించసాగాడు సప్తగిరి.

ఆ మాటలకి మొహం మొత్తిన ధీర "అన్ని దురభ్యాసాలు కరతలా మలకం చేసుకున్న అతగాడికి అబ్బని వొకే ఒక దురలవాటు ఏమిటో –" వెటకారం చేసింది.

కళ్ళు తేలేసి నోట నీళ్ళు నములుతున్న సప్తగిరి సంభాళించుకుని "అధిక ప్రసంగం చేయకు. అతగాడు నీలాగా వాగుడుకాయ కాదు. మితభాషి. అసలు పెదవి విప్పడు. ఇంటి పెత్తనమంతా నీదే" కూతుర్ని ఎగేస్తున్నాడు.

"పెదవి విప్పడంటున్నారు. అసలు అన్నం కూడా తినడా? మీది మరీ విడ్డూరం" బుగ్గలు నొక్కుకుంది మంగమ్మ.

"చుప్... నోర్మూసుకో. అతనికి బంగారపు పళ్ళున్నాయి. దొంగలకి భయపడి పెదవి విప్పడు".

"కొండంత ఆస్తి వున్నా రోజుకో రాయి తీస్తే ఇట్టే తరిగిపోతుంది. మౌనంగా వుంటే జరుగుబాటు ఎలా?" నవ్వుతూంది.

"అతను [illegible] కాంట్రాక్టుల [illegible] అంతా క్రియ. కంట్రాక్టులు రెండు [illegible] సంపాదిస్తున్నాడు. [illegible] కాంట్రాక్టులే అతనికి [illegible] [illegible] అయ్యాయి".

[illegible] సప్తగిరి.

"ఇళ్ళు కూల్చడంలో ఘనుడా? ఏ పాటి కట్టానికి ఒప్పుకున్నాడు."

నొసలు చిట్లించింది మంగమ్మ.

"మన అమ్మాయే అతనికి కట్నంట. పెళ్ళి సింపుల్‌గా చేయమన్నాడు. బహుదొడ్డ మనసు"

"అవునవును. భారీగా పెళ్ళి చేస్తే రేపు నా ద్వారా వచ్చే ఆస్తి తగ్గుతుందని అతని భయం"

మూతిని మూడు వంకర్లు తిప్పింది ధీర.

"కుర్రాడిని చూస్తే మీరిలా పెడసరంగా మాట్లాడరు. రేపో ఎల్లుండో వాళ్ళు మన వూరు వస్తున్నారు"

"ఈ వూళ్లో వాళ్ల బంధువులున్నారా?"

పైసా కట్నం తీసుకోని నిజాయితిని శంకిస్తూనే వుంది మంగమ్మ. అతని చరిత్ర వాళ్ల బంధువుల ద్వారా తెలుసుకోవాలని ఆరాటపడుతున్నది.

"మనం తప్ప వాళ్లకీ వూళ్లో బంధువులు లేరు. పెళ్ళి కాకుండా మనింట్లో పాగా వేయడం సబబుకాదు. కాబట్టి హోటల్ కిన్నిలో డేరా వేస్తారు. ధీరని చూస్తారు. ఓ. కే. చేస్తారు. ధూం.... ధాం.... అని పెళ్ళి చేస్తాను. ఈ దెబ్బతో శౌరి పిచ్చాడవుతాడు. తల కొరివి పెట్టే కొడుకు లేక కుక్క చావు చస్తాడు శ్రీశైలం. వాడి పీడ విరగడైతే నేనే వూరిని ఏలుతాను"- అంటూ ఏకబిగిని చెలరేగుతున్నాడు సప్తగిరి.

గమ్మత్తు ఏమిటంటే, అతనికి తెలియకుండానే ధీరా, శౌరిల ప్రేమ [illegible] న్నాడు. [illegible] జీర్ణించుకున్న మంగమ్మ [illegible] ఊహకందని [illegible]

తండ్రి [illegible] ప్రతిఘటించ[illegible] [illegible] అంగికారంగా [illegible] విజృంభిస్తున్నాడు సప్తగిరి.

అంతలో "హలో... ధీరా [illegible]" అంటూ మందహాసవదనంతో [illegible] సప్తమి.

కూతురి పెళ్ళి [illegible] అంతా చెప్పేశాడు సప్తగిరి.

"కంగ్రాట్యులేషన్స్ ధీరా.... నీకు ఇంకో గుడ్ న్యూస్. నా నవల ఆదివారం [illegible] రేపు నువ్వు మా ఇంటికి రావాలి. నా రచన చదువుతాను. నువ్వు ఊం కొడుతూ వినాలి" ప్రాధేయపూర్వకంగా ఆహ్వానించింది సప్తమి.

పెళ్ళి సమస్యతో [illegible] ధీర, స్నేహితురాలి అభ్యర్ధనకి ఏడుపు ముఖం పెట్టి కర్మ... కర్మ... అని తల బాదుకుంది.

"నా నవల [illegible] అభిప్రాయం [illegible] సప్తమి.

"[illegible]"

[illegible]

"[illegible] పూర్వం రోజుల్లో [illegible] [illegible] సింహాసనం [illegible] తెలుగు [illegible]

సృష్టిస్తున్నారు''

గీరగా అంటూ ''పదవే.... కాసిని మల్లె మొగ్గలు కోసుకుందాం'' అని బలవంతంగా ధీరని పెరట్లోకి లాక్కెళ్ళింది సప్తమి.

''పిచ్చి మొద్దా.... నా రచనలు వినిపించడానికి నిన్ను రమ్మనడంలేదు-'' సన్న సన్నగా నసిగింది.

మరి ఎందుకన్నట్టు కళ్ళు ఎగరేసింది ధీర.

''బ్యూటీ అండ్ నాటీ కంపెనీలో రేపు మధ్యాహ్నం నీకు ఇంటర్వ్యూ వుంది. ఇందాకే కాల్ లెటర్ వచ్చింది. ఇంటర్వ్యూ అంటే మీ నాన్న ఒప్పుకోడని శ్రోతగా రమ్మని బొంకాను''.

''థాంక్యూ'' అంటూ సప్తమి చేతిని అందుకుని కృతజ్ఞతా పూర్వకంగా చూసింది ధీర.

''రేపు నువ్వు తప్పకుండా రావాలి సుమా'' అని ధీరని హెచ్చరిస్తూ ఆ ఇంట్లోంచి బయటపడింది సప్తమి.

సరిగ్గా అదే సమయంలో తన కొడుకు పెళ్లి గురించి టాం... టాం.... వేస్తున్నాడు శ్రీశైలం.

గంగమ్మ ఇచ్చిన కాఫీ తాగుతూ బుద్ధిమంతుడిలా వింటున్నాడు యోగి.

జుత్తు పీక్కునే ధైర్యం చేయలేక పిచ్చి చూపులు చూస్తున్నాడు శౌరి.

5

''బ్యూటీ అండ్ నాటీ కంపెనీ ఎక్కడుందో నాకే గాక నాలాంటి చాలామందికి తెలియదు. ఫేమస్‌పేట అని పోస్టల్ ఎడ్రస్ వుందిగా. నేనూ వస్తాను. ఇద్దరం కలిసి వెతుకుదాం. ఇంటర్వ్యూకి బోలెడంత టైం వుంది. కాస్త కాఫీ తాగి వెళ్దాం''.

పాడి పాడి రాగాలతో హొటల్ కిస్‌మీకి దారితీసింది సప్తమి.

మిత్రురాలి మాటలు విశ్వసించిన ధీర, కసాయిని నమ్మిన మేకలా వెంబడించింది.

ఇద్దరూ హొటల్లో చతికిలబడ్డాకా, మసాలా దోశకి ఆర్డరిచ్చింది సప్తమి.

'చాంద్‌నీ' హోటల్

శ్రీదేవి, రిషికపూర్ జంటగా విడుదలైన 'చాంద్‌నీ' చిత్రం ఘనవిజయం సాధించటంతో ఈ స్ఫూర్తితో ఒక హోటల్ యజమాని తన హోటల్ పేరును 'చాంద్‌నీ' హోటల్‌గా మార్చుకున్నాడట. సినిమా పిచ్చగాడేమో! ఇటీవలి కాలంలో ఈ మోజు మరీ ఎక్కువైపోయింది. కొన్ని బార్‌ల వాళ్లు కూడా ఈ చిత్రం పేరునే తమ బార్‌లకు పెట్టుకున్నారట. బార్‌లు, హోటళ్లే కాదు ఉడుపులకు కూడా సినిమా పేర్లు పెట్టేస్తున్నారు. ఇదేం ఆనందమో! మరి.

కెరటాలు-కేరింతలు

వాళ్ళని చూడని శౌరి, రిసెప్షన్ దగ్గర మెడనరం నెప్పి పుట్టేలా తల వొంచేసి రిజిస్టర్‌లో సంతకం చేస్తున్నాడు. అతన్ని ఆనుకుని నిల్చున్న 'కూన' వెకిలి నవ్వులు చిలకరిస్తున్నది. తన హావభావాలతో మగ పురుగుల మెదడు తినేస్తున్నది.

రూం నెంబర్ 'ట్వంటీటూ' అంటూ శౌరికి 'కీ' ఇచ్చాడు రిసెప్షనిస్టు.

తప్పు పని చేస్తున్న వాడిలా, హొటల్లో జనం వంక చూడక, నేల చూపులతో, కళ్ళు మూసుకున్నంత పనిచేసి అతి కష్టంగా ముందుకు సాగుతున్నాడు శౌరి. అతన్ని రాసుకు పూసుకు నడుస్తున్న కూన తన జెండా ఎగరేస్తున్నట్టు పమిటని గాలికి వదిలింది.

కాఫీ తాగుతున్న ధీర యాదృచ్ఛికంగా శౌరిని చూసింది. అతని తోకలా వున్న కూనని చూసింది. అతని చొక్కా పట్టుకుని నిలవెయ్యాలని ఆవేశపడింది. కానీ ఆ పని చేయలేక పోయింది. అప్పటికే ఆమె చెవిని తడి చేస్తున్నది సప్తమి.

''ఎవరూ చూడరని పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతున్నది. సిగ్గులేకపోతే సరి. నిన్నటి వరకు ప్రేమ... ప్రేమ అంటూ నీ కొంగు పట్టుకుని తిరిగాడు. ఆ వయ్యారి హైదరాబాద్ సరకులా వుంది శ్రీశైలం సెటిల్ చేసిన కోడలు. ఫారిన్ ట్రిప్‌లో వున్న పరమ ధనవంతురాలు. ఇక శౌరికి మనం కనబడం. శ్రీశైలం ఇక్కడ డేటింగ్ అరేంజ్ చేశాడేమో... ఎనీహౌ... శౌరి చాలా లక్కీ ఫెలో. సారీ.... వెరీ సారీ .... ధీర.... ఇక ఆ వూసరవిల్లిని నమ్మకు. నీ దారి నువ్వు చూసుకుంటే మంచిది''

నా దారి ఇంటర్వ్యూనే. ఉద్యోగం సంపాదించుకోవాలి. నా బ్రతుకేదో నేను బ్రతకాలి. కమాన్ సప్తమీ.'' ఉక్రోషాన్ని అదిమిపెట్టి పెట పెట్లు మీద లేచింది ధీర.

అంతలో ఒకడు గబగబా వచ్చి ''హలో... సప్తమిగారూ... మీరిక్కడున్నారా? మీకోసం వూరంతా గాలించాను. మా బామ్మ అవసాన దశలో వుంది. మీరు వెంటనే రావాలి'' అన్నాడు ఎవరో తరుముతున్నట్టు.

''మీ బామ్మ అవసాన దశలో వుంటే రావలసినది నేను కాదు. లాయర్, డాక్టర్''

అతని అభ్యర్థనని కొట్టి పారేసి ''రావే... ధీరా... పోదాం... ఇప్పటికే చాలా ఆలస్యమయింది'' అంది సప్తమి.

''లేదు. మీరే రావాలి. తప్పదు. మీ నవలలో ఇరికించాలని భగవద్గీతలో కొన్ని శ్లోకాల తాత్పర్యాలు మా బామ్మకి వినిపించారుట. చివరి క్షణంలో అవి మళ్ళీ వింటేగాని విల్లుపై సంతకం చేయనని మొరాయిస్తున్నది మా బామ్మ. ఈ అబ్బిగాడిని మీరే కాపాడాలి. మా తాతల ఆస్తి నాకే దక్కించాలి''.

''అబ్బిగా.... పెద్ద ఇబ్బందిలో పెట్టేశావే. ఇప్పుడు మా ఫ్రెండ్‌ని తీసుకుని ఇంటర్వ్యూకి వెళ్లాలి'' మాటలు నాన్చింది సప్తమి.

''ఇంటర్వ్యూ ఎక్కడ''.

''బ్యూటీ అండ్ నాటీ కంపెనీ''.

''ఫేమస్‌పేటలో కంపెనీనా? అక్కడ మా ఫ్రెండే పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్. మీ ఫ్రెండ్‌కేం అభ్యంతరం లేకపోతే ఇంటర్వ్యూకి తీసుకెళ్ళడమే కాదు నా పలుకుబడి ఉపయోగించి ఉద్యోగం ఇప్పిస్తాను'' మాటలతో కోటలు కట్టాడు అబ్బిగాడు.


ధీరా, సప్తమి, కాసేపు చెవులు కొరుక్కున్న తరువాత అబ్బిగాడి వెంట వెళ్ళడానికి సిద్ధపడింది ధీర.

అబ్బిగాడి బామ్మ ఇంటికి బయలుదేరింది సప్తమి.

కూనని రూంలో కుదేసి యోగి రాక కోసం ఎదురు చూస్తున్న శౌరి అంతా గమనిస్తూనే వున్నాడు.

ధీర, అబ్బిగాడితో కలిసి వెళ్ళడం పొంచి పొంచి చూస్తున్నాడే గాని బయటపడటంలేదు శౌరి. ఎవరతనని తల పగిలేలా ఆలోచిస్తున్నాడు.

(ఇంకా వుంది)



హలో డాక్టర్ నేనేం చెయ్యాలి?



డా. కొత్త రవీంద్రబాబు

రాజశేఖర్, రాజమండ్రి

యువకులు ఏ వయసు వరకు ఎదుగుతారు. నేను కేకులు స్వీట్సు తింటాను. లావుగా వుంటాను. వయసు 15 సంవత్సరాలు.

యువకులు 21వ సంవత్సరం వరకు పొడుగ్గా పెరుగుతారు. 21 నుండి 25 సంవత్సరం వరకు బహు కొద్దిగా మాత్రం పెరగవచ్చు.

స్వీట్సు, కేక్సు మాని వ్యాయామం చేస్తే సన్నబడ వచ్చు.

త్రిమూర్తులు, కొమరగిరిపట్నం

వయసు 15 సంవత్సరములు. గడ్డం మీసం వస్తున్నాయి. 20 సంవత్సరముల వరకు రాకుండా యింజక్షన్లు చెప్పండి.

యుక్త వయసులో గడ్డం మీసం వస్తాయి. రాకుండా చేయాలని ప్రయత్నించ వద్దు- చేసినా ప్రమాదం!

జి. శ్రీనివాసరావు, మద్రాసు

వయసు 22 సంవత్సరాలు. పొడుగు పెరగాలి. స్వరతి కలవడ్డాను.

22 సంవత్సరముల తర్వాత పొడుగు పెరిగే అవకాశాలు చాలా తక్కువ. అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టుకోకండి! వ్యాయామం వలన పొడుగు పెరుగరు.

నళిని, రేపల్లె

మలబద్ధకం. మూత్ర విసర్జన రంధ్రం దగ్గర వాచినట్లుండి నురదగా వుంది. వివాహం కాలేదు.

పండ్లు తినండి. అన్నంతో పాటు ఆకుకూర లెక్కువగా తినండి. డల్‌కొలాక్స్ బిళ్లలు రాత్రి పడుకోబోయేప్పుడు వేసుకోండి.

దురద వున్న చోట డాక్టారిన్ ఆయింట్‌మెంట్ స్నానానంతరం రాసుకోండి.

తగ్గకపోతే లేడీ డాక్టరుగారికి చూపించుకోండి. మంచి నీరెక్కువగా తాగండి. మధుమేహ వ్యాధి వుందేమో పరీక్ష చేయించుకోండి.

శ్రీదేవి, కర్నూలు

వంటిమీద మచ్చలు వచ్చాయి. లెప్రసీ అని నిర్ధారించి డాప్సోన్ బిళ్ల లిచ్చారు. చేతులకు కాళ్లకు నీరు చూపి మచ్చ లెక్కువైనాయి. జ్వరం, వళ్లు నొప్పులు.

మీకు లెప్రారియాక్షన్ అంటే డాప్సోన్‌కు రియాక్షన్ వచ్చింది. డాప్సోన్ బిళ్లలు వాడడం ఆపండి. డెల్టాకార్టిల్ పది మిల్లీగ్రాముల బిళ్లలు రోజుకు మూడు, రిసోచిన్ రోజూ మూడు బిళ్లలు వాడండి పది రోజుల పాటు.

వంటి వాపు జ్వరం తగ్గాక లెప్రసీకి వేరే మందులు హేన్సొపరాన్, రిఫాంపెసిన్ వాడవచ్చు. డాక్టర్ల పర్యవేక్షణలో డాప్సోన్ తక్కువ మోతాదులో మొదలెట్టి క్రమేపీ పెంచవచ్చు.

బాలవర్ధిరాజు, ఒంగోలు

అంగం చివర చర్మం మూసుకు పోయివుంది. సుంతీ చేయించుకుంటే రతి సామర్థ్యం తగ్గుతుందని భయంగా వుంది.

అంగం చివర చర్మంలో అనేక సున్నితమైన నరాలుంటాయి. సుంతీ చేసిన తర్వాత సున్నితమైన నరాలున్న చర్మం వుండదు గనుక రతి సమయంలో తీవ్ర స్పందన కొంత తగ్గి శీఘ్ర స్ఖలనం అవకాశాలు తగ్గుతాయి. అందువలన రతి సామర్థ్యం, రతి సమయం పెరిగే అవకాశాలున్నాయి.

అంగం చివర చర్మం మూసుకు పోయినప్పుడు చర్మం కింద మురికిజేరి క్రమేపీ పుళ్ళు పడడం అరుదుగా వయసు దాటాక కాన్సరు రావటం, త్వరగా సుఖవ్యాధులు రావటానికి ఆస్కారం వుంది.

వెంటనే సుంతీ చేయించుకోండి.

కుమారవర్మ, బాపట్ల

వివాహం అయి రెండు నెలలు అయింది. బీజంపైన ఉబ్బెత్తుగా వుంది. డాక్టరుగారు హెర్నియా అనీ ఆపరేషన్ చేయించుకోమనీ అన్నారు. మా ఆవిడ ఏమైనా అనుకుంటుందేమోనని భయం. ఆపరేషన్ చేయించుకుంటే కొన్నాళ్లు విడిగా వుండాలన్న సందేహంతో ఆపరేషన్ చేయించుకో లేదు.

వివాహం తర్వాత దాంపత్య జీవితం మొదలెట్టిన కాలంలో హెర్నియా బయటపడటం కొంత మందిలో జరుగుతుంది. రతి సమయంలో పొట్ట కండరాల మీద వత్తిడి పెరిగి కొంత మందిలో హెర్నియా వస్తుంది.

ఈ విషయంలో బిడియపడటం అనవసరం. దాంపత్య జీవితానికి కొద్ది రోజులు భగ్నం కలుగుతుందని భయపడవద్దు. వెంటనే ఆపరేషన్ చేయించుకోండి. ఆపరేషన్ చేయించుకోకుండా రతిలో పాల్గొంటే ఒకోసారి హెర్నియా లోపల పేగులు మెలిపడి ప్రమాదం జరుగవచ్చు!

రాము, మద్రాసు.

మిలటరీలో పని చేస్తున్నాను. భార్యకు గర్భస్రావం అయింది సంవత్సరం క్రితం. తర్వాత గర్భం రాలేదు. పదిహేను ఇరవై నిముషాలకంటే రతి క్రియ జరుపలేకుండా వున్నాను. భార్యకు నెలసరి సరిగా రావడం లేదు.

భార్యా భర్తలిరువురూ డాక్టరుగారికి చూపించుకోండి. రతికిముందు తర్వాత మీ భార్యతో కులాసాగా కాలం గడుపుతూ ఆమెకు ఏవిధంగా సుఖ సంతోషం కల్గుతుందో తెలుసుకుని భావప్రాప్తి కల్గించండి. రతి కార్యక్రమంలో భార్యా భర్తలిద్దరూ సంపూర్ణానందం పొందవలసిన అవసరం వుంది.

మీరు మానిక్స్ గొట్టాలు రాత్రి భోజనానంతరం అయిదు చొప్పున మూడు నెలలు వాడండి.

ఆర్. సుశీల, విజయనగరం.

చుండ్రు-జుట్టు వూడుతుంది. చెస్టు పెరిగి వొళ్ళు తగ్గాలి. జ్ఞాపకశక్తి పెరిగి నలుగురిలో కలవాలి.

వారానికి రెండుసార్లు క్లినిక్ షాంపూతో తలంటుకుని జెబెక్స్ బిళ్ళలు భోజనానంతరం రోజు కొకటి చొప్పున నాలుగు నెలలు వాడండి. వినోఫిట్ జిన్‌సెంగ్ గొట్టం రోజు కొకటి చొప్పున రెండు నెలలు వాడండి. కొవ్వు పదార్థాలు తగ్గించి పళ్ళు తినండి.

పి. షహీద్, మైలవరం

జ్ఞాపకశక్తి తక్కువ. వ్యాయామం వలన ఉపయోగం వుందా?

చదువు మీద మనసు లగ్నం చేయండి. బట్టీ పెట్టండి. లేదా చదివిన విషయాలలో ముఖ్యమైన వాటి నుంచి నోట్స్ తయారుచేసుకోండి.

హిట్ దర్శకుడి క్రొత్త చిత్రాలు

తీస్రీ మంజిల్, గైడ్, జానీ మేరా నామ్ వంటి హిట్ చిత్రాలను అందించిన విజయానంద్ చాలా కాలం తర్వాత రెండు చిత్రాలకు దర్శకత్వ బాధ్యతలు చేపడుతున్నాడు. ప్రవీణ్ ధక్కర్, సురేష్ గ్రోవర్‌లు ఈ చిత్ర నిర్మాతలట. మిథున్ చక్రవర్తి హీరోగా నటిస్తున్న ఈ రెండు చిత్రాలు గతంలో మాదిరి హిట్ అయితే మళ్లీ విజయానంద్ సుడి తిరిగినట్టే!



ఈ బాధ పగవాడికి కూడా వద్దు!

జంబులింగం చాల తెలివైనవాడు మాత్రమే కాదు, చురుకైన వాడు కూడ.

అతను ఇరాక్ వచ్చి ఆరు నెలలు కాలేదు, అప్పుడే చాలా మంది చేత చాలా సామాన్లు ఇంటికి పంపించి వేశాడు! అతని నోరు పంచదార కంటే తీయన! మాట అన్నాడంటే సాధారణంగా ఎవరూ కొట్టివేయలేరు. ఎవరిని ఎలా తన పనికి అనుకూలంగా తెచ్చుకోవాలో అతనికి బాగా తెలుసు!

వచ్చింది లగాయతు అతను కావలసిన వారందరితోనూ స్నేహలతను దట్టంగా అల్లేశాడు. వీలైనంత మంది వద్ద దీనార్లు విపరీతంగా అప్పు చేశాడు! కొందరి వద్ద చేబదులు తీసుకొన్నాడు. తనకు దొరికేదీనార్లు గూడ చాలా జాగ్రత్తగా ఖర్చు పెట్టి, కొంత మిగుల్చుకొని. చీరలు- రిస్టువాచీలు- రకరకాల ఎలక్ట్రానిక్స్- సూటు బట్టలు- కస్మటిక్స్- బొమ్మలు- ఓహ్! ఒకటేమిటి చాలాచాలా కొన్నాడు.

ఇవి అన్నీ తను సెలవులో వెళ్లేటప్పుడు తీసుకు వెళ్లాలి. సెలవులో వెళ్లేటప్పుడు ఫ్లయిట్ టికెట్ మీద ఇరవై కేజీలే తీసుకు వెళ్ళనిస్తారు. అదీగాక- సెలవు ఇంకా చాలా దూరం ఉంది. ఈలోగా చాలా మట్టుకు ముందుగానే పంపించేయాలని నిశ్చయించు కొన్నాడు. ఇలా అందరి చేతా తలా ఒకటి రెండు వస్తువులు పంపించి వేస్తే- తను వెళ్లేటప్పుడు మిగిలినవి 'ఈజీ'గా తీసుకు పోవచ్చు!- అని మాస్టర్ ప్లాన్ వేశాడు.

అంతే! తన వూరి నుండి ఎంతమంది సెకెండ్‌మెంట్ మీద ఇరాక్ వచ్చారో ఒక లిస్టు తయారు చేసికొన్నాడు. వారిలో ఎవరెవరు ఏ తారీఖు ఫ్లయిట్‌లో స్వదేశం సెలవులో వెళతారో-

అచ్చి రఘురామరెడ్డి

ఎప్పటికప్పుడు వెల్ఫేర్ ఆఫీసర్ వద్ద ఉండే లిస్ట్ చూసి– వాళ్ళు ఎక్కడ పని చేస్తున్నదీ తెల్సికొని వారికి గాలం వేసేవాడు.

అసలు జంబులింగం సరియైన కీలకస్థానం "రమాదీ"లో ఉన్నాడు. చాలా మంది ఎప్పటి కప్పుడు అక్కడికి రావలసినవారే! అందువల్ల అతని పని చాలా తేలిక అవసాగింది.

జంబులింగం తన సామాన్లు వాళ్ళచేత వీళ్ళచేత తన వాళ్ళకి ఎప్పటికప్పుడు ఇండియాకు పంపించివేయడం చూసి– అది చేతకాని వాళ్ళు ఏడ్చేవారు! అయితే జంబులింగం అటువంటి అసమర్థుల్ని చూసి "కేర్" చేయకపోగా, జాలిపడేవాడు!

ఆ రోజు మెస్‌లో లంచ్ తీసికోడానికి వెళ్ళాడు జంబులింగం. ఎదురుగా ఒక అపరిచిత వ్యక్తి భోజనం చేస్తున్నాడు. చూడగా అతను కాజీపేట్ వాడేనని పించాడు. ఎందుకైనా మంచిదని వల సిద్ధం చేశాడు.

"బ్రదర్, మీరు కాజీపేట్ నుండి వచ్చారు కదూ?"

భోజనం చేస్తూ ఉండడం వలన అతను ఔనన్నట్టు తల ఊచాడు.

"మా ఊరే అన్నమాట! ఏ డిపార్ట్‌మెంట్?"

తను ఏ డిపార్టుమెంటో చెప్పాడు అతను– శంభులింగం!

"ఎక్కడ పని చేస్తున్నారు?"

మళ్ళీ జవాబు చెప్పాడు అతను.

"తీవులో ఎప్పుడు వెళుతున్నారు?"

"డిసెంబరులో "

"అంటే వచ్చే నెలే అన్నమాట!"జంబులింగం మనసు ఆదో రకమైన ఆనందంతో ఓలలాడింది చేప దొరికినందుకు.

జంబులింగం అతన్ని చాలాసేపటి వరకూ వదల్లేదు. చాలా వివరాలు సంపాదించాడు. అంతే! వల వేశాడు.

మరుసటి రోజు ప్లాను ప్రకారం జంబులింగం కోస్టరు టైముకి మెస్ ఎదురుగా నిల్చున్నాడు. ఈలోగా శంభులింగం అక్కడికి రానే వచ్చాడు, బజారు వెళ్ళడానికి.


రాగానే శంభులింగం కౌగలించుకున్నంత పని చేశాడు. మాటల్తో మంత్రించాడు.

కోస్టరులో ఇద్దరూ ప్రక్కపక్కనే కూర్చున్నారు. ఎప్పటివో పాత కాజీపేట్ ఊసుల్లోకి దిగిపోయారు.

బజారులో జంబులింగం, శంభులింగాన్ని వదల్లేదు. తనకున్న యుక్తి శక్తులతో వస్తువుల్ని బేరమాడి అతనికి కొనిపెట్టాడు.

బట్టల షాపులో శంభుకి చీరలు కొనిపెడుతున్నప్పుడు మంచి సమయం చూసుకొని– చాలా దీనాతి దీనంగా ఒక అస్త్రాన్ని వదిలాడు! "శంభుగారూ! మీరు ఏమీ అనుకోనూ అంటే, ఆహాఁ! మీరు 'ఊఁ' అంటేనే సుమా... ఒక చిన్న రిక్వెస్ట్...."

శంభులింగం నోటి నుంచీ ఇంకా జవాబు రాలేదు–



"అదేనండీ!.... మా ఆడ మనిషికి ఒక చీర కొంటాను!... మీరు తీసుకు వెళతానంటేనే సుమా!...." అని నసిగాడు వినయంగా చేతులు నలుపుకొంటూ జంబులింగం.

"దానికేముందండీ! తీసుకు వెళతాను– మీరు అంతగా ప్రాధేయపడాలా?" అన్నాడు మొహమాటంగా శంభులింగం.

అంతే! జంబులింగం "టక్"మని ఒక చీర కొనేశాడు.

తర్వాత ఇద్దరూ మరో బట్టల షాపులోనికి దారి తీశారు. అక్కడ శంభులింగం తన పిల్లలకని యూనిఫారం క్లాత్ తీయిస్తున్నాడు.

"అన్నట్టు, శంభులింగం గారూ! మీరు కొంటుంటే నాకు గుర్తొచ్చింది– మా బాబిగాడు, చిన్ని కూడ యూనిఫారం క్లాత్ కావాలని రాశారు, సార్! మీరు అనుమతి ఇస్తే నేనూ కొనుక్కొంటాను!.... అదీ మీరు తీసుకు వెళతాను అంటేనే!" అన్నాడు క్రీగంట శంభులింగం ఎలా స్పందిస్తున్నదీ గమనిస్తూ.

శంభులింగం లోన చిరాకుపడ్డా– అతని వినయానికీ, తనకు కొనడంలో బేరం అదీ చేస్తున్నందుకూ కృతజ్ఞతగా ఏమీ అనలేక పోయాడు.

"దానికేముంది, యూనిఫారమే కదా! కొనుక్కోండి" అని చిన్నగా మూలిగాడు.

ఆ మాత్రం అభయహస్తం చాలు– "టకేల్"మని ఆరు మీటర్ల యూనీఫారం క్లాత్ కొనేశాడు జంబులింగం.

"జంబూగారూ! ఇక్కడ మంచి క్వాలిటీ బాదంపప్పు అదీ ఎక్కడ దొరుకుతుంది?" అని సడన్‌గా అడిగాడు శంభులింగం.

అంతే! ఎలాగైనా ఒక కేజీ బాదంపప్పు అతని చేత పంపించాలన్న సంకల్పం మనసులో ఫ్లాష్ అయింది జంబులింగానికి.

"రండి, నాకు తెలిసిన ఓ రఫిక్ వున్నాడు! ఫస్ట్ క్వాలిటీపప్పు తక్కువ ధరకి ఇస్తాడు!" అని చెప్పి దారి తీశాడు.

"శంభూగారూ! మా పిల్లలకి గూడ ఈ పప్పంటే ఎంతో యిష్టం సార్! తినడానికి ఏమి పంపకపోతే పిల్లలు ముఖం చిన్నబుచ్చు కొంటారు! ప్లీజ్! ఇదేనా ఆఖరి రిక్వెస్ట్... మీరు ఎస్ అంటే నేనొక కేజీ కొనుక్కొంటాను!"

శంభులింగానికి ఈ సారి నిజంగా ఒళ్ళు మండింది.

'ఏమిటి ఇతని ఆంతర్యం? ఇప్పటికే ఒక చీర, యూనీఫారం క్లాత్ అంటగట్టాడు. ఇంకా ఇది కూడానా?– ఏరోప్లేన్ మా బాబుది అనుకున్నాడా?' అని లోలోన చిరాకు పడ్డా – పిల్లలకోసం అని జంబులింగం పెట్టిన దీనాతి దీనమైన ముఖారవిందాన్ని చూసి, "నో" అనలేక – మౌనంగా ఊరుకొన్నాడు.

అంతే! మౌనం అంగీకారంగా తీసికొని ఆలస్యం చేయకుండా ఒక కేజీ బాదం పప్పు కొనేశాడు.

అలా – శంభులింగం చేతిలో నాల్గు కేజీల బరువైన ప్యాక్ పెట్టాడు జంబులింగం!

ఇది కేవలం ఒక 'ఎక్జాంపుల్' మాత్రమే!

ఇలా చాలా చేపల్ని రకరకాల యుక్తులతో, వలలో వేసికొని చాలా సామాన్లు పంపించాడు జంబులింగం ది గ్రేట్!

* * * * * *

రైట్స్ కంపెనీకి వచ్చిన పెద్ద కంట్రాక్టుల్లో – ఇరాక్ లోని బార్ ప్రాజెక్ట్ ఒకటి. 540 కి. మీ. నిడివి గల ఈ నూతన రైల్వే లైను అనేక ఇండస్ట్రియల్ పాయింట్స్‌ను కలుపుతూ – బాగ్దాద్‌తో మొదలై అకాషత్‌తో అంత మౌతుంది. మధ్యలో రమాదీ

-హత్- అల్ ఖయ్యాం మొదలైన స్నేహన్ను ఉన్నాయి.

ఈ ప్రాజెక్ట్ 1988 మే నెల 31వ తారీఖున మొదలై, ఐదు సంవత్సరాల కాంట్రాక్ట్ మీద నడుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌లో సుమారు 1600 మంది భారతీయులు సెకెండ్ మెంట్ మీద ఉద్యోగాలు చేస్తున్నారు.

ప్రతి ఒక మెంబరు ప్రస్తుతానికి రెండు సంవత్సరాల కంట్రాక్టు మీద పని చేయడానికి వచ్చారు. సంవత్సరానికి ఒక నెల రోజుల సెలవు మీద ఇండియాలో ఉన్న తమ కుటుంబాల్ని చూసి రాడానికి పంపుతారు. ఐతే, అందరూ ఒకేసారి సెలవులో వెళితే ఇక్కడ ప్రాజెక్టు కుంటు పడకుండా- ఆరు నెలలు గడచినది మొదలు - ఒక్కొక్కరినీ వారు కోరిన నెలల్లో సెలవు మీద పంపడం మొదలెట్టారు. వెళ్ళేటప్పుడు ఫ్లయిట్ మీద ఇరవై కేజీల లగేజి మాత్రం తెసుకు వెళ్ళవచ్చు.

రమాడీలో ఆర్. ఎమ్. ఆఫీసువుంది. అందులో మన హీరో జంబులింగం ఆఫీసు అసిస్టెంట్‌గా వుద్యోగం వెలగ బెడుతున్నాడు.

* * * * * * *

జంబులింగం సెలవులో వెళ్ళడానికి ఇక ఒక నెల వ్యవధి మాత్రం ఉంది.

అప్పుడే ఒక గోల్డ్ రింగ్ కొనేశాడు! డ్యూటీ ఫ్రీ షాపులో ఒక టూ- ఇన్- వన్ ఎప్పుడో కొని రెడీగా వుంచుకొన్నాడు.

అందమైన స్వీడన్ రగ్గు కూడ కొన్నాడు. ఇంకా ఎన్నో చీరలు, కెమేరా, సెంట్లు - జ్ఞాపకం రావడం లేదుగాని! - చాలా అయిటమ్స్ కొని రెడీగా ఉంచుకొన్నాడు.

ఇప్పుడు అతను తీసుకు వెళ్ళవలసిన

రః బాధ
పగవాడికి కూడా వద్దు!

వస్తువులు సుమారు నలభై కేజీల దగ్గరుంది!- అయితే తీసుకు వెళ్ళనిచ్చేది ఇరవై కేజీలు మాత్రమే! అఫ్‌కోర్స్, మనసు బాగుంటే ఐదారు కేజీలు ఎక్కువ 'ఎలవ్' చేస్తుంటా రనుకోండి!

అయితే - ఇంతకీ చెప్పొచ్చేది ఏమంటే జంబులింగం తను ఏ తారీఖున ఇండియా సెలవులో వెళుతున్నదీ ఎవ్వరికీ తెలియకుండా చాలా జాగ్రత్త పడసాగాడు!- తెలివైన వాడు కదా, మరి!

ఇప్పటికే తన వద్ద నలభై కేజీల లోడు ఉంది. తను వెళ్తున్నట్టు తెలిస్తే ఎవరేమేమి ఇచ్చేస్తారో తమ ఇళ్ళకు యివ్వమని అని గుబులు చెందడం మొదలెట్టాడు!- అందుకే తన లీవ్ ప్రోగ్రాం, లీక్ కాకుండా చాలా సీక్రెట్‌గా ఉంచాడు!

అయితే పిల్ల పుడితే పేరు దాగుతుందా?- అన్నట్లు ఈ సంగతి చాలా మంది. అప్పుడే కనిపెట్టేశారు! "తాడిని తన్నువాడు ఒకడైతే....." అన్నట్లు - ఒకరిని మించిన వారు ఇంకొకరు కదా!

* * * * *


కాలింగ్ బెల్ మ్రోగింది!

చికాకుగా బెడ్‌పై నుంచి లేచి తలుపు తీశాడు జంబులింగం.

ఎదురుగా పళ్ళు ఇకిలిస్తూ కన్పించాడు శంభులింగం! అంతే! జంబులింగం గుండె గుభేళ్ మంది!

"కొంపతిసి వీడు నా సెలవు సంగతి కనిపెట్టలేదు కదా! సామాన్లు నాకు అందించడు కదా ఇంటికి ఇవ్వమని!" అని ఒక్కక్షణం మనసుతో మాట్లాడి- పైకి ఏడుపులాంటి చిరునవ్వు నవ్వి అతన్ని అయిష్టంగానే లోనికి ఆహ్వానించాడు.

అన్నంతపనీ అయింది!



కొంతసేపు మాటలూ అవీ అయ్యాక శంభులింగం, "బ్రదర్! మీరు లీవులో వెళుతున్నట్టు లిస్ట్‌లో చూసి వచ్చాను! ఏంలేదూ! మా వాళ్ళకి ఈ ప్యాకెట్ పంపిద్దామని!!" అంటూ ఒక ప్యాకెట్ జంబులింగం చేతిలో పెట్టాడు. అది సుమారు నాలుగున్నర కేజీలు ఉంది!

తాను పంపిన దానికి వడ్డీతో ఋణం తీర్చడానికి అల్‌ఖయ్యాం నుండి వచ్చాడన్న మాట- అనుకొని, పైకి కళలేని నవ్వులాంటిది ముఖాన పులుముకొన్నాడు.

కొంతసేపు కూర్చొని, ఏదో పనుందని మెల్లిగా జారుకున్నాడు శంభులింగం.

జంబులింగానికి వచ్చిన బోణీ కేసు ఇది!

* * * * *

జంబులింగం లీవులో వెళ్ళడానికి ఇంక వారం రోజులు మాత్రమే ఉంది!

"భగవంతుడా! ఈ వారం రోజులూ ఎవరూ నాకు ప్యాకెట్లు ఇవ్వకుండా చూడు!" అని రోజూ-దైవ ప్రార్థన చేయసాగాడు. ఎవరికీ కనబడకుండా తప్పించుకు తిరిగే వాడు. రూమ్‌కి వచ్చిన తర్వాత బయటికి కదిలేవాడు కాదు.

అతనికి ఎవరు ఎప్పుడు వచ్చి కాలింగ్ బెల్ నొక్కుతారో అని మహా బెంగగా ఉంది.

అయితే, జంబులింగం ఒక్కడే తెలివైన వాడు కాదు!

జంబులింగం ఎంత మందిచేత తన వస్తువులు ఇంటికి పంపాడో అంతమందీ- రోజు రోజుకీ వచ్చి, తలుపు గుద్ది మరీ అతని చేతిలో తమ ప్యాకెట్లు పెట్టి వెళ్లారు!

ఇప్పుడు కాలింగ్ బెల్ మ్రోగితే అతనికి మృత్యుభేరిలా అనిపించసాగింది.

అప్పుడే నలభై కేజీల సరుకు వేర్వేరు సోదరుల నుండి వచ్చి చేరింది.

విచిత్రం! తాను సామాన్లు యివ్వని వాళ్ళు కూడ కొంతమంది తలుపులు బాదసాగారు! వచ్చిన వాళ్ళు వి. ఐ. పి.లు! కాదనడానికి వీల్లేని వాళ్ళు! చిరునవ్వుతో వాళ్ల సామాన్లు కూడ అందుకొన్నాడు పాపం! జంబులింగం!

ఇప్పుడు అతని వద్ద నలభై ఐదు కేజీల సామాను అధికంగా చేరింది!

మొత్తం బరువు ఎనభైఐదు కేజీలు అన్నమాట! బాప్‌రే!

దెబ్బతో జంబులింగం జ్వరం పెట్టుకున్నంత పని చేశాడు వెళ్ళేముందు! తన పెళ్లాం, పిల్లల్ని చూసి రావాలన్న ఆనందం, కోరిక అతని ముఖంలో ఏకోశానా లేదు!

అందుకే అంటారు- తనదాకా వస్తే కాని బోధపడదని!

ఇప్పుడు అతనికి ఒకటే బెంగ!-

ఇంత సామాను ఇండియా ఎలా చేరవేయడం?!-

ఎలా?- ఎలా??- ఎలా???

పాపం! ఇతరుల సామాన్లు పెట్టడానికి జంబులింగం పెట్టిలోగాని, బ్యాగుల్లో గాని బిల్‌కుల్

చోటు లేదు!

కనీసం ఇరవై ఐదు దీనార్లు పెట్టి ఒక పెట్టి, ఒక పెద్ద ఎయిర్‌బ్యాగ్ కొనవలసి ఉంది!?-

'ఛీ! వెధవలకు బుద్ధిలేదు! ఇంత సామాను ఎలా తీసుకు వెళతానని నా ముఖాన కొట్టి వెళ్ళిపోయారు?! ఏరోప్లేన్ మా తాతదా? మా మామదా?' అని స్వగతంగా, ఉద్వేగంగా బయటికే తిట్టేశాడు.

పాపం! జంబులింగం తాను పంపినప్పుడు తనలాగే వాళ్ళెంత బాధపడి ఉంటారో అని అనుకోవడంలేదు!

రోజులు దగ్గర పడుతున్న కొద్దీ- దేశం వెళతానన్న సంతోషం పోయి, ఉరిశిక్ష దగ్గర పడినంత నిర్వేదం చెందసాగాడు.

తిండి సహించడంలేదు. నిద్ర పట్టడంలేదు. విపరీతమైన బెంగ- నిర్వేదం- ఆందోళన. ఒహ్! ఒకటే టెన్షన్! టెన్షన్!!

ఎనభై ఐదు కేజీల సరుకు ఎలా తీసుకు వెళ్ళగలడు తను?

తీసుకు వెళ్లను అంటే వాళ్ళు ఊరుకోరు కదా! తన సామాన్లు తీసుకు వెళ్ళి ఉన్నారు కదా!- తను ఎలా కాదనగలడు?- కాదంటే ఇంకేమన్నా వుందా?తన్నరూ?!

ఇప్పుడు జ్ఞానోదయమయింది మన బుద్ధుడికి!!!

'భగవంతుడా! వాళ్ళిలా తీసుకు వెళ్లారో కదా?!' అని అసంకల్పితంగా అప్పుడు తలచాడు. కళ్ళమ్మట నీళ్ళు కూడా వచ్చాయి.

ఒక కేజీకి రెండు దీనార్లు చొప్పున ఎక్స్‌ట్రా కట్టాలి ఎక్స్‌ట్రా లగ్గేజీకి. అంత డబ్బు తన వద్ద ఏది? అంతా ముందే వస్తువులు కొనేశాడు! ఇప్పటికే బోల్డు అప్పులు తెలిసిన వాళ్ళందరి దగ్గరా చేసి ఉన్నాడు. ఇప్పుడు అప్పు అడగడానికి ఎవరూ మిగల్లేదు!

'ఛీ! బుద్ధొచ్చింది! ఎప్పుడూ ఒకరికి మన వస్తువులు ఇవ్వరాదు! ఒకరివి తీసుకుపోరాదు!'- ఈ ధర్మసూక్ష్మం తెలుసుకునేసరికి చాలా ఆలస్యమైపోయింది.

హే హతవిధీ! ఇప్పుడిక తప్పదు!

హే భగవాన్! నీదే భారం!

ఈ సామాను ఎలా ఇండియా చేర్చుతావో! వెంకటరమణా! ఈ గండం గడిస్తే నా తలనీలాలు నీకు ఇచ్చుకుంటా!- అని ఎక్కడో ఏడుకొండల మీద ఉన్న దేవుడికి మళ్ళీ మళ్ళీ మ్రొక్కాడు.

అతని మొర భగవంతుడు విన్నాడా?- ఎలా వినగలడూ?- అంటున్నారా?- ఏమో! కొద్దిగానైనా సహాయపడడా భక్తుడికి?-

* * * * *

జంబులింగం సెలవులో వెళ్ళడానికి ఇక ఒక్క రోజు మాత్రమే ఉంది!

జంబులింగం బెంగతో జబ్బుమనిషిలా, జీవచ్ఛవంలా, భగ్న ప్రేమికుడిలా, నిరాశావాదిలా- బొత్తిగా డీలా పడిపోయాడు. రేపే ఉరిశిక్ష అన్నంత నిర్వేదంలో ఉన్నాడు! అతని బాధ వర్ణనాతీతం!

మహిళా పైలెట్ ప్రపంచ రికార్డు



పురుషుల కంటే మేమేం తీసిపోలేదు అని ప్రతి రంగంలోను స్త్రీలు ముందంజ వేస్తున్న విషయం తెలిసినదే! విమానాలు నడిపే విషయానికి వస్తే యిటీవలి కాలంలో మహిళా మణులు కూడా పైలెట్‌లుగా ఎన్నికవుతున్నారు. ఒకే రోజున ఎక్కువసార్లు విమానాలను నడిపిన ఘనత షారాస్క్రిమ్‌షా అనే మహిళా పైలెట్‌కు దక్కుతుందట. ఆమె జెర్సీ- గర్న్‌సీల మధ్య ఒకే రోజున 24 విమానాలను నడిపి ప్రపంచ రికార్డు సృష్టించింది. కేవలం 12 గంటల్లోనే ఈ రికార్డు నెలకొల్పబడిందట.

ఇంతలో కాలింగ్‌బెల్ అణుబాంబులా గర్జించింది!

త్రుళ్ళిపడ్డాడు అంతెత్తుకు జంబులింగం!

'అమ్మ బాబోయ్! మళ్ళీ ఎవడికి పోయే కాలం వచ్చింది! ఇంకా నన్ను చంపడానికి ఎవడొచ్చాడు?!'

జంబులింగం గజగజ ఒణకసాగాడు.

ఎవరో మళ్ళీ తనకు ప్యాకెట్లు ఇవ్వడానికి వచ్చారని అనుకొంటున్నాడు జంబులింగం. ఒకటే భయం!

తలుపు తియ్యాలా. వద్దా- అన్న మీమాంసలో పడిపోయాడు.

మళ్ళీ మ్రోగింది కాలింగ్‌బెల్!

'ఇక లాభం లేదు!'- మెల్లిగా జబ్బుమనిషిలా నీరసంగా లేచి అయిష్టంగానే తలుపు తెరిచాడు!

ఎదురుగా రామలింగం!- తన ఊరివాడే!! అల్‌ఖయ్యాం నుంచి వచ్చాడు!!!

"హల్లో! రండి!" అన్నాడు జంబులింగం- గాని మనసులో... 'ఇప్పుడు ఇతనొచ్చాడేమిటి? కొంపతీసి, ప్యాకెట్‌లాంటిది ఏదైనా తెచ్చాడా?ఏమిటి?-తలచుకుంటే ఒళ్ళంతా పాములూ తేళ్ళూ ప్రాకినట్టనిపించింది.

జంబులింగం ముఖాన 'ప్రేత 'కళ' లాంటిది తాండవమాడుతోంది!

అది ఇట్టే కనిపెట్టాడు రామలింగం!

"వాట్, బ్రదర్! అంత నీరసంగా ఉన్నావ్? ఇండియాకి వెళుతున్నావా? లేదా?"

'అమ్మ బాబోయ్! వీడు తప్పక ప్యాకెట్ ఇవ్వడానికే వచ్చాడులా ఉంది!' అని నిలువునా ఒణికి పోయినంత పని చేశాడు.

"వీల్లేదు! నేనేం తీసుకు వెళ్లలేను! ఇప్పటికే ఎనభై ఐదు కేజీలు అయింది! అయామ్ ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ!!" అని బయటికే ఉద్వేగంగా అనేశాడు అప్రయత్నంగా.

పాపం! దెబ్బతో రామలింగం గాభరాపడి పోయాడు.

'కొంపతీసి ఇతనికి పిచ్చిలాంటిది పట్టలేదు కదా!'

రామలింగం ఏమీ అనక ముందే అలా నోరు జారినందుకు రవ్వంత సిగ్గుపడి. "సారి, బ్రదర్! మనసు బాగులేక ఏదో వాగాను! ఏమిటి సంగతి ఇలా వచ్చావ్?" అన్నాడు మంద్ర స్వరంతో జంబులింగం జీవచ్ఛవంలా, మర్యాద కోసం. అతని గుండె నూటా నలభైనాలుగుసార్లు కొట్టుకొంటోంది ఒక నిమిషానికి!

వచ్చిన సంగతి చెప్పాడు రామలింగం!

అంతే! జంబులింగం ఉక్కిరిబిక్కిరి అయిపోయాడు- ఎందుకంటే అతను తెచ్చింది ఓ చిన్న ఎయిర్ బ్యాగ్ మాత్రమే!!!-

జంబులింగం తేరుకోడానికి ఓ నిమిషం పట్టింది.

"అయితే బ్రదర్! నువ్వు మళ్ళీ లీవులో వెళుతున్నావా? ఈ ఫ్లయిట్‌లోనే!?" ఆ స్వరంలో ఎక్కడ లేని ఉద్వేగం. ఆనందం.

"ఔను. జంబూ! మా మదర్ సీరియస్ అని టెలెక్స్ వచ్చింది! అందుకని అప్పటికప్పుడు బయలుదేరాను. ఇప్పుడే ఆర్. ఎమ్. ఆఫీసులో ఫార్మాలిటీస్ అన్నీ ముగించుకొని. నీవూ వెళుతున్నావు కదా అని- ఇద్దరం కలిసి బాగ్దాద్ పోవచ్చునని వచ్చాను!"

"సారి. బ్రదర్! మీ మదర్‌కి బాగులేదనగానే నాకు చాలా బాధగా ఉంది! అయామ్ వెరి సారీ!" అని దుఃఖాన్ని వెలిబుచ్చాడు చాలా అభిమానంగా. ఆ స్వరంలో ఎక్కడ లేని ఆర్ద్రత!

ఇప్పుడు రామలింగం తనను కాపాడడానికి వచ్చిన ఏడుకొండలవాడిలా అగుపించాడు!

కొంతసేపు మాట్లాడుకొన్న తర్వాత. జంబులింగం

ఈ బాధ పగవాడికి కూడా వద్దు!

తన ప్రోబ్లమ్ చెప్పి- ఇరవై కేజీలు అతనికి అంటగట్టాడు నెమ్మదిగా!.

ఇకపోతే- ఇంకా సుమారు దగ్గర దగ్గర నలభై కేజీల సరుకు మిగిలింది!

ఎలా? ఎలా?? ఎలా???

గ్రేట్ ప్రోబ్లమ్ ఏ దారి కనబడటం లేదు జంబులింగానికి.

అయితే- కాలం మరి ఎవరి కోసం ఆగదు, మరి!

జంబులింగం విపరీతంగా బెంగపడితే మాత్రం ఆగుతుందా?....

ఆ రోజు రానే వచ్చింది! భయంకరమైన రోజు జంబులింగం పాలిట!

ఏరోడ్రంలో జంబులింగం పాట్లు చూడాలేకాని, రాయనలవి కానటువంటివి!

లగ్గేజీ కౌంటర్‌లో జంబులింగం ప్రతి ఒక్కరి గడ్డం పట్టుకు మరీ బ్రతిమాలాడు, కొంత తీసుకోమని.

పాపం! అందరి లగ్గేజీ ఆ రోజు నిండు గర్భిణీలా పుష్కలంగా ఉంది! ఎవరి వద్దా పాతికకు మించి తక్కువలేదు!- అందరికీ అదే బాధ కదా మరి! వాళ్లకీ- వాళ్ళూ వీళ్ళూ, అందరూ ఇచ్చే ఉంటారు దండిగా తమ ఇళ్లలో యివ్వమని!

ఎవరి బాధ వారిదే కాని, ఇంకొకరి బాధ అఖ్ఖర్లేదుగా మరి!

పూర్ ఫెల్లో జంబులింగం! జుత్తు పీక్కున్నాడు- లెంపలేసుకున్నాడు- నేలను కాలితో గట్టిగా తన్నాడు! (కాలు నొప్పి పెట్టింది గాని అది గమనించే పరిస్థితిలో లేడు తను).

సామాన్లు ఇచ్చిన వాళ్లను నానా దుర్భాషలాడాడు మ్లేచ్ఛ భాషలో!- ఏం లాభం?- ఎవరు చేసిన ఖర్మ వాళ్లే అనుభవించాలి మరి!

ఈలోగా లగ్గేజీ కౌంటర్ వద్ద తన వంతు రానేవచ్చింది. తూకంలో అరవై ఐదు కేజీలు చూపించింది!

కౌంటర్‌లో ఇరాకీ ఆడకూతురు ముఖం చిట్లించింది, ముఖం 'ఎమ్' ఆకారం వచ్చేటట్టు!

పై ప్రాణాలు పైనే పోయాయి జంబులింగానికి. వెంటనే పాశుపతాస్త్రం వదిలాడు!

తొలిసారిగా జీవితంలో ఓ ఆడమనిషికి రెండు చేతులూ ఎత్తి దీనాతిదీనంగా దండం పెట్టాడు- ఏదో చూసి చూడనట్లు విడిచి పెట్టెయ్యమని!

అదే ఇంకో దేశంలో అయితే ఎలా ఉండేదో గాని....

ఆమె తాటకిలా నవ్వింది! ఆ నవ్వు భయంకరంగా అగుపించింది!

"వై, సోమచ్ లగేజ్?... పే సెవెంటీ ఫైవ్ దీనార్ ఎట్ దట్ కౌంటర్!" అని పాస్‌పోర్టు తీసుకొని, చిన్న చీటీ రాసి చేతిలో పెట్టింది, కరుణ లేని కసాయినిలా. అతని అస్త్రం ఏమీ పనిచేయలేదు, పాపం!!!

డబ్భై ఐదు దీనార్లు అంటే ఇంటర్‌నేషనల్ మనీ వాల్యూలో మూడువేల ఏడు వందల ఎభై రూపాయలు!- గుండె బాదుకొన్నాడు జంబులింగం. ఎవరు వింటారు అతని ఆక్రందన? కొన్ని క్షణాలు గుండె ఆగినంత పని అయింది!


అప్పుడు పశ్చాత్తాపపడ్డాడు జంబులింగం అయ్యో! నేనే ఇంత బాధపడుతున్నాను కనుపించిన ప్రతి వారికీ సామాను అందించాను. నాలాగే వాళ్లకు ఇంకెంతమంది అందించి వుంటారు! వాళ్లెంత బాధపడ్డారో?! నాకీ ప్రాయశ్చిత్తం జరగవలసిందే! ఇదేం రైలుబండా?- ఎంతబడితే అంత మోయడానికి- అని తన్ను తాను ఛీదరించుకొన్నాడు తిట్టుకొన్నాడు- శపించుకొన్నాడు.

నోరు మెదపకుండా వెళ్లి ఎక్స్‌ట్రా లగ్గేజీ కౌంటర్‌లో దీనార్లు చచ్చినట్టు కట్టాడు.

జంబులింగం ఇతరుల వస్తువులు తీసుకు వెళ్లడానికి దగ్గర దగ్గర వంద దీనార్లు ఖర్చుపెట్టాడన్న మాట!!- ఇంకా దేవుడిలా రామలింగం ఇరవై కేజీలు 'హెల్ప్' చేయగా!

ఓ! గాడ్! ఈ బాధ పగవాడికి కూడ వద్దు!- అని భోరున ఏడ్వకపోయినా, ఏడ్చినంత పని చేశాడు జంబులింగం.

అన్నట్టు, చెప్పడం మరిచా! జంబులింగం తాను అపురూపంగా కొనుక్కొన్న గోల్డ్ రింగ్ వచ్చే ముందు తిరిగి నూట ఇరవై దీనార్లకు అమ్మేశాడు!



పాఠకులే సెక్స్ కథలు కావాలంటున్నారా?

రాయాలనే దురద ?

సెక్సు కథలు చదివే పాఠకులు సెక్సు కథలు రాసే రచయితలు వున్నప్పుడే వుంటారు-రచయితలు రాయడం ముందా? పాఠకులు చదవటం ముందా అన్నది ఆలోచిస్తే బాగుంటుంది. చదివితే తప్పేమిటి? చదివి నమ్మితేనే ప్రమాదం-కొందరిలో తలుపు కన్నంలోనుంచిచూసే జబ్బు వుంటుంది. దీన్ని వోయిరిజం అంటారు-అలాగే కొంతమంది రచయితలకి విపరీతమైన అశ్లీల సెక్సు కథలు కబుర్లురాయాలన్న దురద వుంటుందేమో అనిపిస్తోంది నాకు. దీన్ని ఏ 'యిజం' అనాలో విజ్ఞులే తెలపాలి! సమాజం కోసం నువ్వేమీ చెయ్యకు- ఫర్వాలేదు కాని - దాన్ని నిర్వీర్యం చెయ్యకు అన్నదే నా వేడికోలు.

బెల్లంకొండ వ్యాఘ్రేశ్వరరావు
చీపురుపల్లి (వి. జి.)

అన్ని కథలకు ప్రాధాన్యత

ప్రతి మనిషికి ఆకలి వేసినప్పుడు తిండి, దాహం వేసినప్పుడు నీళ్ళు ఎంత అవసరమో కామం కూడ అంతే అవసరం. సెక్స్‌ను ఎందుకు విసిగించుకుంటారు. సెక్స్‌ను సైన్స్ అని ఎందుకనుకో కూడదు.



క్రైమ్, థ్రిల్లర్, హాస్య, హర్రర్ కథల్ని ఏవిధంగా నైతే అవలీలగా చదువుతామో సెక్స్ కథల్ని కూడ ఆ విధంగా చదివినప్పుడే పాఠకునికి అన్ని రంగాలలో అవగాహన ఏర్పడుతుంది. వార పత్రికలలో ఒక్క పేజి సెక్స్ కథలను ప్రచురిస్తే యువతకు జరిగే నష్టం ఏమీలేదు. వారపత్రికలలో ప్రచురించే సెక్స్ కథలు చదివి యువతరం పాడుకాదు. అన్ని కథలకు ఇచ్చిన ప్రాధాన్యతే సెక్స్ కథలకు ఇస్తున్నాం.

– చికిని రమేష్ (నారాయణ పేట)

సాహిత్యాన్ని కూడా చదువుతారు

ఈ మాట పచ్చి అబద్ధం. ఈనాటి యువతరం పాఠకులు సీరియల్స్, కథలు, కార్టూన్స్, జోక్స్ ముఖ్యంగా వెరైటీ ఫీచర్స్ ఇష్టపడు తున్నారు. కాని సెక్స్ కథలు తప్ప యింకేం చదవరంటే అది పచ్చి అబద్ధమే అవుతుంది. ఎందుకంటే సెక్స్ కథలు వెయ్యని ఆంధ్ర సచిత్ర వారపత్రిక లాంటి ఎన్నో



సాహిత్య పత్రికలు ఎలా నడుస్తున్నాయి మరి. ఆలోచించండి. అయితే పూర్తిగా సెక్స్ కథలు చదివే పాఠకులు లేరని చెప్పటానికీ వీల్లేదు.

– చలపాక ప్రకాష్ (విజయవాడ)

జిమ్మిక్కులు

ఈ ఆరోపణ చాలా చాలా తప్పు అని ఖండించే వారిలో నేను మొదటగా ఉంటాను. నేడు వస్తున్న సాహిత్యంలో ఈ 'సెక్స్' పదాలు ఎక్కువగా వాడుతూ పాఠకులకు 'జిమ్మిక్కు' చూపిస్తూ డబ్బులు ఎక్కువగా సంపాదించాలనే దురాశే తప్ప, మంచి సాహిత్యం, పత్రిక కలకాలం నిలబడాలన్న 'దూరాలోచన' ఈ రోజుల్లో కొంత కొరవడిందని నా అభిప్రాయం. కలకాలం నిలబడాలంటే ఎడిటర్లు, రచయిత(త్రు)లు మంచి సాహిత్యాన్ని అందించాలి తప్ప 'సెక్సు' గుప్పించడం సమంజసం కాదు. సరస్వతికి న్యాయం చేకూర్చాలి. కమర్షియల్‌ను కొంత తగ్గిస్తే కలకాలం సాహిత్యం, పత్రికలు నిలదొక్కుకోగలవనే నా అభిప్రాయం.

-పోలోజు వెంకటాచారి

ఆమోదయోగ్యం కాదు

ఈ ఆరోపణ ఆమోదయోగ్యమైనది కాదు. అయితే సెక్సు అనేది ప్రతి మనిషిలోను దాగి ఉన్న బలీయమైన శక్తి. మానవసృష్టికి దోహదకారి యైన ప్రేమను ఎవరు కాదనగలరు. ప్రేమకు అస్కారం ఉన్న చోటే ప్రాణుల ఉనికి సాధ్యమైంది. ప్రేమకు నోచుకోని జీవితం చనిపోయిన దానితో సమానం. సెక్సు అనేది నిజమైనది కాదు. అది మనం కల్పించుకుంటే కలిగేది. దానికి ఆరోగ్యవంతమైన శారీరక ధర్మం' కూడా తోడ్పడాలికదా.

ఇప్పటి సమాజంలో శాస్త్రీయ విజ్ఞానం లేని సనాతన సంస్కరణవాదులు, మధ్యతరగతి కుటుంబీకులు, బిడియస్తులు సెక్సును 'ఛీఛీ' అంటూ విభిన్న మార్గాల ద్వారా తిరిగిదాన్ని ఆహ్వానిస్తున్నారు.

-ఇంతియాజ్ అహ్మద్
(నిడదవోలు)

సబబు కాదు

మంచి కథలు చదివే పాఠకులు కొందరు 'సెక్స్' కథలు చదివే పాఠకులు కొందరు ఉండవచ్చు గానీ అంత మాత్రాన మొత్తం పాఠక లోకాన్నంతా 'సెక్స్' కథలు తప్ప యింకేమి చదవరు అని అనడం సబబు కాదు.

నేడు పత్రికాలోకంలో కొన్ని పత్రికలలో సరసమైన కథలు, శృంగార కదలు. శృంగార లహరి అనే పేరుతో



ప్రతివారం 'సెక్స్' కథలు ప్రచురిస్తున్నారు. అది చాలదన్నట్లు నగ్నమయిన బొమ్మలు- వీటి కోసము పాఠకులు ఎగబడి చదువు తున్నారు.

పాఠకుల ప్రోత్సాహం లేకపోతే 'సెక్స్' కథలు వ్రాసే రచయిత(త్రు)ల పరిస్థితి ఏవిధంగా వుంటుందో ఒకసారి ఊహించండి?

– కాళహస్తి వెంకట శేషగిరిరావు
(నెల్లూరు)

శ్రీకన్య

ఎల్.డి.సి.గా పని చేస్తున్న రాజారావు ఈ మధ్యనే రిటైర్ అయ్యాడు. ఆయనకు ముగ్గురు కూతుర్లు. తను ఉద్యోగంలో ఉండగానే కనీసం ఇద్దరు పిల్లలకన్నా పెళ్ళి చేయాలన్నది అతని కోరిక. దురదృష్ట వశాత్తు ఆ కోరిక తీరకుండానే రిటైర్ అయ్యాడు.

గత కొన్నేళ్ళుగా పెళ్ళి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు రాజారావు. పెళ్ళి సంబంధాలు వస్తున్నాయి, పోతున్నాయి, వాళ్ళకు స్వీట్లు, వగైరాలకు డబ్బు మాత్రం నీళ్ళ ప్రాయంగా ఖర్చు పెడుతున్నాడు. కాని ప్రయోజనమేమీ లేదు. వాళ్ళు అడిగే లక్షల కొద్దీ కట్నాలు, లాంఛనాలు, ఇచ్చుకొనే ఆర్థిక స్థోమత లేక అచేతనుడైపోయాడు.

ఇప్పుడు తను ఊహిస్తున్నది. నేను చచ్చేలోగా ఒక్క పిల్లకైనా పెళ్ళి చేయగలనా లేదా? అని ఆశ నిరాశల మధ్య కొట్టు మిట్టాడుతున్న రాజారావుకు అప్పుడే ఒక ఉత్తరం వచ్చింది. రాజారావు ఆ ఉత్తరాన్ని చించి చదవసాగాడు. ఒక్కో అక్షరం చదువుతున్న కొద్దీ అతని ఆనందానికి అంతు లేకపోయింది.

ఇన్నేళ్ళకైనా ఓ కూతురి పెళ్ళి జరగబోతుంది అని ఎంతో సంబర పడిపోతూ ఆ విషయాన్ని భార్య సరోజతో చెప్పాడు. "మన పెద్దమ్మాయిని చూట్టానికి క్రిష్ణమూర్తి గారి అబ్బాయి వస్తున్నాడు. ఆ అబ్బాయి మన అమ్మాయిని ఒప్పేసుకుంటే పైస కట్నం లేకుండా పెళ్ళి చేసుకుంటామని ఉత్తరం వ్రాశాడు" అని ఎంతో సంతోషంతో చెప్పాడు రాజారావు.

సరోజమ్మ ఆ విషయాన్ని విని ఎంతగానో ఆనందించింది. "బంధువులు కన్నా స్నేహితులు మిన్నండి. చిన్న నాటి మీ స్నేహం ఇప్పుడు బంధుత్వంగా మారి పోతుంటే అది కలో, నిజమో అని ఇప్పటికీ నాకు ఆశ్చర్యంగా ఉంది" అంది ఆనందంతో.

"క్రిష్ణమూర్తి అంటే ఏమనుకున్నావే! వాడు మంచి భావాలు కల్గినవాడు. మనిషికి, మంచికి విలువ ఇస్తాడు కాని డబ్బుకు మాత్రం విలువ ఇవ్వడు. ఇన్నాళ్ళు నేను వాడి సంగతే మర్చిపోయాను. నేనే వెళ్ళి ఒరే మా అమ్మాయికి, మీ అబ్బాయికి పెళ్ళి చేద్దాంరా అని ఎప్పుడో అడగాల్సిన మాట. ఈ పని అప్పుడే చేసి ఉండి వుంటే అమ్మాయి పెళ్ళి ఎప్పుడో జరిగి పోయి ఉండేది. ఇప్పుడైనా మించింది లేదు. క్రిష్ణమూర్తిని అడిగి త్వరలోనే ముహూర్తాలు నిర్ణయిస్తాను. అన్నట్టు అబ్బాయి రేపో, మాపో వచ్చేస్తాడు. నేను వెళ్ళి వంట సామాగ్రిని తెస్తాను." అంటూ బజారు ముఖం పట్టాడు రాజారావు.

ఆ మరుసటి దినమే వచ్చాడు క్రిష్ణమూర్తి కొడుకు ప్రసాద్. అతడు ఇంటికి రాగానే నిజంగా తమ ఇంటికి కొత్తల్లుడు వచ్చినాడన్నంత ఆర్భాటంతో



నవ్వింది!

- బి. వెంకటేశ్వర్లు



ప్రసాద్‌కి సకల మర్యాదలు చేశారు.

పెద్దమ్మాయి శ్రీకన్యను అతడు చూడాలని, ఆమెతో మనసు విప్పి మాట్లాడాలని వారిద్దర్ని ఏకాంతంగా వదిలి ఒకరికి తెలియకుండా ఒకరు ఏదో ఒక వంక పెట్టుకొని పని ఉన్నట్లుగా పక్కింటికో, ఎదురింటికో వెళ్లేవారు. ప్రసాద్ ఒంటరిగా బయటికి వెళ్తే "బాబు నువ్వు ఊరికి కొత్త, తోడుకు శ్రీకన్యను తీసుకెళ్ళు" అని సరోజమ్మ కూతుర్ని ప్రసాద్ వెంట పంపేది. వారిద్దరు కలిసి జంటగా వెళ్తుంటే తల్లి, చెల్లెళ్ళు చూసి ఎంతో మురిసి పోయే వారు. సరోజమ్మ అయితే వారిద్దర్ని దంపతులుగా ఊహించుకొని ఎన్నెన్నో కలలు కనేది. ఆ కలల్లో ముఖ్యంగా– నేను, మా ఆయన త్వరగా అవ్వ, తాతలమై పోవాలి అనుకొనేది.

రెండు రోజులు తర్వాత ప్రసాద్ ఊరికి బయలుదేరు తుంటే అందరూ అదోలా ఉన్నారు. శ్రీకన్య కైతే కళ్ళు చెమర్చాయి.

"వెళ్ళొస్తానండి" అంటూ అందరితో చెప్పి వెళ్ళిపోయాడు ప్రసాద్. వెంట రాజారావు కూడా వెళ్తూ "బాబు అమ్మాయి విష...." అంటూ అర్థోక్తిలో ఆగిపోయాడు రాజారావు.

"ఊరెళ్ళగానే ఉత్తరం వ్రాస్తాను" అన్నాడు ప్రసాద్.

పది రోజులు తర్వాత రాజారావు ఇంటికి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరాన్ని ముందుగా నేను చదవాలి. నేను చదవాలి అని మనసులోనే ఆరాట పడుతున్నారు. రాజారావే ఆ ఉత్తరాన్ని చించి అందరూ వినేట్టుగా గట్టిగా చదవ సాగాడు.

రాజారావు గారికి!

నేను మీ ఇంటికి వచ్చింది మీ అమ్మాయిని చూడ్డానికి కాదు. ముఖ్యంగా కోర్టు వ్యవహారంపై అక్కడికి వచ్చాను. నేను వచ్చిన పని సక్సెస్ అయ్యింది. కాని మా నాన్న ఈ విషయంలో చాలా తప్పుగా ప్రవర్తించాడు. భోజనం, లాడ్జింగ్ ఖర్చులు మిగిలి పోతాయనే దురుద్దేశంతో మీకు ఉత్తరం అలా వ్రాశాడు. మా నాన్న పట్టి డబ్బు మనిషి. నాకు రాక, పోకల చార్జీ మినహా పైసా కూడ ఇవ్వలేదు. అందుకోసం మీ ఇంటికి రాక తప్పలేదు. మా నాన్న తరుపున 'క్షమాపణ' వేడుకొంటున్నాను.

ఇంకో విషయం. కోర్టులో నా కేసు వాదించి గెలిపించిన లాయర్ గారి కూతురుతో నా వివాహం మా నాన్న నిశ్చయం చేశాడు. త్వరలోనే లగ్న పత్రిక పంపుతాను. మీరు తప్పకుండా రావాలని మరి, మరి కోరుకుంటున్నాను.

ఇట్లు,

ప్రసాద్.

ఆ సారాంశాన్ని విన్న అందరూ నిశ్చేష్టులై పోయారు. శ్రీకన్య మాత్రం గట్టిగా నవ్వ సాగింది. తెరలు, తెరలుగా నవ్వసాగింది.

మరిచిపోలేని మహానటుడు పృధ్వీరాజ్‌కపూర్



గత కళా వైభవానికి గురుతుగా చిరస్మరణీయులైన కళాకారులు భారత దేశంలో ఎందరో వున్నారు. వారి కళా వైశిష్ట్యానికి ప్రజలు -ప్రభుత్వాలు సన్మానాలు, బహుమతులు అందజేసి అభినందిస్తూనే వున్నారు. అటువంటి కళాస్రష్టలలో భారతదేశం గర్వించదగ్గ మహా నటుల్లో మొట్ట మొదట పేర్కొనదగినవాడు కే. శే. పృధ్వీరాజ్‌కపూర్.

వీరి గురించి ఇతను నటించిన చిత్రాలు చూచిన వారికి ప్రత్యేకించి చెప్పవలసిన పనిలేదు. నాటి నటులు, ఈయన నటనకు ప్రభావితులై శిష్యులుగా, ఏకలవ్య శిష్యులుగా వున్నవారు శతాధికంగా దేశంలో వున్నారు.

శృంగారం, రౌద్రం, కరుణ, హాస్యం వంటి రసాలను కళ్ళలోనే పలికించి 'సరిరారు నీ కెవ్వరూ' అనిపించాడు.

తొలి చిత్రంలో

1931 సం.లో విడుదలయిన తొలి హిందీ చిత్రం 'ఆలంఆరా' నుంచి 1972 వరకు నటించిన వైవిధ్యమైన పాత్రల్లో ప్రేక్షకుల హృదయ ఫలకాలపై కొన్ని చెరగని ముద్రలు వేశాయి.

సికందర్, మహారథి కర్ణ, ఇషారా, దహేజ్, రుస్తుం-సొహరాబ్, ఆవారా, మొగల్-ఏ-అజామ్, కల్ ఆజ్ ఔర్‌కల్, పైసా వంటి చిత్రాలు చూచిన ప్రేక్షకులు పృధ్వీరాజ్‌ను ఎలా మర్చిపోగలరు!

ప్రత్యేకించి 'సికందర్' పాత్ర గురించి చెప్పుకోవాలి. ఈ టైటిల్ పాత్ర నడకలో ఒక ప్రత్యేకత కనబర్చాడు. చిత్రం ఆద్యంతం ముడుకు మడత పడకుండా నిటారుగా, గంభీరంగా నడుస్తూ సికందర్ పాత్రకి జీవం పోశాడు. ఈవిధంగా నడవడానికి భారతీయ నటులు, విదేశీయులు ప్రయత్నించి విఫలులైయ్యారని అనుకునేవారు!

ఈ మహా నటుని జీవిత విశేషాలు ముచ్చటించు కుందా మిప్పుడు. పృధ్వీరాజ్‌కపూర్ పెషావర్‌లో 3-11-1906 సం.లో జన్మించాడు. ఇతనికి చిన్నతనంనుంచి నాటక కళయందు అభిమానం అధికంగా వుండేది. స్కూల్ వార్షికోత్స వాలలో నాటకాల్లో ప్రధాన భూమికలు నిర్వహించి మెప్పు బడసేవాడు.

పెషావర్ ఎడ్వర్డ్ కాలేజీలో బి.ఏ. పరీక్షయందు ఉత్తీర్ణుడయ్యాక బొంబాయి బయలు దేరాడు బి.యల్. చదవడానికి... అయితే తనకు నటనలో అనుభవం ఉంది కాబట్టి సినీమాల్లో అవకాశాల కోసం ప్రయత్నించాడు. అది 1929 సంవత్సరం. ఒక మూకీ చిత్రంలో చిన్న వేషంతో ప్రవేశం సల్పేడు. కొన్నిమూకీలలో నటించాడు. 'సినిమా గర్ల్' అనే మూకీ చిత్రంలో నాయకుడిగా నటించాడు. ఎర్మిలన్ నాయికగా నటించింది. ఈ చిత్రాన్ని ఇంపీరియల్ ఫిలిం కంపెనీ నిర్మించగా రచన-దర్శకత్వ బాధ్యత లను బి. పి. మిశ్రా వహించాడు.

9 మూకీ చిత్రాలనంతరం తొలి భారతీయ టాకీ 'ఆలంఆరా' (31)లో నటించాడు. ఇందులో ఒక గజల్ కూడా పాడాడు.

అతని నాటకాలకు తిరుగులేదు

1932 సం.లో గ్రాండ్ అండర్‌సన్ వారి సంస్థ 'ఇండియన్ . నేషనల్ థియేటర్'లో ప్రవేశించి భారతదేశమంతటా నాటకాలాడాడు. వీరి 15 ఆంగ్ల నాటకాల్లో ప్రముఖ భూమికలు నటించి నటుడిగా అఖండ కీర్తి గాంచాడు. అనివార్య కారణాలవల్ల ఈ సంస్థ మూసివేసిన తర్వాత, 1933 ఫిబ్రవరి నెలలో కలకత్తా న్యూ థియేటర్స్‌లో చేరాడు. వీరి సంస్థలో డజన్ చిత్రాలకు పైగా నటించాడు. అందులో 'అభాగిని' చెప్పుకోదగింది. ఆరేళ్ళు పని చేశాడిక్కడ.

బొంబాయి 'రంజిత్ మువీటోన్'లో చేరి 'అధూరి కహాని', 'ఆజ్ కా హిందూస్తాన్', 'పాగల్' చిత్రాలలో ఈతను ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నాడు. ఈ సంస్థ నిబంధన పూర్తయ్యాక సర్వ స్వతంత్రుడిగా అనేక సంస్థల చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించాడు. అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన 'రాజ నర్తకి' (ఆంగ్లం, హిందీ) ప్రముఖమైనది. దీపక్,

సజనీ, ఏక్‌రాత్, విక్రమాదిత్య, వాల్మీకి, కృష్ణార్జున యుద్ధం, ఫూల్, పృథ్వీరాజ్-సంయుక్త, ఇషార, శకుంతల, మొదట పేర్కొన్న చిత్రాలు ఇతని నటనకి దర్పణం పట్టాయి.

15-1-1944 సం.లో తన పేరుతో స్వంత నాటక సంస్థ 'పృథ్వీ థియేటర్స్' నెలకొల్పి దివార్, శకుంతల, గద్దార్, ఆహుతి, పైసా నాటకాలు దేశమంతటా ఆడాడు. ఇందులో ఇతని కొడుకులు కూడా నటించేవారు. 'పఠాన్' నాటకంలో ఈతని పాత్ర ఎందరికో మార్గ దర్శకమైంది. వివిధ రాష్ట్రాల పర్యటనతో పాటు మన ఆంధ్ర రాష్ట్రం విజయవాడలో వీరి నాటకాలు ప్రదర్శింపబడ్డాయి. నాటకాలు పకడ్బందీగా వాస్తవికత ఉట్టిపడేటట్టు ప్రదర్శించి నాటక కళకు నీరాజనం పట్టిన నిజమైన కళాకారు డీయన!

నాటి మహోన్నత నటుడిని ప్రభుత్వం గుర్తించింది. 1952 నుంచి 1960 వరకు రెండు దఫాలు రాజ్యసభ సభ్యుడిగా ఎన్నుకోబడ్డాడు.

ప్రారంభోత్సవం జరిపాడు. మూడు తరాల కపూర్ కుటుంబమంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తన తండ్రి దివాన్ బిస్వేర్‌నాథ్‌కపూర్ కెమెరాస్విచ్చాన్ చేయగా, కుమారుడు రాజ్‌కపూర్ క్లాపర్‌బోయ్‌గా వ్యవహరించగా పృథ్వీరాజ్‌పై తొలి షాట్ తీయబడింది.

చిత్రం తన శక్తినంత కూడగట్టుకొని తీశాడు. అయితే విడుదలయిన అన్ని చోట్లా రెండో వారం కూడా ప్రదర్శింపబడలేదు. విశాఖపట్నం ప్రభాత్‌లో మూడ్రోజులు మాత్రమే వేశారు. పృథ్వీరాజ్ 'పైసా' చిత్రం ప్రజలకు నచ్చుతుందని ఎంతో ఆశపడ్డాడు. కానీ ప్రేక్షకులా చిత్రాన్ని తిరస్కరించారు. రాజ్‌కపూర్‌ని పిలిచి ఒకసారి 'పైసా' చిత్రాన్ని చూడమన్నాడు... రాజకపూర్ చిత్రం చూచి ఆనందించి "పాపాజీ! మీ ప్రతిభ చిత్రమంతటా కనిపిస్తుంది. అయితే సామాన్య ప్రేక్షక జనానికి కావల్సిన వినోదం, ఆకర్షణలు లేనందువల్ల వ్యాపారపరంగా రాణించలేకపోయింది"ని చెప్పాడు.

బబిత, రిషీ భార్య నీతూసింగ్ కూడా తారలుగా వెలుగొందినవారే!

పృథ్వీరాజ్ తండ్రి కూడా నటుడే! "ఆవారా" చిత్రంలో జడ్జిగా నటించాడు. తన భార్య రమా ఉత్తమ గృహిణి!

పృథ్వీరాజ్ మన తెలుగు చిత్రం "కంచు కాగడా"లో నటించడానికి అంగీకరించాడు. అయితే దురదృష్టవశాత్తూ ఆ చిత్రంలో నటించక ముందే మరణించాడు.

గొంతు క్యాన్సర్‌తో బాధపడుతూ 29-5-1972న మహానటుడు పృథ్వీరాజ్ నటనకు స్వస్తి పలికి అంతిమ శ్వాస వదిలాడు.

రాష్ట్రపతి వి. వి. గిరి, ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, ఇతర ప్రముఖులు సంతాప సందేశాలు పంపించారు. మహారాష్ట్ర గవర్నర్ అంతిమక్రియలకి హాజరయ్యారు.

మే 30వ తేదీన రాజ్యసభ సంతాప సూచకంగా కొన్ని నిమిషాలు మౌనం పాటించింది.



'మొఘల్-ఏ-అజామ్'లో సింహాసనంపై పృథ్వీరాజ్, నిలబడింది దిలీప్ కుమార్

1969 సం.లో 'పద్మభూషణ్' అవార్డు నాటి రాష్ట్రపతి జాకిర్ హుసేన్ ద్వారా స్వీకరించాడు.

1972 సం.లో దాదా పాల్కే అవార్డు వచ్చింది. అయితే అవార్డు ప్రదానోత్సవ సమయానికి మృతి చెందడంవల్ల తన పెద్ద కుమారుడు రాజ్‌కపూర్ దాన్ని స్వీకరించాడు.

1966 సం.లో జకొస్లోవియా అకాడమి ఆఫ్ ఆర్ట్స్ వారి 'ఉత్తమ నటుడు' అవార్డు తను నటించిన 'ఆస్మాన్ మహల్' ద్వారా లభించింది.

బెర్లిన్ ఫిలిం ఫెస్టివల్ డెలిగేషన్‌గా (62) వెళ్లాడు. ఇంకా చైనా, అమెరికా వంటి దేశాలు అధికారికంగా పర్యటించాడు.

'పైసా' సినిమా

పృథ్వీరాజ్ నిర్మాత- దర్శకుడుగా పైసా' (57) తీశాడు. ఈ చిత్రంలో నటించిన వారంతా- నాటకంలో నటించిన వారే. 56 సం. దసరా సందర్భంగా ఆర్. కె. స్టుడియోలో 'పైసా' చిత్ర

ఈ అభిప్రాయాన్ని అంగీకరించాడు. 'పైసా' చిత్రమే తన స్వంత తొలి చిత్రం- ఆఖరి చిత్రమూ కూడా!

చివరగా పృథ్వీరాజ్ కుటుంబం గురించి కొద్దిగా ప్రస్తావించడం అవసరం. దివాన్ బిస్వేశ్వరనాథ్‌కపూర్ పోలీస్ ఆఫీసర్‌గా పెషావర్‌లో కీర్తి గాంచాడు. తన పెద్ద కొడుకు లాయర్‌గా రాణించాలని ఎంతో ఆశించాడు. కానీ పెద్ద నటుడుగా రాణించాడు. అప్పుడే పృథ్వీరాజ్, ఈతని సోదరుడు త్రిలోక్‌కపూర్ కూడా నటుడిగానే అనేక పౌరాణిక చిత్రాల్లో రాణించాడు. ఇతని కొడుకు విక్కీకపూర్ కూడా నటుడే.

పృథ్వీరాజ్‌కి ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉమిశైల్. ముగ్గురు రాజ్‌కపూర్, షమ్మీకపూర్, శశికపూర్‌లు. వీరి గురించి ప్రస్తావించనవసరం లేదు. రెండో కోడలు గీతాబాలి, మూడో కోడలు జెన్నీఫర్ కూడా చిత్రాల్లో నటించిన వారే (వీరిద్దరూ మరణించారు). మనుమలు రణధీర్‌కపూర్, రిషికపూర్, చింపూకపూర్‌లు నటులే. రణధీర్ భార్య

నీతి- నిజాయితీ, న్యాయం- ధర్మంతో జీవించాడు. కళ ప్రయోజనం ప్రజల శ్రేయస్సు కోసమనే నమ్మినవాడు. కొన్ని ప్రాంతాల్లో కరువు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, నాటకాలాడి ఆ వచ్చిన సొమ్మును, జోలి పట్టి ప్రజల నుంచి సేకరించిన సొమ్మును కష్టాలలో వున్నవారికి సమర్పించి ఆదుకునేవాడు. ప్రజా నటుడిగా కీర్తింపబడ్డాడు.

ఆంధ్రదేశం వచ్చినప్పుడు కొన్ని సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించాడు. సూరిబాబు గానం, పినిశెట్టి శ్రీరామ్మూర్తి నటన, కడలి వీరదాసు హరికథ పృథ్వీరాజ్‌ను ముగ్ధుడ్ని చేశాయి.

బొంబాయి చిత్రసీమలో వారందరూ గౌరవంగా 'పాపాజీ' (నాన్నగారు) అని పిల్చేవారు. నభూతో నభవిష్యతి అన్నట్టు హిందీ నాటక, చిత్ర రంగంలో పృథ్వీరాజ్ తన నటనాకౌశలంతో సమ్మోహనపర్చాడు.

- ఆరిపాక సూరిబాబు

సీరియల్

హాట్‌లిప్స్



జి.వి.అమరేశ్వరరావు

వాన పూర్తిగా తగ్గిపోయింది. అయినా నేలంతా తడితడిగా ఉంది. గుంటల నిండా నీళ్లు నిండుకుని ఉన్నాయి. గాలివీచినప్పుడల్లా చెట్లు కదిలి ఆకుల మీద ఉన్న వర్షపు చుక్కలు జల్లుగా పడుతున్నాయి.

శివాజీ నడవసాగాడు. తనున్న చోటు నుండి ఉప్పల్ బస్‌డిపో రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది.

బస్‌డిపో ఎదురుగ్గాఉన్న హోటల్లో నాలుగు పేట్లు ఇడ్లీ, రెండు దోశ, పార్శిల్ చేయించారు. హోటల్ బయట వున్న బడ్డీకొట్లో ఒక సిగరెట్ ప్యాకెట్, అగ్గిపెట్టె, తెలుగు తేజం దినపత్రిక, ఒక సబ్బు, ఒక టూత్ పేస్ట్ రెండుటంగ్ క్లీనర్స్ కొన్నాడు.

అక్కడ్నించి చకచకా నడుస్తూ మారుతీ కారు ఉన్న చోటికి బయలుదేరాడు. మెయిన్ రోడ్ దిగగానే ఆత్రత ఆపుకోలేని శివాజీ తెలుగు తేజం పత్రిక తీసి చూశాడు. ఆ పత్రిక రెండో పేజీలో హత్య చేయబడిన కాళీప్రసాద్ భార్య పార్వతి ఫొటో, ఆ ఫొటోకు దిగువున శివాజీ, రజనిల ఫొటోలు చాలా ప్రముఖంగా అచ్చువేయబడి ఉన్నాయి. ఆ రెండు ఫొటోల క్రింద పార్వతి శవం

(గత సంచిక తరువాయి)

ఫొటో రంగుల్లో ముద్రించారు. తమ ఫొటోలను చూడగానే శివాజీ ఒక్కసారిగా షాక్ తిన్నాడు. వెంటనే తేరుకున్నాడు.

అతడు ఊహించిందే జరిగింది.

పోలీసులు తననూ, రజనీని అనుమానించారు.

శివాజీ నడుస్తూనే ఆ వార్త సారాంశం పూర్తిగా చదివాడు.

ప్రముఖ ఇండస్ట్రియలిస్ట్ కాళీప్రసాద్ భార్య దారుణహత్య

హైద్రాబాద్, ఏప్రిల్ 1: ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ కాళీప్రసాద్ భార్య శ్రీమతి పార్వతి దారుణహత్యకు గురియ్యారు. హంతకులను పోలీసులు గుర్తించారు. పాత నేరస్థులయిన శివాజీ, రజని అనే జేబు దొంగలు ఈ ఘోరానికి పాల్పడ్డారని, హతురాలి శరీరం శివాజీ ఇంట్లో దొరికిందనీ, హత్యాయుధాల మీద వేలిముద్రలు పరిశీలించిన తర్వాతే హంత కులు ఎవరో నిర్ణయించాం అనీ ఇన్స్‌పెక్టర్ రాంశరణ్ అన్నారు. ఆయన ఈ కేసు గురించి చెపుతూ పరిస్థితులు పరిశీలిస్తే హంతకులు మొదట పార్వతిని కిడ్నాప్ చేసి కాళీప్రసాద్ నుంచి డబ్బులు గుంజాలని ప్రయత్నించి ఉంటారనీ పార్వతి ఎదురు తిరగడంతో చంపేసి ఉంటారనీ అన్నారు. దర్యాప్తు జరుగుతోంది.

పోలీసుల కథనం గురించి శివాజీ ఏమంత ఆశ్చర్యపడలేదు. వాళ్ల ఊహ అలా ఉంటుందని అతడు ఎప్పుడో ఊహించాడు. హత్య జరిగిన పరిస్థితులు,పరిసరాలు చూసిన ఎవరయినాసరే పోలీసులు ఊహించినదానికి భిన్నంగా ఆలోచించలేరు. ముందు తను నిర్వర్తించవలసిన తక్షణ కర్తవ్యం పార్వతిని చంపిన హంతకుల్ని పట్టుకోవడం.

శివాజీ తాము దాక్కున్న ప్రదేశానికి చేరుకున్నాడు. గుబురుగా పెరిగిన చెట్ల పక్కన మారుతి చెక్కుచెదరకుండా ఉంది. కాని అక్కడ రజని మాత్రం లేదు.

శివాజీ కంగారుగా రజని కోసం వెతికాడు. తాము దాక్కున్న చోటుకి కొద్ది గజాల దూరంలో ఒక నీటి కొలను ఉంది. శివాజీ దాన్ని ఇంత వరకూ గమనించలేదు. రజని ఇప్పుడు అందులో స్నానం చేస్తోంది.

శివాజీ ఏ మాత్రం శబ్దం చేయకుండా రజని స్నానం చేస్తున్న చోటికి చేరుకున్నాడు. గుబురుగా పెరిగిన పాలసముద్రం మొక్కల చాటున దాక్కుని ఆమె నగ్న సౌందర్యం చూడసాగాడు.

చెట్ల ఆకుల సందుల్లోంచి దూసుకువస్తున్న సూర్యకిరణాలు ఆమె వంటి మీద పడి మెరవసాగాయి.

ట్రాన్స్‌పరెంట్‌గా వున్న నీళ్ల అడుగు భాగం నుండి రజని నగ్నదేహం కనపడుతోంది.

అప్పటి వరకూ మెడలోతున ఉన్న రజని ఒక్కసారిగా పైకి లేచింది. ఆమె కుచద్వయాన్నీ, బాహుమూలల్నీ నీళ్లలో రుద్దుకోసాగింది.

ఆమెను అలా చూడగానే శివాజీ ప్యాంటూ షర్టూ విప్పి నీటికొలను వెనకవైపుకు నడిచాడు. అక్కడ్నించి నగ్నంగా ఉన్న రజని వీపు ఇసుక తిన్నెలా కనపడుతోంది.

శివాజీ నీళ్లలో మునిగి రజని ఉన్న వైపు వేగంగా ఈదుకుంటూ వెళ్లాడు. ఆమె దగ్గరికి వెడుతూనే రెండు చేతుల్తోనూ ఘనమైన ఆమె జఘనాలను గట్టిగా నొక్కివదిలాడు.

ఇంతవరకూ సాగిన కథ-10: మారు పేర్లతో మోసాలకు అలవాటుపడి వచ్చిన దాంట్లో సమంగా పంచుకుంటూ కాలం గడుపుతుంటారు శివాజీ, రజని. మోహినిని భార్యగా స్వీకరించేందుకు భార్య పార్వతిని చంపేందుకు బిజినెస్ మాగ్నెట్ కాళీప్రసాద్ వేస్తున్న పథకాలకు కురియన్, నల్లముత్తు, ఎర్రతేలు సహకరించి పార్వతిని హత్య చేస్తారు. ఆ హత్యను కళ్లారా చూసిన శివాజి తల్లిదండ్రులని, చెల్లిని చంపేస్తారు కురియన్ బృందం. పార్వతి హత్య శివాజీ ఇంట్లో జరగడంతో పోలీసుల దృష్టి అతనిపై బడింది. శివాజీ, రజనీ పారిపోయారు.

రజని కెవ్వున కేకవేసి ఒడ్డుమీదకి పరుగు తీసింది. నీళ్లలో నివసించే మొసలో మరొక జంతువో తన మీదకు దాడిచేసిందని ఊహించిన ఆమె భయంతో ఒణికిపోయింది. ఒడ్డుకు చేరుకుంటూనే తన మీదకు దాడి చేసిన నీటి జంతువు ఏమై ఉంటుందా అని వెనక్కు తిరిగి చూసింది. ఆ జంతువు కనక నీటిపైకి తేలితే దానిమీద విసరడానికి ఒక పెద్దరాయి చేతితో పట్టుకుని రెడీగా ఉంది.

నీటి ఉపరితలం మీద కొన్ని గాలి బుడగలు బుడబుడమంటూ ప్రత్యక్షం అయాయి. ఆ తర్వాత శివాజీ జుట్టుపైకి తేలింది. రజని బండరాయి పట్టుకున్న చెయ్యిపైకి లేపింది. కాని అప్పటికే పూర్తిగా పైకి వచ్చిన శివాజీ కంగారుగా అరిచాడు.

"రజనీ. నేను శివాజీని...ఆ రాయి విసిరి నాముఖం పచ్చడి చేయకు"

వెంటనే రజని తన చేతిలోని బండ రాయి ప్రక్కకు విసిరింది. రెండు చేతులూ తొడల మధ్య అడ్డుగా ఉంచుకుంది. శివాజీ దృష్టి ఆమె మీద పడింది. వెంటనే రజని చేతులతో శరీరం కప్పుకుంది. ఇప్పుడు శివాజీ చూపు ఆమె బొడ్డు మీదుగా ప్రయాణించింది.

శివాజీ తనను ఆటపట్టిస్తున్నాడని తెలుసుకున్న రజని ఈసారి అలా ఉండిపోయింది.

ఆ భంగిమలో వీనస్ శిల్పంలా నిలబడి ఉన్న రజని వంక శివాజీ తమకంగా చూశాడు. అతడు తాత్కాలికంగా తాము ఉన్న పరిస్థితులు మరిచిపోయాడు.

ఒక్క ఉదుటున పైకి లేచి రజనివైపు పరుగుతీసి ఆమెను బలమైన తన చేతుల్తో పైకి ఎత్తుకున్నాడు. రజని సిగ్గుతో చేతుల మధ్య ముఖం దాచుకుంది.

ఈవ్‌ను ఎత్తుకున్న ఆడమ్‌లా శివాజీ



ఆమెను అలాగే ఎత్తుకుని వత్తుగా దట్టంగా పెరిగిన గడ్డిపూల మీద పడుకోబెట్టాడు. పూల మీద అలుముకున్న తుషార బిందువులు రజని మెడమీదా, వీపుమీదా, బాహుమూలల్లో, జఘనాల మీద, ఊరువుల మీద చక్కిలిగింతలు పెట్టాయి. శివాజీ ప్రక్కనేవున్న నిద్రగన్నేరు చెట్టును పట్టుకుని ఊపాడు. వానజల్లులా వచ్చి పడిన తుషారబిందువులు రజని గులాబిరంగు పెదవుల మీదా, హిమాలయాల్లాంటి సమున్నత ప్రాంతాలమీదా, నున్నటి పల్చటి పొట్ట మీదా, పొత్తికడుపు మీదా, పడి అన్నిచోట్లా గిలిగింతలు పెట్టాయి.

మరికొన్ని నిద్రగన్నేరు పువ్వులు తుషార బిందువులతో పాటు రాలి ఆమె శరీరాన్ని అలంకరించాయి. శివాజీ ఒక పూవు అందుకుని రజని పెదవుల మీద సున్నితంగా స్పర్శించాడు. రజని కళ్లు అరమోడ్పులయ్యాయి. శివాజీ నిద్రగన్నేరు పూవు ఆమె మెడమీదుగా క్రిందికి దింపాడు. ఆమె స్వర్ణకలశాల మధ్య నున్న లోయలో మరొకసారి సున్నితంగా స్పందింపచేశాడు. నిద్రగన్నేరు పూవు ఆమె బాహుమూలల్లోకి జరిపాడు. రేకుల స్పర్శకు రజని ఒళ్లు గిలిగింతలతో ఒక్కసారిగా ఝల్లుమంది. ఆమె ఇక ఆగలేక శివాజీని తన మీదికి లాక్కున్నది.

ఆమె అణువణువూ స్పందింపచేసిన అతడు యిపుడు ఆమెలోని ప్రతి అణువునూ ముద్దాడడం మొదలు పెట్టాడు.

వారి వేడి నిట్టూర్పులతో ఆ ప్రదేశం ప్రతిధ్వనించింది. వాళ్ళ శరీరాలమధ్య నిద్రగన్నేరు పూలు నలిగిపోయాయి. పక్కగా పరుచుకున్న గడ్డిపూలు వాడిపోయాయి. శివాజీ వీపు రజని నఖక్షతాలతో గీరుకుపోయింది.

గంటసేపు ఏకధాటిగా ఏ అంతరాయం లేకుండా జరిగిన ఏకాంత సమరంలో ఇద్దరికీ విజయం లభించింది. ఇద్దరూ తృప్తినిండిన కళ్లతో ఒకర్నొకరు పలకరించుకున్నారు.

శివాజీ రజని కౌగిలింత నుంచి విడివడి లేచి నిలబడ్డాడు. కర్తవ్యం గుర్తుకు రావడంతో త్వరత్వరగా దుస్తులు ధరించాడు. రజని కూడా చకచక చీరను చుట్టబెట్టుకుంది.

శివాజీ బ్రష్‌మీద పేస్ట్ వేసి రజనికి అందించాడు.

"స్నానం అయిపోయిన తర్వాత ముఖం కడుక్కోవడమా" రజని బ్రష్ తీసుకుంటూ అన్నది.

"మరేం పర్లేదు...మళ్లీ నువ్విప్పుడు స్నానం చేయాలిగా"

శివాజీ మాటల్లోని శ్లేషను అర్థం చేసుకున్న రజని బుగ్గలు ఎర్రబడ్డాయి.

ఇద్దరూ మరొకసారి స్నానం చేశారు.

టిఫిన్ తినడం పూర్తి అయ్యింది.

శివాజీ తన చేతిలోని తెలుగుతేజం తీసి రజనికి అందించాడు. రజని పేపర్లో పడ్డ తమ ఫొటోలను చూసి ఆశ్చర్యపోయింది.

"నేను చెపుతూనే ఉన్నానా పోలీసులు మనల్ని అనుమానిస్తారని" అన్నాడు శివాజీ.

రజని మౌనంగా పేజీ తిప్పింది. ఆరో పేజీలో అచ్చయివున్న కలర్ ఫోటోను చూస్తూనే కెవ్వున కేక వేసింది.

ఆ అరుపుతో శివాజీ పేపర్ లాక్కుని ఆ ఫొటో వంక చూశాడు.

అది ముఖాలు చెక్కేసివున్న ముగ్గురు మనుషుల ఫొటో. వారి శరీరాలు చాలా ఘోరంగా కనపడుతున్నాయి.

ఆ మూడు శవాల మీది దుస్తుల్ని చూసి శివాజీ వెంటనే పోల్చుకున్నాడు. చనిపోయింది ఎవరో కాదు తన తండ్రి, తల్లి, చెల్లెలు.

అయినా అతడికి నమ్మబుద్ధి కాలేదు.

"మీ నాన్న కుడి కాలికి కడియం వుంది



జాకీ పేపర్ క్లిప్పింగ్స్

జాకీ ష్రాఫ్ వీరాభిమాని ఒకరు ప్రతి శుక్రవారం ఒకపేపర్‌స్టాల్‌కెళ్లి ఆ రోజు జాకీని గురించి వివిధ పేపర్లు, మ్యాగజైన్స్‌లో రాసిన పేపర్‌కటింగ్స్ అన్నీ సేకరించి, జాకీ ఏ స్టూడియోలో పని చేస్తుంటే ఆ స్టూడియోకు వెళ్లి చూపిస్తాడు. ఒకవేళ అతను అవుట్‌డోర్‌లో వుంటే స్పీడ్‌పోస్ట్‌లో పేపర్ కటింగ్స్ వెళ్లిపోతాయి.

కాదూ" రజని అడిగింది.

శివాజీ తల ఊపాడు.

గుర్తు పట్టకుండా ముఖం చెక్కేసి వున్న శరీరం తాలూకు కుడికాలికి రాగికడియం ఉంది.

ఎర్రరంగు గౌను వేసుకున్న అమ్మాయి ఎడమ మోకాలి మీద చింతగింజంత పుట్టుమచ్చ స్పష్టంగా కనపడుతోంది.

సందేహంలేదు.

వాళ్ల ముగ్గురూ తనవాళ్లే.

తన తల్లి, తండ్రి, చెల్లెలు.

శివాజీకి దుఃఖం ఆగలేదు. అతడు ఆపుకోవటానికి కూడా ప్రయత్నించలేదు. బిగ్గరగా ఏడ్చేశాడు. రజని పరిస్థితి కూడా అలాగే వుంది.

వాళ్ల రోదనలతో ఆ ప్రదేశం ప్రతిధ్వనించింది.

అరగంట గడిచాక శివాజీ ఏడుపు ఆపుకున్నాడు. తన తల్లి,తండ్రి, చెల్లెలు హత్యకు గురైన వార్త చదివాడు.

గుర్తు తెలియని శవాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 1: ఉప్పల్ బస్ డిపోకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతచెట్ల తోపులో మూడు గుర్తు తెలియని శవాలను నేడు పోలీసులు కనుగొన్నారు. ఈ ముగ్గుర్నీ చంపిన హంతకులు, హతుల ముఖం గుర్తు పట్టకుండా కత్తితో చెక్కేశారు. రాత్రి కురిసిన వాన పూర్తిగా తగ్గిన తర్వాత బయటకి వచ్చి చూసిన తోటమాలికి ఈ శవాలు కనిపించడంతో వెంటనే పోలీసులకు రిపోర్టు చేసి పరిస్థితి వివరించాడు. పోలీసులు అంతు చిక్కని ఈ మూడు శవాల గురించి దర్యాప్తు జరుపుతున్నారు.

ఇదీ ఆ వార్త సారాంశం.

శివాజీ భుజాల మీదుగా చూస్తూ ఆ వార్త చదివిన రజనికి మరొక న్యూస్ ఐటం ఆకర్షించింది. వెంటనే అన్నది.

"శివాజీ ఆ మూలపడ్డ వార్త చూడు... గంగానమ్మ జాతరకు వెళ్లే బస్సులు వెనక్కు వచ్చేశాయట."

శివాజీ ఆ వార్త కూడా చదివాడు.

"గమ్యస్థానం చేరని గంగానమ్మ జాతరబస్సులు"

హైద్రాబాద్, ఏప్రిల్ 1: దోసకాయలపాలెంలో జరిగే గంగానమ్మ జాతరకు వెళ్లిన బస్‌లు రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలకు నదులు, కాలువలు, పొంగడంతో తిరిగి వెనక్కు వచ్చాయి. నదులు, కాలువల మధ్య జాతర జరిగే దోసకాయలపాలెం గ్రామం ఒక ద్వీపంగా మారింది. నగరం నుంచి ఒక్క బస్సు కూడా దోసకాయలపాలెం చేరుకోలేదనీ, వరద ఉధృతి గురించి తెలియక బయలుదేరిన బస్సులు కొంత దూరం వెళ్లి తిరిగి వచ్చాయనీ ఆర్టీసీ అధికారులు తెలియజేశారు.

శివాజీ జరిగిందేమిటో ఊహించగలిగాడు.

"రజనీ నాకు జరిగిందేంటో ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. మనం నిన్న రాత్రి కాళీ ప్రసాద్ భార్య పార్వతిని కిడ్నాప్ చేసి తీసుకువచ్చాం. మా ఇంట్లో ఆమెను బంధించి ఫోన్ చేయడానికి పబ్లిక్ టెలిఫోన్ బూత్‌కు వచ్చాం. మనం ఆమెను కిడ్నాప్ చేస్తూంది ఎవరో పసిగట్టారు. మన వెనకాలే వచ్చి ఆమెను మనం కూరలు తరుక్కునే కత్తుల్తో హత్య చేసి వెళ్లిపోయారు. బహుశా వాళ్లు వెళ్లిపోతూ పోలీసులకు కూడా ఫోన్ చేసి వుంటారు. అందుకే అంత త్వరగా పోలీసులు రాగలిగారు."

"అవును.....నువ్వు ఫోన్ చేసేటప్పుడు

ఒక ఫియట్ కారువచ్చి ఆగింది గుర్తుందా"

రజని గుర్తుచేసింది.

"అవును గుర్తుంది. హంతకులు ఆ కారులోనే పారిపోయి వుంటారు. వాళ్లు హత్య చేసిన సమయంలో గంగానమ్మ జాతర ప్రయాణం ఆగిపోవటంతో మా అమ్మా, నాన్న వాళ్లు వెనక్కు వచ్చి వుంటారు. వాళ్లు రావటం కనక ఒక్క పదినిమిషాలు ఆలస్యం అయినా బాగుండేది. హంతకులు సాక్ష్యాలను రూపుమాపడానికి వాళ్లని దూరంగా తీసుకు వెళ్లి చంపివుంటారు. నేను వూహించింది నిజం అని నాకెందుకో అనిపిస్తోంది. రజని ఇప్పుడు నేను చేయవలసింది నా నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడం మాత్రమే కాదు. మా అమ్మని,నాన్నని, చెల్లెల్ని చంపినవాళ్ల ప్రాణాలు తీయడం."

వణుకుతున్న గొంతుతో చెప్పాడు శివాజీ.

రజని అనునయంగా అతడి భుజం మీద చెయ్యివేసింది.

శివాజీ నీళ్లు ఉబుకుతున్న కళ్లు మూసుకున్నాడు.

మరోసారి తెలుగుతేజం దినపత్రిక రెండో పేజీ తిప్పి చూశాడు.

అతడి దృష్టి పార్వతి శవం తాలూకు ఫొటో మీద పడింది.

అసంకల్పితంగా అతడు చేసిన ఈ చర్య పార్వతి హంతకులెవరో తెలుసుకోవటానికి ఉపకరించింది.

నిస్తేజంగా పార్వతి శవం ఫొటో వంక చూస్తున్న శివాజీ ఉలిక్కిపడ్డాడు.

ఎదురుగా కనపడుతున్న గోడకు ఎర్రటి రక్తపు చారికలు డిజైన్లు డిజైన్లుగా కనపడుతున్నాయి. వాటికే నాలుగు అంగుళాల యివతల వున్న నెత్తుటి గీతల వంక అతడు పరిశీలనగా చూశాడు.

నెత్తుటి చేతిని గోడకు రుద్దినట్లు స్పష్టంగా తెలుస్తోంది.

"ఇక్కడ ఎవరో చేతికి అంటిన రక్తం గోడకు పూసినట్లు లేదూ!" శివాజీ వేలు పెట్టి చూపుతూ అన్నాడు.

రజని అవునన్నట్లు తల ఆడించి అడిగింది.

"అవును కాళీప్రసాద్ భార్యను చంపిన వాళ్లెవరో నెత్తురు అంటిన చేతిని గోడకు తుడిచారు. దాన్ని చూస్తుంటే నీకేమన్నా అర్థం అయ్యిందా?"

శివాజీ తల ఊపి చెప్పాడు.

"మామూలుగా నెత్తురు అంటిన చేతిని గోడకు రుద్దితే అయిదు గీతలు పొడవుగా ఏర్పడతాయి. కానీ ఇక్కడ ఆరు గీతలు కనపడుతున్నాయి. అంటే హంతకుడికి ఆరు వేళ్లు ఉన్నాయన్నమాట. నాకు ఆరువేళ్లు ఉన్న మనిషి ఒకడు తెలుసు. వాడి పేరు కురియన్."

హిట్ లిస్ట్

"కురియనా?" రజని ఆశ్చర్యంగా అడిగింది.

"అవును వాడిపేరు కురియనే. నేను బండమైసమ్మ గుడిదగ్గరికి వెళ్లి కాళీప్రసాద్‌కు రావలసిన పది లక్షలు తెచ్చేశాను. అవునా"

"అవును"

"అక్కడికి కాళీప్రసాద్ మనిషి కురియన్ అనే వాడు వచ్చాడు. వాడికీ ఎర్రతేలు అనేవాడికీ, నల్లముత్తు అనే వాడికీ కాళీప్రసాద్ బండమైసమ్మ గుడిదగ్గరకు తీసుకువచ్చి పదిలక్షల రూపాయలు ఎవరు రిసీవ్ చేసుకుంటారు అని అడిగాడు. ఎర్రతేలు అనేవాడు నల్లముత్తుకు పెళ్లి చూపులున్నాయి. నేను తోడుగా వెళ్లుతున్నాను అన్నాడు. అప్పుడు కురియన్ పది లక్షలకోసం రావలసి వచ్చింది.



ఆ తర్వాత నేను కురియన్‌ని తన్ని ఆ డబ్బు తీసుకున్నాను. అప్పుడు నేను కురియన్‌ని స్పష్టంగా చూశాను. అతడి చేతికి ఆరువేళ్లు ఉన్నాయి!"

"మరి వాళ్ల ముగ్గురూ కాళీప్రసాద్ మనుషులు కాదా! మరి పార్వతిని ఎందుకు చంపారు?" రజని సందేహంగా అడిగింది.

శివాజీ ఇప్పటి వరకూ ఆ విషయం ఆలోచించలేదు. రజని ఆ మాట అనగానే షాక్ తిన్నట్లు రెండు క్షణాలు నిశ్శబ్దంగా కూర్చుండిపోయాడు. తర్వాత మెల్లగా అన్నాడు.

"అంటే కాళీప్రసాద్ తన భార్యను చంపించాడన్నమాట.... నీకు గుర్తుందా మనం పార్వతిని తెస్తున్నప్పుడు మన కారును మనుష్యుల ఫింగర్ ప్రింట్స్ ఆపేశారు. అప్పుడు ఎర్రతేలు అనే వాడు పోలీసులతో మాట్లాడి [illegible]

చేశాడు."

"అవును గుర్తుంది" రజని తల ఊపుతూ చెప్పింది.

"అంటే ఏం అర్థం అవుతోంది? మనల్ని ముగ్గురు హంతకులు కాళీప్రసాద్ ఇంటి నుంచి ఫాలో అవుతూ వస్తున్నారన్నమాట. మనం కిడ్నాప్ చేస్తున్నాం అని గ్రహించిన ఆ ముగ్గురు మనం గమ్యస్థానం చేరేందుకు ప్రయత్నించారు. మనం ఫోన్ చేయడానికి వెళ్లగానే తలుపుకు వేసిన తాళం బ్రద్దలుకొట్టి పార్వతిని మనం ఉపయోగించిన కూరగాయల కత్తులతో చంపేసి వెళ్లిపోయారు. చూశావా ఈమె పొట్టలో దిగబడి వుంది నేను యాపిల్ పళ్లు కోసిన చాకు"

రజని అవునన్నట్లు తల ఊపింది.

"ఇప్పుడు మనం ఆ ముగ్గుర్నీ వెతికి వేటాడి పట్టుకోవాలి. నాకుటుంబాన్ని సర్వనాశనం చేసిన వాళ్లను అంత తేలిగ్గా వదలను. ఇప్పుడు నా హిట్‌లిస్ట్‌లో చేరిన నాలుగోవ్యక్తి కాళీప్రసాద్. పరోక్షంగా వాడివల్లే మా అమ్మా, నాన్న, చెల్లెలు దారుణంగా చనిపోయారు. వాడు మా వాళ్లని ప్రత్యక్షంగా చంపకపోవచ్చు. అయినా ఆ ఘోరంలో వాడి ప్రమేయం కూడా ఉంది..."

"మనకు వాళ్ల గురించి తెలిసింది. కాని వాళ్ల అడ్రస్‌లు ఎలా పట్టుకోవడం"

రజని ప్రశ్నకు శివాజీ చెప్పాడు.

"పోలీసులు వేలిముద్రలు పరిశీలించిన తరువాతే మనం హంతకులమని నిర్ణయించారు. అసలు హంతకుల ఫింగర్ ప్రింట్స్ అక్కడ పడలేదు.అంటే వాళ్లు గ్లోజస్ వేసుకున్నారన్నమాట. మనం ఇప్పుడు ఆరువేళ్లున్న గ్లోజస్ స్పెషల్‌గా తయారు చేసిఅమ్మిన షాపు ఎక్కడుందో కనుక్కుంటే కురియన్ అడ్రస్ తెలుస్తుంది. నేను కరక్టుగా పది గంటలకు సిటీ వెదుతున్నాను" అన్నాడు శివాజీ.

బాంబే సిటీ -

బి.పి. పెరిగిన కాళీప్రసాద్ తన చెల్లెలి ఇంట్లో విశ్రాంతిగా పడుకొని ఉన్నాడు. అతనికి మోహిని గుర్తుకు వచ్చింది. ఆమె తాలూకు ఊహల్లో తేలిపోతున్న కాళీప్రసాద్ ఫోన్‌మ్రోగిన శబ్దానికి ఉలిక్కి పడి లేచి కూర్చున్నాడు. రిసీవర్ తీసి చెవికి ఆనించుకున్నాడు.

అవతల నుంచి కురియన్ కంఠం వినపడింది.

"బాస్! పని పూర్తి అయిపోయింది. పోలీసులు శివాజీ, రజని అనే పిక్‌పాకెటర్స్‌ను హంతకులుగా నమ్మేశారు. చేతికి మట్టి అంటకుండా పనిపూర్తి కానిచ్చేశాం."

పార్వతి చనిపోయిందన్న విషయం విన్న

తర్వాత కాశీప్రసాద్‌కు భారం తొలగిపోయి నట్లు అనిపించింది. మరో ఆరు నెలలు ఆగి అందరూ పార్వతి విషయం మరిచిపోయిన తర్వాత మోహినిని పెళ్లి చేసుకోవచ్చు.

"సార్ ఫోన్ పెట్టేయమంటారా?" కాశీప్రసాద్ నుంచి జవాబు రాకపోవడంతో కురియన్ అడిగాడు.

"వద్దు! అసలు పని ఎలా పూర్తి అయిందో వివరంగా చెప్పండి"

కురియన్ పార్వతిని, శివాజీ తల్లితండ్రుల్ని చెల్లెల్ని చంపిన విషయం వివరంగా చెప్పాడు. అంతా విన్న తర్వాత కాశీప్రసాద్ కురియన్‌ని మెచ్చుకొని ఫోన్ క్రెడిల్ చేసే ముందు అడిగాడు.

"నువ్విప్పుడు చేస్తున్న ఫోన్ మా ఇంటి నుంచి కాదుకదా"

"కాదుసర్..... జి.పి.ఓ. నుంచి చేస్తున్నాను."

"వెరీగుడ్-నేను మరో రెండు రోజులు పోయాక వస్తాను. పోలీసులు అడిగితే నా బాంబే ఫోన్ నెంబరు తెలియదని చెప్పండి"

"అలాగే బాస్"

"ఇక ఫోన్ పెట్టేయ్"

కురియన్ ఫోన్ క్రెడిల్ చేశాడు.

తన ప్రక్కనే నిలబడివున్న ఎర్రతేలు, నల్లముత్తులకు కాశీప్రసాద్‌తో జరిగిన సంభాషణ

హిట్ లిస్ట్

పూసగుచ్చినట్టు వివరించి చెప్పాడు. అంతా విన్న తర్వాత అన్నాడు ఎర్రతేలు.

"అయితే మన బాస్ రెండు రోజుల్లో వస్తాడన్నమాట."

"అవును. నీ దగ్గర నా రివాల్వర్ వుందికదూ?"

ఎర్రతేలు తలవూపి జర్కిన్ జేబులో వున్న రివాల్వర్ తీసి కురియన్‌కి అందించాడు. శివాజీ చెల్లెలు చంద్రికను చంపింది ఆ రివాల్వర్‌తోనే.

"నేను సుందరమ్మ ఇంటికి వెడుతున్నాను. మనం మళ్ళీ సాయంత్రం కలుద్దాం" అన్నాడు కురియన్.

నల్లముత్తు, ఎర్రతేలు సరేనన్నట్టు తల వూపారు.

* * *

నాంపల్లి స్టేషన్‌రోడ్‌లో సి.ఎల్.ఎస్. బుక్‌షాపు ముందు మారుతి ఆపాడు శివాజీ. అక్కడినుంచి వరసగా వున్న సైంటిఫిక్ షాపుల్లో ఆరువేళ్లున్న గ్లౌజస్ స్పెషల్ ఆర్డర్‌మీద ఎవరన్నా చేయించుకున్నారా అని అడగసాగాడు.

అక్కడవున్న దాదాపు అరడజను షాపుల్లో అతడికి వుపయోగపడే ఇన్‌ఫర్‌మేషన్ దొరకలేదు. అయితే చిట్టచివరగా అతడు ఎంక్వయిరీచేసిన 'గెలాక్సీ సైన్స్ ఎక్విప్‌మెంట్స్' షాపులో పనిచేసే సేల్స్‌మన్ శివాజీకి పనికి వచ్చే ఇన్‌ఫర్‌మేషన్ అందించాడు.

ఆరువేళ్లు, నాలుగువేళ్లు కలిసివున్న గ్లౌజస్ ప్లాస్టిక్‌తో తయారుకావనీ, అలా తయారుచేయడానికి ప్రత్యేకమయిన 'డైస్' కావాలనీ, కాబట్టి ప్లాస్టిక్‌తోనూ, రబ్బర్‌తోనూ ఇలాంటి గ్లౌజస్ తయారుకావనీ, అయితే బషీర్‌బాగ్ చౌరస్తాలోవున్న ఉలెన్ గార్మెంట్స్ అమ్మే షాపులు ఊలు గ్లౌజస్ తయారుచేయించి అమ్ముతోందనీ, హైద్రాబాద్‌లో చలికాలంలో విపరీతమయిన చలిగా వుంటుంది కనక టూవీలర్స్ నడిపేవాళ్లు చలిని తట్టుకోవడానికి ఉలెన్ గ్లౌజస్ లేదా లెదర్ గ్లౌజస్ ధరించడానికి ప్రిఫర్‌చేస్తారని అలాంటి గ్లౌజస్ బషీర్‌బాగ్ చౌరస్తాలోవున్న ఉలెన్‌గార్మెంట్స్ కంపెనీలు తయారుచేస్తాయనీ తెలియచేశాడు. శివాజీ ఆ సేల్స్‌మన్‌కు థాంక్స్ చెప్పి ఓ పదిరూపాయల నోటు అతడి చేతిలోపెట్టి బయటకు నడిచాడు.

ఆ సేల్స్‌మన్ చెప్పినట్టు బషీర్‌బాగ్‌లో ఉలెన్‌దుస్తులు అమ్మే షాపులు మూడు వున్నాయి.

శివాజీ మహావీర్ ఉలెన్ ఫ్యాబ్రిక్స్ షాపు ముందు మారుతి ఆపాడు. లోపలికి వెళ్లిన శివాజీని ఒక సేల్స్‌మన్ పలకరించాడు.

"ఏం కావాలి సార్?"

"గ్లౌజస్....గ్లౌజస్ కావాలి"

"అయితే ఆ ఎదురుగా కనపడుతున్న కౌంటర్‌లో అడగండిసార్. గ్లవ్‌జస్ అక్కడ అమ్ముతారు."

శివాజీ అటువైపు నడిచాడు.

గ్లౌజస్ అమ్మే కౌంటర్ ముందున్న సేల్స్‌మన్ శివాజీ వంక చూసి అడిగాడు.

"మీకు ఏరకం గ్లౌజస్ కావాలి సార్? హ్యాండ్‌నిట్టెడ్, మిషన్ నిట్టెడ్, ఉలెన్ లైనింగ్‌చేసిన లెదర్‌గ్లౌజస్..... మీకు ఏరకం గ్లౌజస్ కావాలన్నా రకరకాల సైజుల్లో వున్నాయిసార్."

సేల్స్‌మన్ కొన్ని అట్టపెట్టెలు శివాజీ ముందు వుంచాడు.

శివాజీ వాటివంక పరిశీలనగా చూస్తూ జేబులోంచి ఇరవై రూపాయలనోటు తీశాడు. దాన్ని సేల్స్‌మన్ చేతిలోపెట్టి అన్నాడు.

"ఈ ఇరవై రూపాయలూ నీ స్వంతం. కాకపోతే నువ్ నాకు ఒక ఇన్‌ఫర్‌మేషన్ చెప్పాలి."

"అడగండి సార్" సేల్స్‌మన్ ఉత్సాహంగా అన్నాడు.

"మీ షాపుకు గ్లౌజస్ కొనడానికి అనేకమంది వస్తుంటారు అవునా?"

"అవునుసార్."

"వాళ్లల్లో ఆరువేళ్లున్న గ్లౌజస్‌కోసం ఎవరన్నా ఆర్డర్ యిచ్చారా?"

సేల్స్‌మన్ కొద్ది క్షణాలు ఆలోచించాడు.

"రెండు వేళ్లు, మూడువేళ్లు చొప్పున వుండే ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్‌వాళ్ళకు మేం ప్రత్యేకంగా ఆర్డర్‌మీద గ్లవ్‌జస్ తయారు చేస్తాం సార్. కాని యింతవరకూ ఆరు వేళ్లున్న మనిషికి మేం గ్లౌజస్ తయారు చేయలేదు. ఎందుకయినా మంచిది మీరు రాంలాల్ ఉలెన్స్‌లో కూడా కనుక్కోండి. ఆ షాపు ఈప్రక్కనే రెండు షాపుల అవతల వుంది."

"థాంక్స్."

మహావీర్ షాపుకు ఎడమవయిపున రెండుషాపుల అవతల వుంది రాంలాల్ ఉలెన్స్.

శివాజీ ఆ షాపులోకి నడిచాడు.

అక్కడ గ్లౌజస్ కౌంటర్‌లో నిలబడివున్న సేల్స్‌మన్‌కు ఒక ఇరవై రూపాయల నోటు యిచ్చి తనకు కావలసిన ఇన్‌ఫర్‌మేషన్ అడిగాడు.

ఫలితం శూన్యం.

ఆరువేళ్లున్న మనిషికోసం వాళ్లు గ్లౌజస్ తయారుచేయలేదట. ఇక మిగిలింది ఎవర్‌గ్రీన్ ఉలెన్ నిట్టింగ్స్.

ఆ షాపు మిగిలిన రెండుషాపులకన్నా చాలా పెద్దదిగా వుంది. గ్లౌజస్ అమ్మే కౌంటర్‌ముందు ఇద్దరు సేల్స్‌మన్స్ చాలా బిజీగా పనిచేస్తున్నారు. శివాజీ పావుగంటసేపు వెయిట్‌చేశాడు. కస్టమర్స్ వెళ్లిపోగానే రెండు ఇరవైరూపాయల నోట్లు వాళ్లకు అందించి తనకు కావలసిన విషయం అడిగాడు.

వాళ్లిద్దరూ శివాజీకి అవసరం అయిన ఇన్‌ఫర్‌మేషన్ అందించలేకపోయారు. వాళ్లల్లో సన్నగా, పొడవుగావున్న సేల్స్‌మన్ కాసేపు ఏదో ఆలోచించి చెప్పాడు.

"మేం ఈ కౌంటర్‌లోకి కొత్తగావచ్చాం సార్. మేం వచ్చివారం కూడాకాలేదు. బహుశా ఉలెన్ స్వెట్టర్స్ అమ్మే కౌంటర్‌లోవున్న రాంసింగ్, లక్ష్మణ్‌సింగ్‌లకు ఈ విషయం తెలిసివుండవచ్చు. వాళ్లిద్దరూ మేం రాకముందు ఈ కౌంటర్‌లోనే పనిచేస్తుండే వాళ్లు."

శివాజీ స్వెట్టర్స్ అమ్మే సేల్స్‌కౌంటర్స్ వైపు నడవబోయాడు. కాని సేల్స్‌మన్ శివాజీని ఆపుతూ అన్నాడు.

"మీరుండండి సార్. నేను వెళ్లి కనుక్కువస్తాను."

శివాజీ సమాధానం చెప్పేలోపే సేల్స్‌మన్ రాంసింగ్, లక్ష్మణ్‌సింగ్‌ల వైపు దూసుకుపోయాడు. శివాజీ యిచ్చిన ఇరవైరూపాయలనోటు వాళ్లకుయిచ్చి ఆరువేళ్లకోసం ఆర్డర్ యిచ్చిన మనిషిగురించి అడిగాడు. వాళ్లు చెప్పినవిషయం పూర్తిగావిని శివాజీ దగ్గిరికి వచ్చాడు.

"ఆరువేళ్ల గ్లౌజస్‌కోసం నాలుగు నెలల క్రితం ఒక మనిషివచ్చి ఆర్డర్ యిచ్చాడుసార్. మేం సాధారణంగా ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్‌వాళ్ల కోసం ప్రత్యేకంగా ఆర్డర్‌మీద గ్లౌజస్ తయారుచేస్తాం. మామూలుగా అయితే గ్లౌజస్ మిషన్‌మీద తయారవుతాయి. ఇలాంటి స్పెషల్ ఆర్డర్స్‌మీద తయారుచేసే గ్లౌజస్ హ్యాండ్ నిట్టింగ్‌తో చేయాల్సి వుంటుంది. మా షాపులోనే సెల్లార్‌లో హ్యాండ్ నిట్టింగ్స్ డిపార్టుమెంటు వేరే వుంది. అక్కడ మనకు సరి అయిన ఇన్‌ఫర్‌మేషన్ దొరకవచ్చు."

శివాజీ కదలబోయాడు.

సేల్స్‌మన్ అతడిని అడ్డుకుంటూ చెప్పాడు.

"నేను కూడా వస్తున్నాపదండి సార్."

శివాజీ సేల్స్‌మన్‌ను అనుసరిస్తూ అండర్‌గ్రౌండ్‌లోవున్న హ్యాండ్ నిట్టింగ్స్ డిపార్టుమెంటువైపు నడిచాడు.

అక్కడ దాదాపు యాభైమంది ఆడవాళ్లు స్వెట్టర్లు, గ్లౌజులు అల్లే పనిలో నిమగ్నమయివున్నారు. రకరకాల రంగుల ఊలు దారపు వుండలు ఒక ప్రక్కన గుట్టగా పోసివున్నాయి. మరికొందరు పూర్తిగా అల్లిన స్వెట్టర్లను, గ్లౌజులను, పిల్లల దుస్తులను పాలిథిన్ కవర్స్‌లో ప్యాక్‌చేస్తున్నారు.

అక్కడి వాతావరణం చాలా బిజీగా వుంది.

సేల్స్‌మన్ అక్కడ మేనేజర్‌లా కనపడుతున్న వ్యక్తిని ప్రక్కకు తీసుకు వెళ్లి ఆరువేళ్ల గ్లౌజ్‌కోసం ఆర్డర్ చెప్పిన మనిషి గురించి అడుగుతూ ఒక యాభైరూపాయల నోటు అతడికి అందించాడు.

హ్యాండ్ నిట్టింగ్స్ మేనేజర్ టేబుల్ సొరుగునుంచి పాత రిజిస్టర్ ఒకటి బయటకు తీశాడు. అందులో స్పెషల్ ఆర్డర్‌మీద తయారుచేసే గ్లౌజస్, స్వెట్టర్స్ మొదలయిన వాటి వివరాలు విడి విడిగా వ్రాసి వున్నాయి.

పావుగంటసేపు వెతికినతర్వాత హ్యాండ్ నిట్టింగ్స్ డిపార్ట్‌మెంట్ మేనేజర్ ఆరువేళ్ల గ్లౌజస్‌కోసం స్పెషల్‌ఆర్డర్ చెప్పిన వ్యక్తి వివరాలు తెలియచేశాడు.

"మీరు అడుగుతున్న మనిషి నాలుగు నెల్ల క్రితం అంటే జనవరి రెండున మా

వినోద్ గర్ల్‌ఫ్రెండ్



చిత్రాల్లో బుక్ చేసుకోవలసిందిగా తన గర్ల్‌ఫ్రెండును సిఫార్సు చేస్తున్నాడట వినోద్ ఖన్నా. లుబ్నా ఆడమ్స్ అనే ఆ గర్ల్ ఫ్రెండ్‌ను సిఫార్సు చేయటంలో తాను తీసిన గోతిలో తానే పడతాడేమోనంటున్నారు పరిశ్రమలోని వాళ్లు. తమ సినిమాల్లో ఆ అమ్మాయి పనికి రాదని చాలా మంది నిర్మాతలు అనుకుంటున్నారట. అంతేకాదు 'పాప్‌కి కమాయీ' చిత్రంలో బుక్ అయి కూడా లుబ్నాను నిర్మాతలు తొలగించారంటే అది వినోద్‌ఖన్నా సిఫార్సు ప్రభావమో లేక ఆ అమ్మాయి దురదృష్టమో! ఈ అమ్మాయిని బుక్ చేయించి వినోద్ ఏం 'లాభం' పొందుదామనుకున్నాడో!

అమితాబ్, జయల మనస్పర్థలు

ఇంద్రజిత్ చిత్ర నిర్మాత, దర్శకుడు రమేష్‌బెహ్ల్ ఆ చిత్ర నాయికా, నాయకులు జయప్రద, అమితాబ్‌ల మధ్య వచ్చిన మనస్పర్థల కారణంగా షూటింగ్ సరిగా జరగక పోవటంతో జుట్టు పీక్కుంటున్నారు. అమితాబ్, జయలు తమ తమ అహాన్ని వీడి, ఒక మెట్టు దిగివస్తారని, తన చిత్రం షూటింగ్



యథావిధిగా జరుగుతుందని ఆశతో ఎదురు చూస్తున్నారు. అతని ఆశ సఫలమవ్వాలని ఆశిద్దాం.

వెండితెరపై విలన్ కొడుకు

ఒకప్పుడు విలన్‌గా బాగా పేరు సంపాదించి సినీరంగం నుంచి రిటైరైన అజిత్ చిన్నకొడుకు అర్బాజ్‌ఖాన్ వెండితెరపై అడుగిడబోతున్నారట. 21 సంవత్సరాల అర్బాజ్ అప్పుడే రెండు చిత్రాల్లో బుక్ అయ్యాడు. ఒకటి 'పోలీస్ పబ్లిక్', రెండు- 'సోలాహ్ సత్రాహ్' మొదటి చిత్రంలో శిల్పాస్వరూప్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రెండవ చిత్రంలో ఏక్తా నటిస్తోందట. మరి ఈ రెండు చిత్రాలు అతని ఇమేజ్‌ని ఏ మాత్రం పెంచుతాయో వేచిచూడాలి!

అంజాద్ మామిడికాయ

'పాకీజా'వంటి చిత్రాన్ని అందించిన కమల్ అమ్రోహీ సబర్బన్ బొంబాయిలో ఒక స్టూడియోను నడుపుతున్నాడు స్వంతంగా. 5 ఎకరాల ఈ స్టూడియోలో దాదాపు 80 రకాల మామిడికాయలను పెంచుతున్నాడట. బాగా లావుగా వున్న మామిడికాయకు అంజాద్‌ఖాన్ అని పేరు పెట్టాడట. అలాగే యితర రకాలకు కూడా మిగిలిన నటీనటుల పేర్లు పెట్టుకున్నాడు. ఇదోరకం అభిమానం కాబోలు!

దీపిక ప్రేమాయణం

ఆధునిక సీత దీపికకు తనతో నటించే ప్రతి హీరోతో ప్రేమలో పడటం ఒక అలవాటయింది. టి.వి. సీరియల్ రామాయణ్ ప్రసార సమయంలో భరతుని పాత్రధారి సంజయ్‌జాగ్‌ని ప్రేమించి, ఆ ప్రేమ పెళ్ళిదాకా వెళ్ళి విఫలమయిందనేది అందరికి తెలిసిన విషయం. ప్రస్తుతం నూతన నటుడు



భూపేంద్రతో ఘాటైన ప్రేమాయణం నడిపిస్తోందట. వీళ్ళిద్దరూ "సనమ్ ఆప్‌కీ ఖాతిర్"లో కలిసి నటిస్తున్నారు.

షాపుకు వచ్చి ఆర్డర్ యిచ్చాడు సార్. ఇలాంటి స్పెషల్ ఆర్డర్స్‌కు నేనే స్వయంగా కొలతలు తీసుకుంటాను. అతడికి చిటికెనవేళ్ల ప్రక్కనే రెండుచేతులకు పూర్తిగా పెరిగిన మరొక వేలువుంది. మామూలుగా అయితే యిలాంటివేలు చాలా చిన్నదిగా వుంటుంది. కాని ఈ మనిషికి మాత్రం పూర్తిగా పెరిగి మామూలువేలు అంతే వుంది. అది నాకు విచిత్రంగా అనిపించింది. నేను ఆరోవేలు కొలతకూడా తీసుకున్నాను. ఆ మనిషి ఉలెన్ లైనింగ్‌వున్న కాఫ్ లెదర్‌గ్లౌజ్ తయారీకి ఆర్డర్ యిచ్చాడు. సాధారణంగా మేం ఫోంలెదర్‌తోనే గ్లౌజస్ తయారుచేస్తాం. కస్టమర్స్ కూడా ఫోం లెదర్‌తో మేం చేసిన గ్లౌజస్ కొనుక్కుపోతారు. కాని ఈ వ్యక్తిమాత్రం కాఫ్ లెదర్‌గ్లౌజస్ మాత్రమే కావాలని ఎక్కువ డబ్బులు చెల్లించి గ్లౌజస్ తయారు చేయించుకున్నాడు."

"ఆ మనిషి పేరు, అడ్రస్ నోట్ చేసుకున్నారా?"

"మేం యిలా ప్రత్యేకంగా ఆర్డర్‌యిచ్చేవాళ్ళ పేరు, అడ్రస్ తప్పకుండా తీసుకుంటాం సార్. అలా మేం తీసుకున్న అడ్రస్‌లకు మా

హిట్ లిస్ట్

షాపులో కొత్తరకాల డిజైన్లతో తయారయ్యే బట్టల గురించి బ్రోచర్స్, పాంప్లెట్స్ ప్రింటు చేసి పోస్టుచేస్తుంటాం. ఆ రకంగా మా సేల్స్ పెంచుకుంటాం. ఇప్పుడు మీరు అడిగిన మనిషిపేరు కురియన్. ఇక అతడి అడ్రస్ ఏంటంటే ఇంటి నెంబర్ పదమూడు, జగదాంబనగర్, మౌలాలి, సికింద్రాబాద్."

అప్పటివరకూ టెన్షన్‌గా వింటున్న శివాజీ ఎంతో రిలీఫ్‌గా నిట్టూర్చాడు. ఈ విషయంలో శివాజీకి సహాయంచేసిన సేల్స్‌మన్ కారుదాకా వచ్చి శివాజీని సాగనంపాడు. కారు ఎక్కబోయేముందు శివాజీ అతడికి అయిదు వందరూపాయల నోట్లు యిచ్చాడు.

బషీర్‌బాగ్ నుంచి మౌలాలీ వెళ్లడానికి అరగంట సమయం పట్టింది. ఎంత వేగంగా వెళ్ళాలని ప్రయత్నించినా ఉదయం పది గంటలకు ట్రాఫిక్ విపరీతంగా వుంది. శివాజీ మొత్తానికి అరగంటలో మౌలాలీ చేరుకోగలిగాడు.

జగదాంబనగర్ ఎక్కడుందో తెలుసుకున్నాడు. మౌలాలీ మెయిన్‌రోడ్డు నుంచి ప్రక్కకు చీలిన ఒక చిన్న మట్టిరోడ్డు జగదాంబనగర్ కాలనీకి దారితీస్తుంది.

జగదాంబనగర్ చాలా చిన్నకాలనీ. పేవ్‌మెంట్లమీద శాశ్వత నివాసాలు ఏర్పరుచుకున్నవారిని అక్కడినుంచి తొలగించిన ప్రభుత్వం వారికోసం జగదాంబనగర్ కాలనీ నిర్మించింది.

అక్కడి ఇళ్లను చూస్తుంటే అర్థం అయ్యింది శివాజీకి. అది చాలా తక్కువ స్థాయి జనంకోసం నిర్మించిన కాలనీ అని. ఆ కాలనీలోకి కార్లు రావడం చాలా అరుదయిన విషయం అవచ్చు. జనం తమ కాలనీలోకి ప్రవేశించిన మారుతీకారు వంక వింతగా చూస్తున్నారు. మెయిన్‌రోడ్డుమీదే వుంది పదమూడో నెంబరు ఇల్లు. శివాజీ ఆ ఇంటిముందు మారుతి ఆపాడు. కాని ఆ ఇంటి తలుపులు వేసివున్నాయి. సెవెన్ లీవర్స్ గాడ్రెజ్ తాళంకప్ప గుమ్మానికి వేలాడుతోంది.

అయినా శివాజీ ఏమాత్రం నిరుత్సాహపడలేదు. ఒక ఇరవైరూపాయల నోటు చేత్తో పట్టుకుని క్రిందికి దిగాడు.

(ఇంకా వుంది)

యువతా! కవితా!!

పైకి!

తెలుగువారు
వారపత్రికలో వారఫలాలతో సహా
అన్నీ చదువుతారు
అందులో పడ్డ ఒక్క కవిత తప్ప!
ప్రజాకవి ఇల్లు బ్రతికుండగానే
వేలాం వేస్తారు
చనిపోయిన తర్వాత
శిలా విగ్రహం టాంక్‌బండ్‌పైన
నిలబెడతారు!
తెలుగు కవి
పైకి పోయిన తర్వాతే
పైకి వస్తాడు
చదివినవారూ చదవనివారూ
కీర్తిస్తారు!

—ఏ. సూర్యప్రకాశ్

కులపోరాటం

కలంకు లేదు కులం
జలంకు లేదు ఆగళం
గాలికి లేదు ఆ గోల
నిప్పుకు లేదు ఆ తప్పు
సృష్టికి లేదు ఆ కక్ష
పువ్వుకు లేదు ఆ కొవ్వు
రేయికి లేదు ఆ రోదన
పగటికి లేదు ఆ ఆవేదన
కాంతికి లేదు ఆ వింత
జంతువుకు లేదు ఆ గొంతు!

కాని.... ఎందుకో
మనిషికి మనిషికి
మనసుకి మమతకి
ఆటకి పాటకి
మాటకి చేతకి
పెళ్లికి చావుకి
నిత్యం అనునిత్యం
ఆరాటం... చెలగాటం
ఈ కులపోరాటం!

-"విక్కి"

మృత్యువు

వేటగాడిలా మృత్యువు
వెంటాడుతు వున్నది!
తప్పించుకు తిరగడం
తరమౌనా? ఎవరికైన!

గురిపెట్టే వున్నది
మృత్యువు చేతి బాణం!
ఏ క్షణంలో పోతుందో
ఎవరికెరుక ప్రాణం!

-వాసాల నరసయ్య

మనసు

ఆశల గుడులు
భావాల సుడులు
ఆశయాల వడులు
అనుభవాల అలజడులు
ఇంకా... ఎన్నో... మరెన్నో...
అన్నీ ముడి వేసుకున్నది
ఒకటిగా పెనవేసుకున్నది
ఆ చోటు మాత్రం 'గుప్పెడే'!

-దామెర్ల గీత



ప్చ్...!

ప్రణాళికా రహదారిపై
అభివృద్ధికి ఆశపడే సామాన్యుడు
మీద పడే ద్రవ్యోల్బణం బరువు
మోస్తూనే వున్నాడు
శక్తి వుడిగి చతికిల పడితేనేగానీ
రూపాయి రేటు ఎంతకు పడిపోయిందీ
తెలిసిరాదు
అప్పటికి తను ఎటూ లేవలేడు
ప్చ్...!

-కాసల కృష్ణమూర్తి

కాలం-కలం

ఇది జీవితం
వెతలమయం!
ఇద జీవనం
ఎత్తుపల్లాల బాటపై పయనం!
నిన్న జరిగింది
నేటికి చరిత్ర
నేడు గడిస్తే
రేపటి ఆలోచన!
కాలానికి లేదు జాలి
కలానికి తెలుసు అది
ఒకటి పరువులు తీస్తుంది
మరొకటి నిదానంగా సాగుతుంది!
ఆగనెరుగనిది కాలం
ఆగి ఆలోచించి సాగుతుంది కలం
ఒకటి విచక్షణా రాహిత్యం
మరొకటి విశిష్ట సాహితీ సృష్టి కారణం!
కాలానికి బుద్ధి లేదు
కలానికి కరువు రాదు
కాలాన్ని కొలుస్తారు (మెజర్‌మెంట్)
కలాన్ని కొలుస్తారు (డివోషన్)!

- ఎ. లక్ష్మణరావు

మనవి

వేయి గుండెల కవికి
ఏ గుండె చివికె
నీ నిష్క్రమణ దెలిసి
మా గుండె లొణికె!

నీ కలం వేయి కలాలకు జీవనాడి
సాహితీ జగతిలో నీవో అలజడి
మేలి బంగరునకు చేరునా జాడి
మృత్యువు కాగలదా నీకు జోడి!!

ముద్దబంతి మూగతనాన్ని చదివి
అణువులో బ్రహ్మాండాన్ని పొదివి
నీవో భావతరంగాల జీవనదివి
నీకై వేగిరపడెనేల దివి!

అస్తమించునా మధ్యందిన రవి
వెడలునా పూవు వీడి తావి
ఇగరెనేల మధు చెలమల బావి
మూగవోయెనేల ఆచార్యుని మోవి!!

'మనసు' కవికి మనవి
తీరలేదని మా తనివి!
మరో ఆత్రేయగా అవతరించమని
మన 'సుకవి'కి మనవి!!
(స్వర్గీయ ఆచార్య ఆత్రేయకు శ్రద్ధాంజలితో ...)

- కంతంనేని విజయభాస్కర్

గొప్పగొప్పవాళ్ల భార్యల గొప్పతనం!

ప్రపంచంలో చాలామంది గొప్పవాళ్లు కావటానికి, వాళ్ల జీవిత భాగస్వాములు చాలావరకు కారణమని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇది ఏ రంగంలోని ప్రముఖులకైనా చెందుతుంది.

మొదట మనం జాతిపిత గాంధీజీతో ప్రారంభిస్తే, ఆయన భార్య మొదట్లో ఆయన ఆదర్శాలు, ప్రగతి భావాలు, అర్థం చేసుకోలేక ఎదురు తిరిగింది. కాని కస్తూరిబా తరువాత తరువాత గాంధీగారిని సరిగా అర్థం చేసుకొని ఆయనతో అన్నివిధాలా సహకరించటమేకాక, తనూ రాట్నం వడకటం, ఖాదీ వస్త్రాలు ధరించటం, హరిజనులకు సైతం తమ ఇంట్లో ఆతిధ్యమివ్వటం, స్వాతంత్ర్యసమరంలో జైలుకెళ్లటం చేసిన మహాసాధ్వి ఆమె. నిజం చెప్పాలంటే గాంధీజీ వంటి నియమ నిబద్ధత గల వ్యక్తితో సరిసమానంగా మెలగటం, కలసి జీవించటం సామాన్య విషయం గాదు.

'గురుదేవుడు' ఠాగూర్ గొప్ప జమీందారీ కుటుంబానికి చెందినవాడు. ఆయన శాంతినికేతన్ విశ్వవిద్యాలయం స్థాపించటంతో ఓ ఆర్థికమైన చిక్కుల్లో పడిపోయాడు. చివరికి శాంతినికేతన్ మూసివేయాల్సిన పరిస్థితి వచ్చింది. తాను ఎంతో కష్టపడి ఎన్నో ఆశయాలతో స్థాపించిన శాంతినికేతన్ మూతపడే స్థితి రావటం ఠాగూర్‌కు మనోక్లేశం కలిగించింది. ఆ బాధతో అయన చింతాక్రాంతుడై వుండటంచూసిన ఆయన భార్య మృణాళినీదేవి, తనకు పుట్టింటివారు పెట్టిన విలువైన నగలన్నీ భర్తకు యిచ్చివేసింది. ఆమె ఆ త్యాగం చేయకపోతే శాంతినికేతన్ ఏమైవుండేదో ఊహాకందని విషయం.

పుట్టింది భారతదేశంలో అయినా, బహు సుకుమారంగా పెరిగిన నెహ్రూజీ భార్య కమలానెహ్రూ భర్తకంటే సుకుమారి. ఆమెకూడా గొప్ప సంపన్న కుటుంబానికి చెందినయువతి.

అయినా ఆమెకూడా జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొనటమేకాక అనేకసార్లు లాఠీ దెబ్బలు తిని జైలుకూ వెళ్లి, కఠిన జీవితం గడిపింది. ఆ కఠిన జైలు జీవితమే ఆమె క్షయవ్యాధితో బాధపడే స్థితికి దారితీసింది. చివరికామె స్విట్జర్లాండ్‌కు వెళ్లి వైద్యం చేయించుకున్నా జీవించలేదు.

పాశ్చాత్య రచయితల్లో చాలామంది వాళ్ల భార్యల ప్రోత్సాహంతో తమ తమ రంగాల్లో గట్టి కృషి చేసి పేరుగడించిన వాళ్లే!

పద్దెనిమిదో శతాబ్దంలో మొదటి ఆంగ్ల నిఘంటువు రచించిన డాక్టర్ జాన్సన్, తనకంటే రెట్టింపు వయసున్న మిసెస్ పోర్టర్ అనే వితంతువును వివాహం చేసుకొని, ఆమె ప్రేమాభిమానాలు అమితంగా చూరగొన్నాడు. ఆమె అండదండల వలననే డాక్టర్ జాన్సన్ అంత పేదరికాన్ని లెక్కచేయక, ఒక్కడుగా ఆంగ్లనిఘంటు రచన పదేళ్ల కాలంలో పూర్తిచేయగలిగాడు. 1755 లో అతను తన నిఘంటువును ప్రచురించటానికి మూడేళ్లు ముందే ఆమె కాలంచేసింది. ఆమె లేని వెలితిని దిగమింగుతూ డాక్టర్ జాన్సన్ తన రచన కొనసాగించాడు.

షేక్‌స్పియర్‌లా నాటక రచయితగా ప్రసిద్ధుడై, నోబెల్ బహుమతి పొందిన జార్జ్ బెర్నార్డ్‌షా, చార్లట్‌షాతో నలభై ఏళ్ల సుదీర్ఘ సంసార జీవితం గడిపాడు. అయితే తను ముందుగా చనిపోతే తన అస్థికలను, అతని భార్య ఐర్లెండ్ కొండలమీద చల్లమంది! కాని రెండో ప్రపంచ యుద్ధం అప్పట్లో జరుగుతుండటం వలన అది సాధ్యంకాలేదు. తరువాత, తన అస్థికలనూ కలిపి తన మరణానంతరం చల్లమని బెర్నార్డ్‌షా చెప్పాడు.

షా వ్రాసినంత ఎక్కువగా, బాగా వ్రాసిన రచయితలు, ప్రపంచంలోనే అరుదు. అతని రచనలకు పరోక్షంగా స్ఫూర్తినిచ్చింది ఆయన శ్రీమతి చార్లెట్‌షా అనేది నిస్సందేహమైన విషయమే.


అమెరికా సాహిత్యంలో ప్రసిద్ధుడైన నవలా రచయిత నెథానియల్ హాథారన్, ఒకప్పుడు ప్రభుత్వోద్యోగి. అతని ఉద్యోగం పోయి, నిరాశా నిస్పృహల్లో వుండగా అతని భార్య అతనికి ధైర్యం, ఉత్సాహం చెప్పి అతనిచేత ఒక నవల రాయించింది. ఆ నవలే ప్రపంచ ప్రసిద్ధ నవలగా ప్రసిద్ధమైన 'స్కార్‌లెట్ లెటర్' (ఎర్రటి అక్షరం) అనే నవల.

ప్రముఖ కవి రాబర్ట్ బ్రౌనింగ్ ప్రముఖ ఆంగ్లకవి. అయితే అతని కవితలు ఒక్కోసారి అతనికే అర్థంకాకుండా జటిలంగా వుండేవి. ఈయన భార్య ఎలిజబెత్ బ్యారెట్ బ్రౌనింగ్ కూడా కవయిత్రే. ఒకసారి ఆమె భర్తను అతను వ్రాసిన ఒక పద్య పాద అర్థవివరణ అడిగింది. వెంటనే బ్రౌనింగ్ "అది వ్రాసినప్పుడు దాని అర్థం ఇద్దరికి తెలుసు! ప్రస్తుతం అది ఒకరికే తెలుసు!" అన్నాడు.

"ఎవరో ఆ ఒక్కరు?" అడిగింది ఎలిజబెత్.

"ఇంకెవరు దేవుడు!" అన్నాడుట బ్రౌనింగ్ నవ్వుతూ.

అలా ఇద్దరూ కవులుగా వుండి, ఒకరి



నుండి ఒకరు స్ఫూర్తిపొందుతూ జీవించే వీలు లేకుండా, ఎలిజబెత్ బ్రౌనింగ్ అకాల మృత్యువాత పడింది. ఆ దుఃఖాన్ని బ్రౌనింగ్ కొన్ని పద్యాల్లో వ్రాశాడు.

ఇకపాశ్చాత్య రాజకీయవేత్తల విషయం!

రష్యా రిపబ్లిక్ స్థాపించిన లెనిన్ భార్య భర్తతో పడ్డ కష్టాలు మరే స్త్రీ పడివుండదు. రష్యా విప్లవకాలంలో లెనిన్‌ను సైబీరియాకు వెలివేసి పంపారు. ఆయనతోపాటు ఆమె భర్తను అనుసరించింది. లెనిన్ నడిపిన ప్రతి విప్లవం వెనుక ఆమె ప్రచ్ఛన్న సహాయ సహకారాలున్నాయ్.

ప్రసిద్ధ సినీనటి మిస్ నాన్సీ, కోట్లు గడించే ఆదాయాన్ని, ప్రపంచ వ్యాప్తంగా పొందే ప్రాచుర్యాన్ని వదులుకొని, రోనాల్డ్ రీగన్‌ను వివాహమాడింది. సినిమా జీవితానికీ, సంసార జీవితానికీ పడదని, సంసార జీవితానికే కట్టుబడి వుండిపోయింది. అమెరికా ప్రెసిడెంట్ భార్యగా - ఆమెకు అమెరికా ప్రథమ మహిళ అన్న గౌరవం, రీగన్ భార్యగానే ఎక్కువ సంతృప్తినిచ్చింది.

అమెరికాకు చెందిన బెంజమిన్ ఫ్రాంక్‌లిన్ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఇతన్ని ఎంతో ప్రేమించి ఇతని అభివృద్ధికే అంకితమైన డెబోరా ఫ్రాంక్ పట్ల, ఫ్రాంక్‌లిన్ మహాశయుడి ప్రేమ ఎంత గొప్పదంటే, తన సమాధి మీద తన భార్య పేరు కూడా శాశ్వతంగా చెక్కబడి వుండాలని వీలునామాలో వ్రాసుకున్నాడు.


ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతం ప్రపంచంలో అర్థంచేసుకున్నవాళ్ళు పట్టుమని పది మంది కూడా వుండరనేది విజ్ఞులు చెప్పే నిజం!?

అయితే తను తన భర్త ప్రతిపాదించిన సాపేక్ష సిద్ధాంతం అర్థం చేసుకోలేకపోయినా, తన భర్తను మాత్రం బాగా అర్థం చేసుకున్నానని చెప్పేది- ఐన్‌స్టీన్ భార్య ఫ్రా ఐన్‌స్టీన్.

రేడియం కనిపెట్టిన మేడమ్ క్యూరీ, క్యూరీలది ప్రేమ వివాహం! ఇద్దరి అభిరుచులు కలవటంచేత, వారు సైన్సులో సాధించిన ప్రగతి చరిత్రకెక్కింది.

సైన్సులో ప్రప్రథమంగా నోబెల్ బహుమతి పొందిన తొలి భారతీయ సైంటిస్టు సర్ సి.వి. రామన్. ఆయన సతీమణి శ్రీమతి లోకసుందరీదేవి. ఆమెకు 'రామన్ ఎఫెక్టు' అనే సైన్సు అంశాలను గురించి ఏమీ తెలియదు. కాని భర్తను సేవించటంలోనే ఆమెకు ఆనందం కనిపించి 'ఆయన సేవే నా పరమావధి! ఆయన సేవకోసమే నేను ఈ లోకంలో జన్మించాను!' అంటుండేది.

ఇంగ్లీషులో ఇంగ్లీషువాళ్ల రచనలో, ఉచ్ఛారణలో తప్పులుపట్టగల మహాపండితుడు 'రైట్ ఆనరబుల్' బిరుదాంకితుడు శ్రీనివాసశాస్త్రి. ఆయన అనర్గళ వక్తృత్వాన్ని మెచ్చి 'సిల్వర్ టంగ్‌డ్ ఆరేటర్' అనే బిరుదమిచ్చారు. ఆయన కూడా, తను చేసుకున్న పుణ్యవశాన తనకు లక్ష్మి వంటి మహాసాధ్వి ఇల్లాలుగా లభించిందని చెప్పేవాడు. అలాగే గణితశాస్త్రంలో మహాగట్టివాడుగా ప్రపంచ మన్ననల నందిన రామానుజం సతీమణి జానకీ రామానుజానికి, లెక్కలు రాకపోయినా, భర్త గొప్పతనం తెలిసి, ఆయన అనారోగ్యంగా వున్న సందర్భంగా తన సేవలను అపారంగా అందించిన ఇల్లాలు.



అయితే అందరు మేధావులు, ప్రముఖులు, ఆదర్శ సతీమణులు దొరకటంవల్ల అదృష్టవంతులని చెప్పటానికి వీలులేదు.

అరిస్టాటిల్ వంటి మహామేధావికి గురువైన సోక్రటీసు భార్య, స్కాంతపి బహు గయ్యాళి! ఆమెకు భర్త ఔన్నత్యం, ప్రతిభావ్యుత్పత్తులు తెలియవు. ఎప్పుడూ ఏదో ఓ కూడలిలో నిలబడి పిచ్చిగా ప్రసంగించే పనికిమాలిన వ్యక్తి తన భర్త అని, ఆమె అనుకుంది. పైగా సోక్రటీసు గొప్ప తాత్వికవేత్త. అతనికి ఇహ పర సుఖాలు, భోగాలుపట్టవు. డబ్బు ఆలోచన, అది సంపాదించాలన్న దృష్టి లేదు. దీనితో స్కాంతపి, భర్తను రాచి రంపానపెట్టేది. తిట్టేది, గయ్యాళిగా అరిచేది. ఒక్కోసారి కుండెడు నీళ్ళుతెచ్చి నెత్తిన బోర్లించేది.

అలాటి సందర్భంలోనే ఒక శిష్యుడు 'ఇందాక మీ శ్రీమతి గర్జిస్తున్నప్పుడే అనుకున్నాను యిలాటిది ఏదో జరుగుతుందని!' అంటే-


'గర్జించిన మేఘం-కురవకుండా ఎలా వుంటుంది?' అన్నాడట సోక్రటీస్ , నోరెత్తకుండా.

రష్యా దేశానికి చెందిన ప్రముఖ రచయిత టాల్‌స్టాయ్ భార్యకూడా, భర్త ఔన్నత్యంకాని, అతని సామ్యవాద భావాలుకాని అర్థం చేసుకోలేక, చివరిదశలో అతనితో తెగతెంపులు చేసుకుని, భర్తకు దూరంగా వుంది. ఆస్తి మొత్తం పేదలకు దోచిపెడుతున్నాడని ఆమె భావన. టాల్‌స్టాయ్ ఆమె విపరీత మనస్తత్వంవల్ల చాలా మానసిక వ్యథ అనుభవించి, ఒక మహర్షిలా ఆమెకు దూరంగా వుండటమే చేశాడు.

పదహారవ అమెరికా ప్రెసిడెంట్ అబ్రహాంలింకన్ భార్యకూడా పెద్ద కొరకరాని కొయ్య. ఆమె భర్తను ఎప్పుడూ అర్థం చేసుకోడానికి ప్రయత్నించలేదు. ఆమె గయ్యాళి ప్రవర్తనవల్ల లింకన్ జీవితం దుర్భరంగా వుండేది. అయినా ఎలాగో ఓర్చుకుని సహించేవాడు.

అయితే కొందరు భావించినట్లు అలాటి గయ్యాళిభార్యలు లభించటం వలననే, సోక్రటీస్, టాల్‌స్టాయ్, లింకన్‌లు ఓర్పు, సహనాన్ని అమితంగా అలవర్చుకుని, తమ గృహాల్లోని అశాంతిని మరిచిపోవటానికి తమ శక్తి యుక్తుల్ని, ప్రతిభను మరో ఆదర్శమార్గం మళ్ళించి మహామహులయ్యారని!?

-ఎం.డి. సౌజన్య



లవ్ గేమ్



చల్లా సుబ్రహ్మణ్యం

సూర్యం విసురుగా కారు దిగి- వేగంగా అతని దగ్గర కెళ్ళి అన్నాడు.

"హలో - బావగారూ...."

అతను తల తిప్పి సూర్యాన్ని చూశాడు. ఓ క్షణం అలాగే చూసి-

"ఎవరు మీరు?" అన్నాడు నెమ్మదిగా.

సూర్యం హతాశుడయ్యాడు.

"అదేవిటి- నేను సూర్యాన్ని. గుర్తుపట్ట లేదా?" అన్నాడు ఆనందంగా.

"సారీ- మీరెవరో నాకు తెలీదు. పొరబడి వుంటారు"- అంటూ ఆమె చేయి పట్టుకుని కారెక్క బోతున్నాడతను.

అంతే-

విపరీతమైన ఆవేశంతో అతని చేయి పట్టుకుని అన్నాడు సూర్యం- "పొరపడింది నేను కాదు మిస్టర్ స్వాగత్- నువ్వు- అవతల కట్టుకున్న భార్య హత్యానేరం కింద కుమిలి పోతుంటే- ఇక్కడ నువ్వు నీ ఫ్రెండ్స్‌తో జల్సాగా తిరుగుతావా? ఛీ... మనిషివేనా నువ్వు?" అతని అరుపులకు జనం పోగయి ఆశ్చర్యంగా చూస్తున్నారు. అతను అసహనంగా చూశాడు సూర్యాన్ని. ఆమె అతని చేతిని భయంగా గట్టిగా పట్టుకుంది.

"మిస్టర్- ఎవర్నువ్వు? కట్టుకున్న భార్యంటున్నావ్... ఇదిగో ఈమె నా భార్య. ఇంకా ఎక్కువ మాట్లాడితే పోలీసుల్ని పిలవాల్సి వుంటుంది!"

"పిలువు పోలీసుల్ని- ఎవరు నేరస్తులో వాళ్ళే చెబుతారు"- రోషంగా అన్నాడు సూర్యం.

(గత సంచిక తరువాయి)

"పాపం ఎవడో పిచ్చివాడయి వుంటాడు. పదండీ వెళ్దాం" అమె సూర్యాన్ని సానుభూతిగా చూస్తూ అంది.

"పిచ్చి నాకు కాదు మేడం- పెళ్ళయిన మగాడితో షికార్లు కొట్టే నీతి నియమం లేని నీలాంటి దానికే పిచ్చి"- ఆవేశంగా అన్నాడు సూర్యం.

"షటప్" కోపంగా అరిచిందామె.

ఇంతలో శ్రీమతి వచ్చి సూర్యం చేయి పట్టుకుని అంది.

"ప్లీజ్- సూర్యం. ఇలా రోడ్ మీద సీన్ క్రియేట్ చేయకు. వెళ్దాం రా"-

అతను శ్రీమతిని ఓసారి ఎగాదిగా చూసి- ఆమెతో కలిసి కారెక్కి వెళ్ళిపోయాడు.

శ్రీమతి సూర్యం చేయి పట్టుకుని తన కారు ఎక్కించి స్టార్ట్ చేస్తూ అంది.

"ఆవేశం కన్నా మనిషికి ఆలోచన ముఖ్యమని మర్చిపోకు సూర్యం.

"ఇంతకీ అతనెక్కి వెళ్ళిన కారు నెంబరు చూశావా?" అడిగింది.

"లేదు. మీరు చూశారా?"

"ఆ గొడవలో మర్చిపోయాను" అంది శ్రీమతి.

సూర్యం షాక్ తిన్నాడు- ఆ క్షణంలోనే స్వాగత్ పట్ల అతని మనస్సులో అనుమాన బీజం పడింది!!

* * * * * * *

"హలో...."

"హలో మేడం- నేను డిటెక్టివ్ కేడీరావ్‌ని!"

"యస్- చెప్పు..."

"స్వాగత్- మరో యువతితో కలిసి సఫిల్‌గూడా వినాయక నగర్‌లో ఓ అపార్ట్‌మెంట్‌లో వున్నాడు..."

"ఫ్లాట్ నెంబరెంత?"

"ఎఫ్ - 42."

"నువ్వెక్కడ్నుంచే ఫోన్ చేస్తున్నావా?"

"అవును మేడం- పబ్లిక్ టెలిఫోన్ బూత్ నుంచి మాట్లాడుతున్నాను-"

"అక్కడే వుండు. నేనిప్పుడే బయల్దేరుతున్నాను-"

"సారీ మేడం- అది ఆరో అంతస్తులో వుంది. అన్ని మెట్లు నే నెక్కలేను-"

"అలాగే- అయితే నువ్వు పైకిరాకు - కిందే వుండు-"

"థాంక్యూ మేడం-"

ఫోన్ పెట్టి - రెండు నిమిషాలు ఆలోచించింది నవ్య. అక్కడా మళ్ళీ హోటల్ ప్యారడైజ్ అనుభవం ఎదురవుతుందేమో నని భయం వేసింది. అంతే- మరుక్షణం ఓ నిర్ణయానికి వచ్చింది. భాగ్యరాజ్ భార్గవి - మీనాక్షి- సావిత్రి కూర్చుని వున్నారు. సుందరమూర్తి గురక ఆ హాల్లోకి స్పష్టంగా వినిపిస్తోంది. కంగారుగా అక్కడి కొచ్చిన నవ్యను చూసి భాగ్యరాజ్ పేపర్ మడిచి టేబుల్ మీద పెట్టి-

"ఏవిటమ్మా- ఏమైంది? అలా వున్నావేం?" అన్నాడు.

గట్టిగా ఊపిరి పీల్చి- అందర్నీ చూస్తూ అంది నవ్య.

"మీరు శ్రీరాముడనీ- ఆదర్శ పురుషుడనీ- నమ్ముతున్న స్వాగత్ నిజస్వరూపం నాతో పాటు వస్తే మీకందరికీ చూపిస్తాను.

అక్కడున్న వారెవరికీ ఆమె ఏం మాట్లాడుతుందో ముందు అర్థం కాలేదు.

"ఎక్కడున్నాడు నవ్యా- భార్గవి అడిగింది.

"అది చెప్పను- నాతో పాటు రండి"- అంది నవ్య.

"పదండి వెళ్దాం"- భాగ్యరాజ్ లేచాడు.

అప్పుడే అక్కడి కొచ్చిన మన్మథరావ్ ఆశ్చర్యంగా అడిగాడు.

"ఎక్కడి కెళుతున్నారు- అంతా కలిసి?"

"సినిమాకి" అంది మీనాక్షి.

పెద్దగా నవ్వాడు భాగ్యరాజ్- చిన్నబుచ్చుకుని అన్నాడు మన్మథరావ్-

ఇంతవరకూ సాగిన కథ-18: భార్య నవ్యను దారికి తెచ్చుకునే విషయంలో స్వాగత్‌కు మేనమామ భాగ్యరాజ్ సహకరిస్తాడు. శైలజ హత్య కేసులో చిక్కుకున్న నవ్యను స్వాగత్ విడిపించుకు వస్తాడు. నవ్య మాత్రం ఆ హత్య స్వాగతే చేసి వుంటాడని భావిస్తుంది. నగల షాపులోంచి ఓ యువతితో బయటికి వస్తున్న స్వాగత్‌ని సూర్యానికి చూపుతుంది శ్రీమతి.

"చివరకు నీకు జోకర్ వెధవలా కనిపిస్తున్నానా మీనూ-"

"టేకిట్ ఈజీ జంటిల్మెన్- ప్రశ్నలడక్కుండా మమ్మల్ని ఫాలో అవు-" అన్నాడు భాగ్యరాజ్-

"కానీ ఒక్క విషయం" నవ్య అంది.

అంతా ఆమెను చూశారు.

అతనికి నైతిక విలువలు లేవని- పతనానికి పరాకాష్ఠ దశలో ఉన్నాడనీ- మీరంతా ఇప్పుడు నమ్మితే-

"అర్థమైంది బేబీ- నేను దగ్గరుండి మీ ఇద్దరికీ విడాకులు ఇప్పిస్తాను-" అన్నాడు భాగ్యరాజ్ గంభీరంగా.

సావిత్రి కళ్లొత్తుకుంది. మీనాక్షి ముఖంలో రంగులు మారాయి.

"అయితే పదండి-" అంది నవ్య.

అంతా కారులో కూర్చున్నారు. భాగ్యరాజ్ స్టీరింగ్‌ముందు కూర్చుంటూ పక్కనే వున్న నవ్యను అడిగాడు-

"ఎక్కడికి వెళ్లాలి బేబీ?"

"సఫిల్‌గూడా-" చెప్పింది నవ్య.

కారు వేగంగా దూసుకు పోతోంది. ఎవరూ మాట్లాడ్డంలేదు. ఎవరి ఆలోచనల్లో వాళ్లున్నారు.

"అది కాదే- మగాడన్న తర్వాత ఇలాంటి వ్యవహారాలు మామూలే- అక్కను చూడు. అతనెన్ని తిరుగుళ్లు తిరిగినా- ఇలా పదిమందినీ తీసుకెళ్లి రచ్చకీడ్చి పంచాయితీలు పెట్టిందా? అతనికేం మగాడు. అంతా అతని పక్షమే వుంటారు-"

సావిత్రి కూతురికి మెల్లగా హితబోధ చేస్తోంది.

నవ్య మాట్లాడలేదు-

తల్లి మాటలు వింటూనే - రోడ్డు వేపు చూస్తూ ఆలోచిస్తోంది.

"నా మాట వినుతల్లీ- నిక్షేపంలాంటి సంసారాన్ని రచ్చకీడ్చుకోకు. ఇప్పటికే అతన్నేదో చేద్దామని- హంతకురాలిగా ముద్ర వేయించుకున్నావ్- ఈ సారి ఏం దారుణం జరగబోతోందో?!"

నవ్య మాట్లాడలేదు-

వెనక కూర్చున్న మీనాక్షి- భార్గవి- మన్మధరావులు సావిత్రి మాటలు వింటున్నారు - అయినా ఎవరూ ఏమీ మాట్లాడలేదు. వారికి నవ్య విషయం తెలుసు. తల్లి హృదయం గనుక ప్రాధేయపడుతోందని నిశ్శబ్దంగా ఊరుకున్నారు.

పది నిముషాల్లో సఫిల్‌గూడా చేరుకుంది కారు.

అక్కడున్న నాలుగు అపార్ట్‌మెంట్స్‌లో ఏదో తెలీలేదు నవ్యకు.

భాగ్యరాజ్ కారు స్లో చేశాడు. దిక్కులు



చూస్తున్న నవ్యకు- అప్పుడు కనిపించాడు కేడీరావ్-

రెండు చేతులూపుతూ కారుకష్టంగా వచ్చాడు.

"ఎవడీ బఫూన్? కారు కష్టంగా వస్తున్నాడు?" అన్నాడు భాగ్యరాజ్ కోపంగా.

"కారాపండి." అంది నవ్య.

కారాగింది. కేడీరావ్ కిటికీలోంచి తల లోపలికి పెట్టి- అందర్నీ చూసి కుక్కర్ విజిల్‌తో అన్నాడు.

"వెరీగుడ్- అంతా వచ్చారన్నమాట-"

"ఎక్కడ- ఎ[illegible]మెంట్?" అడిగింది నవ్య.

కేడీరావ్ [illegible] వెనకడోర్ తీసి మన్మథ[illegible] కూర్చుని చెప్పాడు [illegible]

"[illegible] ఇంకో రెండు కిలోమీటర్లు [illegible] [illegible] కన్ఫ్యూజ్ అవుతారని ఇక్కడ మీ కోసం [illegible]. [illegible] ఎప్పుడూ ఇలా ముందు [illegible] తీసుకుంటూండు-" అన్నాడు కుక్కర్ విజిల్‌తో-

"[illegible]" అడిగాడు మన్మథరావ్-

"[illegible] అన్నాడు కేడీరావ్-

"[illegible] అంటే- కృష్ణ- చిరంజీవిలా వుండాలి మరి నువ్వేమిటి ఇలా వున్నావ్?"

"[illegible]?" ఆశ్చర్యంగా అడిగాడు కేడీరావ్-

"వాళ్ళు తెలీదా?" అంతకన్నా ఆశ్చర్యంతో గొంతుకకెట్టాడు మన్మథరావ్.

"అబ్బ... ఏమిటా కేకలు?" [illegible] భర్త డొక్కలో పొడిచింది మీనాక్షి.

"అమ్మా- అని మళ్ళీ వాళ్ళు కేకపెట్టాడు మన్మథరావ్-

"[illegible] కేడీరావ్-" గర్వంగా అన్నాడు కేడీరావ్-

"ఏమిటి నువ్వనేది?" బాధగా అడిగాడు మన్మథరావ్.

"కేడీరావ్ మనిషిని కొట్టడు మిస్టర్- చూపులతో చంపేస్తాడు- నేను చూసిన చూపుకు చూశావుగా ఎలా విలవిల్లాడిపోయావో-"

మీడిగుడ్లు మిటకరించి గర్వంగా అన్నాడు కేడీరావ్-

"నీ మొహం- అందుక్కాదు. నేను అరిచింది-" అన్నాడు మన్మథరావ్ కోపంగా

"మరి?"

నా అవిడ డొక్కలో పొడిచింది అని చెప్పుకోలేక-

"ఏం లేదులే-" అన్నాడు బాధను దిగమింగి-

కుక్కర్ విజిల్ వినిపించింది.

"ఇంకెంతదూరం-" అడిగాడు భాగ్యరాజ్-

"అదిగో ఆ కనిపించేదే" అరిచాడు కేడీరావ్-

ఆ అపార్ట్‌మెంట్‌కి దాదాపు ఇరవై గజాలదూరంలో కారాపించాడు కేడీరావ్-

కారును చూసి స్వాగత్ పారిపోతాడనే అనుమానంతో అలా చేశానని చెప్పాడు కేడీరావ్-

అంతా కలిసి అపార్ట్‌మెంట్స్ దగ్గర కొచ్చారు.

"మీరు వెళ్ళిరండి- నేనిక్కడే ప్రతిక్షణం ఎలర్ట్‌గా వుండి జాగ్రత్తగా పరిశీలిస్తుంటాను-" అన్నాడు కేడీరావ్-

మళ్ళీ ఓ.పి.నయ్యర్ సంగీతం

సంగీత దర్శకుడిగా గతంలో అందర్నీ అధిగమించిన ఓ.పి.నయ్యర్ వీనుల విందైన సంగీతాన్ని మళ్ళీ ప్రేక్షకులు విని ఆనందించబోతున్నారు. బప్పీసోనీ క్రొత్తగా నిర్మిస్తున్న 'నిశ్చే' అనే చిత్రానికి నయ్యర్ సంగీతం సమకూరుస్తున్నాడు. ఈ చిత్రం ద్వారా మళ్ళీ చిత్ర రంగంలోకి ప్రవేశిస్తున్న నయ్యర్‌ని చూసి మనం 'ఓల్డ్ ఈజ్ గోల్డ్' అనుకోవాల్సిందే! ఆశాభోంస్లేకి తప్ప లతాకి ఛాన్స్ ఇవ్వని అన్న పాత సంకల్పం ఇంకా వుందా?

"[illegible]" అడిగాడు మన్మథరావ్

"[illegible]-" గంభీరంగా అన్నాడు కేడీరావ్.

"ఏం? ఎందుకని? కృష్ణ- చిరంజీవి అయితే ఆఫ్టై అంతస్తు నుంచి కిందికి దూకి ఫైటింగ్ చేస్తారు తెల్సా" అన్నాడు మన్మథరావ్-

"వాళ్ళు బహుశా మనుషులై వుండరు-"

"మరి?"

"పిశాచాలై వుంటారు-" అన్నాడు కేడీరావ్-

"ఏం కూశావ్-" తన అభిమాన నటుల్ని పిశాచాలన్నందుకు వెర్రి కోపంతో ముందుకు రాబోతున్న అతనికి-

"మీరొస్తారా లేక అక్కడే ఛస్తారా?" అన్న మీనాక్షి కంఠం వినిపించి ఒక్క పరుగులో ఆమెని చేరుకున్నాడు మన్మథరావు.

లిఫ్ట్ ఎక్కి- ఎఫ్ బ్లాక్‌లోకి వెళ్ళి ఫ్లాట్ నెంబర్ 42 దగ్గర ఆగారు-

నవ్యకి తన గుండె చప్పుడు తనకే వినిపిస్తోంది. ఉత్కంఠతతో ఆమె శరీరం సన్నగా వణుకుతోంది.

భాగ్యరాజ్ డోర్ బెలినొక్కాడు.

క్షణాలు గడుస్తున్నాయి.

ఎవరూ తలుపు తియ్యలేదు. భాగ్యరాజ్ తలుపు నెట్టాడు. రాలేదు.

మన్మథరావ్ గుటకలు మింగుతూ నోరు తెరిచి చూస్తున్నాడు.

లోపలేమీ కనబడకుండా ఉండాలని దేవుళ్ళని ప్రార్థిస్తున్నారు సావిత్రి- మీనాక్షిలు.

భాగ్యరాజ్ మళ్ళీ బెల్ నొక్కి తలుపు మీద కొట్టాడు.

ఎదురు ఫ్లాట్‌లో ఓ స్త్రీ తలుపుతీసి- వీరిని వింతగా చూసి- మళ్ళీ తలుపేసుకుంది.

భాగ్యరాజ్ మళ్ళీ బెల్ నొక్కబోతుండగా-

హఠాత్తుగా తలుపు తెరుచుకుంది.

భాగ్యరాజ్ ఆశ్చర్యంతో ఓ అడుగు వెనక్కు వేశాడు.

కళ్ళు చెదిరే అందం ఆమెది-

హడావుడిగా చుట్టుకున్న చీరలోంచి కనిపిస్తున్న ఆమె శరీరపు ఒంపుల్ని తనివి తీరా చూస్తున్నాడు మన్మథరావు.

అతని కళ్ళముందు తల్లీ చెల్లీ గుర్తురాలేదు. అతనికేకాదు. ఆ భంగిమలో ఆమెను చూసిన వారెవరికీ- ఒకే ఒక్క భావం కలుగుతుంది తప్ప వేరే భావం కలిగే అవకాశం లేదు.

"స్వాగత్ లేడా?" భాగ్యరాజ్ అడిగాడు.

ఆమె ఆశ్చర్యంగా చూస్తూ-

"స్వాగత్? స్వాగతెవరు?" అంది.

"మమ్మల్ని లోపలకు రానిస్తే చెపుతాం-" అన్నాడు భాగ్యరాజ్-

ఎదురింటి తలుపు మళ్ళీ తెరుచుకోవడం గమనించి- ఆమె కొన్ని క్షణాలు ఆలోచించి పక్కకు జరిగింది.

భాగ్యరాజ్ లోపలికి అడుగు పెట్టాడు. మిగిలిన వాళ్ళంతా అతని ననుసరించారు.

బెడ్‌రూంలో వున్న డికోలాం మంచం మీద అందంగా వున్న బెడ్‌షీట్ అస్తవ్యస్తంగా నలిగివుంది. దుప్పటి మీద మల్లెపూలు నలిగి పడున్నాయి.

ఆమె భయంగా చూస్తోంది అందర్నీ-

"స్వాగత్ ఏడీ?" గంభీరంగా అడిగాడు భాగ్యరాజ్.

ఆమె జవాబు చెప్పలేదు. పెద్ద కళ్ళను మరింత పెద్దవి చేసి చూస్తోంది.

"ఎవరొచ్చారు డార్లింగ్...." బాత్రూంలోంచి వినిపించిందో కంఠం.

ఆమె జవాబు చెప్పలేదు.

రెండు క్షణాలనంతరం బాత్‌రూం తలుపు తెరుచుకుని వచ్చాడు- స్వాగత్-

అక్కడున్న అందర్నీ వింతగా చూస్తూ-

"ఎవరు మీరు- ఏం కావాలి?" అన్నాడు.

నవ్య హృదయం భగ్నమంది.

భాగ్యరాజ్ దిమ్మెర పోయాడు. అతనోపాటు మిగతావాళ్ళు కూడా-

"అదేవిట్రా స్వాగత్- ఏవిటా వేషాలు?" కోపంగా అన్నాడు భాగ్యరాజ్.

అతని ముఖం కోపంతో ఎర్రబడింది.

'ఎవర్ని మీరంటున్నది? నాపేరు స్వాగత్ కాదు-" అన్నాడు.

"షటప్. అమ్మాయి చెప్తోంటే ఏవిటో అనుకున్నాను. మరి ఇంత బరితెగిస్తావనుకోలేదు. ఛీ... ఛీ.... సిగ్గులేదురా- మనిషి జన్మ ఎత్తలేదూ-" ఆవేశంతో అన్నాడు భాగ్యరాజ్-

ఆ వ్యక్తి దిగ్భ్రాంతితో చూశాడు భాగ్యరాజ్‌ని.

"అయాం సారీ జంటిల్మన్- మిరెవర్ని చూసి- ఎవరనుకున్నారో నాకు తెలీడం లేదు. షి ఈజ్ మై వైఫ్ దివ్య- నా భార్యతో నేను నా ఫ్లాట్‌లో వుండడం సిగ్గుపడాల్సిన విషయం అనుకుంటున్న మీ రెవరో తెలుసుకోవచ్చా?" సీరియస్‌గా అన్నాడు.

"ఏవిటబ్బాయ్- చెట్టంత మనిషివి ఎదురుగా

కనిపిస్తూ- నేను కాదంటావేం? ఇదెక్కడి చోద్యం?" కోపంగా అంది సావిత్రి.

"చూడండి- మీరెవరో నాకు తెలీదు. అనవసరంగా నా ఇంటికొచ్చి నన్ను అల్లరి చేస్తున్నారని మిమ్మల్నందర్నీ న్యూసెన్స్ కేస్ కింద అరెస్ట్ చేయించగలను. కావాలనుకుంటే ఈ చుట్టుపక్కల వాళ్లను అడగండి. నా విషయమేంటో చెప్తారు." కోపంగా అంటున్న అతన్ని అంతా కొయ్యబారిపోయి చూస్తున్నారు.

"నా ఏకాంతాన్ని చెడగొట్టి- ఇప్పటికే సీన్ క్రియేట్ చేశారు. ఇక దయచేసి బయటి కెళ్తారా?" తలుపు తీసి అన్నాడు.

ఎవరూ కదల్లేదు.

"మిమ్మల్నే-" విసురుగా అన్నాడు.

అమితాశ్చర్యంతో అతన్ని చూస్తూ- ముందుగా బయటకు నడిచాడు భాగ్యరాజ్- అతన్ని అనుసరించారంతా-

ఆఖరుగా వెళ్లబోతూ- నవ్య ఒక్షణం అతన్ని చూసింది.

అతను కూడా ఆమెను చూశాడు.

ఆ కళ్లల్లో ఏ భావమూ లేదు. అందరిలానే ఆమెనూ చూశాడతను.

విసురుగా బయటికొచ్చింది నవ్య.

"పోనీ- ఈ చుట్టుపక్కల వాళ్లని అడుగుదామంటారా?" మీనాక్షి అంది.

భాగ్యరాజ్ చిన్నగా నవ్వి అన్నాడు.

"అక్కర్లేదమ్మా. అడిగి మనం ఫూల్స్ అయ్యేకంటే- ఇలా పరువుగా బయటపడడం మంచిది-"

అందరికీ అదే మంచిదనిపించి- నెమ్మదిగా లిఫ్ట్ వేపు నడిచారు.

"మా బ్రదర్‌కంటే నేనే బెటర్- ఎన్ని తిరుగుళ్లు తిరిగినా ఇలా దుష్యంతుడిలా ఎప్పుడూ చేయలేదు. ఏమంటావ్?" నెమ్మదిగా మీనాక్షి చెవిలో గొణిగాడు మన్మధరావ్.

ఆమె మోచేయి విసిరింది.

ఆ ప్రమాదాన్ని పసిగట్టిన మన్మథరావ్ ఒడుపుగా తప్పుకున్నాడు.

* * * * * *

"షిట్"

గ్లాసెత్తి విస్కీని సిప్‌చేసి విసురుగా అన్నాడు సవ్యసాచి.

దిగులుగా చూశాడు స్వాగత్.

"అవును గురూ- కేసంతా గందరగోళంగా- అయోమయంగా తయారైంది. మీ ఆవిడ హంతకురాలు అని చెప్పడానికి కావాల్సినన్ని సాక్ష్యాధారాలున్నాయి. పథకం వేసిందెవరో గానీ- మాస్టర్ ప్లాన్ వేశారు." అన్నాడు సవ్యసాచి.

స్వాగత్ సిగరెట్ వెలిగించి- గ్లాసందుకున్నాడు.

"నువ్వు- నీ సెక్రటరీ- ఇద్దరూ- ఆ హోటల్లో వున్నట్టు సమాచారం అందిన నీ భార్య ఆవేశంతో ఇంట్లోంచి బయల్దేరింది. ఆ రోజు ఆటో స్ట్రయిక్-

లవ్ గేమ్

హోటల్ కెళ్ళడానికి ఏ సౌకర్యమూ లేని ఆమెను ఓ అపరిచిత యువతి లిఫ్ట్ ఇచ్చింది. అయితే నీ భార్య ఆ కంగారులో తానెక్కడికి వెళ్లాల్సిందీ ఆమెకు చెప్పక పోయినా- ఆ యువతి ఆమెను తిన్నగా ఆ హోటల్‌కి తీసుకెళ్లింది. అయితే ఈ విషయాన్ని మా ప్రాసిక్యూషన్ అంగీకరించదు. పోతే హోటల్ కొచ్చిన ఆమె డిటెక్టివ్‌ని కలుసుకుని- ఒక్కతే విపరీతమైన కోపం- కసి- ఆవేశాలతో పరిసరాల్ని కూడా మర్చిపోయి- ఆ రూందగ్గర కొచ్చింది. దానికి సాక్ష్యం హోటల్‌బాయ్- ఇంకా నలుగురైదుగురు వ్యక్తులు. పైగా - ఆమె ఉన్మాదం గమనించిన హోటల్ మేనేజర్ ఆమె చేయి పట్టుకుని ఆపాడు. అయినా ఆమె ఆగలేదు. మేనేజర్ ప్రమాదాన్ని శంకించి పోలీసులకు ఫోన్ చేశాడు. ఆమె విసురుగా ఆ గదిలోకి వెళ్లి గట్టిగా అరుస్తూ శైలజను హత్య చేసింది. ఆ అరుపులు కూడా ఆమెను వెంబడించిన హోటల్ స్టాఫ్ విన్నారు. శైలజ ప్రాణభయంతో చేసిన ఆర్తనాదం కూడా ఆ ఫ్లోర్‌లో వున్న వాళ్లంతా విన్నారు. ఇంతలో పోలీసులొచ్చి రక్తం అంటిన చేతులతో నిలబడ్డ ఆమె- బోర్లా పడున్న శైలజ వీపుమీద కత్తిని చూసి ఆమెను అరెస్ట్ చేశారు. ఇదీ క్లుప్తంగా ప్రాసిక్యూషన్ కథనం."

గ్లాసు ఖాళీ చేసి అన్నాడు సవ్యసాచి.

స్వాగత్ మరో సిగరెట్ వెలిగిస్తూ అడిగాడు.

"అయితే- నవ్య ఈ కేసులోంచి బయటపడే మార్గం లేదంటావా?" చిన్నగా నవ్వాడు సవ్యసాచి.

గ్లాసులో మరో లార్జ్ పోసుకుని- ఐస్‌క్యూబ్స్ వేసి నీళ్లు కలిపి- ఓ సిప్ చేసి అన్నాడు.

'అసలు హంతకుడు మనకు తెలియాలంటే మనకున్న ఒకే ఒక ఆధారం...."

సిగరెట్ వెలిగించుకుని- గాఢంగా పీల్చి- పొగ వదులుతూ అన్నాడు.

"డిటెక్టివ్ కేడీరావ్"

ఉలిక్కిపడ్డాడు స్వాగత్. ఆశ్చర్యంగా అతన్ని చూస్తూ-

"అంటే.... యు మీన్...." అన్నాడు.

"అవును. నిన్ను నేను నమ్ముతాను. పైగా నీకూ నీ సెక్రటరీకీ ఎలాంటి అక్రమ సంబంధం లేదని- మీ స్టాఫ్ మొత్తం చెప్పారు. అయితే ఆమెతో నిన్ను హోటల్ ప్యారడైజ్‌లో చూశానని- అతను ఫోన్ చేసి నవ్యతో ఎలా చెప్పాడు?"

"యు ఆర్ రైట్! అసలు నేనా రోజు ఆ హోటల్‌కి వెళ్లనే లేదు. నన్నక్కడ చూశానని ఎలా ఫోన్ చేశాడతను?"

"నా ఊహ కరక్టయితే- ఆ డిటెక్టివ్ కూడా హంతకుడి మనిషై వుండాలి. శైలజను ట్రాప్ చేసి- హోటల్ రూంకి రప్పించి- ఆమెనక్కడ బంధించి నువ్వూ శైలజా అక్కడున్నారని నవ్యకి ఫోన్ చేయించి- నవ్య హోటల్లోకి ప్రవేశించే టైంకి సరిగ్గా శైలజను హత్యచేసి గోడకు నిలబెట్టి తప్పుకుని వుండాలి.

ఇదేమీ తెలియని నవ్య అమాయకంగా- స్త్రీ సహజమైన ఆవేశంతో ఆమెను పట్టుకుని అరిచింది. శవంగా మారిన శైలజను చూసి భయంతో కేక పెట్టిందామె. కానీ ఈలోగా పోలీసులొచ్చి నవ్యను అరెస్ట్ చేశారు. అంచేత ఆ కేడీరావ్‌ని మనం హేండిల్ చేస్తే- అసలు హంతకుడెవరో తెలిసి పోతుందని నా ఉద్దేశం"- అన్నాడు సవ్యసాచి.

స్వాగత్ మాట్లాడలేదు.

ఆలోచిస్తున్నాడు.


"పోతే శైలజ వీపు మీద దిగబడిన కత్తి పిడి మీద చివర నవ్య వేలిముద్రలున్నాయి. అంటే హంతకుడు తన వేలిముద్రలు ఎక్కడా లేకుండా జాగ్రత్తపడ్డాడు. అదేమీ తెలియని నవ్య తన వేలిముద్రల్ని పోలీసులకు వదిలింది".

"అయితే నన్నిప్పుడేం చేయమంటావ్?" అడిగాడు స్వాగత్.

"ఆ డిటెక్టివ్‌ని అబ్జర్వ్ చేయి. ఆ తర్వాత శైలజ ఇంటిని చాలా జాగ్రత్తగా పరిశీలించు. హంతకుడు ఆమెను ట్రాప్ చేసినట్టు ఆధారం దొరకడానికి అక్కడే మనకు అవకాశం వుంది" చెప్పాడు సవ్యసాచి.

స్వాగత్ లేచాడు.

"థాంక్యూ వెరీ మచ్. ఈ రోజే ఏదో ఒక ఆధారంతో నీ దగ్గరకొస్తాను". అన్నాడు.



"బై ది బై- నువ్వు నా దగ్గరకొచ్చి మాట్లాడ్డం- నేను నీకు సలహాలు ఇవ్వడం- పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నేను చేయకూడని పనులు. నా ప్రొఫెషన్‌కే ప్రమాదం. అంచేత- ఇకముందు నన్ను కలుసుకునే ప్రయత్నం చేయకు. ఐ మీన్... యస్... వియ్ హోప్ ఇట్- ఈ కేసు గెలిచేంత వరకూ మనం ఈ సీక్రెసీని మెయిన్‌టైన్ చేద్దాం. ఫోన్‌లో ఎప్పటికప్పుడు డెవలప్‌మెంట్స్ చెప్తే చాలు" అన్నాడు సవ్యసాచి నవ్వుతూ.

"అలాగే- ఫోన్ చేస్తాను"- అంటూ చేయి అందించాడు స్వాగత్. మిత్రుడి చేతిని ఆప్యాయంగా నొక్కి అన్నాడు సవ్యసాచి.

"విష్ యు ఆల్ ద బెస్ట్ మై ఫ్రెండ్-"

* * * * *

"మగాళ్ళంటే మీకెందుకంత అసహ్యం?"

కూల్ డ్రింక్ సిప్ చేసి అడిగాడు సూర్యం.

"ఆడదాని నాశనానికి కారకులు గనుక" అంది శ్రీమతి కసిగా.

"మగాడు కూడా అలానే అనుకుంటే ఇకప్పుడు సృష్టి ఏమైపోతుంది?"

"అంటే సృష్టి కోసం- ఆడది బానిసలా మగాడి పాదాల కింద బతకాలా?"

"బానిసలా ఎందుకు? మంచి నేస్తంగా వుండొచ్చుగా?"

"ఇంపాజిబుల్. పులి- లేడి ఎప్పుడూ నేస్తాల్లా బతకలేవు"

చూయింగమ్ నోట్లో వేసుకుని కసిగా నములుతూ అంది.

"మీకు తెలీదేమో- రక్తం రుచి మరగనంత వరకూ పులి కూడా సాధుజంతువే"-

"అవును. కానీ మగాడు పుట్టుకతోనే ఆడదాని రక్తం రుచి చూసి పుట్టే క్రూర జంతువు".

"మీరు నన్ను క్షమిస్తే- మీ నాన్న- మీ అన్నదమ్ములు వీళ్ళంతా క్రూర మృగాలేనా?"

ఆమె ఓ క్షణం మాట్లాడలేదు. అతన్నే తదేకంగా చూసింది.

"తండ్రిగా అతను మంచివాడే- కానీ భర్తగా నా తల్లికి అతను క్రూరజంతువు-"

"అని మీ అమ్మగారు చెప్పారా?"

"అసలా కోణంలో ఆలోచించలేని

లవ్ గేమ్

అమాయకురాలామె".

"పొరపడ్డారు మేడం. ఆవిడా స్త్రీనే- పురుషుణ్ణి అన్ని కోణాల్నుంచి చూడగలదు. కానీ- మీరు ఆమెకు అమాయకత్వమనే ముసుగేసి రాజీ పడుతున్నారు".

ఆమె మాట్లాడలేదు.

"మీరు మీ దృక్పథాన్ని ఎందుకు మార్చుకో కూడదూ?" అడిగాడు సూర్యం.

"అంటే?" మరో చూయింగ్ గమ్ నోట్లో వేసుకుని అడిగింది.

"అంటే మగాణ్ణి కేవలం ఓ క్రూర జంతువులానే కాకుండా- ఓ మంచి మిత్రుడిగా- మీ కష్ట సుఖాల్లో భాగం పంచుకుని- కేవలం మీ కోసం బ్రతికే ఓ నేస్తంగా ఎందుకు చూడరు?"

"అలా చూసి మోసపోయిన అభాగినులు నాకు చాలామంది తెలుసు"-

"వారి విషయం వదిలేయండి. మీరా అనుభవం ఎందుకు పొందకూడదు".

శ్రీమతి మాట్లాడలేదు. ఆలోచిస్తోంది. సూర్యం ఆమెలో మార్పును గమనించి ఆనందంగా నవ్వుకున్నాడు.

"రావణుడు దుర్మార్గుడు అని చిన్నప్పట్నుంచీ చదువుకున్నాం. వింటున్నాం. కేవలం పరాయి ఆడదాన్ని బంధించడమే అతని దుర్మార్గమైతే- కేవలం ఆ కోణం నుంచే అతని వ్యక్తిత్వాన్ని విశ్లేషిస్తే అది పరిపూర్ణం అవుతుందంటారా? అతనిలో ఓ మంచి భర్త వున్నాడు. తండ్రి వున్నాడు. భక్తుడున్నాడు. అన్నిటికీ మించి మంచి పాలకుడిగా అతని పాలనలో ప్రజలు సుఖంగా జీవించారు. అలాంటప్పుడు ఒకే ఒక్క బలహీనతను ఆధారం చేసుకుని- మనిషి మొత్తం వ్యక్తిత్వాన్ని అంచనా వేయడం తప్పుకాదూ"- ఆమెనే దీక్షగా చూస్తూ అన్నాడు సూర్యం.

"వెల్- ఇదంతా నాకు నువ్వెందుకు చెప్తున్నావ్?" అడిగింది శ్రీమతి.

"మీ మనస్సు మారాలనీ- మీరూ అందరి ఆడవాళ్ళలా ఆలోచించాలనీ"- స్థిరంగా అన్నాడు.

"ఊ- అలా ఆలోచించి"-

"అలా ప్రవర్తించాలనీ..."

"ఎలా?"

సూర్యం తడబడ్డాడు.

"అదే- అందరిలా పెళ్ళి చేసుకుని...." తల ఎత్తి అన్నాడు.

"ఎవర్ని చేసుకోవాలి?" అతని కళ్ళలోకి చూస్తూ అడిగింది.

చప్పున తలదించుకున్నాడతను.

"చెప్పు సూర్యం- ఎవర్ని చేసుకోమంటావ్?"

"మీకు ఇష్టమైన వాడిని- మీరంటే ఇష్టపడి- మీ కోసం ప్రాణాలు కూడా అర్పించడానికి సిద్ధంగా వున్నవాణ్ణి...."

"అలాంటి వారున్నారా?"

"ఉన్నాను. నేనున్నాను. మీ కోసం ఏమైనా చేస్తాను. ఎవర్నయినా ఎదిరిస్తాను. ప్రపంచాన్నే కాదు. వీలైతే ఆ భగవంతుణ్ణి కూడా ఎదిరిస్తాను."

అతని మాటలు పెదవులు దాటలేదు. గొంతులోనే నిక్షిప్తమయ్యాయి. శ్రీమతి టేబుల్ డ్రాలోంచి ఓ బాటిల్ తీసి చూపిస్తూ-

"ఇదేమిటో తెలుసా? పొటాషియం సైనైడ్- పేరు వినే ఉంటావ్?"

సూర్యం ఆశ్చర్యంగా తలూపాడు.

"దీని రుచేమిటో తెలుసుకుందామని ఇప్పటికి చాలామంది అలా నాలుక మీద వేసుకోగానే మరుక్షణం చచ్చిపోయారు. సో- దీని రుచేమిటో ఇంతవరకూ ఎవరికీ తెలీదు"-

ఆమె ఇదంతా ఎందుకు చెప్తోందో అర్థం కాలేదు సూర్యానికి.

ఆమె ఎదురుగా వున్న కూల్‌డ్రింక్ సీసా ఓపెన్ చేసి- అందులో సైనైడ్ కలిపి- తిరిగి మూత బిగించి అంది.


"నా కోసం ప్రాణాలు అర్పించే మగాళ్ళున్నారన్నావ్ గదా- అలాంటి వారికి ఈ కూల్‌డ్రింక్ విషయం చెప్పి నా కోసం చావమను. అలాంటి వాడి శవాన్నైనా నేను ఆనందంగా పెళ్ళాడుతాను"-

సూర్యం బాటిల్ అందుకున్నాడు.

అతను బాటిల్‌నోసారి చూసి- ఆమెనోసారి చూశాడు.

(ఇంకా వుంది)





The Largest Circulated Telugu Fort Nightly
మీకేం
ఫెర్ఫెక్ట్‌గా
వున్నారు సగం దాకా
'కలువబాల'తో
నేస్తం కట్టండి
మిగతా సగం పూర్తి అయి
పరిపూర్ణ యువతి
అవుతారు!
ఆంధ్రపత్రిక వారి
వనితాభ్యుదయ
పక్షపత్రిక-
చదివించండి! చదవండి!
కలువబాల

సినిమా...సినిమా...

బాలకృష్ణ "లారీ డ్రయివర్"

"విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాలలో షూటింగ్ జరిపాం", అన్నారు ఎస్. జయరామారావు. ఆయన నిర్మాతగా రావుగోపాలరావు సమర్పించే జయా ప్రొడక్షన్స్ "లారీ డ్రయివర్" చిత్రంలో బాలకృష్ణ, విజయశాంతి, ఊర్వశి శారద, రావు గోపాలరావు, బ్రహ్మానందం, విజయకుమార్, రాళ్ళపల్లి, బాబూమోహన్, ఆనంద్‌రాజ్, రాజాకృష్ణమూర్తి, బాబూ ఆంథోని, జయప్రకాష్, వినోద్, శ్రీరాజ్, గరగ, చిడతల అప్పారావు నటించారు. ఆంజనేయ పుష్పానంద్ కథకు పరుచూరి సోదరులు సంభాషణలు రాశారు. చక్రవర్తి సంగీతం, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, గోగినేని నరసింహారావు సంయుక్త దర్శకత్వం, రాజా సాహసాలు, జి. సత్యం నిర్మాణత, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో బి. గోపాల్ దర్శకుడు.



"క్షాత్రసింహం" లో రాధ

శ్రీ జయభేరీ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ చిత్రంలో నాగార్జున, అమల

"విధి నిర్వహణకు, ప్రేమకు మధ్య నలిగే పోలీస్ ఇన్స్పెక్టర్‌గా నాగార్జున, అనుమానానికి గురైన నేరస్థురాలిగా అమల నటిస్తున్నారు," అన్నారు ప్రియదర్శన్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో మురళీమోహన్ విలక్షణమైన ప్రొఫెసర్ పాత్రను నిర్వహిస్తూ, సమర్పించే శ్రీ జయభేరీ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ చిత్రంలో గిరిబాబు, శుభలేఖ సుధాకర్, శరత్ సక్సేనా, అన్నపూర్ణ, సుకుమారితో పాటు నవ నటులు జగదీశ్, రఘు పాల్గొంటున్నారు. గణేష్‌పాత్రో మాటలు, వేటూరి గీతాలు, ఇళయరాజా సంగీతం, కుమార్ ఛాయ, త్యాగరాజన్ సాహసాలు, తోట తరణి శిల్పం, బి. వి. సుబ్బారావు నిర్వహణ, గోపాలకృష్ణ కూర్పుతో దుగ్గిరాల కిశోర్ నిర్మాత.

రాజశేఖర్‌తో శ్రీ లక్ష్మీ పిక్చర్స్

"తండ్రి కూతుళ్ళ మధ్య ఉండే అనుబంధం సెంటిమెంట్‌కు సంబంధించిన ఇతివృత్తం. యాక్షన్ కూడా ఉంటుంది. హీరో పార్ట్‌లో ట్రక్ డ్రయివర్, ఆగస్ట్ 15 విడుదల," అన్నారు దినేష్‌బాబు. ఈయన కథ, ఛాయ, దర్శకత్వంలో, బి. బలి సుబ్బారావు సారథ్యంలో తయారయ్యే శ్రీ లక్ష్మీ పిక్చర్స్ సినిమా స్కోప్ చిత్రంలో రాజశేఖర్ సరసన శోభన తొలిసారి నాయకగా నటిస్తోంది. చిన్నారి కూతురుగా షామిలి, ఇతర పాత్రలలో నాజర్, బ్రహ్మానందం, ఆహుతి ప్రసాద్, రాజా కృష్ణమూర్తి, కుళ్ళ మణి, ప్రహ్లాదరాజు, మమత, రేష్మి పాల్గొంటున్నారు. మధు మాటలు, రాజ్–కోటి స్వరకల్పనలో సి. నారాయణరెడ్డి, వేటూరి గీతాలు రాశారు. రామచంద్రసింగ్ శిల్పం, విక్రమ్ ధర్మా సాహసాలు, నాగేశ్వరరావు సంయుక్త దర్శకత్వం, సత్యం–నాగేశ్వరరావు కూర్పుతో నందిగం నాగవంశీనాథ్ సమర్పణ

జంధ్యాల "లేడీస్ స్పెషల్"

"ఉద్యోగం చేసే నలుగురు స్త్రీల సమస్యల చిత్రణ", అన్నారు జంధ్యాల. ఈయన రచన, దర్శకత్వంలో కోనేరు రవీంద్రనాథ్ నిర్మించే నటనాలయ మూవీస్ "లేడీస్ స్పెషల్" చిత్రంలో సురేష్, వాణీ విశ్వనాథ్, దివ్య, అమృత, శ్రీలక్ష్మి, లావణ్య, సంధ్య, వేలు, బ్రహ్మానందం, అశోక్‌కుమార్, సుబ్బరాయశర్మ, నిట్టల, అశోక్‌రావు, ధర్మవరపు సుబ్రహ్మణ్యం పాల్గొంటున్నారు. వాసూరావు స్వరకల్పనలో వేటూరి గీతాలు రాశారు. నవకాంత్ ఛాయ, శాస్త్రి ప్రధాన సహకార దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

(74వ పేజి చూడండి)



"నవవసంతం"తో సితార

కన్నెదెయ్యం

సురజాడ శోభనాదేవి

హోరున వాన కురుస్తోంది.

విశాలమైన కాంపౌండ్‌లో ఉన్న అశోక వృక్షాలు కదులుతున్నాయి. అవి కదులుతున్న తీరు చూస్తే, రమణారెడ్డి లాంటి మనిషి, చలికి వణుకు తున్నట్లుంది అనిపిస్తుందేమో పగటివేళ చూస్తే. కానీ ఇప్పుడు మాత్రం నా కళ్లకి అది బక్కపల్చటి దెయ్యం భయపెడుతూ కదులుతున్నట్లుగా అనిపిస్తోంది.

నా ఆలోచనకి నాకే నవ్వొచ్చింది.

దెయ్యమా? ఓ దెయ్యమా?? ఓహో దెయ్యమా???

"ఈ ఇంట్లో నువ్వున్నా వన్నారు. నీ అడుగుల సవ్వడులు వినిపిస్తాయన్నారు. నువ్వు పీడిస్తా వన్నారు. పీక్కుని తింటా వన్నారు. అదంతా నిజమో అబద్ధమో తేలాలంటే నీ దర్శన భాగ్యం కలగాలే దెయ్యమా? దయచేసి కనిపించవే దెయ్యమా!"

నిశ్శబ్దంలో నిద్రిస్తూ ఉన్న ఇల్లు నా అరుపుతో ప్రతిధ్వనించింది పరిసరాలను మేలుకొలుపు తున్నట్లుగా.

కానీ జవాబు లేదు.

గట్టిగా నవ్వాను.

గబుక్కున కరెంట్ పోయింది.

తారు డబ్బా తన్నేసినట్లుగా ఉంది చీకటి.

కొవ్వొత్తి వెలిగించి ఇల్లంతా కలియ తిరగాలనుంది దెయ్యం ఉనికి కనిపెట్టేందుకు.

కానీ అసలు కొవ్వొత్తి ఉందో లేదో గుర్తు లేదు. నాకు గుర్తున్నదల్లా ఒక్కటే!

ఈ ఇంట్లో దెయ్యం ఉంది!

లేచి నిలబడి నా చేతిలో ఉన్న పుస్తకాన్ని టేబుల్ మీద పడేసాను.

కిర్రుమన్న చప్పుడైంది.

"గాలికి కిటికీ రెక్క కదిలినట్లుంది" నిర్లక్ష్యంగా అనుకున్నాను.

పెద్ద ఎత్తున గాలి వీచింది.

ఆ గాలికి దగ్గరగా వేసి వున్న వీధి తలుపులు తెరుచుకున్నాయి.

చలిగాలి రివ్వున వీచింది. వెన్నులోంచి చలి మొదలైంది.

రగ్గు కప్పుకుని కూర్చుందామని అనుకుంటూ మంచం వైపుకు నడిచాను.

నాకు ఇల్లే కొత్త. దానికి తోడు కరంట్ లేదు. తడుముకుంటూనే మంచం సమీపించి రగ్గుని లాగబోయిన నేను కరెంట్‌షాకు కొట్టినట్లుగా ఆగిపోయాను.

నా రగ్గుని ఎవరో కప్పుకుని పడుకున్నారు.

"ఎవరది?" గట్టిగా అరిచా ననుకున్నాను కానీ నెమ్మదిగా పలికింది నా గొంతు.

ఎవరో గట్టిగా నవ్వారు.

అది ఆడవాని నవ్వు.

ఆ నవ్వులో కసి ఉంది.

నా గొంతు ఎండిపోతున్నట్లుగా అనిపించింది. మంచినీళ్లు తాగేందుకు తడుముకుంటూనే వంటింటికి నడిచాను.

కూజామీద పెట్టిన గ్లాసు అందుకుని దాంట్లో నీళ్లు ఒంచుకున్నాను.

గ్లాసు స్పర్శ అంతా విచిత్రంగా అనిపించింది. పట్టించుకోకుండా పైకెత్తాను.

తళుక్కున ఆకాశంలో మెరుపు మెరిసింది.



ఈవారం దెయ్యంకథ

ఆ మెరుపు వెలుగులో నా చేతిలో ఉన్న వస్తువు స్పష్టంగా కనిపించింది.

అది గ్లాసు కాదు పుర్రె.

నా కెందుకో ఇంక అక్కడ ఉండేందుకు ధైర్యం చాలలేదు. చెప్పు లేసుకోలేదు. తాళమూ పెట్టలేదు. వీధిలోకి పరుగు పెట్టాను.

అలా ఎంతో దూరం పరిగెత్తి వచ్చిన నేను ఆయాసంగా ఆగి చుట్టూ చూసాను.

అక్కడ పబ్లిక్ పార్కుంది. దాంట్లో కొద్దో గొప్పో జనం నిద్రపోతున్నారు.

నేనూ ఓ చోట చేరి నడుం వాల్చాను.

నిద్ర మాత్రం రాలేదు.

స్నేహితులతో ఛాలెంజ్ చెయ్యడం గుర్తొచ్చింది.

దెయ్యం ఉందని అంతా గట్టిగా నమ్మే ఆ ఇంట్లో నేను నాలుగు రోజులుంటే రోజుకి వంద చొప్పున నాలుగు వందలు ఇస్తానన్నాడు ఓ ధనికుడు. ఆ ధనిక మిత్రుడి నుండి నాలుగు వందలు రాబట్టడానికి వచ్చిన నేను, ఇలా ఓ గంటకే పారిపోయి వచ్చాను పక్కా పిరికిపందలాగ.

దయ్యాలు లేవన్న నా నమ్మకాన్ని ఆఫ్టరాల్ ఈ ఆడదయ్యం వమ్ము చేస్తోంది.

అంటే ఆడదాని చేతిలో తను చిత్తుగా ఓడిపోయాడన్న మాట.

ఆలోచిస్తూ ఎప్పటికో నిద్రలోకి జారాను.

మెలుకువొచ్చే సరికి తెల్లారి పోయింది.

గబగబా ఇంటి వైపు నడిచాను.

వెలుతురు నా భయాన్ని వెళ్లగొట్టింది.

ఇంటిని సమీపించిన నేను ఉలికిపడ్డాను.

తలుపు తీసేసి కదా నేను వచ్చాను. కానీ లోపల గడియపెట్టుంది.

కొంపదీసి దొంగెవడైనా దూరాడా?

భయపడుతూ తలుపు కొట్టాను.

వెంటనే తీసిన చప్పుడైంది.

తీసిన దెవరా అని చూసాను.

ఎవ్వరూ లేరు.

గబగబా ఇల్లంతా తిరిగాను.

నిజంగా ఎవ్వరూ లేరు.

కానీ నాతో పాటు ఎవ్వరో ఇంట్లో తిరుగుతున్న ఫీలింగ్ కలగసాగింది.

ఆలోచించే ఓపిక లేదు.

టీ తాగడానికి నీళ్లు పడేసాను. ముఖం కడుక్కుని వచ్చాను.

టీ కలుపుకున్నాను.

ధన్‌మన్న చప్పుడైంది పక్కగదిలో

గబగబా అటు వెళ్లాను.

ఎవ్వరూ లేరు.

మళ్లీ వంటింట్లో కొచ్చి గ్లాసందుకున్నాను. టీ గ్లాసు ఖాళీగా ఉంది.

చచ్చినట్టు మళ్లీ పెట్టుకుని తాగాను.

తర్వాత తీరిగ్గా కూర్చుని ఆలోచించాను. 'నిజంగ దయ్యాలుంటాయా? ఉంటే ఎలా ఉంటాయి? చందమామ కథల్లోలాగ తోకల్తో ఉంటాయా? లేకపోతే సినిమాల్లో చూపించినట్లుగా, తెల్ల

చీరలు కట్టుకుని జుట్టు విరబోసుకుంటాయా?'

అవి లేవని ఋజువు చెయ్యాలనుంది.

కానీ ఎలా?

ఉన్నట్టే అనిపిస్తోంది.

నిజంగా ఉంటే వాటితో స్నేహం చెయ్యాలి అనిపించింది నాకు.

చందమామ కథల్లో మంచి దెయ్యాలు కూడా ఉంటాయని చదివాను కదా

నిజంగా ఈ దెయ్యం అలాంటిదైతే నా కోర్కెలన్నీ చకచకా తీరిపోతాయి.

ఈ దెయ్యాన్ని మంచి చేసుకోవాలంటే ఏం చెయ్యాలి?

ఆమెకీ గతి పట్టించిన వ్యక్తులని ఉరికంబానికి ఎక్కించాలి.

ఇంతకీ ఆమెకీ గతి పట్టించిన వారెవరో?

ఆలోచిస్తూనే స్నానాల గదికి వెళ్లాను తువ్వాలు తీస్కుని. చన్నీటి స్నానం తలమీదుగా చేస్తే హాయిగా అనిపించింది. గదిలో కొచ్చి బట్టలు కట్టుకున్న నేను ఉలిక్కిపడ్డాను.

అవి రక్తం మరకలతో నిండి ఉన్నాయి.

ఇంకో జత తీసాను. అదీ అంతే ఉంది. ఇలాంటి బట్ట లేసుకుని బయటికి వస్తే ఏ హంతకుడో అనుకుంటారు.

నా బుర్ర తిరిగిపోసాగింది.

విడిచిన బట్టలే తొడుక్కుని ఆ బట్టలన్నీ ఓపిగ్గా ఉతుక్కున్నాను.

వంటింట్లో కొచ్చి నేను తెచ్చిన బ్రెడ్డూ పళ్ళూ తీసాను.

ఈ సారెందుకో నాకు నవ్వొచ్చింది.

బ్రెడ్డూ పళ్ళూ కూడా సగం ఉన్నాయి.

ఈ లెఖ్ఖన చూస్తే దెయ్యం మంచిదే అనిపించింది.

ఎంతైనా ఆడ దెయ్యం కదా!

దానికి దయా, జాలి పుట్టుకతో వచ్చేవి చచ్చినా పోనటువంటివి అన్నమాట.

తిండి తిన్నాక శక్తి వచ్చింది.

ధైర్యమూ వచ్చింది.

అందుకే ,దెయ్యాన్ని అడిగాను చేతులు జోడించి.... "ఓ దయ్యమా! నువ్వు చాలా మంచిదానిలాగ ఉన్నావు. అందుకే నాకేహానీ చెయ్యలేదు. సాయం చేసి నాకు స్నేహితురాలివైపోవా ప్లీజ్!?

ఇంతకీ నాకు నువ్వు చేసే సాయమేమిటో తెలుసా?

నాకు బాగా డబ్బున్న పిల్లతో బోలెడు కట్నంతో పెళ్లి జరిగేటట్టు చూడు. అందం చదువుల పట్టింపు లేదు. అయినా దయ్యమా నువ్వెందుకు ఉరి పోసుకున్నావు? మీ ఆయన నీ వంట బాగులేదన్నాడా? లేక మీ అత్తగారు నీకంటె తన కూతురే అందమైంది అని అన్నదా? ఇలాంటి సిల్లీ కారణాల వల్లే కదా ఈ మధ్య ఆడవాళ్ళు ఉరిపోసు కుంటున్నది!"

ఎందుకో కానీ దయ్యం నా మాటలన్నీ వింటున్నట్టు అనిపించింది. కానీ ఎందుకో బయట పడటం లేదు. ఇంకాస్సేపు ఆట పట్టిస్తే రావడం తథ్యం అనుకుంటూ పొడిగించాను.

"నా పెళ్లాం నేను అడిగినప్పుడల్లా డబ్బు తెచ్చేలాగ చూడు. తేలేని స్థితికొస్తే ఉరిపోసుకునేలాగ చూడు. హాయిగా నేను ఇంకో కట్నం తెచ్చే పిల్లని చేసుకుంటాను. నా మొదటి భార్యకి మాత్రం కష్టం ఏముంది? నీలాగ హాయిగా దయ్యమై తిరుగుతుంది. ఓ ఇంటిని పట్టుకుని వేళ్లాడుతుంది."

"స్టాపియిట్" ఇల్లంతా దద్దరిల్లేటట్టుగా అరుపు వినిపించింది.

"ఎంత ధైర్యం నీకు ఇలా మాట్లాడడానికి? ఆడదంటే ఇంత చులకనా? నిన్ను కన్నది, పెంచినది ఆడది కాదా? నిన్ను కట్టుకుని చచ్చేదాకా ఊడిగం చేసేది ఆడది కాదా! ఆ ఆడదంటే ఎందుకంత హీనభావం?" ఆవేశంగా అంటూ వచ్చింది ఓ ఆడది.

అది దయ్యం మాత్రం కాదు. అందమైన ఆడపిల్ల.

నేను ఆశ్చర్యంగా చూస్తూండి పోయాను. ఆ అమ్మాయి చెప్పసాగింది.

"అందమైన మా అక్కకి మంచి కట్నంతో పెళ్ళైంది. కానీ పెళ్ళయ్యాక అత్తారింట్లో అంతా దాన్ని అష్టకష్టాలు పెట్టారు. అవన్నీ నాకు వచ్చినప్పుడల్లా చెప్పేది. అమ్మా నాన్నలకి కూడా ఒకటి రెండుసార్లు చెప్పాలని చూసింది. కానీ వాళ్ళు వినిపించుకో లేదు. ప్రతీ యింట్లోనూ ఏదో ఓ సమస్య ఉంటుంది. సర్దుకు పోవాలి అనేవారు వాళ్ళు.

అసలది మా ఇంటికి వచ్చేదేమో బావా వాళ్ళూ తెమ్మన్న డబ్బు తీసుకు పోవడానికి.

నాన్న స్థితి దిగజార సాగింది. ఇంకా పెళ్లికి నేనూ ఉన్నాను.

అందుకే ఇంక ఇవ్వలేనన్నారు.



పుస్తకాల పేజీ

పోలీసు వెంకటస్వామి కథలు

కథల సంపుటం. రచన: సూరత్తు వేణుగోపాలరావు, ప్రతులకు: సురక్ష పబ్లికేషన్సు, 'సురక్ష' కార్యాలయము, లక్ష్మీ-కా- పూల్, హైదరాబాద్-500 004. పుటలు 183. వెల: రు. 30/-.

శ్రీ సూరత్తు వేణుగోపాలరావు పదవీ విరమణ తర్వాత కూడా తమ డిపార్టుమెంటును మరచిపోకుండా పోలీస్ ఉద్యోగుల సంక్షేమం కోసం స్వలాభాపేక్ష లేకుండా పోలీసు శాఖలో తన కెదురైన అనుభవాలను క్రోడీకరించి చక్కని హాస్యాన్ని కలబోసి అందించిన అత్యుత్తమ క్రైం కథల సంపుటం "పోలీసు వెంకటస్వామి కథలు" ఒక ఉత్తమ పోలీసుకి వుండాల్సిన లక్షణాలన్నీ రచయిత పోలీస్ వెంకటస్వామిలో చిత్రీకరించారు.

'దొంగ దొంగ' అన్న కథలో వెంకటస్వామి తప్పుడు ఫిర్యాదు చేయ వచ్చిన చలమయ్యను ముప్పతిప్పలు పెట్టి అతని బ్రతుకు బండారం చేసి పై అధికారి ఆదరాభిమానాల్ని చూరగొన్న వైనం అత్యద్భుతంగా వుంది. పోలీసు శాఖలో వెంకటస్వామి లాంటి ఒక్క పోలీసు వున్నా చాలు ఆ శాఖ పూజ పుష్కలమైనట్లే.

ఏ వ్యవస్థలో అయినా దుర్మార్గులు కొందరు వుంటారు. అటువంటి వారిని నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయటమే కర్తవ్యం అని తెలియ చెప్పే కథ 'సుందరీ కాండ'. దీనిలో ఒక పోలీసాఫీసరే సుందరీ అనే ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకొని పరిస్థితి విషమిస్తున్న సమయంలో రెండో కంటికి తెలియకుండా ఆమెని మట్టు పెట్టిన విషయం వెంకటస్వామి అతి సునాయాసంగా కనిపెట్టి హంతకుని (పోలీసాఫీసరుని) డిపార్ట్ మెంటుకు పట్టిస్తాడు. ఇలాగే "శకటాసుర మర్దనం"లో గంజాయి దొంగ వ్యాపారి తులసీ దాసుని తన సునిశిత పరిశీలనా శక్తితో పట్టి డిపార్టుమెంట్‌కి వప్పగిస్తాడు.

ఈ సంపుటంలోని 15 కథలలో పోలీసు వెంకటస్వామి తనపై ఆఫీసరుకి ఎలా తోడ్పడిందీ విశదమవుతుంది. నిజంగా పోలీసు వెంకటస్వామి లాంటి వ్యక్తి తన అసిస్టెంట్‌గా దొరకడం ఆఫీసరు పూర్వజన్మ సుకృతం.

అతని భారీ కాయం అఫీసరుకి వెగటనిపించినా అతని సునిశితాదృష్టి ఆఫీసరుని ఆకర్షించింది. పైపెచ్చు అతను ఆఫీసరుకి విధేయుడు, విశ్వాసపాత్రుడు. వెంకటస్వామి జ్ఞానం, అనుభవం వున్న వాడయినా కొంచెం మొండివాడు. అతని మొండితనం, సామెతలంటే అతనికి వున్న ప్రీతి అతని వ్యక్తిత్వానికి మెరుగులు దిద్దాయి.

సాహిత్యంలోను, సినిమాలలోనూ కూడా పోలీసులను అసమర్థులుగా చిత్రిస్తున్నారు. అందుకే పోలీసులు ప్రజలను కాపాడే రక్షకులుగా తమ విధులను చిత్తశుద్ధితో నెరవేర్చినప్పుడే వారికి తగిన గుర్తింపు, సంఘంలో ఒక స్థానం ఏర్పడతాయి అంటారు రచయిత. ఏది ఏమైనా ప్రతి పోలీసు ఒక వెంకటస్వామి అయితే ప్రజలకి అంతకన్నా కావలసినదేముంది?

కళ్యాణ రాఘవము

కవి : శ్రీ చిలుకమర్తి రామానుజాచార్యులు, పుటలు : 50, వెల : 5 రూపాయలు, ప్రతులకు : పింగళి- కాటూరి సాహిత్య పీఠం, కేర్/ఆఫ్ మాధవీ ప్రింటర్స్, కుత్బిగూడ, హైదరాబాద్-500027.

వేదాంత వ్యాస చంద్రిక

రచన : శ్రీ కొరిగే సుధాకరరావు, పుటలు : 110, వెల : 20 రూపాయలు, ప్రతులకు : కె. సుధాకరరావు, కేర్ కె. తిమ్మాజీరావు, 3/351, సదాశివపేట, ఆదోని-518301, కర్నూల్ జిల్లా (ఆం.ప్ర).

★ శ్రీసూక్త పూజా విధానము

గ్రంథకర్త: బ్రహ్మశ్రీ గోదావరి అచ్యుయ్యశాస్త్రి, పుటలు : 36, వెల : ఐదు రూపాయలు, ప్రతులకు: గోదావరి అచ్యుయ్యశాస్త్రి, వేట్లపాలెం (తూర్పు గోదావరి జిల్లా).



ఇటీవల నాగపూర్‌లో వున్న బెంగాలీ సాహిత్య జర్నల్ 'ఖనన్' సాహిత్య సమావేశం నిర్వహించిన సందర్భంగా సమావేశమయిన వివిధ భాషా రచయితల మధ్య జాగృతీ కిరణ్.

కన్నె దెయ్యం

"నాన్నివ్వకపోతే వాళ్ళు నన్ను తగలపెట్టేస్తారో" అంది ఏడుస్తూ. నేనూ ఏం చెయ్యలేని పరిస్థితది.

ఆ తర్వాత అక్క చనిపోయింది.

వాళ్ళ చేతుల్లో చావడమెందుకని తనే ఉరిపోసుకుందో లేక వాళ్ళే ఆ పని చేయించారో! నిజంగా వాళ్ళే చంపినా లేక వాళ్ళు చంపకపోయినా హంతకులు మాత్రం వాళ్ళే. వాళ్ళు చంపకపోయినా మా అక్కని ఆ స్థితికి పురికొల్పింది వాళ్ళేకదా. కానీ సాక్ష్యాధారాలేవీ లేక ఏ శిక్షా పడలేదు వాళ్ళకి. అక్క కోసం కల్లబొల్లిగా ఓ ఏడుపు ఏడ్చి అక్కలేని లోటు తీర్చేందుకు అక్కలాగే ఉన్న నన్ను చేసుకుంటానన్నాడు బావ.

పాడి అవులాంటిదాన్ని కదా నేను బంగారు ఉద్యోగంలో ఉన్నందుకు. అమ్మా నాన్నా తల ఊపారు.

అప్పుడు నేను కోపంగా ఇల్లు వదిలేసాను.

అక్కనిలాగ చేసిన వాళ్ళపై పగ తీర్చుకునేందుకు వాళ్ళదైన ఈ ఇంట్లో దెయ్యం ఉందని కథ అల్లాను. వాళ్ళే ఈ ఇంట్లోంచి పారిపోయేలాగ చేసాను. అక్క భయంకరంగా చనిపోయిన ఈ ఇంట్లో ఎవ్వరూ ఉండకూడదనుకుని ఇలా చేస్తున్నాను.

నీ మాటలు వింటుంటే నిజంగా నాకు దేముడ్ని ఓ కోరిక కోరాలనుంది.

ఓ దేముడా! నువ్వు పక్షపాతివి. స్త్రీని ఎన్ని విధాల కష్టపెట్ట గలవో ఎన్నోసార్లు ఋజువు చేస్తూ వచ్చావు. నీ ఆ పనిని ఆపమని నేనడగను. ఎందుకంటే ఆ పని చెయ్యకుండా నువ్వుండలేవు.

నేనడిగేది ఒక్కటే. పెళ్ళయ్యాక చంపబడి ఆడపిల్ల లందర్నీ దెయ్యాలను చెయ్యి. ఆ ఆడదెయ్యాలైనా తమ తమ పగలను చల్లార్చుకునేలాగ చెయ్యి.

కనీసం అప్పటికైనా ఈ పురుష ప్రపంచంలో స్త్రీ ధైర్యంగా బ్రతక గల్గుతుందేమో!" ఆవేశంగా ఊగిపోతూ అంది. ఆ అమ్మాయి దెయ్యాల కథలకి ఫుల్‌స్టాప్ పెట్టద్దని (పరోక్షంగా) భగవంతుడ్ని కోరుకుంటూ!

సీరియల్

వజ్రసంకల్పం

సాతవాహన

(గత సంచిక తరువాయి)

"అయితే ఇక నీ కథ చెప్పు", అంది పింకీ.

శక్తిధర్ కొద్ది క్షణాలు మౌనం వహించి ఆకాశంలో ఎగురుతున్న పక్షుల గుంపుకేసి చూస్తుండి పోయాడు.

"నాదొక చిత్రమైన కథ" ఆకాశంలోని పక్షుల్ని అలా చూస్తూనే తనలో తనే మాట్లాడుకుంటున్న వాడిలా అన్నాడు.

"పుట్టుకతోనే నా వాళ్ళ శవాల్ని భుజాన వేసుకున్నాను. నన్ను కన్నతల్లి రక్తమాంసాలున్న మనిషి కాదు- కర్తవ్యపాలన నా తల్లి. నన్ను కన్న తండ్రి గూడా రక్తమాంసాలున్న మనిషి కాదు- ప్రతీకార జ్వాల నా తండ్రి. ఇప్పుడు నువ్వు చూస్తున్న ఈ శరీరం ఆ రెంటి కలయిక వల్ల ఉద్భవించిన ఒక విధ్వంసక శక్తి" అని తిరిగి మౌనం వహించాడతను.

పింకీ అతని చేతిమీద చెయ్యివేసి సానుభూతిగా చూసింది. అతను తిరిగి చెప్పడం ప్రారంభించాడు.

"నేను పుట్టకముందే నా తండ్రిని చెయ్యని నేరానికి ఉరి తీశారు. తల్లి ఎలా వుంటుందో తెలీదు. లోకంలో ఇంకా మనుషు లుంటారని కూడా తెలీదు. తెలిసిందల్లా ఒకే ఒక వ్యక్తి-విశ్వధరవర్మ! ఆయన నాకేమౌతాడో స్పష్టంగా చెప్పలేను. ఆ సంబంధానికీ ఆ అనుబంధానికీ స్పష్టమైన నిర్వచనం లేదు. ఆయన నన్ను చాలా కఠినంగా పెంచాడు. కానీ, ఆ కాఠిన్యంలోనే మార్దవమూ ప్రేమా మిళితమై వుండేవి. నన్నిలా వజ్రకాయుడిగా తయారు చేయడానికి ఆయన రకరకాల పద్ధతులు ప్రయోగించాడు. వంటి నిండా ఏదో పసరు పూసేవాడు. ఆటవికులు తయారు చేసే మందేదో రోజూ తాగించేవాడు. బరువులు మోయించేవాడు. కొండల్లో గంటల తరబడి పరిగెత్తించే వాడు. శరీరం గట్టిపడడానికి రోజూ కొరడాల్తో కొట్టేవాడు."

పింకీ ఉలిక్కిపడింది.

"ఏం ఆశ్చర్యంగా వుందా? మొదట్లో కొరడాలతో ఒకటి రెండు దెబ్బలు మాత్రం వేసేవాడు. వయసు పెరిగే కొద్దీ క్రమంగా కొరడా దెబ్బల సంఖ్య కూడా పెరిగింది. మొదట్లో బాగా బాధనిపించేది. కానీ, క్రమంగా కొరడా దెబ్బలు అలవాటై పోయాయి. వళ్ళంతా దెబ్బల్తో కాయలు కాచాయి. కొరడాతో కొట్టాక వళ్ళంతా మళ్ళీ పసరు పూసేవాడు. దాంతో ఆ దెబ్బలు తిన్న బాధ మటుమాయమై పోయేది. క్రమంగా నా శరీరం ఎంతటి కష్టానికైనా తట్టుకోగల స్థితికి చేరుకుంది. ఒక్క పిడికిలి దెబ్బతో కొండనైనా పిండి చేయగల భీమ బలం సమకూడింది. ఒక పెద్ద కొండరాయిని ఈ రెండు చేతుల్తో అవలీలగా పైకెత్తగల శక్తి చేకూరింది."

"నీకు పారిపోవాలని పించేది కాదా?" విస్మయంగా అడిగింది పింకీ.

"లేదు. ఆయన నా పట్ల ఎంత కఠినంగా ప్రవర్తించేవాడో అంతగానూ ప్రేమించేవాడు. ఆయన సాంగత్యంలో ఒక దివ్యమైన ఆనందాన్ని అనుభవించే వాడిని. అందుకే నన్నాయన ఎంత కష్టపెట్టినా పారిపోవాలని అనిపించేది కాదు. బహుశా ఎంత కష్టానికైనా తట్టుకోగల శక్తి నా రక్తంలోనే వుందేమో!

"ఆయన నాకు తాతగారని ఏనాడూ తెలియ జేయలేదు. కర్తవ్యపాలనకు బంధుత్వం అడ్డు వస్తుందన్న భయంతో ఆయన చివరికి నేనే తన చిట్టచివరి వంశాంకురాన్నని కూడా నాకు తెలియనివ్వలేదు. ఆయన గురువు. నేను శిష్యుడ్ని. అంతే. సృష్టిలో ఇంతకు ముందు ఏ గురుశిష్యుల మధ్యా అలాంటి అనుబంధం ఏర్పడలేదేమో!

"ఆయనే నాకు చదువు కూడా చెప్పాడు. కొండల్లో అడవుల్లో పెరుగుతున్నప్పటికీ ఒక ఆధునిక వ్యక్తికి కావలసిన విజ్ఞానమంతా నాకు నూరిపోశాడు. ముఖ్యంగా రత్నాలకు సంబంధించిన జెమ్మాలజీలో నాకు ఆసక్తి కలిగించారు. అసలు సిసలైన వజ్రాలను కృత్రిమంగా తయారు చేయవచ్చునే వూహ నాలో మొట్ట మొదట కలిగించిన వాడాయనే. ఈ కొండల్ని మించిన సంపదను కూడబెట్టిన వజ్రపాణిని ఎదిరించ గలగాలంటే తానూ గొప్ప ఐశ్వర్యం సేకరించాలని ఆయన అహర్నిశలూ ఆలోచించేవాడు. ఆ ఆలోచనతోనే ఆయన నన్ను తీసుకుని సిటీకి వెళ్ళాడు. నాగరిక ప్రపంచపు అలవాట్లన్నీ నాకు నేర్పించాడు. తను సంపాయించే కొద్దిపాటి డబ్బు మా ఇద్దరి అవసరాలకూ సరిపోయేది. కానీ, ఆయన కూడబెట్ట దల్చుకున్న ఐశ్వర్యం మాటేమిటి?

"కృత్రిమంగా వజ్రాలను తయారు చేయడానికి జెమ్మాలజీలో రిసెర్చ్ చేస్తున్న ఒక సంస్థ డైరెక్టర్ని కలుసుకుని వజ్రాలను కృత్రిమంగా తయారుచేసే విషయంలో నేను తయారు చేసుకున్న థియరీని ఆయన ముందుంచాను. అప్పటికింకా నేను టీనేజ్‌లో వున్నాను. మొదట నా ఆకారాన్నీ, నా థియరీని చూసి ఆయన బిగ్గరగా నవ్వేశాడు. నా థియరీని ఒక ఫాంటసీగా ఆయన కొట్టిపారేశాడు. నాకు కూల్‌డ్రింకిచ్చి కలల్లోంచి బయటపడమని సలహా ఇచ్చాడు. నేనా కూల్‌డ్రింక్ కూడా తీసుకోకుండా వచ్చేశాను.

"కానీ, నాకు తెలుసు-నా థియరీ ఫాంటసీ కాదనీ, ఏనాటికైనా ఆయన నా దగ్గరికి రావలసిందేననీ. అలాగే జరిగింది. నేను అక్కడ్నుంచి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆయన తన సంస్థలో పనిచేసే జెమ్మాలజిస్టులను కన్సల్ట్ చేసి నా థియరీ పనికి రావచ్చునే నిర్ణయాని కొచ్చాడు. ఆ మరుక్షణం నా కోసం గాలింపు ప్రారంభమైంది. ఒకనాడు నా వూహల్ని ఫాంటసీగా కొట్టిపారేసిన ఆయన తన కారులో నేనుంటున్న చిన్న గదికి వచ్చాడు. నన్ను తన సంస్థలో చేర్చుకోవడానికి సిద్ధంగా వున్నానన్నాడు. కృత్రిమంగా వజ్రాలను సృష్టించడంలో నాకు ఆలోచనలకు విలువనిచ్చి స్వతంత్రంగా నా పరిశోధనలు నేను చేయడానికి అనుమతిస్తేనే నేను వాళ్ళ సంస్థలో చేరతానన్నాను. నా షరతులన్నింటికీ అంగీకరించి నన్ను ఆయన తనతో పాటు తీసుకెళ్ళాడు. క్యూబిక్‌జిర్కోనియా మీద నా పరిశోధన ఆ విధంగా ప్రారంభమైంది. నా పరిశోధన కొనసాగించడానికి ఆయన నన్ను అమెరికాకు

ఇంతవరకూ సాగిన కథ-37: విశ్వధరవర్మకు తండ్రి అనంతరం మిగిలిన బీడు భూమిలో దొరికిన వజ్ర సంపదను అతని దాయాది అయిన వజ్రపాణి చేజిక్కించుకుంటాడు. వజ్రపాణి హవేలి నుంచి పింకీని శక్తిధర్ అపహరించుకుపోతాడు. శక్తిధర్; విశ్వధరవర్మలకి తానొక సి. ఐ. డి. ఆఫీసరునని తెలియజేస్తుంది పింకీ. వజ్రపాణిని దెబ్బతీసేందుకు ముగ్గురు కలసి పథకం వేస్తారు. శక్తిధర్ తను కూడగట్టిన సైన్యాన్ని పింకీకి చూపిస్తాడు.

పంపించాడు. అక్కడే కొన్ని సంవత్సరాలు రాత్రింబవళ్ళు నిర్విరామంగా కృషి చేశాక క్యూబిక్‌జిర్కోనియా సృష్టి జరిగింది. ఇంటర్నేషనల్ పేటెంట్ రిజిస్టర్ చేస్తూనే మేము వూహించని స్థాయిలో క్యూబిక్‌జిర్కోనియాకు మార్కెట్ వచ్చింది. త్వరలోనే మా సంస్థకు కోట్లాది రూపాయల ఆదాయం రాసాగింది.

"వజ్రపాణిని ఎదిరించడానికి కావలసిన ఐశ్వర్యం ఆ విధంగా సమకూడింది. ఇక్కడే మా స్థావరం ఏర్పాటు చేసుకుని వజ్రపాణి మీద దెబ్బతీసే క్షణం కోసం ఎదురు చూస్తున్నాం. ఇంతలోనే నువ్వు పరిచయమయ్యావు," అని చెప్పడం ముగించాడు శక్తిధర్.

పింకీ అతని చేతిని మృదువుగా నొక్కింది.

"జీవితం తొలి దశలో అనామకులుగా వుండిపోయి చేతుల్లో ఏమీలేకపోయినప్పటికీ కేవలం తమ మేధాశక్తితో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన గొప్పవాళ్ళ కథలు ఎన్నో విన్నాను. ఇప్పుడు నిన్ను చూస్తున్నాను," అంది.

శక్తిధర్ నెమ్మదిగా ఆమెను దగ్గరికి తీసుకుని,

"డబ్బు సాధించడం నేను ఘనకార్యం అనుకోవడం లేదు.వజ్రపాణిని దెబ్బతీయ గలిగినప్పుడు మాత్రమే నేను ఘనకార్యం సాధించగలిగానని భావిస్తాను. నా జన్మకు కారణమైన పని పూర్తి చేయగలిగిన తృప్తి అనుభవిస్తాను," అన్నాడు.

"విశ్వధర వర్మ మీ తాతగారేనని ఎప్పుడు తెలుసుకో గలిగావు?" అడిగింది పింకీ!


"అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత. నేను పెరిగిన విచిత్రమైన పరిస్థితుల్ని బట్టి నా పుట్టుక వెనుక ఏదో కథ వుందని నేను చాలా కాలం క్రితమే గ్రహించాను. అమెరికా నుంచి తిరిగి వస్తూనే ఆ కథ ఏమిటో తెలుసుకోవడానికి జాగ్రత్తగా ప్రయత్నించడం మొదలు పెట్టాను. నెమ్మదిగా ఒక్కో విషయం తెలుసుకో గలిగాను."

పింకీ అతనికి మరికాస్త దగ్గరగా జరిగి అతని మెడచుట్టూ చేతులు వేసి అతని కళ్ళలోకి సూటిగా చూసింది.

"ఏం మీ అమ్మగారిని చూడాలని నీకెప్పుడూ అనిపించలేదా?"

"మొదట్లో చాలా అనిపించేది. కానీ, క్రమంగా నన్ను నేను అదుపులో పెట్టుకున్నాను. నేను సాధించవలసిన కార్యం పూర్తిగా సాధించాక నేనే నీ కొడుకుని అంటూ అమ్మ దగ్గరికి వెళ్తే ఆమెకు కలిగే ఆనందం కోసం వేచి వుండాలని పించింది. అంతేకాక తన జీవితాశయం నా ద్వారా సాధించేవరకూ నేను మా అమ్మను కలుసుకోవడం బాబాకు కూడా ఇష్టం లేదు," అన్నాడు శక్తిధర్.

పింకీ అతని గుండెలో తల దాచుకుంది.



"సాధిస్తావు శక్తిధర్. తప్పకుండా సాధిస్తావు. సగర్వంగా నువ్వు నీ తల్లి ముందుకు వెళ్ళ గలిగే రోజు ఎక్కువ దూరంలో లేదు. నీ కర్తవ్యాన్ని సాధించడంలో నేను నీకు తోడుగా వుంటాను," అంది.

వాళ్ళిద్దరూ ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుంటూ చాలాసేపు అలాగే వుండి పోయారు.

– 29 –

చిన్నోడు అడివిలో ఒంటరిగా వెళ్తున్నాడు.

ఎండుటాకుల మీద వడివడిగా. నడుస్తూ కావాలని బిగ్గరగా చప్పుడు చేస్తున్నాడు.

హఠాత్తుగా వెనుక నుంచి ఏదో చప్పుడు వినిపించింది. ఆ చప్పుడు ఏమై వుంటుందో చిన్నోడికి తెలుసు. అయినా వెనక్కి తిరిగి చూడకుండా ఆ చప్పుడు విననట్టే నటిస్తూ వడివడిగా ముందుకు సాగిపోయాడు.

వెనక నుంచి అమాంతం ఇద్దరు వ్యక్తులు ఎలాంటి హెచ్చరికా లేకుండా ఒక్కసారిగా అతని మీదికి దూకి కదలకుండా బంధించారు.

చిన్నోడు వాళ్ళ చేతుల్లోంచి తప్పించుకోవడానికి ఎలాంటి ప్రయత్నమూ చేయలేదు. కనీసం గింజుకోనైనా లేదు.

ఆ ఇద్దరు వ్యక్తులూ అతన్ని తమగూడెం వైపు లాక్కుపోసాగారు.

చిన్నోడు తన గూడెం మనుషులకు చిక్కిపోయిన సమయంలోనే ఆ అడవికి మరోవైపు చిన్నమ్మ తన గూడెం మనుషులకు చిక్కిపోయింది.

* * * * * * *

వాళ్ళు చిన్నోడ్నీ చిన్నమ్మనూ చెరొక గుంజకూ కట్టేశారు. ఒకసారి తమ చేతుల్లోంచి తప్పించుకు పోయిన వాళ్ళిద్దరూ మరోసారి తప్పించుకోకుండా చేతుల్లో ఈటెలతో వాళ్ళచుట్టూ వలయాకారంలో నిలబడిన మనుషులు వాళ్ళమీద నుంచి ఎంతమాత్రమూ దృష్టి చెదిరిపోనివ్వడం లేదు. మిగిలిన గూడెం ప్రజలు తప్ప తాగి నృత్యం చేస్తున్నారు.

చిన్నోడూ చిన్నమ్మా పూర్వంలాగే నగ్నంగా గుంజలకు కట్టేసి వున్నారు. వాళ్ళ శరీరం నిండా పసుపు కుంకుమలు అలుముకుని భయంకరంగా కనిపిస్తున్నారు. ఇప్పుడు వాళ్ళిద్దరి కళ్ళలోనూ పూర్వంలాగా దైన్యం గూడుకట్టుకో లేదు. ఇద్దరూ ఒకరి నొకరు చూసుకుని సంతోషంగా నవ్వుకుంటున్నారు. ఇక తమ కలయిక ఎంతో దూరం లేదన్న భావం వాళ్ళ మొహాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

వాళ్ళ చుట్టూ నృత్యం చేస్తున్న వాళ్ళందరూ నృత్యం చెయ్యడం ఆపేసి చిన్నోడ్నీ చిన్నమ్మనీ కట్లు విప్పేసి వధ్యశిల దగ్గరికి లాక్కొచ్చారు. పోలేరమ్మా మాంకాళమ్మా విగ్రహాలు వాళ్ళకేసి భయం గొలుపుతూ మహోగ్రంగా చూస్తున్నాయి.

వధ్యశిల మీదికి తల వంచే ముందు చిన్నోడూ చిన్నమ్మా ఒకరి నొకరు చూసుకున్నారు. ఇద్దరి

వజ్రసంకల్పం

పెదవుల మీదా చిరునవ్వు వెల్లి విరిసింది నిర్భయంగా వధ్యశిల మిదికి తలలు వంచారు. తలారుల చేతుల్లోని కత్తులు ఒకేసారి పైకి లేచాయి.

ఒక్కక్షణం ఆలస్యం జరిగివుంటే ఆ ఇద్దరి తలలూ ఒకేసారి తెగిపోయి వుండేవి. కానీ, అలా జరగలేదు.

"ఆగండి!" అకస్మాత్తుగా ఆ ప్రదేశం దద్దరిల్లి పోయేలా గంభీరంగా వినిపించిందొక స్వరం.

తలారు లిద్దరూ ఒక్కసారిగా ఆగిపోయి ఆ స్వరం ఎటునుంచి వచ్చిందోనని దిక్కులు చూడ్డం ప్రారంభించారు. **వాళ్ళతో పాటే రెండు గూడేల ప్రజలూ తలలు పైకెత్తి ఆశ్చర్యంగా తమచుట్టూ** చూడడం ప్రారంభించారు. కానీ, ఆ స్వరం ఏ వైపు నుంచి వినిపించిందో వాళ్ళెవరికీ అర్థం కాలేదు.

"ఎవర్నువ్వు? బయటికి రా," రెండు గూడేల నాయకులూ ఒకేసారి అరిచారు.

ఆ మరుక్షణం మెరుపు మెరిసినట్లైంది.

ఆకాశంలోంచి ఉల్కలా వాళ్ళ మధ్య దూకాడు శక్తిధర్.

తప్ప తాగిన వాళ్ళ కైపు దిగిపోయినట్లైంది. "పులిరాజా.... పులిరాజా....," అనే రణగొణధ్వనులు అక్కడ మార్మోగాయి. ఆటవికు లందరూ ఒకేసారి నేలమీదపడి అతనికి సాష్టాంగ నమస్కారం చేశారు.

"ఆగండి," రెండు గూడేల పూజారులు ముందుకొచ్చారు. "వీడికి మొక్కకండి. వీడు దేవుడు కాడు. పిశాచం. బ్రహ్మరాక్షసుడు. లేకపోతే అంత పెద్ద పులిని ఒక్క దెబ్బతో ఎట్లా చంపగలుగుతాడు," అన్నాడొక పూజారి.

రెండు గూడేల నాయకులూ ఒకేసారి ముందుకొచ్చి వినయంగా అతనికి నమస్కరించారు.

"అయ్యా! నువెవ్వరివో మాకు తెల్వదు. దేవునివో, పిశాచానివో తెల్వదు. మాకు తెల్సిందొక్కటే– మా పేణాలకు శనిలా దాపురించిన పెద్దపులిని ఒక్క దెబ్బతో సంపేసినావు. అందుకే నువ్వోరివైనా మాకు దేవునివి. కానీ, ఈ సిన్నోడూ సిన్నమ్మా మాకూ మా గూడేలకు అపకారం సేసినారు. లెక్క పెకారం ఈళ్ళిద్దర్నీ అమ్మోరికి బలియ్యాలి. మాకు అడ్డు రామోక సామీ!" అన్నాడొకగూడెం నాయకుడు.

శక్తిధర్ వాళ్ళిద్దరి కేసి గంభీరంగా చూశాడు.

"ఈ అమాయకులిద్దరూ మీకు చేసిన అపకారం ఏమిటి?" అతని గొంతు ఖంగుమంది.

"వానిదో గూడెం దీనిదో గూడెం. ఆళ్ళిద్దరూ మనువాడాలనుకోటమే ఆళ్ళు సేసిన అపకారం," అన్నాడు రెండో గూడెం నాయకుడు.

"వయసులో వున్న ఇద్దరు యువతీ యువకులు మనువాడా లనుకోవడం తప్పెలా అవుతుంది?"

"మేం పెట్టుకున్న ఆన పెకారం మా రెండు గూడేల్లో వోరూ వొకర్తో వొకరుమనువాడుకోటానికి ఈల్లేదు. అట్టా మనువాడాలనుకోటం తప్పే అయితాది సామీ!"

"సరే! మీ నియమం ప్రకారం వీళ్ళిద్దరూ మనువాడాలని అనుకోవడం ఘోరమైన తప్పే అనుకుందాం. వీళ్ళిద్దరికీ బదులుగా నేను అమ్మవారికి బలి కావడానికి సిద్ధంగా వున్నాను. నన్ను అమ్మవారికి బలి ఇవ్వండి. ఈ ఇద్దరు అమాయకుల్నీ స్వేచ్ఛగా విడిచి పెట్టండి."

అతనన్న ఆ మాటతో వాళ్ళందరూ ఒకేసారి నిశ్చేష్టు లయ్యారు.



మాయ బంగారం వస్తోంది జాగ్రత్త!

సాధారణంగా పెళ్ళిళ్ళల్లో వధూవరులు ఒకరినొకరు ఉంగరాలు మార్చుకోవటం మనం చూస్తూనే వుంటాం. ఉంగరాల వల్ల చర్మ క్యాన్సర్ వచ్చే ప్రమాదముంటుందంటున్నారు డాక్టర్లు. కారణం అవి రేడియో ధార్మిక శక్తి కలిగి వుండటమేనట.

కెనడాలో ఒకామె వ్యాధిగ్రస్తురాలయి డాక్టరు దగ్గరికి వెళ్తే ఆయన పరీక్షించి చర్మ క్యాన్సర్‌కు గురయ్యారని, అది మీవేలుకున్న బంగారపు ఉంగరం వల్లే వచ్చిందని చెప్పడంతో భార్యాభర్తలిద్దరూ ఆశ్చర్యపోయారట. ఏమయితేనేం మొత్తం మీద ఆ డాక్టరు ఆమె రోగం నయం చేశాడట. ఇలాంటి కేసులు న్యూయార్క్, పశ్చిమజర్మనీల్లో కోకొల్లలు. ఈ రేడియో ధార్మిక శక్తి గల బంగారం మనదేశానికి కూడా దిగుమతి అవుతోందట. అయితే మరి మనం జాగ్రత్తపడాల్సిందే!

"అంత మాటన కు సామీ! పెద్దపులి పీడ విరగడ సేసి మా పేణాలు కాపాడిన దేవునివి. నిన్ను బలిచ్చుకోలేం," అన్నాడొ కగూడెం పెద్ద.

శక్తిధర్ ఒకసారి అక్కడున్న వాళ్ళందర్నీ పరకాయించి చూశాడు.

"మీరందరూ వూహిస్తున్నట్టు నేను దేవుణ్ని కాను. పిశాచాన్నీ కాను. మనిషిని. మామూలు మనిషిని. మీలాంటి మనిషిని. అమ్మవారికి బలికావడానికి సిద్ధంగా వున్నాను. వీళ్ళిద్దర్నీ విడిచి పెట్టండి," అన్నాడు.

"ఈల్లేదు సామీ! నువ్వోరివైనా మాకు దేవునివే!"

"సరే! నన్ను అమ్మవారికి బలివ్వడం మీకు ఇష్టం లేకపోతే ఈ విషయం చెప్పండి. మీ రెండు గూడేలకూ మధ్య శతృత్వం రాజుకోవడానికి కారణ మేమిటి?" సూటిగా అడిగాడు శక్తిధర్.

నాయకులిద్దరూ మాట్లాడ లేదు.

"మీరు పూజించే ఇద్దరు దేవతలూ ఒక్కరు కారని మీ మధ్య మతభేదం వచ్చింది, అంతేనా? ఒక్కసారి నా మాట కూడా వినండి. ఈ లోకాన్ని నడిపిస్తున్న శక్తి ఒక్కటే. రెండు రూపాల్లో మీరు పూజిస్తున్నప్పటికీ ఈ శక్తి స్వరూపిణు లిద్దరూ ఒక్కటే!"

శక్తిధర్ ఆ మాట చెబుతూనే పూజారు లిద్దరూ అదిరిపడ్డారు.

"ఇతను చెప్పేది నమ్మకండి. ఈ ఇద్దరు దేవతలూ ఒక్కరు కారు," అన్నారింకా ముందుకొస్తూ. అంతలోనే శక్తిధర్ తమ వైపు తీవ్రంగా చూడ్డంతో భయంతో ఆగిపోయారు.

"మీరు మరొక్క అడుగు ముందుకేశారంటే ఈ రెండు చేతుల్తో మీ ఇద్దర్నీ విరిచి ముక్కలు చేస్తాను- జాగ్రత్త!" హెచ్చరించాడు శక్తిధర్. వాళ్ళిద్దరూ చటుక్కున వెనకంజ వేశారు. శక్తిధర్ గూడెం నాయకు లిద్దరి వైపూ తిరిగాడు.

"వీళ్ళిద్దరూ ఒక స్వార్థపరుడికి తొత్తులు. మీ రెండు గూడేల్నీ శాశ్వతంగా విడదీయడానికి ఒక వ్యక్తి పన్నిన కుట్రలో భాగస్వాములు. తరతరాలుగా

వజ్రసంకల్పం

మీ రెండు గూడేల ప్రజలూ కలిసి ఈ శక్తి స్వరూపిణులు ఇద్దర్నీ సమానంగా పూజించుకునే వారు. ఈ రోజు వీళ్ళిద్దరి మూలంగా అన్నదమ్ముల్లా మెలగవలసిన మీరు రెండు ముక్కలుగా విడిపోయారు. ఈ ఇద్దరు దేవతలూ ఒక్కటేనని నేను నిరూపిస్తే మీరు మీలోని భేదాలు మర్చిపోయి ఈ చిన్నోడికీ చిన్నమ్మకూ మనువు చేస్తారా?" అతని కంఠం ఖంగుమంది.

పూజారు లిద్దరూ మళ్ళీ ముందుకు రాబోయి అతను మళ్ళీ తమకేసి చూడ్డంతో చటుక్కు నాగిపోయారు.

"పులిరాజా! ఈ ఇద్దరు దేవతలూ ఒక్కటేనని నువ్వు నిరూపిస్తే ఈ ఇద్దరికీ మనువు సేయడమేంటి, నిన్ను మా కులదేవతగా కొలుస్తాం. కానీ, నువ్వు నిరూపించలేకపోతే?" తీవ్రంగా అడిగాడు ఒక గూడెం పెద్ద.

"నిరూపించలేకపోతే ఏ శిక్ష వేస్తారో మీ ఇష్టం," అన్నాడు శక్తిధర్.

"సరే! ఈ ఇద్దరు దేవతలూ ఒక్కటికారని నువ్వు నిరూపించ లేకపోతే చిన్నోడినీ చిన్నమ్మనీ నీ కళ్ళెదుటే బలిచేస్తాం. ఆనక నువ్వు అడివి వదిలిపెట్టి తిరిగి చూడకుండా ఎల్లిపోవాల. ఇట్టమేనా?"

శక్తిధర్ తలూపేడు.

"మీ షరతులకు నేను అంగీకరిస్తున్నాను. మీరందరూ దూరంగా జరగండి," ఆదేశించాడు.

రెండు గూడేల ప్రజలూ వెంటనే దూరంగా జరిగి పోయారు.

శక్తిధర్ ఇద్దరు దేవతలకూ చేతులు జోడించి అందరూ వినేలా గట్టిగా ప్రార్థించాడు–

"ఓ దేవతలారా! ఈ లోకాన్ని నడుపుతున్న శక్తి ఒక్కటే. మీ రిద్దరూ ఆ శక్తి ప్రతిరూపాలు. ఇది పరీక్షా సమయం. మీ ఇద్దరు శక్తులూ ఒక్కరే అయితే, ఆ విషయం మీరే నిరూపించండి. తరతరాలుగా మిమ్మల్నే కొలుస్తున్న ఈ రెండు గూడేల ప్రజలూ మత వైషమ్యాలతో ఒకరి నొకరు చంపుకోకుండా మీరే కాపాడండి."

శక్తిధర్ ఎప్పుడైతే ఆ మాట పూర్తి చేశాడో అదే క్షణంలో ఇద్దరు దేవతల వెనక ఒక్కసారిగా బ్రహ్మాండమైన తేజస్సు ప్రజ్వరిల్లింది. రెండు గూడేల ప్రజలూ ఒక్కసారిగా నిశ్చేష్టులై పోయారు. పూజారు లిద్దరూ కళ్ళప్పగించి నమ్మశక్యం కానట్టుగా చూశారు. వాళ్ళందరూ అలా చూస్తుండగా ఆ ఇద్దరు దేవతల వెనకా ప్రజ్వరిల్లిన తేజస్సు ఒకేసారి గాల్లోకి లేచింది. మహాశ్చర్యకరంగా అది వాళ్ళందరి మధ్యకూ వచ్చి ఒకటిగా కలిసిపోయి అంతర్ధానమై పోయింది.

ఆ మరుక్షణం ఆ ఇద్దరు దేవతల మెడల్లోనూ వున్న మాలలు రెండూ ఒకేసారి పైకిలేచి గాల్లో ప్రయాణిస్తూ వచ్చి చిన్నోడూ చిన్నమ్మల మెడలో ఒకేసారి పడ్డాయి.

అంతే!

కనీవినీ ఎరుగని ఆ మహాద్భుతానికి రెండు గూడేల ప్రజలూ ఒకేసారి సాష్టాంగపడి పోయారు.

"మాంకాళమ్మకూ జై...., పోలేరమ్మకూ జై....!" రెండు గూడేల ప్రజలూ కలిసి ఏకకంఠంతో నినాదాలు చేయడం ప్రారంభించారు.

శక్తిధర్ ఆనందానికి అంతులేదు.

చిన్నోడూ చిన్నమ్మా కన్నీళ్ల పర్యంతమైపోతూ అతనికి నమస్కరించారు.

ఇంతలో రెండు గూడేల నాయకులూ పైకిలేచి శక్తిధర్ దగ్గరికి పరిగెత్తుకుంటూ వచ్చారు.

"సామీ! నువ్వు నిజంగా దేవునివి. లేకపోతే నువ్వు ఒక్క మాట సెప్పంగానే మా కులదేవతలు మహిమ సెయ్యడ మేంటీ? ఇయ్యేల నుంచీ నువ్వు మా రెండు గూడేలకూ దేవునివి," అన్నారు.

శక్తిధర్ ఆ ఇద్దరి భుజాల మీదా చేతులు వేశాడు.

"నేను మామూలు మనిషిని. మీరు నన్ను దేవుణ్ని చేసి పొగడనవసరం లేదు. ఈ రోజు నుంచీ మీ రెండు గూడేల ప్రజలూ కలిసి వుంటామని వాగ్దానం చేయండి చాలు," అన్నాడు.

నాయకు లిద్దరూ చేతులు కలుపుకున్నారు.

"పులిరాజా! నీ మీద ఆన. ఇయ్యేల నుంచీ మా రెండు గూడేల జనం ఒక్కటిగా కలిసి బతుకుతాం," అన్నారు.


శక్తిధర్ తృప్తిగా నవ్వాడు.

"అన్నట్టు చెప్పడం మరిచాను. నా పేరు పులిరాజు కాదు. శక్తిధరవర్మ. మీరు నన్ను శక్తిధర్ అని పిలవొచ్చు," అన్నాడు.

"దొరా! నీ పేరేదైనా మేము నిన్ను పులిరాజనే పిలుస్తాం. అలా పిలవడమే మా కిష్టం," అన్నారు గూడెం నాయకులు.

శక్తిధర్ మరోసారి నవ్వాడు.

"సరే, మీ ఇష్టాన్ని నేనెందుకు కాదనాలి? ఇక చిన్నోడికీ చిన్నమ్మకూ మనువు జరగాలి," అన్నాడు.



"ఆళ్ళిద్దరికీ మేము మనువు సేసేదేంటి దొరా! ఆళ్ళిద్దరికీ పోలేరమ్మ తల్లీ మాంకాళమ్మ తల్లే మనువు సేశారు," అంటూ రెండు గూడేల నాయకులూ చిన్నోడ్నీ చిన్నమ్మనూ దగ్గరికి తీసుకున్నారు.

శక్తిధర్ తేలిగ్గానిట్టూర్చాడు.

ఇంతటితో నా పని తీరిపోలేదు. మి రెండు గూడేల్నీ ఏకం చెయ్యగలిగాను. మరొక్క పని మిగిలి పోయింది", అన్నాడు.

"అనతియ్యి దొరా! నీ కోసం పేణాలైనా ఇస్తాం", అన్నాడో గూడెం నాయకుడు.

"నా కోసం ప్రాణాలివ్వాల్సిన పని లేదు. నా మాట వింటే చాలు. మి అందరికీ నా మాటమీద నమ్మకమేనా?"

"ఎంత మాట దొరా! నీ మాట మీద నిప్పుల్లో దూకమన్నా దూకుతాం."

"అయితే వినండి. మీ రెండు గూడేల ప్రజల్నీ విడదీసిం దెవరు? ఈ ఇద్దరు దేవతలూ ఒకే శక్తి కాదని ప్రచారం చేసి మీ మధ్య శత్రుత్వం రగిలించిం దెవరు? చెప్పండి. ఆ వ్యక్తి పేరు చెబితే మీరేం చేస్తారు?"

"అమ్మోరికి బలిస్తాం!"

"అవసరం లేదు. అతడి విషయం నా కొదిలేయండి. మీరు అతడి ఉడుంపట్టులోంచి బయట పడండి. అంతే చాలు."

"ఇంతకీ. ఆ డెవడో చెప్పుదొరా!"

"వజ్రపాణి!"

ఆ పేరు వింటూనే గూడెం నాయకు లిద్దరూ నిశ్చేష్టులయ్యారు.

"ఏం, ఆశ్చర్యంగా వుందా? వజ్రపాణి ఇన్నాళ్ళూ మిమ్మల్ని మోసం చేస్తూ వచ్చాడు. పూజారు లిద్దర్నీ తన చెప్పుచేతల్లో పెట్టుకుని మి కులదేవత లిద్దరూ ఒక్కటి కాదని ప్రచారం చేసి మి మధ్య ద్వేషం పుట్టించాడు. మీలో మీరు పోట్లాడుకుంటూ బలహీనులైతే మిమ్మల్ని పావులుగా ఉపయోగించి తను కోట్లు గడించాడు. అంతేకాదు, మీ వాళ్ళందర్నీ పొట్టను బెట్టుకున్నది పెద్ద పులి మాత్రమే కాదు. పెద్దపులి మీలో ఒకరిద్దర్ని మాత్రమే చంపితే మానవ రక్తం రుచిమరిగిన మరో పెద్దపులి వజ్రపాణి మిగతా వాళ్ళందర్నీ చంపి పెద్దపులి చంపిందని మిమ్మల్నందర్నీ నమ్మించాడు. కొందర్ని వజ్రాల గనుల్లో వున్న దిగుడు బావిలో సజీవంగా పడేశాడు. ఎక్కువ మంది హత్యల్ని పెద్దపులి మీదికి నెట్టేసి మీరు తనకు ఎదురు తిరక్కుండా చేసుకున్నాడు. రుజువు కావాలనుకుంటే ఒక్కసారి మీరే ఆలోచించండి. మీరు పెద్దపులి చంపిందనుకుంటున్న మల్లినీ ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. పెద్దపులి చచ్చిం దెప్పుడు? మల్లి శవం మీకు దొరికిం దెప్పుడు? పెద్దపులి చచ్చిపోయాకే మల్లి శవం మీకు దొరికితే మల్లిని పెద్దపులి ఎప్పుడు చంపింది?"

ఒక్కసారిగా అక్కడ నిశ్శబ్దం వ్యాపించింది.

శక్తిధర్ కంఠం మళ్ళీ ఖంగుమంది–

"దీనికి సమాధానం ఒక్కటే– మల్లిని పెద్దపులి చంపలేదు. మల్లిని వజ్రపాణి చంపించాడు. తన హవేలీలో మల్లిని చెరిచి తన దగ్గరున్న సూర్యనేత్రం అనే వజ్రానికి మల్లిని బలిచ్చాడు."

శక్తిధర్ ఆ మాట పూర్తి చేసిన మరుక్షణం నాయకులిద్దరి కళ్ళూ క్రోధంతో రగిలిపో నారంభించాయి.

"దొరా! నువ్వు చెప్పింది సత్తెం. వజ్రపాణి ఇన్నేళ్ళూ మా కళ్ళు గప్పాడు. ఆడికి బుద్ధి సెపుతాం. ఏం చెయ్యాలో నువ్వే చెప్పు."

"ఏమీ చెయ్యవలసిన అవసరం లేదు. వజ్రాల గనులు మీరు స్వాధీనం చేసుకోండి. గనుల్లో పని చేస్తున్న మి వాళ్ళందర్ని వజ్రపాణికి ఎదురు తిరగమని చెప్పండి. కావాలంటే నా మనుషులు కూడా మీకు తోడుంటారు. వజ్రాల గనులు మీరు స్వాధీనం చేసుకుంటే వజ్రపాణి నడుం విరిగినట్టే. ఆ తర్వాతి సంగతి నేను చూసుకుంటాను."

"నువ్వు చెప్పింది బానే వుంది. కానీ, మేమంతా లోయదాటి గనుల్లో కెళ్ళడం ఎట్లా? అక్కడున్న మా వాళ్ళందరికీ ఎచ్చరిక సెయ్యడమెట్లా?"

"మీరా విషయం గురించి బెంగ పెట్టుకోవద్దు. ఆ సంగతి నేను చూసుకుంటాను," అన్నాడు శక్తిధర్.

"అయితే ఇంకాలీసెం దేనికి దొరా? పద పోదాం! జై పోలేరమ్మా....! జై మాంకాళమ్మా....!" అన్నారు గూడెం నాయకులు.

శక్తిధర్ కళ్ళు పూజారుల కోసం చూశాయి.

అయితే పూజారు లిద్దరూ అక్కడ లేరు.

వాళ్ళు ఎప్పుడో తప్పించుకుని చల్లగా జారుకున్నారు.

* * * * * * * * *

"శభాష్ తల్లీ, శభాష్! ఈ విజయం శక్తిది కాదు. ఈ విజయం నాది కాదు. ఈ విజయం నీది," అన్నాడు విశ్వధరవర్మ.

"అంతమాటనకండి. ఇందులో నేను చేసిందేమీ లేదు. శక్తిధర్ లేకపోయివుంటే నేను చేసి చూపించిన మహిమ ఎందుకూ పనికిరాకుండా పోయేది," అంది పింకీ.

"ఇంతకీ ఆ మహిమ ఎలా చేయగలిగావు?" అడిగాడు విశ్వధరవర్మ.

"భాస్వరం గాల్లో మండుతుంది. జాగ్రత్తగా మేనేజ్ చెయ్యగలిగితే మంట గాల్లో తేలిపోయినట్టు చూపించ వచ్చు. గూడెం ప్రజలు అమ్మవారి తేజస్సు అని భ్రమపడింది అది చూసే!" అంది పింకీ.

"అర్థమైంది, కానీ, మాలలు లేచి వెళ్ళడం ఎలా సాధించగలిగావో అర్థం కావడం లేదు."

"అది కూడా పెద్ద విశేషం కాదు. సినిమాల్లో చూపించే చిన్నట్రిక్. ఆ మాలలకు కట్టివున్న గుర్రం వెంట్రుకల్ని చీకట్లో ఎవరూ చూసే అవకాశం లేదు. గూడెం ప్రజలు తాగి వుండడం కూడా అది బయట పడకుండా చేసింది. ఈ రెండు ట్రిక్స్ నేను స్కూల్లో చదువుకున్న రోజుల్లో మా ఫ్రెండ్స్ ముందు చేసి చూపించి నవ్వించేదాన్ని."

"భేష్! ఏమైనా, నువ్వు సాధించిన కార్యం సామాన్య మైంది కాదు. నీ సాహసాన్ని అభినందిస్తున్నాను." అన్నాడు విశ్వధరవర్మ.

"లేదు. సాహసం చేసింది నేనుగాదు– శక్తిధర్. నా ట్రిక్ ఏమాత్రం బయటపడి పోయివున్నా గూడెం ప్రజలు శక్తిధర్ని వూరికే వదిలి వుండేవారు కారు," అంది పింకీ.

"నిన్ను నువ్వు తక్కువగా అంచనా వేసుకోవద్దు తల్లీ! నీ సహాయం లేనిదే శక్తి ఈ ఘనకార్యం సాధించగలిగి వుండేవాడు కాదు. వజ్రపాణి పతనానికి ముఖ్య కారణం నేనూకాను, శక్తీ కాదు. వజ్రపాణి పతనానికి ముఖ్య కారణం నువ్వే అవుతావు," అన్నాడాయన.

"కానీ...., కానీ...., నేను చేసింది తప్పేమోనన్న

సినిమాఛాన్సుల్లేని జొనేజా




బునియాద్, మహాభారత్ సీరియల్స్ ద్వారా పేరు తెచ్చుకున్న కిరణ్ జొనేజాకు సినిమా అవకాశాలు అంతగా రావటం లేదట. దానికి కారణం అనిల్‌శర్మ, రమేష్‌సిప్పీలతో ఆమెకున్న 'వ్యవహారాలే!' 'ఆ' సంబంధాలు తెలిసిన మిగిలినవారు అంటే సిప్పీ, శర్మలంటే పడనివాళ్ళు ఈమెను బుక్ చేసుకోవటం లేదేమో! మరి ఎవరూ బుక్ చేసుకోకపోతే వెండితెర భవిష్యత్తు అంత ఆశాజనకంగా వుండదేమో!

వజ్రసంకల్పం

భావం నన్ను పీడిస్తోంది. అన్నెం పున్నెం ఎరుగని అమాయకులైన ఆటవిక ప్రజల్ని మహిమ పేరుతో మోసం చేశాననిపిస్తోంది." దీనంగా అంది పింకీ.

విశ్వధరవర్మ ఆమె తల మీద చెయ్యి వేశాడు.

"పిచ్చి తల్లీ? నువ్వు చేసింది మోసమనిపించుకోదు. వాళ్ళని మోసం చేసినవాడు వజ్రపాణి. నువ్వు చేసిన పని గూడెం ప్రజల కళ్ళు తెరిపించడం మాత్రమే. మత వైషమ్యాలతో ఒకరినొకరు చంపుకోవడానికి సిద్ధపడిన వాళ్ళని కాపాడగలగడం మోసం అనిపించుకోదు. ఆ అపరాధ భావం నీ మనసులోంచి తీసేయి తల్లీ! ఇక వెళ్ళు. వజ్రపాణి నీకోసం అడివంతా వేటకుక్కలా గాలిస్తున్నాడు. నాటకం చివరి రంగంలో ప్రవేశించింది. అతన్ని కలుసుకుని ఈ నాటకానికి చివర నువ్వే తెరపడేలా చెయ్యి అన్నాడు విశ్వధరవర్మ.



30

ఆటవికులందరూ లోయ అంచున నిలబడి విస్మయంగా లోయలోకి చూస్తున్నారు.

శక్తిధర్ లోయలోకి పాదరసంలా జారిపోతున్నాడు. సామాన్యు లెవరికీ సాధ్యం కాని సాహసం అది. కాలికింద చిన్న గులకరాయి జారిపోతేచాలు మనిషి ఎముకలు కూడా మిగలవు. అలాంటిది శక్తిధర్ అత్యంత నైపుణ్యంతో లోయలోకి దిగుతున్నాడు. అతను ఒక్కొక్క అంగుళమూ లోయలోకి జారిపోతున్న కొద్దీ గూడెం నాయకులిద్దరూ ఊపిరి బిగబడుతున్నారు.

చూస్తుండగానే శక్తిధర్ లోయలోకి దిగిపోయాడు. చూస్తున్న వాళ్ళందరూ తేలిగ్గా వూపిరి పీల్చుకున్నారు. అయితే అంతటితో అతని ప్రయత్నం పూర్తికాలేదు. అతనింకా ఆవలివైపు లోయలోంచి పైకిరావలసి వుంది.

శక్తిధర్ చెంగుచెంగున లేడిపిల్లలా పరిగెడుతూ లోయలో ఆవలి వైపుకు చేరుకున్నాడు. అతను ఆవైపు నుంచి పైకి ఎగబాకడం ప్రారంభించగానే చూస్తున్న వాళ్ళందరూ మళ్ళీ వూపిరి బిగబట్టారు.

శక్తిధర్ పళ్ళబిగువున పైకి ఎగబాకుతున్నాడు.

క్షణాలు గడిచి పోతున్నాయి.

శక్తిధర్ క్రమంగా పైకి ఎగబాకి అవతలి అంచుకు చేరుకోవడం కనిపించింది. గూడెం ప్రజలందరి మొహాల్లోనూ ఆనందం వెల్లివిరిసింది. నాయకులిద్దరూ సంతోషంగా చూశారు. ఒకరి చెయ్యి ఒకరు పట్టుకునిలబడ్డ చిన్నోడూ, చిన్నమ్మా అతనికి అభినందనలు తెలుపుతూ గాల్లో చేతులూపారు.

శక్తిధర్ వడివడిగా పరిగెడుతూ వంతెనను కంట్రోల్ చేసే టవర్ దగ్గరికి చేరుకున్నాడు. టవర్లోపల వున్న గార్డ్ శక్తిధర్ని మొదట చూసుకోలేదు. చూసేటప్పటికే పూర్తిగా ఆలస్యమైపోయింది.

ఒకే ఒక్క పంచ్! శక్తిధర్ పిడికిలి బిగించి అతని మొహం మీద కొట్టాడు. గట్టిగా కొట్టలేదు. గట్టిగా కొట్టివుంటే ఆ పిడికిలి దెబ్బకు అతని తల పగిలిపోయివుండేది. ఆ చిన్న దెబ్బకే గార్డ్ కళ్ళముందు నక్షత్రాలు మెరిశాయి. నిశ్శబ్దంగా నేలమీదికి జారిపోయాడు. అతన్ని దెబ్బ తీస్తూనే శక్తిధర్ వంతెనని కంట్రోల్ చేసే వీల్ దగ్గరికి పరిగెత్తాడు.

వంతెన నెమ్మదిగా కదుల్తుండడం చూసి గూడెం ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. వంతెన క్రమంగా తన స్థానంలో కొచ్చి నిలబడుతూనే వాళ్ళు ముందుకు పరిగెత్తి వంతెన మీదగా ఒక్కొక్కరే అవతలికి చేరుకోసాగారు. వాళ్ళతో పాటు సాయుధులైన శక్తిధర్ అనుచరులు కూడా వజ్రాల గనుల్లో ప్రవేశించారు.

అయితే గనుల్లోపల తుపాకీ పేల్చవలసిన అవసరమే లేకపోయింది. గనుల్లో పని చేస్తున్న కూలీలందరూ తమ నాయకుల ఆజ్ఞతో ఒకేసారి ఎదురు తిరగడంతో గనుల్లో పరిస్థితి పూర్తిగా తారుమారైపోయింది.

క్షణాల మీద వజ్రాల గనులు శక్తిధర్ హస్తగతమై పోయాయి. వజ్రపాణి ఏర్పాటు చేసిన గార్డ్సు తుపాకీలు పారేసి లొంగిపోయారు.

వజ్రాల గనులు స్వాధీనం చేసుకుంటూనే శక్తిధర్ అక్కడ్నుంచి పరిగెత్తాడు.

31

"లాభంలేదు. యువరాణి మళ్ళీ మనకు కనిపిస్తుందన్న నమ్మకం నాకు కలగడం లేదు," నిరుత్సాహంగా అన్నాడు ప్రభు

వజ్రపాణి అతనికేసి తీవ్రంగా చూశాడు.

"మిస్టర్ ప్రభూ! నగ్నదేవత చెప్పిన మాటను మీరు తక్కువగా అంచనా వేస్తున్నారు. యువరాణి తప్పకుండా మనకు ఈ ప్రాంతాల్లోనే కనిపిస్తుంది. కనిపించి తీరాలి," అన్నాడు.

ప్రభు మాట్లాడలేదు. మౌనంగా భుజానికి వేలాడుతున్న వాటర్ బాటిల్తీసి గొంతు తడుపుకున్నాడు.

డేవిడ్ ఓ బండరాయి మీద కూలబడ్డాడు.

"జూడా!"

"యస్ డేవిడ్?" అన్నాడు జూడా.

"నేనింక ఒక్కంగుళం కూడా ముందుకు కదల్లేను. నా కాళ్ళు చచ్చుబడిపోయాయి," అన్నాడు జూడా.

"సరే నువ్విక్కడేవుండు. ఏ కొండ ఎలుగు బంటో వచ్చి నిన్ను అమాంతం ఎత్తుకెళ్తుంది," అన్నాడు జూడా.

డేవిడ్ ఎగిరి గంతేసి లేచినిలబడ్డాడు.

"కొండ ఎలుగుబంటా! అదంటే నాకు చాలా భయం జూడా! నేనూ మీ వెంట వస్తాను," అన్నాడు వణికిపోతూ.

"హుష్! ఎవ్వరూ మాట్లాడకండి. ఎవరో వస్తున్నారు," కసిరాడు వజ్రపాణి.

అందరూ ఒక్కసారిగా మౌనం వహించి వూపిరి బిగబట్టారు. వజ్రపాణి చెప్పింది నిజమే. కొండరాళ్ళ మధ్యన ఎవరో పరిగెత్తుకుంటూ వస్తున్న చప్పుడు స్పష్టంగా వినిపిస్తోంది.

ప్రభు మొహం అకస్మాత్తుగా మారిపోయింది.

"యువరాణి!" అన్నాడు సంతోషంగా.

వజ్రపాణి మొహం కూడా ఒక్కసారిగా వెలిగిపోయింది.

చూస్తుండగానే పింకీ పరిగెత్తుకుంటూ వచ్చి వాళ్ళముందు కుప్పకూలి పోయింది. ప్రభు ఆత్రంగా ముందుకు వంగి ఆమె భుజాలు పట్టుకుని, "యువరాణీ, యువరాణీ," అంటూ నాలుగైదు సార్లు కుదిపాడు.

పింకీ కళ్ళు తెరవలేదు.

ప్రభు చకచకా వాటర్ బాటిల్ తెరిచి ఆమె మొహం మీద నీళ్ళు చిలకరించాడు. పింకీ కళ్ళు రెపరెపలాడిస్తూ నెమ్మదిగా లేచికూర్చుంది.

"నే నెక్కడున్నాను?" అంది అయోమయంగా తన చుట్టూ చూస్తూ.

వజ్రపాణి చప్పున ఆమె పక్కన కూర్చుని చెయ్యిపట్టుకున్నాడు.

"వుండవలసిన చోటే వున్నారు. భయపడకండి యువరాణీ! నేను వజ్రపాణిని. ఇటుచూడండి– ఇతను మీ పి. ఏ. – ప్రభు!"

పింకీ మరోసారి కళ్ళు రెపరెపలాడించింది.

"మరి....., మరి.... అతనెక్కడ?"

"అతనెవరు యువరాణీ?"

"పులి.... పులి...."

"పులిరాజా?"

పింకీ కెవ్వున కేకేసింది.

"అవును అతనే – పులిరాజు! నన్నో చోటికి ఎత్తుకెళ్ళి కదలకుండా కట్టిపడేశాడు. మన ఎగ్రిమెంటు గురించిన వివరాలు చెప్పమని బలవంతం చేశాడు," అంది.

వజ్రపాణి ఆశ్చర్యానికి అంతులేదు.

"మన ఎగ్రిమెంటుకు సంబంధించిన వివరాలా? జూడా....!"

"యస్ బాస్!"

"మన ఎగ్రిమెంటుకు సంబంధించిన వివరాల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించాడంటే ఈ పులిరాజు ఎవరైనా సి. బి. ఐ. ఆఫీసర్ అయివుంటాడా?"

జూడా ఒక్కక్షణం ఆలోచించి, "యువార్ రైట్ బాస్! పులిరాజు సి. బి. ఐ. ఆఫీసరే! అందులో ఎలాంటి సందేహం లేదు," అన్నాడు.

వజ్రపాణి మొహం కఠినంగా మారింది.

"ఊఁ! అంటే పులిరాజు రూపంలో అడివిలో తిరుగుతూ మన రహస్యాల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నా డన్నమాట," అంటూ అతను మళ్ళీ పింకీకేసి తిరిగాడు.

"మీకేం ప్రమాదం జరగలేదుగా యువరాణీ! ఆ పులిరాజు బారినుంచి ఎలా తప్పించుకో గలిగారు?" అడిగాడు.

"అతను నన్ను ప్రశ్నించినంతసేపు ప్రశ్నించి నేనేమీ చెప్పకపోయే సరికి విసుగెత్తి మళ్ళీ వస్తానంటూ నన్నక్కడే ఒంటరిగా వదిలేసి ఎటో వెళ్ళిపోయాడు. అదృష్టవశాత్తు అతని కత్తి అక్కడే మర్చిపోయాడు. ఎలాగో దాన్నందుకుని దాని సాయంతో కట్లు తెంచేసుకుని ఇలా పారిపోయి వస్తున్నాను. ఇంతలో మీరు ఎదురయ్యారు," అంది పింకీ.

"సరే, ఆ పులిరాజు సంగతి తర్వాత చూద్దాం. ముందు హవేలీకి పదండి," అన్నాడు వజ్రపాణి ప్రభుకేసి చూస్తూ. అతని కళ్ళలో, 'చూశావా, నగ్నదేవత మాట పొల్లుపోలేదు,' అన్న భావం

సాహితీ పజిల్

గళ్ళనుడికట్టు-28

ఫలితాలు: బహుమతులు

వందలాది పాఠకులు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు. వారందరికీ మా అభినందనలు. అయితే సరైన సమాధానం ఒక్కరు మాత్రమే పంప గలిగారు. బహుమతి మొత్తం రు. 200/-లను నగదు రూపంలో వారికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి. పజిల్ ఒకరు ఎన్ని కూపన్లైనా పంపవచ్చు. కాని ఒక్క బహుమతికే అర్హులు. తెల్లకాగితం మీద వ్రాసిన కూపన్లు చెల్లవు. పత్రికలో కూపన్‌నే నింపి పంపాలి. మీరు పంపిన జవాబులు మా వద్ద గల సీలు చేసిన జవాబుకు సరిపోవాలి! దీనిపై సంపాదకునిదే తుది నిర్ణయం.

-ఎడిటర్

1 మా	యా	దే	2 వి	■	3 పా	రా	వా	4 రం
తా	■	■	డు	■	ను	■	■	జ
మ	■	■	5 సా	రం	గం	■	■	న
6 హి	డిం	7 బ	ము	■	8 టి	9 ప్ప	ణ	ము
■	■	డ	■	■	■	ణి	■	■
10 ప్ర	ను	గ	11 ద	■	12 మ	రా	మ	13 రా
త్త	■	■	14 బా	డి	గ	■	■	జ
న	■	■	యిం	■	టి	■	■	నా
15 ము	గి	యిం	చు	■	16 మి	ను	కు	లు

సరైన జవాబు పంపిన వారి పేరు

బి. శ్రీనివాసరావు (అనకాపల్లి)

కనిపిస్తోంది.

"ఆగండి! ఇంకెవరో ఇటుగా వస్తున్నారు." అన్నాడు ప్రభు.

వజ్రపాణి అక్కడ్నించి కదలబోతున్న వాడల్లా తమకేసి పరిగెత్తుకుంటూ వస్తున్న ఇద్దరు పూజారులకేసి ఆశ్చర్యంగా చూశాడు వజ్రపాణిని చూస్తూనే వాళ్ళిద్దరూ చేతులు జోడించి సాష్టాంగ పడిపోయారు

"అనర్థం జరిగి పోయింది మహాప్రభో, అనర్థం జరిగిపోయింది." అన్నారిద్దరూ కోరస్ పలుకుతున్న వాళ్ళలా

"లేవండి ఏం జరిగింది?" ఆశ్చర్యంగా అన్నాడు వజ్రపాణి ఆ ఇద్దరూ లేచినిలబడ్డారు

"ఇంకేం జరగాలి మహాప్రభూ! ఇన్నేళ్ళుగా కష్టపడి మనం సాధించిందంతా ఒక్క పూటలో మట్టిపాలైపోయింది."

"హుష్! నాన్చక అసలు విషయం చెప్పండి." అన్నాడు వజ్రపాణి

"ఏం చెప్పం మహాప్రభో! పులిరాజు. పులిరాజు....!" వజ్రపాణి అదిరిపడ్డాడు

"పులిరాజా! వాడేం చేశాడు?" విస్మయంగా అడిగాడు

"ఏళ్ళ తరబడి మనం విడదీసిన గూడేల్ని ఒక్క రాత్రిలో కలిపేశాడు ఇద్దరు దేవతలూ వేర్వేరు కారనీ, ఒక్కరేననీ నమ్మించాడు."

వజ్రపాణి మరోసారి అదిరిపడ్డాడు.

"ఆఁ!"

"అవును మహాప్రభో! అంతేకాదు, వాళ్ళందర్నీ మీ మీద వుసిగొల్పాడు. ఈ పాటికి వాళ్ళు వజ్రాలగనుల మీద దాడి చేసే వుంటారు." అన్నారు వాళ్ళు.

వజ్రపాణి కోపం పట్టలేక వాళ్ళని చెరో రెక్క పట్టుకుని దగ్గరికి లాక్కుంటూ కళ్ళలోకి వురిమి చూశాడు

"ఎప్పుడు జరిగిందిది?" కర్కశంగా అడిగాడు.

"రాత్రి మహాప్రభో!" అన్నారు వాళ్ళు.

"రాత్రా! మరి ఇప్పటిదాక ఈ విషయం నాకు తెలియజేయకుండా ఏం చేస్తున్నారు?"

"ఏం చేయగలం మహాప్రభో? ఈ వార్త మోసుకుంటూ అప్పుడే మేము తమ హవేలీకి వెళ్ళాం. అక్కడ తమరు లేరని తెలిసి పరుగుతూ లేస్తూ ఇలా వచ్చాం. మిమ్మల్ని కలుసుకునేసరికి ఈవేళయ్యింది."

వజ్రపాణి వాళ్ళని నెమ్మదిగా వదిలేశాడు

పులిరాజు!

వూహించని చోట తనని దెబ్బకొట్ట గలిగాడు- ఎవరీ పులిరాజు!

అతనలా ఆలోచిస్తుండగానే భైరాగి పరిగెత్తుకుంటూ వచ్చాడు

"బాస్! అనర్థం జరిగి పోయింది బాస్! అటవికు లందరూ పులిరాజు నాయకత్వంలో వజ్రాల గనుల మీద దాడి చేశారు. మనవాళ్ళందరూ

లొంగిపోయారు," అన్నాడతను వగరుస్తూ.

"వాట్!" అరిచాడు వజ్రపాణి. దిగ్భ్రమతో అతని. మొహం కందగడ్డలా ఎర్రబడి పోయింది.

"అవును బాస్! ఆటవికులతో కలిసి సాయుధులైన వ్యక్తులు కూడా కొందరు వజ్రాల గనుల్లో చొరబడ్డారు. ఒక్క తుపాకీ కూడా పేలందే వజ్రాల గనులన్నీ పులిరాజు హస్తగతమై పోయాయి", అన్నాడు భైరాగి.

పులిరాజు పేరు వింటూనే తోకతొక్కిన తాచులా లేచాడు వజ్రపాణి.

"పులిరాజు... పులిరాజు... పులిరాజు! ఎవరీ పులిరాజు! వజ్రపాణినే దెబ్బతీయ గలగడానికి ఎన్ని గుండెలు వాడికి! వాడ్ని ముక్కలు ముక్కలు చేస్తాను. బుల్లెట్లతో వాడి వళ్ళు జల్లెడ చేస్తాను," అంటూ ఓ రైఫిల్ లాక్కుని ఆవేశంగా ముందుకు పోబోయాడు. భైరాగి చప్పున అతని చెయ్యి పట్టుకున్నాడు.


"వద్దు బాస్! చాలా ప్రమాదం. వాళ్ళంతా వందలూ వేల సంఖ్యలో వున్నారు. ఒంటరిగా మీరక్కడికి వెళ్తే చాలా ప్రమాదం," హెచ్చరించాడు.

వజ్రపాణి ఆగిపోయి దిగ్భ్రాంతికి లోనైవున్న తన మస్తిష్కాన్ని అదుపులో పెట్టుకోవడానికి ప్రయత్నించాడు.

అవును. తనీ పరిస్థితుల్లో అక్కడికి వెళ్ళడం చాలా ప్రమాదం. ముందు హవేలీకి వెళ్ళి అక్కడ దాచుకున్న సంపదనంతా రక్షించుకోవాలి. ముఖ్యంగా సూర్యనేత్రాన్ని కాపాడు కోవాలి.

అతను చప్పున పింకీ చెయ్యి పట్టుకుని గిరుక్కున వెనక్కి తిరిగాడు.

"పదండి," అని ఆజ్ఞాపిస్తూ హవేలీ వైపు వేగంగా పరిగెత్తనారంభించాడు. (ఇంకా వుంది)



నటనలో శిక్షణ నిచ్చే ఉస్మానియా

"అబ్బా – దూరదర్శన్‌లో తెలుగు కార్యక్రమాలు బోర్ ఆ నాటకాల్లో నటించేవారు నటనలో సంభాషణోచ్చారణలో శ్రద్ధ తీసుకోకపోతే టీవీలను అమ్ముకోవలసిందే !"

"సినిమాలో కూడా డిక్షన్‌కసలు ప్రాధాన్యతే లేకుండా పోయింది యువ నటు లెవ్వరూ వత్తుల గురించి బాధపడడం లేదు

"అందం వుండే సరిపోయిందా నటన గురించి ఏ బి సి డి లన్నీ తెలుసుకోకపోతే ఎలా?

– ఇలా రకరకాల కామెంట్స్‌ని మనం వింటూనే వున్నాము మనమూ కొన్ని సందర్భాలలో చేస్తూనే వున్నాము


పూర్వ కాలంలో ఎంతో మంది మంచి నటులు వుండేవారు అందుకనే నాటక కళ ఇప్పటివరకూ ఇలా వర్ధిల్ల గలిగింది వాళ్ళ నట జీవితం గురించి స్మరించు కోవడంతో పాటు నాటక రంగంలో మార్పులు మొదలైన విషయాలన్నీ తెలుసు కోవడం నటీనటు లందరికీ ఎంతో అవసరం అన్నారు ఇటీవల ఓ సీనియర్ నటుణ్ని కలిసినప్పుడు

'నటనలో శిక్షణ చాలా అవసరం అప్పుడే మనం మంచి నటుల్ని పొందగలం ఇది చాలా మంది అభిప్రాయం ఈ అభిప్రాయాన్ని సమర్థిస్తూనే ఈ మధ్య రేడియో, టెలివిజన్, చలన చిత్రాలలో నటించడానికి అవసరమైన శిక్షణ నిస్తామంటూ ఎన్నో ఇన్‌స్టిట్యూషన్స్ వెలుస్తున్నాయి

ఇవి కాకుండా ఇంతకు ముందు నుంచే కొన్ని విశ్వవిద్యాలయాల్లో డిప్లమో కోర్సు లున్నాయి ఆంధ్రా యూనివర్సిటీలోనే కాకుండా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కూడా థియేటర్ ఆర్ట్స్ విభాగం వుంది యూనివర్సిటీ క్యాంపస్‌లో కాకుండా బషీర్‌బాగ్ నిజామ్ కాలేజి ఆవరణలో సాయంత్రం పూట ఈ డిప్లమో క్లాసులు జరుగు తున్నాయి

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1982లో రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ సహాయంతో ప్రారంభించబడ్డ ఈ నాటక విభాగం– నాటక ప్రదర్శనకు అవసరమైన అన్ని రంగాలలోను నిశితమైన సాంకేతిక శిక్షణను ఇచ్చే పాఠ్యక్రమాన్ని రూపొందించి, రెండేళ్ళ స్నాతకోత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది నటన, దర్శకత్వాలలో ప్రత్యేక శిక్షణతో పాటు సాంకేతిక రంగస్థలం, రంగోద్దీపనం రంగపరి కల్పనం వంటి ప్రయోగావశ్యకాలైన అంశాలతో పాటు రేడియో దూరదర్శన్ సినిమా జానపద నాటకాల మాధ్యమాలకు అవసరమైన నటన దర్శకత్వాలలో ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తున్నది

సమర్థులు ఆయా రంగాలలో నిష్ణాతులు అయిన అధ్యాపక వర్గం ఆయా ప్రత్యేక రంగాలలో



విజిటింగ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. నాగభూషణశర్మ




శిక్షణ పొందుతున్న విద్యార్థులు

సమర్థులైన ప్రఖ్యాతుల ఉపన్యాసాలు– దేశ విదేశ నిపుణులచేత ప్రయోగ పద్ధతులలో ప్రత్యేక శిక్షణా శిబిరాల ఏర్పాటు సంవత్సరానికి కనీసం రెండు నాటకాలు ఆరు నాటికలు ప్రదర్శించి విద్యార్థినీ విద్యార్థులకు రంగస్థలం మీద అనుభవం పెంపొందే విధంగా పాఠ్యక్రమం రూపొందించడం– ఇవి నాటక విభాగం నటశిక్షణా విధానంలో కొన్ని అంశాలు

శిక్షణ పూర్తయిన తర్వాత ఆ విద్యార్థి రంగస్థల ప్రదర్శనకి సంబంధించిన అన్ని విషయాలలోనూ క్షుణ్ణమైన విజ్ఞానాన్ని కలిగి వుండి చక్కటి నాటిక నాటకాలను ప్రదర్శించ గలిగే స్థితిలో వుంటాడు ఆ తర్వాత అతను (ఆమె) రంగస్థల ప్రదర్శనకి సంబంధించిన ఏ అంశంలో ఎక్కువ వుత్సాహముంది, ఇంకా కృషి చేయాలను కుంటాడో ఆ అంశంలో కృషి చేసుకోవచ్చు ఎందుకనంటే అన్ని అంశాలలోను అతనికి (ఆమెకి) కనీసజ్ఞానం వుండి తీరుతుంది ఈ కోర్సు పూర్తయేసరికి'

ఇక్కడ 3000 గ్రంథాలతో చాలా మంచి లైబ్రరీ

వుంది లైటింగ్ ఎక్విప్‌మెంట్ కూడా బాగా వుంది. థియేటర్‌కి సంబంధించిన అన్ని అంశాలలోను ప్రావీణ్యుల్ని దేశ విదేశాల నుంచి పిలిపించి వర్క్‌షాప్‌లనీ నిర్వహిస్తున్నారు మొదటి సంవత్సరంలో థియేటర్‌కి సంబంధించిన అన్ని అంశాలు– నాట్యశాస్త్రం నుంచి ఇప్పటి వరకు రంగ స్థల విశేషాలన్నీ తెలుసుకునేలా చేస్తారు దర్శకత్వం గురించి రంగస్థల రూపకల్పన గురించి కూడా అన్ని విషయాల్ని చెబుతాం డిజైన్ వెస్టర్న్ థియేటర్‌ల గురించి చెప్పడంతో పాటు ప్రదర్శన విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు రెండో సంవత్సరంలో అంటూ ఈ విభాగం గురించి వివరించారు గతంలో ఈ విభాగానికి అధిపతిగా పని చేసి, ఇప్పుడు సెంట్రల్ యూనివర్సిటీలో పని చేస్తూ ఇక్కడికి విజిటింగ్ ప్రొఫెసర్‌గా వస్తున్న డాక్టర్ మొదలి నాగభూషణ శర్మ



హెడ్డాఫ్ ది డిపార్ట్‌మెంట్ శ్రీ చాట్ల శ్రీరాములు

ఇప్పుడు ఈ విభాగానికి అధిపతి శ్రీ చాట్ల శ్రీరాములు నాటకాల గురించి ఏమాత్రం అవగాహన వున్న వాళ్ళకైనా ఈయన గురించి తప్పక తెలిసి తీరుతుంది చక్కటి నటులు దర్శకులు ఎన్నో ప్రదర్శన లిచ్చారు ఇప్పుడు మంచి నటులుగా వెలుగొందుతున్న ఎంతో మందికి గురువు

"శిక్షణ పొందే అందరి మూవ్‌మెంట్స్‌ని క్షుణ్ణంగా పరిశీలిస్తాం అవసరమైన సలహాల్ని ఎప్పటికప్పుడే ఇస్తుంటాం నటన విషయంలో కొంత మంది విషయాల్ని కాస్త ఆలస్యంగా గ్రహించ వచ్చు అంటే వాళ్ళని కరెక్ట్ చెయ్యడానికి ఆలస్యం కావచ్చు అయినాసరే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాళ్ళని కరెక్ట్ చెయ్యడం జరుగుతుంది ప్రదర్శించిన నాటకాల్ని పోస్ట్‌మార్టమ్‌ని చాలా ఖచ్చితంగా చేస్తాము దానివల్లా కరెక్ట్ చేసుకోవడానికి ఎంతో అవకాశ ముంటుంది అలాగే రేడియో టెలివిజన్ సినిమా– ఇలా రకరకాల మీడియా లున్నాయి! ఒక్కో మీడియమ్‌కి ప్రదర్శనలో తేడా లుంటాయి వీటినీ వివరంగా చెప్తాము ప్రతి ఒక్కరి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డిక్షన్, మూవ్‌మెంట్స్ అన్నీ వివరంగా చెప్పడంతో పాటు మేకప్, లైటింగ్ రంగస్థల తయారీ, దర్శకత్వం మొదలైన అన్ని విషయాల్లోనూ పూర్తి అవగాహన వుండేలా ఈ కోర్సుని బోధిస్తున్నాం అన్నారు శ్రీ చాట్ల శ్రీరాములు.

ఎంతో అనుభవమున్న అధ్యాపకులతో ఒక పద్ధతి ప్రకారం థియేటర్ గురించి చెప్తున్న ఈ విభాగం విషయంలో ఉస్మానియా యూనివర్సిటీ వారు మరింత శ్రద్ధ తీసుకుని కావలసిన అన్ని కనీస వసతుల్ని తప్పక కల్పించి, ఇంకా విశేష కృషి సల్పేలా చేయడానికి తోడ్పడతారని ఆశిద్దాం

(ఈ వ్యాసాన్ని రూపొందించడంలో సహకరించిన మిత్రుడు కళాకృష్ణకు కృతజ్ఞతలు)

–విజయచంద్ర

(ఫొటోలు వి భీమారావు)

వీక్లీ పోస్ట్

(4 వ పేజీ తరువాయి)

కృతజ్ఞతలు

కానుగుచెట్టు శ్రీ పానుగంటి లక్ష్మీ నరసింహారావు గారి కథ 69 సంవత్సరాల తరువాత మాకు అందించిన మీకు నా హృదయ పూర్వక అభినందనలు ఇలాటి పాత కథలను యింకా యింకా ప్రచురించి మమ్ము తరింపజేయ ప్రార్థన

– ఎస్సార్ తురగా (దానవాయిపేట)

కెరటాలు

రూపిణి ముఖ చిత్రంతో వెలువడిన మీ (మా) అభిమాన ఆంధ్ర సచిత్ర వార పత్రిక చాలా బాగుంది ముఖ్యంగా మా (మీ) పత్రికలో సంపాదకీయాలు మాకెంతో నచ్చుతున్నాయి. కెరటాలు-కేరింతలు సీరియల్ ప్రారంభమే ఎంతో బాగుంది. ఇదే రీతిలో సీరియల్ కొనసాగుతుందని ఆశిస్తున్నాం నేటి వాస్తవిక పరిస్థితులకు దగ్గరగా ఈ సీరియల్ సాగుతుంది మున్నెం శారదగారి 'సూపర్ హీరో' సీరియల్ నిజంగా సూపర్ ఈమధ్య 'ఫొటో వ్యాఖ్య' పోటీలను మానివేసారు తిరిగి ప్రవేశపెట్టాలని మా కోరిక పాఠకులే సెక్స్ కథలు కావాలంటున్నారా? లాంటి శీర్షిక మాదిరిగానే అది అయిన తరువాత మరో దానిని ప్రవేశపెట్టాలి యువతా-కవితా, హమేషా తమాషా కవితలు బాగుంటున్నాయి. సినిమా, సినిమా శీర్షికకు మరో పేజీ కేటాయించండి. అన్ని వార పత్రికలంటే ఆంధ్రపత్రిక అగ్రతాంబూలం కావాలని ఆశిస్తున్నాం ఇదే రీతిలోనే ఇక ముందు కూడా మా ముందుకువస్తుందని ఆశిస్తున్నాం

- ఎం సురేంద్ర రెడ్డి, కొంకుదురు

ముఖచిత్రం

ఆంధ్రుల అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రిక అట్టమీద తెలుగింటి ఆడపడుచులా అలంకరించిన రూపిణి ఆవారం పత్రికకే కొత్త అందాన్నిచ్చిందికదా!

కుమారి పెయ్యేటి చాముండేశ్వరి, ఒంగోలు



"అగ్నిసాక్షి"తో శాంతిలత

సినిమా

ఎ. ఎస్. ఆర్ట్ క్రియేషన్స్ స్కోప్ చిత్రం

"పదవుల కోసం పాకులాడే రాజకీయవేత్తలు ఎంతటి దారుణాలు చేస్తారో చెబుతూ, వాటికి సమకాలీన సమస్యలను జోడించిన ఇతివృత్తం," అన్నారు కె. రంగారావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. ఎ. ఎ. సుబ్బయ్య సమర్పించే ఎ. ఎస్. ఆర్ట్ క్రియేషన్స్ స్కోప్ చిత్రంలో భానుచందర్ పోలీస్ ఆఫీసర్. యమున నాయిక. రాజేష్, కోట శ్రీనివాసరావు, బాబూ మోహన్, విద్యాసాగర్, అంజు, 'సినిమా ట్రేడ్ గైడ్' వెంకటేశ్వరరావు నటిస్తున్నారు. ఎల్చూరి వెంకటరావు మాటలు, వేటూరి పాటలు, రాజ్- కోటి సంగీతం, ఎ. లోకేష్ ఛాయ, కె. రామలింగేశ్వరరావు శిల్పం, శివశంకర్ నృత్యాలు, బాలు- శ్రీనివాస్ ప్రొడక్షన్, విద్యాసాగర్- ప్రసాద్ సహకార దర్శకత్వం అనిల్‌మల్నాడ్ కూర్పుతో ఎ. శ్రీనివాసరావు నిర్మాత.

"బుజ్జిగాడి బాబాయి" ఆగస్టులో

కాట్రగడ్డ ప్రసాద్ సారథ్యంలో బలరాం నిర్మించిన శ్రీ అనుపమ ప్రొడక్షన్స్ "బుజ్జిగాడి బాబాయి" చిత్రంలో నరేష్, నిరోషా, మాస్టర్ తరుణ్, సుమిత్ర, నర్రా, రావికొండలరావు, ఈశ్వరరావు, నిర్మల, రేష్మా, ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు సమకూర్చిన ఓంకార్ నటించారు. రాజ్- కోటి, మహీధర్, రామచంద్రసింగ్, శివశంకర్, దోనేపూడి ప్రసాద్ , గార సత్యం, మురళిరామయ్య ప్రభృత సాంకేతికవర్గంతో కుర్రా రంగారావు దర్శకుడు.

ఉషాకిరణ్ మూవీస్ "మామాశ్రీ"

"ధన సంపాదనే ముఖ్య ధ్యేయంగా భావించి, పిల్లల అభిప్రాయాలకు విలువనివ్వని మామాశ్రీ సత్యనారాయణను కోడళ్ళు తమ దారికి తెప్పించుకోవడమే ప్రధాన ఇతివృత్తం," అన్నారు శరత్. ఈయన దర్శకత్వంలో రామోజీరావు నిర్మించే ఉషా కిరణ్ మూవీస్ 29వ చిత్రం "మామాశ్రీ" లో సురేష్, ఆనంద్‌బాబు కుమారులుగా, రమ్యకృష్ణ, లిజీ కోడళ్ళుగా, ఇంకా బ్రహ్మానందం, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, మధుబాబు, మాస్టర్ వంశీధర్, అన్నపూర్ణ, రమాప్రభ, చంద్రిక, సుధారాణి నటిస్తున్నారు. ప్రసాద్ కథకుడు. డి. వి. నరసరాజు స్క్రీన్‌ప్లే, మాటలు రాశారు. వేటూరి గీతాలను కీరవాణి స్వరపరిచారు. డి. ప్రసాద్‌బాబు ఛాయ, భాస్కరరాజు శిల్పం, శివసుబ్రహ్మణ్యం నృత్యాల, సూపర్ సుబ్బరాయన్ సాహసాలు, కాశీ విశ్వనాథ సంయుక్త దర్శకత్వం, గౌతమ్‌రాజు కూర్పు కె. వి. ఎస్. ఆర్. కె. ప్రసాద్, సి. హెచ్. వెంకటేశ్వ[illegible] నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు. "జూ[illegible] నుంచి జూలై 25 వరకు ఒకే షెడ్యూల్లో ష[illegible] పూర్తవుతుంది," అన్నారు ఎగ్జిక్యూటివ్ ప్రొ[illegible] అట్లూరి రామారావు.

"స్టూవర్ట్‌పురం దొంగలు"

"ఒక చోర కుటుంబం నుండి ఒక [illegible] కలెక్టర్, ఒక ఇన్‌స్పెక్టర్ ఎలా తయారయ్యారన్నదే ఈ చిత్ర మూల కథ- స్టూవర్ట్‌పురంకు చెందినవారితో చర్చించి, అక్కడి విశేష చరిత్ర తెలుసుకున్నాక కొన్ని యదార్థ సంఘటనల ఆధారంతో రూపొందిన ఇతివృత్తం. ఆగస్టు 1 నుంచి హైదరాబాద్ చుట్టుప్రక్కల, ఆ తర్వాత విశాఖపట్టణంలో సెప్టెంబర్ 10 వరకు షూటింగ్", అన్నారు సాగర్. ఈయన దర్శకత్వంలో ఎ. ఎస్. రామిరెడ్డి, ఎ. వీరారెడ్డి నిర్మించే సాంబశివ ఆర్ట్ ప్రొడక్షన్స్ "స్టూవర్ట్‌పురం దొంగలు" చిత్రంలో భానుచందర్, లిజి, వైజయంతి, చరణ్‌రాజ్, ప్రదీప్‌శక్తి, నాజర్, రాజేష్, వేలు, రజనీష్, మాస్టర్ రాజశేఖర్, మాస్టర్ సురేష్, మాస్టర్ కిశోర్, లక్ష్మీప్రియ పాత్రధారులు. సత్యమూర్తి స్క్రీన్‌ప్లే, మాటలు రాశారు. వేటూరి, మిక్కిలినేని జగదీశ్‌బాబు, డి. నారాయణవర్మ గీతాలను రాజ్- కోటి స్వరపరిచారు. ఎస్. గోపాలరెడ్డి ఛాయ, నందన్‌కిశోర్ సహకార దర్శకత్వం, చిరంజీవిరాజు ప్రొడక్షన్, గౌతంరాజు కూర్పుతో జయసింహ ప్రొడక్షన్ డిజైనర్.

-జి.వి.జి.